శ్రీ విళంబి నామ సం॥

గంటల పంచాంగం

2018-19



- డా॥ కొదుమగుళ్ళ

వేణుగోపాలాచార్య సిద్ధాంతి

నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలతో

అభిమానులకు, పాఠకులకు, శ్రేయోభిలాషులకు

శ్రీ విళంబి నామ సంవత్సర పంచాంగము

2018-19 **శక సం॥ 1940**



శ్రీ కల్యాణగుణావహం రిపుహరం దుస్స్వప్నదోషాపహం
గంగాస్నాన విశేషపుణ్యఫలదం గోదానతుల్యం నృణాం ।
ఆయుర్వృద్ధిద ముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదమ్
నానాకర్మ సుసాధనం సముచితం పంచాంగమాకర్ణ్యతామ్ ॥
శ్రీయాయవర సందీవ్యద్దయాకర సుశర్మణా గురుణాహం కృపాభిశ్చశిక్షితో జ్యోతిషేవిధౌ॥
తదీయవాత్సల్య గుణానుకంపే జ్యోతిష్య సిద్ధాన్త మనోజ్ఞశాస్త్రే తేనైవ
సంవర్ధిత దాసమేనం మాం పాతుసోప్యత్ర గురూత్తమార్యః॥
తేషాం గురూణాంచ కృతజ్ఞతాధియా పాదాబ్జయుగ్మం సతతం
మదీయే స్వాంతే నిధాయాంజలిబద్ధభావైః సభక్తిభావైః ప్రణమామి నిత్యమ్॥
మాతృశ్రీయనసూయ యాసుమతినా సంభావితో
మత్పితా శ్రీరంగార్య తనూజరత్న సుగుణీ శేషార్యమద్దేశికః
కూచారాఖ్య పురీవరే కొదమగుళ్లేత్యాన్వయే భాసురః
తత్పాదాంబుజ దాసమేనమనిశం సూనుం సదాపాత్వయమ్॥

జ్యోతిష విశారద, జ్యోతిష ప్రవీణ దైవజ్ఞ

Dr. కొదుమగుళ్ళ వేణుగోపాలాచార్య సిద్ధాంతి M.A (Astro), Ph.D.

హనుమత్ జ్యోతిషాలయము - జ్యోతిర్విజ్ఞాన మనో వికాసకేంద్రం

ఎన్.హెచ్.7, కూచవరం గ్రామం, తూప్రాన్ మం., మెదక్ జిల్లా మరియు

ఇం.నెం.1-233/4 ఇ, వినాయక్‌నగర్, రోడ్ నెం.2, మేడ్చల్. సెల్: ఫోన్: 9440543407

అనుగ్రహ ఆశీర్వచనము

సకల దేవతా స్వరూపమైన తిథివార నక్షత్రాదులు మానవ శ్రేయస్సుకై కాలానుగుణంగా వైదిక, లౌకిక కర్మలనాచరించుటకు దర్పణముగా బోధించునది పంచాంగము. ఈ పంచాంగం జ్యోతిశ్శాస్త్రానుసారంగా గ్రహముల స్థితి, గతులు, ఉదయాస్తమయములు ఇత్యాది ఎన్నో అంశముల ద్వారా ఏర్పడు తిథ్యాదులు, పర్వములు ధర్మ కర్మానుష్ఠానమునకు యోగ్యమైనవిగా వశిష్ట, పరాశరాది మహర్షుల వచనముల ద్వారా లోకోపకారముగా తెలిపియున్నారు. వీరి అభిప్రాయము దృగ్గోచరం కాని తిథ్యాదులు కర్మఫలానుభవమునకు సరిపడవు. ప్రస్తుత కాలంలో పంచాంగములు విభేదించుచున్న ఈ తరుణంలో దృగ్గణిత పంచాంగములే స్వధర్మానుష్ఠానమునకై శరణ్యమని బహుముఖ పండితుల నిశ్చితాభిప్రాయమై దృక్పంచాంగములు విరాజిల్లుచున్నవి. నా ప్రియశిష్యుడు శ్రీమాన్ కొదుమగుళ్ళ వేణుగోపాలాచార్య సిద్ధాంతి దృక్సిద్ధ గ్రహముల ద్వారా పంచాంగ రచన చేయుట హర్షణీయము, అభినందనీయము. ఈ పంచాంగము ననుసరించి సకల వైదిక కర్మలను నిస్సందేహముగా జరుపుకొని సత్ఫలితములను పొందగలరు. వీరు వ్రాసిన పంచాంగము సర్వదా పండితుల ప్రశంసలు పొందుచూ నిత్యనూతనంగా వర్ధిల్లాలని ఆశీర్వదిస్తూ –

దైవజ్ఞరత్న: యాయవరం దయాకర శర్మ సిద్ధాంతి

శ్రీ శుభాభిలాషా

శ్రీ వైకుంఠం పరిత్యద్య - భక్తానుగ్రహకాంక్షయా కృతం భద్రాద్రివాసం శ్రీ సీతారామం నమామ్యహమ్॥

శ్రీమన్తౌ రూపసంపన్నౌ శబ్దార్థావివసంయుతౌ। జగతఃపితరౌవన్దే సీతారామౌ పరాత్పరౌ॥

శ్రీ రుక్మిణీ సత్యభామా గోదాసహిత సుందరః। శ్రీరాజవేణుగోపాలః పాతుగోపాల దేశికమ్॥

కొదుమగుళ్ళాన్వయోజ్జాతం కూచారగ్రామ వాసినమ్। వేణుగోపాల సిద్ధాన్తిం - పాతుకార్తాంతికం హరిః॥

శ్రీరామచంద్ర పాదాబ్జ సేవాతత్పర మానసమ్। వాయుజోపాసకం విజ్ఞం పాతు లక్ష్మీహయాననః

వాగర్థావివసంశ్లిష్టౌ శ్రీలక్ష్మీ తురగాననౌ। వాగర్థశక్తిందత్త్వైనం మవతాం గోపదేశికమ్॥

సూర్యాది గ్రహతారాది కాలకారణ కారకః।శ్రీమన్నారాయణోదేవః పాతు గోపాలదేశికమ్॥

కలశాంబుధి సంకాశః కమలాలయ భాసురః।లలితోజ్జ్వల కళాపూర్ణః కమలాసహితాకృతిః॥

వరదో జ్ఞానముద్రాక్ష మాలాపుస్తకశోభితః। తురగాస్యో వేణుగోపాల దేశికం పాతుసర్వధా॥

శ్రీమన్మహత్కొదుమగుళ్ళ కులాబ్ధిచంద్రం। శ్రీవేణుగోపకబుదోత్తమ దేశికేంద్రమ్॥

జ్యోతిర్విధిజ్ఞ నిపుణం సతతం హయాస్యః। పాయాద్యశశ్శ్రియ మమోఘధియం ప్రదత్వా॥

ఆచార్య పరమాచార్య మాతాపితృ సుహృద్వరాః।

బాంధవా శ్శుభదాశీషః దత్వావంతుచ దేశికమ్॥

నల్లదీగ శ్రీనివాసాచార్యులు (ఇందిరాల గ్రామవాసి)

సికింద్రాబాదు మహబూబ్ కళాశాల విశ్రాంత

ప్రధానాంధ్రోధ్యాపకులు

శ్రీ హయగ్రీవాయ నమః

మా గ్రంథాచార్యులు పరమపదవాస్తవ్యులైన శ్రీ ఉ.వే. దరూరి నారాయణార్య స్వామివారి చిన్న అల్లుడు శ్రీమాన్ కొదుమగుళ్ళ వేణుగోపాలాచార్యులుగారు నాకు సుపరిచితులు. జ్యోతిశ్శాస్త్రములో సిద్ధాంత ముహూర్త జాతక భాగములందు మంచి కృషిచేసినవారు. కొన్ని సంవత్సరముల నుండి దృక్సిద్ధాంత పద్ధతిలో పంచాంగ రచన చేయుచున్నారు. వారి గృహారాధన మూర్తి శ్రీరామచంద్రస్వామి. వీరికి సమస్త శ్రేయములు చేకూర్చి ఉత్తరోత్తరముగా **సమానానముత్తమ శ్లోకోఅస్తు**గా అనుగ్రహించుగాక అని భగవత్ప్రార్థన చేయుచు వీరి కుటుంబమునకనేక మంగళాశాసనములతో ముగించు చున్నాను.

శ్రీ ఉ.వే. శ్రీమాన్ న.చ.వేదాంతాచార్యులు

సంస్కృతాంధ్ర సాహిత్యవేత్త, కవితా కళానిధి,

సంప్రదాయ విద్వాంసులు

జ్యోతిర్విజ్ఞాన భాస్కర, జ్యోతిష బ్రహ్మజ్ఞాని,జ్ఞానసరస్వతి

శ్రీమాన్ డా॥ కందాడై రామానుజాచార్య

కాలజ్ఞ కళాసంపత్తి

శ్రీమాన్ కొదుమగుళ్ళ వేణుగోపాలాచార్య...

సిద్ధాన్త భాగమున చక్కని కృషిచేసి పెద్దలను ఆశ్రయించి అనుసరించి సప్రశ్రయముగా శాస్త్రాభ్యాసమును చేసి తాను పొందిన జ్ఞానమును లోక కళ్యాణమునకై సేవచేయు సంకల్పముతో పంచాంగ ప్రక్రియతో ఆ సేవను అందించుచు, అభివృద్ధిలోనికి వచ్చుచున్నారు. కొందరిని అభివృద్ధిలోనికి తెచ్చే ప్రయత్నమే ఈ పంచాంగ ప్రక్రియ. పదిమందికి కాలజ్ఞానమును అందజేయు సంకల్పము పదిమందికి శుభప్రాపణ సంకల్పమే సప్రమాణముగా సాపేక్షముగా శాస్త్ర సిద్ధ విషయములను అందజేయుచున్న చిరంజీవి కృషికి హృదయపూర్వక శుభాశీస్సులనందచేయుచు ఇంకా ఈ కృషి దినదినాభివృద్ధి చెందునట్లు కాలరూపుడైన శ్రీమన్నారాయణుని పరిపూర్ణానుగ్రహము లభించాలని కోరుతూ శుభాశీస్సులు..

బుధజన విధేయులు

కందాడై రామానుజాచార్య

అభినందన సుమాల

శ్రీ కూచారపురేశ్వరోనిల సుతః శ్రేయః ప్రదోధీమణిః
సీతారామ పదార్చనైక సుగుణః సింధూర వర్ణాంకిత ।
శ్రీమచ్ఛ్రీకొదుమాఖ్యవంశనిపుణైః సమ్యక్సదాపూజితః
సాయాచ్ఛ్రీవరవేణుగోప విభుధం పంంచాగ సిద్ధోసదా ॥
శ్రీరంగాచార్య సత్పౌత్రం శేషాచార్య ప్రియాత్మజమ్ ।
అనసూయాద్భుతం బాలం వేణు పాయాత్సదా హరిః ॥
జన్తూనాం సదసద్వివేక చయనే పంచాంగ మిత్యబ్రువన్
నక్షత్రం తిథి యోగవారకరణైః సంకల్పితాయోజనే ।
సత్సిద్ధాన్తముహూర్త జాతకమహామార్తాండ దృక్పూర్వ
కంకూచారాగ్రణి వేణుగోప విబుధో జీయాచ్చిరం జ్యోతిషః ॥
సీతారామౌ సదా ధ్యాయన్ అర్చయన్ మారుతిం సదా ।
వేణుగోపాల సిద్ధాన్తిః పంచాంగ మకరోన్ముదా ॥
లోకములోని పోకడ విలోకనజేసి వినీల వీధిలో
పొకెడు చుక్కలందముల పాదులనెన్నుచు రాశిజాలమున్
వేకువనందు మేలుకొని వేడ్కగ జూచుచు తత్ప్రభావమన్
పోకువతో గణించెను తపోనిధియాయన వేణుదోపుడే ।
ఆచార ప్రథమోధర్మః కుచారగ్రామ వైష్ణవ ।
హనుమజ్జ్యోతిషేగేహే వర్థతా మభివర్ధతామ్ ॥
అనసూయా తనూద్భూతం శేషాచార్య ప్రియాత్మజమ్ ।
శ్రీరంగాచార్య సతౌత్రం పాయాచ్ఛ్రీ వేణుగోపకమ్ ॥
కొదుమగుళ్ళాన్వయ శ్రీజ్యోతిద్విణ్య విశారదమ్ ।
మనోవికాసకౌశల్యం దైవజ్ఞిని పాతు మాధవః ॥
జయతు జయతు వేణుః జీయరార్ద్రాంతరంగః
జయతు జయతు సౌమ్యోకొద్మగుళ్ళాఖ్యవంశ్యః ॥
జయతు జయతు యామావర్య శర్మా శ్రితాస్తుః ।
విజయపథగశోభ వేణుగోపాల వర్యః ॥

శ్రీమాన్ భాగవతుల లక్ష్మణాచార్యః

విశ్రాంత సంస్కృత అధ్యాపకః

నివేదనమ్

అశ్విన్యాదులు నేర్పియక్షర విధిన్నాద్యమ్ము తారాంశముల్
తత్వచ్చింతన జేయగాను కృపతో సాధ్యమ్ము చూపించుచున్
విశ్వమ్మంతటి సూర్యచంద్ర గతులన్ విశ్వేశు సూక్ష్మేక్షికన్
విశ్వాసమ్మును నింపెనార్య గురుడై వేదాంతి రంగార్యుడే 1

తల్లియనసూయ శేషుడే తండ్రీతాను
ప్రశ్నగోచార లగ్నము పత్రికలను
జ్యోతిషమ్మును నేర్వగా జయము గలుగ
కూచవరమందు నేర్పెను కులనిధిగను 2

యాయవరున్ దయాకరుని యాశయమే యిటు తీర్చిదిద్దగా
నాయాతవత్సరాంతముల నవ్యగుణింతములన్ని నేర్పుచున్
వ్రాయగ మార్గదర్శనము వాసిని రాశిని నింపినాడు, నే
నాయన పాదపద్మముల నమ్రత తోడను గొల్తునెప్పుడున్ 3

హనుమయె నాకు దిక్కనుచ హర్నిశ మాతనిసేవలోన నా
మనమును వానిపాదముల మాటున జేర్చుచు మంత్రసిద్ధికై
తనువున తాపమోర్చుచును తన్మయ భావ పరంపరాళితో
ఘనమగు తారకాగణిత గంథమునొందితి వాని యాజ్ఞతో 4

పొందితి పద్మజా సతిని భూతిగ నింటికి సౌమ్యరూపిణి
న్నొందితి తేజనే సుతుగ నూరుగ చక్రము వేయువానిగా
చందనగంధియై నిధియే చక్కగ తారల లెక్కజేయగా
విందును వీనులింపుగను వేడ్కగ కందును వారి నాప్తులన్ 5

ఐకాసితి సంస్థాదత్తామహ్యం జ్యోతిః ప్రవీణతామ్
విశారదాంచ జ్యోతిష్యే దత్తాసైవ ముదాన్వితా
లబ్ధశ్చాహం పురస్కారః పీహెచ్‌డీతి పదాన్వితః
జ్యోతిర్మహా విశ్వవిద్యా పీఠే నాగ ఫణీశ్వరాత్ ॥ 6

రాముడు నాకు దేవుడిల రంజిలజేయుచు నుండు నెప్పుడున్
నామము రామనామమది నాకిదు వాయుసుతుండు సర్వదా
నీమము దేవతార్చనము నిత్యము భాగవతోత్తమాళికిన్
సేమము గూర్చగా నటుల సేయగ పల్కుడు మంగళమ్ములన్ 7

పెద్దజీయరు ప్రేరణే ప్రతినగాను
పాదుకల జంటయక్షర స్ఫూర్తిగాను
నాదు పంచాంగ రచననే నార్థముగను
భక్తితోడన నర్పింతు భజనసేతు 8

అక్షరశిల్పి
భాగవతుల లక్ష్మణాచార్యులు

సమర్పణ
కొదుమగుళ్ళ వేణుగోపాలాచార్య సిద్ధాన్తి

ప్రత్యక్షం జ్యోతిషం శాస్త్రం

అనేక మంది ఋషుల తపః ఫలంగా ఈనాడు మనం జ్యోతిష ఫలాలను అందుకుంటున్నాము. వేదాంగము అయిన జ్యోతిషం మానవునికి భవిష్యద్దర్శనము చేయుచున్నది. వరాహమిహిరుడు, ఆత్రి, పరాశరుడు, వశిష్ఠుడు, మొదలైన మహానుభావులు మనకు అందించిన అనేక జ్యోతిష గ్రంథములు, సంహితలు, కరణ గ్రంథములు ఈనాటికి ప్రత్యక్ష ఫలితాలను ఇస్తున్నాయి. ఇట్టి గ్రంథములను జ్యోతిష జిజ్ఞాసులు, సిద్ధాంతులు సశాస్త్రీయముగా అధ్యయనము చేసి సత్ఫలితాలను పొందుచున్నారు.

అయితే జ్యోతిషం కేవలం మానవుడి వ్యక్తిగత భవిష్యత్ మాత్రమే కాక, ప్రకృతి, తత్సంబంధిత వైపరీత్యములు (వర్షములు, భూకంపములు, జలవాయు అగ్ని ప్రమాదములు) ధరలు మొదలగు విషయములను ముందుగానే తెలుసుకొనుటకు ఖగోళ విజ్ఞానం మనకు మార్గములను తెలిపినది. గ్రహగమనములు, గ్రహముల యుతి-దృష్టి, గ్రహణములు, మొదలగు వాటి ఆధారంగా ముందుగా జరుగబోవు సంఘటనలను తెలుసుకునే అవకాశము గలదు. ఈ విధంగా పెద్దలు అనుసరించిన మార్గమును మా పంచాంగ రచనలో కూడా అనుసరిస్తూ గతకొన్ని సంవత్సరాలుగా మా పరిశోధనలో చాలా వరకు సత్ఫలితాలు, వాస్తవరూపం దాల్చడంలో కలిగిన ఆనందాన్ని మా పంచాంగ అభిమానులు, జ్యోతిష జిజ్ఞాసులు పెద్దలతో పంచుకోవాలన్న సత్సంకల్పముతో శ్రీహేవళంబి నామ సం॥లో తెలిపిన ఫలితములు మీ ముందు ఉంచుతున్నాను. మా స్థాయి మేరకు మాకున్న పరిజ్ఞానంతో తెలిపినవి, జరిగిన విషయాలు తెలియజేయడం కేవలం నా పరిశోధనలో పెద్దల సలహాలు సూచనలు లభిస్తాయన్న ఆలోచన మరియు మరింత ప్రోత్సాహం లభిస్తుందన్న సదుద్దేశము మాత్రమే కాని మరొక్కటి కాదు.

జ్యోతిషం ఒక సముద్రం-తెలిసినది అత్యల్పం - తెలుసుకోవలసినది అనంతం. కనుక ఎందరో మహానుభావులు వారి వారి మార్గాలలో పరిశోధనలు చేయుచున్నారు. అందులో మా పంచాంగం కూడా ఒక భాగం మాత్రమే. ముందు ముందు తమ సలహాలు జిజ్ఞాసులు సూచనలు మా పంచాంగమునకు అందాలని ఇంకా ఖచ్చిత ఫలితాలు సాధించడానికి పెద్దల శుభాశీస్సులు అభ్యర్థిస్తూ, అభిమానుల శుభాభిలాష ఆకాంక్షిస్తూ...

పంచాంగకర్త.

పురోహితుల కార్యక్రమ వివరములు

తేది	విషయము	చిరునామా

శ్రీ హేవళంబి నామ సంవత్సరములో జరిగినవి - తెలిపినవి

ఫలితాంశములు	వాస్తవములు
❍ కొంత యుద్ధభయము, నాయకులమధ్య, దేశాల మధ్య కలహాలు	❍ ఉత్తరకొరియా ప్రయోగించిన అణుక్షిపణులు, దీని వలన ప్రపంచయుద్ధం జరిగే పరిస్థితులు తలెత్తినవి. సిరియా అంతర్యుద్ధము, ఏప్రియల్ మాసంలో ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద బాంబును ప్రయోగించింది.
❍ అతివృష్టి చేత ఒకచో పంట నష్టము	❍ ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం, వరంగల్, కరీంనగర్ తదితర జిల్లాలో పంటనష్టం వాటిల్లినది.
❍ అతిశీతలము / చలి తీవ్రత	❍ నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు తెలంగాణ రాష్ట్రంలో మరియు ఢిల్లీ, జమ్మూకాశ్మీర్‌లలో గత సం॥కంటే చలి తీవ్రత పెరిగినది. రికార్డు స్థాయిలో అతి తక్కువ ఉష్ణోగ్రత నమోదు ఐనది.
❍ సరిహద్దు దేశంలో సమస్యలు, కొత్త శత్రువుని ఎదుర్కొన వలసి వచ్చుట.	❍సరిహద్దులోని పాకిస్తాన్‌లో తీవ్ర ఉద్రిక్తతలు, భారత్, నేపాల్, చైనా ఉమ్మడి సరిహద్దు ప్రాంతంలో డోక్లాంలో చైనా క్రొత్తగా భారత్ భూభాగం సమీపంలో రోడ్డు వేయుటకు చైనా ప్రయత్నించగా భారత్ ప్రతిఘటించుట, సుమారు 2నెలలపాటు ఉద్రిక్త పరిస్థితులు. ఒకానొక సమయంలో యుద్ధ వాతావరణం ఏర్పడినది.
❍ ఉగ్రవాద ప్రాబల్యము	❍ జులై మాసములో జమ్ముకాశ్మీర్‌లోని అమర్‌నాథ్ యాత్రపై తీవ్రవాదదాడులు, ప్రతిరోజు జమ్ముకాశ్మీర్‌లో తీవ్రవాద దాడులు, మన సైన్యం ఇట్టి దాడులను సమర్ధ వంతముగా త్రిప్పికొట్టినవి.
❍ పర్వతప్రాంతాలయందు ప్రకృతి విలయం	❍ ఆగస్టు 17న హిమాచల్ ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడి బదరీనాథ్, కేదార్‌నాథ్ యాత్రలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడినవి సుమారు 40 మంది ప్రయాణీకులు మరణించినారు.
❍ క్రీడారంగంలో భారత్‌కీర్తి విస్తరించుట	❍ విరాట్‌కోహ్లి సారధ్యంలోని క్రికెట్ టీం స్వదేశంలో ఇంగ్లాండ్, శ్రీలంక తదితర దేశాలతో జరిగిన అన్ని సిరీస్‌లలో అద్భుత ప్రతిభ కనబరిచి అజేయంగా నిలుచుట.

ఫలితాంశములు	వాస్తవములు
	❍ చాలాకాలం తర్వాత ప్రపంచర్యాపిడ్ చెస్ టోర్నమెంట్ లో భారతగ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ విజేతగా నిలిచినాడు ❍ బ్యాడ్మింటన్‌లో సింధు/సైనా నెహ్వాల్‌లు అప్రతిహాత విజయాలు సాధించినారు ❍ ప్రపంచ ఓపెన్ సిరీస్‌లో తెలుగుతేజం కిడాంబి శ్రీకాంత్ విజయం సాధించినారు. ❍కామన్‌వెల్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో పురుషుల, మహిళల 10 మీ॥ ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత క్రీడాకారులు 4 స్వర్ణపతకాలు గెలిచినారు.
❍ రైలు, విమాన ప్రమాదములు	❍ ఉత్తర్‌ప్రదేశ్‌లో మీరట్–లక్నో రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్, కలింగ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పి తీవ్ర ప్రాణ నష్టం కలిగినది. ❍ ఫిబ్రవరి 18లో విమానం కూలి రష్యాలో 70 మంది మరణించినారు.
❍ తెలంగాణ రాష్ట్రం పురోభివృద్ధి సాధించుట	❍ దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయుట. 1. గొల్ల కురుమలకు గొర్రెలపంపిణీ పథకం 2. రైతులకు 24 గం॥ విద్యుత్ సరఫరా 3. హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రారంభించుట 4. మిషన్ కాకతీయ, మీషన్ భగీరథ పథకాల అమలు 5. తెలంగాణ పథకాలకు దేశంలో మరియు విదేశాలలో పేరు ప్రతిష్టలు వచ్చినవి.
❍ ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుట	❍ పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నిధులు మరియు కేంద్ర ప్రభుత్వ నిధులపై తీవ్ర విభేదాలు ఏర్పడినవి. కేంద్రం నుండి నిధులు విడుదలకాక అక్కడి ప్రజలు ఉద్యమించినారు.
❍ అధిక సాంకేతిక పరిజ్ఞానంతో సమస్యలు తప్పకపోవచ్చు	❍ ఇటీవల బ్లూవేల్ అనే వీడియోగేమ్‌నకు బానిసై భారత్‌తోపాటు ప్రపంచంలోని పిల్లలు మరియు యువత ఆత్మహత్యలకు పాల్పడినారు.
❍ అధికార పార్టీలలో అంతర్గత విభేధాలు, పరోక్ష నిరసనలు	❍ మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్‌లలో అధికారపార్టీల మధ్య అంతర్గత విభేదాలు, నిరసనలు తెలుపుట.

ఫలితాంశములు	వాస్తవములు
❍ జల ప్రమాదములు	❍ అక్టోబర్ 17లో ఫ్రెంచ్ ఆర్మికి సంబంధించిన విమానం అట్లాంటిక్ సముద్రంలో మరియు నవంబర్ 17లో అమెరికా నావికాదళ విమానం ఫిలిపైన్ సముద్రంలో కూలిపోయినది.
❍ మాదకద్రవ్యాల వినియోగం విచ్చలవిడిగా కొనసాగుట	❍ హైదరాబాద్‌లోని పాఠశాలలో,ల కళాశాలల్లో, యూనివర్సిటీలలో విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడుట. తెలుగు సినిమా పెద్దలు కూడా ఇందులో భాగస్వామ్యము కలిగి ఉండి పోలీస్ విచారణను ఎదుర్కొన్నారు.
❍ ఉత్తరాదిలో పాతశత్రువులు కొత్త మిత్రులుగా మారడం	❍ బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, లాలూ ప్రసాద్‌యాదవ్‌తో కలిసి ఏర్పాటుచేసిన ప్రభుత్వం రాజీనామా చేసి తిరిగి పాత మిత్రులు బిజెపితో కలిసి నితీష్‌కుమార్ ప్రభుత్వం ఏర్పాటుచేయుట
❍ భారత ప్రభుత్వం ఒకానొక నిర్ణయంతో తామొకటి తలచినా దైవమొకటి తలచినట్లుగా పరిణమించుట	❍ గత డిసెంబర్‌లో నోట్లరద్దు మరియు జూన్ నుండి ప్రవేశపెట్టిన జియస్‌టి వలన ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోవుట
❍ విదేశీ వ్యవహారాలు, విదేశీ లాభాలు వృద్ధి చెందుట	❍ భారత ప్రధాని నరేంద్రమోదీ జర్మనీ, ఫ్రాన్స్, నెదర్లాండ్, స్విట్జర్లాండ్, యుఏఇ, ఇంగ్రాయిల్ తదితర దేశాల పర్యటనలవలన మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో విదేశీ పెట్టుబడులకు స్థానం కల్పించినందున విదేశీ మారక నిల్వలు పెరిగినవి. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు జపాన్ అధికమొత్తంలో ఋణం అందించినది.
❍ న్యాయవ్యవస్థలో కొన్ని అపవాదులు	❍ భారత న్యాయవ్యవస్థలోని అత్యున్నత సుప్రీం కోర్టులోని 4 న్యాయమూర్తులు ప్రధాన న్యాయమూర్తి నిర్ణయాలపై సంచలన ఆరోపణలు చేస్తూ పత్రికలకు ఇంటర్వ్యూలు ఇచ్చినారు. ఇది న్యాయవ్యవస్థలో ఒక మచ్చగా ఏర్పడినది.
❍ మతపరమైన వివాదాలు/ ఒక దురాచారం దిశగా ప్రభుత్వ ఆలోచనలు	❍ ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ముస్లిం మహిళల విడాకులకు సంబంధించి తెచ్చిన త్రిపుల్ తలాక్ బిల్లుపై వివాదాలు ఏర్పడినవి. ప్రభుత్వం ఇట్టి దురాచారాన్ని రూపుమాపుటకు ప్రయత్నం చేయడం.

ఫలితాంశములు	వాస్తవములు
❍ అంతరిక్ష పరిశోధనలు విజయవంతం	❍ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ద్వారా వివిధ దేశాలకు సంబంధించిన (101) మరియు భారతదేశానికి సంబంధించిన (3) మొత్తం 104 ఉపగ్రహాలు అంతరిక్ష కక్ష్యలో విజయవంతముగా ప్రవేశపెట్టి ప్రపంచరికార్డు సృష్టించింది. ❍ 2018 జనవరిలో పియస్ఎల్వి ద్వారా 31 ఉపగ్రహాలను ఒకేసారి అంతరిక్షంలో విజయవంతంగా ప్రవేశపెట్టింది.
❍ హింసాయుత సంఘటనలు, పంజాబ్‌లో కొంత అశాంతి	❍ దేరాసచ్ఛాసౌధీ సిక్కు మత గురువు గురురాంరహీం సింగ్ (దేరాబాబా) పై సిబిఐ కోర్టు విధించిన శిక్షపై పంజాబ్‌లో హింసాయుత సంఘటనలు జరిగి రూ. కోట్లలో ఆస్థినష్టం మరియు ప్రాణ నష్టం జరిగింది. కొన్ని చోట్ల కర్ఫ్యూ విధించబడినది.
❍ అగ్రరాజ్యంలో జల ప్రమాదాలు	❍ సెప్టెంబర్ 17 మాసంలో అమెరికాలోని ఫ్లోరిడా, జార్జియా మరియు కరోలినాలలో వచ్చిన ఇర్మాహరికేన్ వలన సుమారు 40 మందికిపైగా మరణించినారు. మరియు అపార ఆస్థి నష్టం కలిగినది.
❍ సరిహద్దు దేశాధ్యక్షునికి అరిష్టం.	❍ పాకిస్తాన్ చరిత్రలో తొలిసారి అవినీతి ఆరోపణలపై ఆ దేశ ప్రధాని నవాజ్‌షరీఫ్ పదవీచ్యుతుడైనాడు.
❍ దక్షిణాది రాష్ట్ర రాజకీయ పరిస్థితి, నాయకత్వం ఆగమ్య గోచరం	❍ తమిళనాడులో పన్నీర్‌సెల్వం, పళనిస్వామి వర్గాలు ఏకమైనా సరియైన నాయకత్వం లేకపోవుట, తమిళనటులు రజనీకాంత్ మరియు కమల్‌హాసన్‌లు రాజకీయ పార్టీలను ప్రకటించుట.
❍ ప్రముఖులకు కారాగారము	❍ దాణా కుంభకోణంలో సిబిఐ కోర్టు బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్‌యాదవ్‌కు జైలుశిక్ష.
❍ అగ్రదేశంతో ఆత్మీయత, అభిమానం, స్నేహ బాంధవ్యాలు బలపడుతాయి.	అమెరికాతో వాణిజ్య, సైనిక వ్యవహారాలలో సఖ్యత ఏర్పడుట, మోదీకి, ట్రంప్ స్నేహ హస్తం అందించుట.
❍ ప్రపంచానికి ఉగ్రవాదం పెను సవాలు కానుంది	స్పెయిన్, ఆఫ్గనిస్తాన్, ఈజిప్టు, ఫ్రాన్స్, సిరియా, పాకిస్తాన్ తదితర దేశాలతో తీవ్రవాదదాడులు ఆస్తి, ప్రాణ నష్టాలు ఏర్పడినవి.
❍ జలవిషయమై దక్షిణాది రాష్ట్రాలలో అంతఃకలహాలు	❍ కావేరినది నీటి విషయమై తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మధ్య మరియు కృష్ణ నది నీటి విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కలహాలు ఏర్పడినవి.

❍	బ్యాంకు కుంభకోణాలు	నీరద్‌మోదీ వ్యవహారంతో పాటు పలు బ్యాంకుల కుంభకోణాలు బయటపడడం.
❍	భూకంపల వల్ల ప్రమాదాలు పశ్చిమదిశ దేశాలకు అరిష్టం	మెక్సీకో భూకంపంతో పాటు ప్రపంచదేశాలలోని పలు ప్రాంతాలలో భూకంపాలు ప్రాణ, ఆస్తి నష్టాలు
❍	ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని సమస్యలు ఉత్పన్నం కావచ్చును	అధికార, ప్రాంతీయ పార్టీల మధ్య విభేదాలు, హోదా కోసం పోరాటం తీవ్రతరం
❍	తెలంగాణాలో భూములరెట్లు పెరిగే అవకాశం	ప్రస్తుత పరిస్థితుల్లో భూముల రెట్లు ఆకాశానికి అంటడం

ఒక్కసారి ఆలోచించండి

పండితులు, విజ్ఞులు, జ్యోతిష పరిశోధకులు, పాఠకులకు సవినయ విజ్ఞాపన

భారతదేశము వేద విజ్ఞానానికి నిలయము. ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించిన ఘనత మన సంస్కృతి శాస్త్ర సాంప్రదాయాలది. పంచాంగ విజ్ఞానమనగా ఖగోళ విజ్ఞానము ఎక్కడో ఉన్న రవి, చంద్ర, కుజాది గ్రహాల గణన చేసి పంచాంగ గణితము చేయుచున్నాము. అనగా ఖగోళ విజ్ఞానమనేది సశాస్త్రీయము మరియు ప్రత్యక్షము. అందుకే 'ప్రత్యక్షం జ్యోతిష శాస్త్రం చంద్రార్కౌ యత్ర సాక్షిణౌ" అన్నారు. ఈ విధంగా ప్రత్యక్ష ఫలము మరియు సూర్య చంద్రల సాక్షితా ఉన్న జ్యోతిషం పంచాంగ గణితం కూడా ప్రత్యక్ష ఫలదాయకం కావలెను. మరి ఎందుకు ఈ పంచాంగములలో వ్యత్యాసం, పండుగలలో విభేదములు వచ్చుచున్నవి. ఎవరు గణితం చేసినా తిథ్యాదులు, సూర్యచంద్రుల వ్యత్యాసమే కదా. ఒక గణితము వారికి ఒక సూర్యుడు, మరొక గణితము వారికి మరొక సూర్యుడు ఉండడు కదా. కనుక ఇద్దరికీ ఒకే సూర్యచంద్రులైనపుడు ఒకే గణితము, ఒకే ఫలితము రావలెను. (గణిత విషయములలో) ఎందుకీ గందరగోళము. అయోమయ పరిస్థితి పండుగలలో వ్యత్యాసము. ఒక్కసారి ఆలోచిస్తే. ప్రస్తుతము మనకు అందుబాటులో ఉన్న పంచాంగములు మూడు విధములుగా అనగా గణిత విబేధాల ద్వారా వచ్చుచున్నవి. అన్నింటికి ఒకే సిద్ధాంతము (సూర్యసిద్ధాంతము).

అయిననూ కాలానుక్రమంగా గణిత విధానాలు మారినవి. ఆ గణిత విధానాలు

1. గ్రహ లాఘవీయ పద్ధతి 2. గణకానంద పద్ధతి 3. దృక్ పద్ధతి

గ్రంథ స్వీకరణ బేధం చేత, గణిత పద్ధతులు వివిధ రకాలుగా ఉన్నవి. అందుచేత తిథులలో వ్యత్యాసము వచ్చుచున్నది. మరి ఈ పద్ధతులలో ఏది ఆచరణీయము, ఏది వాస్తవము. ఏది ప్రత్యక్ష ఫలదాయకము. అనాదిగా భారతీయ సంస్కృతిపై విపరీతమైన దాడి జరుగుతూనే ఉన్నది. ఒకవైపు హైందవ ధర్మమునకు విఘాతము కలిగించుచూ, మత మార్పిడులకు పాల్పడు వారు కొందరు. హింసాయుత విధానంతో తమ సంఖ్య పెంచుకుంటూ ధర్మాన్ని భ్రష్టు పట్టించాలనుకునే వారు కొందరు. వేద విజ్ఞానము, జ్యోతిషము మూఢనమ్మకమను వారు మరికొందరు. ఇతర ధర్మాల వారికి ఒకే రోజు ఒకే పండుగ ఉంటుంది. మరి మీకు ఎందుకు ఈ విభేదమని హేళన చేస్తూ విమర్శించేవారు కొందరు. ఈ విధంగా ముప్పేటదాడి జరుగుతున్న ఈ తరుణంలో పండుగలలో ఈ విధమైన ఆయోమయం సృష్టించడం ఎంతవరకు న్యాయము? ఎంత వరకు సబబు ? మీరే ఆలోచించండి. ఖగోళంలో ఉన్నది సూర్యుడు ఒక్కడే. చంద్రుడు ఒక్కడే. మరి అలాంటప్పుడు ఒకే పంచాంగ గణితం ఉండాలనేది మా అభిప్రాయం.

శ్రీ సీతారామచంద్ర పరబ్రహ్మణే నమః

స్వస్తిశ్రీ విళంబినామ సంవత్సర ఫలితాంశములు

శాలివాహన శకం 1940

ఈ సంవత్సరములో పాలకులు కఠిన నిర్ణయాలు తీసుకుంటారు. దేశము-సంస్కృతి-సాంప్రదాయాలకు శ్రద్ధ తీసుకుంటారు. సరిహద్దు దేశాలతో కొంత యుద్ధభయము కనపడుచున్నది. సస్యానుకూల వర్షములు కురియును. అర్ఘాధికంగా పంటలు పండును. ఒకచో అతివృష్టి, ఒకచో సామాన్య వర్షము. చైత్ర వైశాఖమాసంలో అధిక ఊష్ణము. జ్యేష్ఠ, ఆషాఢములలో తొలకరి, ఈ సంవత్సరము అధిక జ్యేష్ఠ మాసము- శ్రావణ, భాద్రపద, ఆశ్వీయుజ మాసములలో సస్యానుకూల వర్షములు. నదీనదములలో కొంతవరకు నీరు వచ్చును. కార్తీక, మార్గశిర మాసములందు శీతాధిక్యము, పుష్యమాఘముల యందు చలితీవ్రత, అతిశీతలము. ఫాల్గుణము నందు సమశీతలము.

ఈ సంవత్సరము రాజు రవి, రాజు వాహనము గజము మంత్రి శని, సేనాధిపతి శుక్ర, సస్యాధిపతి నీరసాధిపతి చంద్ర, అర్ఘాధిపతి శుక్ర, మేఘాధిపతి శుక్ర, గోధుమలు, యవలు, తెలుపు, పంటలు బాగుగా పండును. బంగారు, వెండి మరింత ప్రియం. బ్యాకింగ్ వ్యవస్థ వృద్ధి చెందుతుంది. వైద్య విజ్ఞాన రంగముల యందు విశేష ఖ్యాతి. ఉగ్రవాద ప్రాబల్యము. ప్రకృతి ప్రళయము. ప్రకృతి పరిరక్షణకు దేవతా వృక్షములను సంరక్షించుట, పోషించుట ప్రతి మానవుని కర్తవ్యము.

అబ్దత్రయ నిరూపణ ఫలములు

అధాస్మిన్ లోకవ్యవహారార్థం చాంద్రమానాబ్ధో, గ్రాహ్యః చాంద్రమానేన చైత్ర శుద్ధ పాడ్యమి ది.18.3.2018 భానువారం ప్రభృతి శ్రీవిళంబినామ సంవత్సరః శేషాచలస్య దక్షిణ దేశే సౌరమానాబ్ధో గ్రాహ్యః సౌరమానేన చైత్ర బ.త్రయోదశి స్థిరవాసర ప్రభృతి పునః రవి మేష సంక్రమణ పర్యంతం శ్రీవిళంబినామ సంవత్సరః వింధ్యస్య ఉత్తరదేశే బార్హస్పత్యమానేన శ్రీ సాధారణనామ సంవత్సరః సర్వత్ర గురూదయ వశాత్ వైశాఖాబ్దోగ్రాహ్యః

సృష్ట్యాది విచారము

సృష్ట్యాది గత సౌరాబ్దములు	195,58,85,119
వర్తమాన మహాయుగ గతాబ్దములు	38,97,218
కల్యాది గత సంవత్సరములు	5,119
శాలివాహన శక గతాబ్దములు	1,940
శ్రీమచ్ఛంకర భగవత్పాద పూజ్యావతార గతాబ్దములు	2,090
శ్రీమద్రానుజావతార గతాబ్దములు	1001
శ్రీమత్ మధ్వాచార్యావతార గతాబ్దములు	898
హూణ సంవత్సరములు	2018-2019
ఫసలి గతాబ్దములు	1427-1428
హిజరీ గతాబ్దములు	1438-1439
భారత స్వాతంత్ర్య శక సంవత్సరములు	71-72
ప్రభవాది గతాబ్దములు	31

అస్య సమస్త కళ్యాణ భాజనస్య సకల శ్రౌత స్మార్త నిత్యకర్మానుష్ఠాన క్రియాతంత్రస్య వ్యవహార హేతు భూతస్య శ్రీ విళంబినామ సంవత్సర నిరయన దృక్సిద్ధ సిద్ధాంత పంచాంగమ్। కామ్య కర్మానుష్ఠానే స్ఫుటఫల సాధనార్థం యంత్రోన్నత గ్రహైః సాధిత దృక్తుల్య నిరయన గ్రహరాశి ప్రవేశ వక్ర త్యాగోదయా స్తమయ నిర్ణయానిచ రాజాది నవనాయకానాం నిరూపణ ఫలానిచ శాస్త్ర ప్రకారేణ సాంప్రదాయ విషయాన్యన్యానిచ యథామతి లిఖ్యంతే॥

నవనాయక నిర్ణయము

నం.	ఆధిపత్యము	అధిపతి
1	రాజు	రవి
	వాహనము	గజము
2	మంత్రి	శని
3	సేనాధిపతి	శుక్ర
4	సస్యాధిపతి	చంద్ర
5	ధాన్యాధిపతి	రవి
6	రసాధిపతి	బుధ
7	నీరసాధితిపతి	చంద్ర
8	అర్ఘాధిపతి	శుక్ర
9	మేఘాధిపతి	శుక్ర

ఉపనాయకులు

1. దైవజ్ఞుడు	శుక్ర	11. దేవాధిపతి	చంద్ర	21. స్త్రీణాంఅధిపతి	శుక్ర
2. పురోహితుడు	కుజ	12. నరాధిపతి	శుక్ర	22. కోశాధిపతి	కుజ
3. గణకుడు	బుధ	13. గ్రామాధిపతి	శుక్ర	23. యుద్ధాధిపతి	శుక్ర
4. జంగమాధిపతి	చంద్ర	14. వస్త్రాధిపతి	బుధ	24. ఛత్రాధిపతి	చంద్ర
5. పశుపాలకుడు	యమ	15. రత్నాధిపతి	శుక్ర	25. అజాధిపతి	శుక్ర
6. స్థానసంరక్షకుడు	గోపాల	16. వృక్షాధిపతి	రవి	26. వ్యవహారాధిపతి	చంద్ర
7. పరీక్షకుడు	చంద్ర	17. సావనవర్షాధిపతి	కుజ	27. వ్యాపారాధిపతి	శుక్ర
8. అశ్వాధిపతి	శని	18. సర్పాధిపతి	బుధ	28. వర్షాధిపతి	బుధ
9. గజాధిపతి	కుజ	19. మృగాధిపతి	శుక్ర	29. శుభాధిపతి	రవి
10. పశ్వాధిపతి	శుక్ర	20. జగల్లగ్నాధిపతి	శుక్ర	30. తటాకాధిపతి	శుక్ర

కందాయ ఫలములు

1.	అశ్విని	**0-1-2**	10.	మఖ	**3-1-4**	19.	మూల	**6-1-1**
2.	భరణి	**3-2-0**	11.	పూఫ	**6-2-2**	20.	పూ.షా	**1-2-4**
3.	కృత్తిక	**6-0-3**	12.	ఉ.ఫ	**1-0-0**	21.	ఉ.షా	**4-0-2**
4.	రోహిణి	**1-1-1**	13.	హస్త	**4-1-3**	22.	శ్రవణం	**7-1-0**
5.	మృగశిర	**4-2-4**	14.	చిత్త	**7-2-1**	23.	ధనిష్ఠ	**2-2-3**
6.	ఆర్ద్ర	**7-0-2**	15.	స్వాతి	**2-0-4**	24.	శతభిషం	**5-0-1**
7.	పునర్వసు	**2-1-0**	16.	విశాఖ	**5-1-3**	25.	పూ.భా	**0-1-4**
8.	పుష్యమి	**5-2-3**	17.	అనూరాధ	**0-2-0**	26.	ఉ.భా	**3-2-2**
9.	ఆశ్లేష	**0-0-1**	18.	జ్యేష్ఠ	**3-0-3**	27.	రేవతి	**6-0-0**

ఫలము: మొదటి సున్న వ్యాధి, రెండవ సున్న మనోవ్యధ, మూడవసున్న హాని, మూడు సున్నలు నిష్ఫలము, మొత్తం సంఖ్యలను కలిపి మూడుచే భాగించగా బేసి సంఖ్య ధనలాభము ను, సరిసంఖ్య సమలాభమును, సున్న వచ్చిన నిష్ఫలమును కలుగుజేయును. ఒక్కొక్క కందాయము నాలుగు మాసముల వరకు ఫలము లొసంగును.

నక్షత్రరీత్యా సంవత్సర ఫలము

అశ్విని	పుష్యమి	స్వాతి	అభిజిత్	రాజగౌరవము
భరణి	ఆశ్లేష	విశాఖ	శ్రవణం	భయం-కలహప్రదం
కృత్తిక	మఖ	అ.రాధ	ధనిష్ఠ	యశోభూషణప్రాప్తి
రోహిణి	పూ.ఫ	జ్యేష్ఠ	శతభిషం	అనారోగ్యం
మృగశిర	ఉ.ఫ	మూల	పూ.భా	ఆరోగ్యప్రదం
ఆర్ద్ర	హస్త	పూ.షా	ఉ.భా.	ఆర్థికవృద్ధి
పునర్వసు	చిత్త	ఉ.షా	రేవతి	మనోవిచారము

రోగారోగ్యౌ పుణ్యపాపౌ లాభాలాభౌ జయాజయౌ
సుఖదుఃఖే వృద్ధి హీనాః ఆదాయ వ్యయ సంజ్ఞికౌ

ఆదాయ వ్యయములు-రాజ పూజ్య అవమానములు

రాశులు	ఆదాయం	వ్యయం	రా.పూ.	అవమానం
1. మేషం	**2**	**14**	**5**	**7**
2. వృషభం	**11**	**5**	**1**	**3**
3. మిధునం	**14**	**2**	**4**	**3**
4. కర్కాటకం	**8**	**2**	**7**	**3**
5. సింహం	**11**	**11**	**3**	**6**
6. కన్య	**14**	**2**	**6**	**6**
7. తుల	**11**	**5**	**2**	**2**
8. వృశ్చికం	**2**	**14**	**5**	**2**
9. ధనుస్సు	**5**	**5**	**1**	**5**
10. మకరం	**8**	**14**	**4**	**5**
11. కుంభం	**8**	**14**	**7**	**5**
12. మీనం	**5**	**5**	**3**	**1**

వర్ష,జగల్లగ్న చక్రములు ఫలములు

చ బు ర శు			
	వర్షలగ్న కుండలి 17.3.18 సా.6.41		రా
కే			
కు శ		గు	ల

ల- ఉ.ఫ. 4	గు- విశా 3
ర-పూ.భా.4	శు - రేవ 1
చ-పూ.భా.4	శ- పూషా 1
కు-మూల 2	రా - ఆశ్లే 1
బు-రేవ 2	కే -శ్రవ 3

బు చ	ర శు	ల	
	జగల్లగ్న కుండలి 14.4.18 ఉ.8.13		రా
కే			
కు శ		గు	

ల- కృత్తి 3	గు- విశా 3
ర-అశ్వి 1	శు -భర 3
చ-ఉ.భా. 1	శ- పూషా 1
కు-పూషా 3	రా - ఆశ్లే 1
బు-ఉేభా 3	కే - శ్రవ 3

ఈ సంవత్సరము వర్షజగల్లగ్నములను పరిశీలించి చూడగా ... వర్షలగ్న కుండలి పరిశీలన : - వర్షలగ్నము - కన్యాలగ్నము - కన్యాలగ్నమునకు యోగకారకులు - బుధుడు, పాపులు- కుజ, గురు, చంద్ర, శుభులు - బుధ, శుక్రుడు.

లగ్న రాజ్యాధిపతి బుధుడు సప్తమస్థానములో భాగ్య ధనాధిపతిఐన శుక్రునితో కలిసి ఉండుట. ఇచట ద్వితీయ భాగ్యాధిపతి శుక్రుడు ఉచ్ఛ స్థానగతుడగుట గమనించాలి. ఈ శుక్రుడు అంశతో ధనురాశిలో రాహువుతో కలిసి ఉండుట. శుక్రుడు నవనాయకులలో సేనాధిపతి. ఇక తృతీయ అష్టమాధిపతిఐన అంగారకుడు చతుర్థ కేంద్రములో పంచమ, షష్ఠాధిపతి ఐన శనితో కల్సి ఉండుట. చతుర్థ సప్తమాధిపతి ఐన గురువు ద్వితీయమున స్థితి చెంది ఉండుట. పంచమ షష్ఠాధిపతిఐన శని అష్టమాధిపతిఐన కుజునితో యుతి చతుర్థి కేంద్రమున. లాభాధిపతి చంద్ర సప్తమమున మరియు వ్యయాధిపతి అయిన రవి కూడా సప్తమ కేంద్రమున స్థితి చెంది ఉండుట. అంశలో లగ్నాధిపతి బుధ మిత్ర క్షేత్రమైన మకరమున, అంశ మీనాంశ అగుటయు, శుక్రుడు ధనురాంశయందు రాహువుతో కలిసి ఉండుటయే, శని సంహాంశయందు, గురువు మిధునాంశ యందు - చంద్రుడు స్వక్షేత్రం కర్కాంశయందు రవితో చేరి ఉండుట గమనించాలి. పంచమములో కేతువు.

ఇక లగ్నముపై బుధ, శుక్ర, రవి, చంద్రుల వీక్షణ లగ్నాధిపతికి నీచభంగము. బుధ, శుక్రుల కలయిక యోగ ప్రదము. షష్ఠ, ఆయు, రాజ్య భావములపై గురుదృష్టి. సప్తమ రాజ్యములపై కుజ వీక్షణ, షష్ఠ, రాజ్య భావములపై గురుదృష్టి. సప్తమ రాజ్యములపై కుజ వీక్షణ షష్ట, రాజ్య, లగ్నముపై శనిదృష్టి గురు, శుక్రుల పరివర్తన షష్ఠాష్టక స్థితి. కుజశనుల సమాగమము.

జగల్లగ్న కుండలి పరిశీలన : జగల్లగ్నము వృషభలగ్నము - అంశ లగ్నము మీనాంశ వృషభ లగ్నమునకు శుభులు- శని, బుధ, పాపులు - గురు, శుక్ర, చంద్ర, రాజయోగకారకుడు - శని. లగ్న, షష్ఠాధిపతి ఐన శుక్రుడు వ్యయంలో చతుర్థాధిపతితో కల్సి ఉండుట. ద్వితీయ పంచమాధిపతి బుధుడు లాభములో తృతీయాధిపతితో యుతి. తృతీయాధిపతి చంద్రుడు ద్వితీయ, పంచమాధిపతి బుధునితో కల్సి లాభములో ఉండుట చతుర్థాధిపతి రవి లగ్నాధిపతితో కలిసి వ్యయంలో స్థితి చెంది ఉండుట. సప్తమ వ్యయాధిపతి అంగారకుడు ఆయు స్థానములో భాగ్యరాజ్యాధిపతితో (శని) స్థితి చెంది ఉండుట. అష్టమ లాభాధిపతి గురువు 6వ స్థానంలో ఉండుట. ఇక భాగ్య రాజ్యాధిపతి శని అష్టమ స్థానంలో సప్తమాధిపతితో కలిసి ఉండుట. రాజ్య భావముపై శని వీక్షణ మరియు ద్వితీయ పంచమీ భావముపై శనివీక్షణ. లాభస్థానముపై ద్వితీయ, తృతీయ భావాలపై కుజవీక్షణ, వ్యయ, రాజ్య, ధన భావాలపై గురు దృష్టి.

చతుర్థాధిపతి ఐన రవి ఉచ్ఛాంశలో ఉండుట. మిత్రాంశ అయిన కుంభము నవాంశ అవటము. శుక్రుడు స్వ నవాంశలో, బుధుడు కూడా మిత్రాంశలో ఉండుట గమనించాలి. రాహువు తృతీయస్థానము మరియు కేతువు భాగ్య స్థానములో ఉండుట.

చైత్ర మాసంలో రవి, గురువుల షష్ఠాష్టక స్థితి, శని, కుజ యుతి తదనంతరము గురు, శుక్రుల సమ సప్తకస్థితి. రవి,శుక్రుల ద్విర్ద్వాశక స్థితి, వైశాఖంలో శని, కుజల ద్విర్ద్వాశక స్థితి. అనగా మంత్రి, పురోహితుల ద్విర్ద్వాదశక స్థితి అంతకు పూర్వం మంత్రీ, పురోహితుల యుతి, శని రాహువుల షష్ఠాష్టక స్థితి, జ్యేష్టంలో మంత్రీ, రాజుల (శని, రవి)

షష్టాష్టక స్థితి. తదనంతరము శని, రవుల సమసప్తకము, గురు,శని తృతీయ ఏకాదశ స్థితి 8.8.18 నుండి 5.11.18 వరకు రాహుకేతువుల ప్రభావము కాలసర్పయోగము. ఈ సంవత్సరము రాహు, కేతువుల ప్రభావము అధికము. గురువు రాశిత్రయ సంచారము – అతిచారము. ఈ విధమైన గ్రహస్థితి మరియు గ్రహణ ప్రభావములను పరిశీలించి చూడగా ఈ సంవత్సరము ప్రభువులు కఠిన నిర్ణయములు తీసుకుంటారు. కఠిన నిర్ణయములు తీసుకొనవలసిన పరిస్థితులు ఉత్పన్నము కావచ్చును. అంగ, వంగ, కళింగ ప్రాంతాలలో మోసపూరిత చర్యలు మరియు గుజరాత్, యమున పరిసర ప్రాంతాలలో మతపరమైన వివాదాలు ప్రబలవచ్చును. జల ప్రదేశ పరిసరప్రాంతాలు– స్త్రీ అధిపత్య ప్రాంతము, దేశాదులకు కొంత అరిష్టము. హరిద్వార్, కురుక్షేత్ర, హస్తినాపురం మొదలగు ప్రదేశాలలో విలాసవంతమైన చర్యలు – అవి వివాదమగుట. కాశ్మీర, హిమాచ్ఛాదిత ప్రదేశాలు, మ్లేచ్ఛ దేశాలు, కేదార ప్రాంతములలో పాలనాపరమైన కఠినచర్యలు, అశాంతి, జల ఉపద్రవాలు. నాసిక్, మాళవ, కొంకణ ప్రాంతాలలో ధార్మిక మానవత్వ పరిస్థితులు. ఉత్తర భారత ప్రజలు భక్తి–భారతీయ సంప్రదాయాలు మొదలగు విషయాలలో ఆసక్తి, వివాద మత ప్రదేశానికి శాశ్వత పరిష్కార చర్య. భాగీరథీ పరివాహక ప్రాంతాలకు మేలు జరుగు సూచనలు. ప్రభువులు దేశ (కేంద్ర) రాష్ట్ర ప్రభుత్వాలు తమ అధికారాన్ని, అధికార యంత్రాంగాన్ని సరియైన దిశలో నడిపిస్తారు. కఠిన నిర్ణయాలు తీసుకోకపోవటంలో వెనుకాడరు. కొంత వివాదస్పదము కాగలరు. న్యాయవ్యవస్థ కూడా కఠిన నిర్ణయాలు తీసుకునే పరిస్థితులు ఉత్పన్నము కావచ్చును. కఠిన నిర్ణయాలు తీసుకుంటారు. మతపరమైన వివాదాలకు శాశ్వత పరిష్కార చర్యలు. దేశము, ప్రపంచం గర్వించతగిన గుర్తింపు కల్గిన వ్యక్తులను దేశ చూస్తుంది. బంగారం మరింత ప్రియము, నిధులకు అనుకూలము, దైవ ప్రార్థనలు, భారతీయ సంస్కృతి. ఆధ్యాత్మిక మార్గము మొదలైన అంశాలు అభివృద్ధి. కొన్ని సందర్భాలలో కాలం వ్యర్థంగా గడుపుతారు రాజులు. డాబులకు, విలాసాలకు ధనవ్యయం తద్వారా విమర్శలకు గురి అవుట. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలపై ఆకస్మిక తనిఖీలు. నూతనాంశాల వెలుగు. సంవత్సరాంతంలో ఎన్నికల యోచన. ఒకచో మత కలహాలు. ఎవరెన్ని విధాలుగా భారత్‌ను అవస్థల పాలు చేయాలని ప్రయత్నించినా వారికి భంగపాటు తప్పదు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విద్యుక్త ధర్మాన్ని తాము నిర్వహిస్తాయి. విదేశీ వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. విదేశీ వాణిజ్యము ఇతర దేశాలతో సంబంధాలు వృద్ధి చెందుతాయి. వివాహ వ్యవస్థ, విడాకుల విషయంలో వివాదాలు, ప్రజలు, ఆరోగ్యము సాధారణ జీవన స్థితి మొదలైన విషయాలలో కొంత చికాకు కలిగించే పరిస్థితి – ప్రభుత్వాలు శ్రద్ధ తీసుకోవాలి. దేశ సార్వభౌమాధికారానికి కొంత ఇబ్బందులు కలిగించాలనే వారికి సరియైన గుణపాఠం ఆర్థిక వ్యవహారాలు, బ్యాంక్, జాతీయ సంపద మొదలైనవి అభివృద్ధి చెందుటకు మార్గము సుగమము. అయిననూ కొంత ఆందోళనకరముగా ఆర్థికస్థితి. ప్రజలు కామపీడుతులగు సూచనలు. తత్సంబంధిత నేరాలు అధికము. దౌత్య సంబంధాలు సఫలీకృతము. రవాణారంగంలో అపశృతులు. రోడ్డు ప్రమాదాలు అధికము. సాహిత్యరంగానికి కొత్త వెలుగు. సమాచార పత్రికారంగం వివాదాస్పదమగుట. విద్య, కాలేజీలు, విశ్వ విద్యాలయాలలో వివాదస్పద సంఘటనలు. రాష్ట్ర ప్రభుత్వము అనుసరిస్తున్న విధానాలు, వ్యవసాయం, గనులు, కట్టడాల విషయాలలో సఫలమగుట. పరిశోధనా సంస్థలు ప్రగతిపథంలో నడిచిననూ ఒక చిన్న అపశృతి దేశ అంతరిక్ష పరిశోధన అగ్రగామిగా నిలుచుట. శిశు సంక్షేమంలో కొంత వివాదము, విశాదము. మానసిక వైద్యులకు మనఃశాంతి, అంటు వ్యాదులు ప్రబలుట. పోటీ పరీక్షల నిర్వహణలో చక్కని మార్పులు. సమర్థవంతంగా నిర్వహించుట. యుద్ధంలో జయము. భారత సైనికులు శతృవులకు సింహస్వప్నమగుట. రోడ్డు, వైమానిక, రైలు ప్రమాదాలు, ప్రాణనష్టము. జలప్రమాదాలు. ప్రముఖ నాయకులకు అరిష్టము. ఆర్థిక నేరాలు, మోసాలు వెలుగు చూపుట, వైజ్ఞానిక పరిశోధనలు అభివృద్ధి చెందుట, మత పరమైన ప్రార్థనాస్థలాలు వివాదాస్పదం, గొడవలు. రాజరికం పార్లమెంటు అధికారాలతో అతిశ్రద్ధ అవసరం. కొంత సంఘర్షణ కనపడుతున్నది. దేశానికి, రాష్ట్రానికి ఇతర దేశాలద్వారా ఆదాయవనరులు–నూతన చట్టాల ఆవిష్కరణ.

అంతర్గత శతృవులు అధికమగుట. అగ్ని ప్రమాదాలు. యుద్ధ పరిస్థితి. ఒకానొక సమయంలో యుద్ధం పొంచి ఉండే స్థితి. స్త్రీ సమాజానికి పెద్ద పీడ. ఆకస్మిక దుర్ఘటనలు. పోలీసులు తమ విధులు సక్రమంగా నిర్వహించుట. చేతినిండా పని, రసాయన కర్మాగారాలలో అగ్ని ప్రమాదాలు. నూతన ఉద్యమాలు మళ్ళీ తెరపైకి చల్లారిన ఉద్యమాలపై పెట్రోలు పోసే వారిని గమనించుట. భాష సమాచారము, పత్రిక, రాయభారాలు, గ్రంథాలయాలకు సమాచార నిపుణత, నూతన విద్యలపై ప్రత్యేక శ్రద్ధ. భారతదేశం కొన్ని ఒప్పందాల విషయంలో ఆచితూచి అడుగువేయాలి. కళాకారులకు అనుకూలం రాణించుట, అవార్డులు. కళలకు పెద్దపీట. వినోద ప్రదేశాలలో వివాదాలు. కార్మిక కర్షకులకు కొన్ని అనుకూల నిర్ణయాలు. దేశంలో తక్కువ శ్రమతో ఎక్కువ లాభాన్ని పొందాలనే ఆలోచనలు అధికమగుట. జూదగృహాలు, వ్యసన గృహాలపై కఠిన చర్యలు. వైద్యరంగంలో క్రొత్త మందులు కనుగొనుట. వరద బీభత్సం, ప్రకృతి వైపరీత్యాలు, సామాజికంగా శాంతి లోపించుట. ఒకానొక సమయంలో యుద్ధము తప్పదు అను పరిస్థితి. నూతన కుంభకోణాలు. ఆర్థికమోసాలు వెలుగు చూసుట. భారతదేశంతోపాటు అగ్రదేశము, ప్రక్క దేశాలకు కూడా ఉగ్రవాద పరిస్థితులకు లోనగుట. కర్మభూమి, తపో భూమి అయిన భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ. ఆధ్యాత్మికవేత్తలకు, కళాకారులకు సాహితీవేత్తలకు విశేష ఖ్యాతి, భాషకు పెద్దపీట, సమాజానికి, దేశానికి ఏమైనా మేలు చేయాలని సదాలోచనలు, విద్యాలయంలో వివాదాలు. ప్రముఖులకు పదవీచ్యుతి. ఈశాన్య, ఆగ్నేయ, దక్షిణ రాష్ట్రాలలో జల, వాయు, భూ ఉపద్రవాలు. ప్రముఖులకు ప్రాణ సంకటం. దేశ ఆర్థిక స్థితి ఒకానొక సమయంలో కించిత్ ఆందోళనకరం. ఆలయాలలో అద్భుతాలు. మతపరమైన వివాదాలు. యతులకు అగ్నపరీక్ష. తెలంగాణా అభివృద్ధిపథంలో నడుచుట. అగ్రనాయకునకు అగ్రతాంబూలం. అయితే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలలో అమాత్యులు అభాసుపాలగుట. మహిళలకు పెద్దపీట. ఉన్నతస్థాయి లభించుట. భారత రక్షణ మరియు సైనిక వ్యవస్థ సమర్ధవంతంగా విధులు నిర్వహించుట. శ్వాసకోశ సంబంధ సమస్యలు ప్రబలమగుట. అగ్రదేశంలో అనేక అరిష్ట సూచనలు. నూతన రాజకీయ సమీకరణలు ఉహించని ప్రదేశాలలో ఉహకందని పరిణామాలు క్రీడలలో రాణింపు, స్త్రీలు మనదేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తారు. భారత్ ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండవలసిన పరిస్థితి. సరిహద్దు దేశాలతో తలనొప్పి. చైనా దేశంలో చికాకులు (రాజకీయ, సామాజిక ఆర్థిక) ఒకదేశ అగ్రనాయకునికి అరిష్టం (సరిహద్దుదేశం) దేశ, సామాజిక వ్యతిరేకులను సమర్ధవంతంగా ఎదుర్కొని తగిన గుణపాఠము. చైనా నీచబుద్ధి, అగ్ర దేశంలో భారత్‌కు అగ్రతాంబూలం, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ దేశాలలో కొంత ఆర్థికపరమైన చికాకులు. రాజకీయ, సామాజిక అశాంతి. అమెరికా, కెనడాలలో అశాంతి. ఆమెరికాకు కొన్ని దేశాలతో సంబంధాలు వికటించుట, హింసాయుత వాతావరణం. అగ్రదేశంలో ప్రకృతి విలవిల. అధికార పార్టీకి అందలము. భారత్‌కు ఈశాన్య (పదేశాలలో ఉండే దేశాలకు కొంత అశాంతి. మతపరమైన సరిహద్దు దేశంలో అనేక అరిష్టాలు. ప్రపంచానికి జ్ఞానాన్ని చూపించే దేశం భారత్. తీవ్రవాదుల నుండి, శతృదేశాల నుండి రక్షణ కొరకు ప్రతిభారతీయుడు దైవధ్యానం తప్పనసరి. దేశ శ్రేయస్సుకు ప్రతివ్యక్తి తన నిత్య జీవితంలో కనీసం 10 నిమిషాలు కేటాయించాలి. భవిష్యత్తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలని అందించాలి. ప్రకృతి–పర్యావరణాన్ని రక్షించుకోవాలి. ఆ బాధ్యత మన అందరిది. దేవతావృక్షాలని సంరక్షించాలి, పోషించాలి. మారేడు, వేప, మామిడి, ఉసిరి, మేడి, రావి, మోదుగు, జిల్లేడు, మర్రి మొదలైన వృక్షాలని సంరక్షిస్తే, అనేక సమస్యలకు పరిహారం లభిస్తుంది. వర్షములు పట్టణాలలో ఉత్సాహము, పల్లెలో కొంత నిరుత్సాహము కల్గించును. కేంద్ర–రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య సంఘటనలు, కొత్త సమీకరణలు, బద్ధ శతృవులు సైతం మిత్రులుగా మారడం ఆశ్చర్యకర విషయం. చక్కని వర్షాలు కురవాలి. ప్రతి మొక్కకి ప్రతిగొంతుకి నీరు అందాలి. స్త్రీలు గౌరవింపబడాలి. మాతా పితరులను ఆదరించాలి. రామానుగ్రహం –సమస్త జనులకు ఉండాలని ప్రార్థిస్తూ...

ధర్మస్య విజయోస్తు, అధర్మస్య నాశోస్తు – రాజాధార్మికో విజయీ భవతు – లోకాఃస్సమస్తా సుఖినోభవన్తు.

పంచాంగకర్త.

చాంద్ర సౌరమానములచే శ్రీ విళంబినామ సం॥ర ఫలమ్

శ్లో॥ విళంబి వర్షేశ్వరి బృందరోగైః సల్పార్ఘన్ వృష్ట్యాపిచ చోర సంఘైః ।
నిస్వాః ప్రజా స్సత్వ విహీన మానావావిః విదేగాః స్వోదర పూరణాయ ॥

ఈ సంవత్సరము విళంబినామం అయినందున శతృవులు, రోగములు, తక్కువ వర్షము, తక్కువ వెలల వలన ప్రజలకు కష్టములు కలుగును. మరియు చోరభయము ఎక్కువగును ప్రజలు ధనహీనులు అగుచు బలహీనులు అగు అవకాశం గలదు. మానహీనులై భుక్తి కొరకు పరదేశములకు (అనగా జన్మస్థలము వదలి) పయనమగు అవకాశము కలదు.

బార్హస్పత్యమానముచే సాధారణ నామ సం॥ర ఫలమ్

శ్లో॥ జల వృష్టికరాః పయోధరాః పశువృద్ధి స్సుఖినోఖిలా నరాః ।
క్షితిపా నిరతా నమత్సరే నతి సాధారణ నామ్ని వత్సరే ॥

బార్హస్పత్యమానముచే ఈ సం॥ సాధారణ నామము అగుటచే మేఘములు చక్కగా విశేషముగా వర్షించును. పశువులు వృద్ధి చెందును. నరులు సుఖవంతులగుదురు. రాజులు శాంతచిత్తులై కోపము లేక యుందురు.

సర్వత్ర గురూదయముచే వైశాఖాబ్ధి ఫలమ్

శ్లో॥ వైశాఖే ధర్మనిరతాః ప్రజాస్సుర్భూమిపా స్సదా ।
సంపూర్ణ ఫలదా ధాత్రి ద్విజాశ్చా ధ్వర తత్పరాః ॥

ఈ సంవత్సరము సర్వత్ర గురూదయముచే వైశాఖాబ్దిమగుటచే రాజులు ప్రజలు ధర్మాసక్తి కలిగి ఉందురు. భూమి సంపూర్ణ ఫలము నిచ్చును. ద్విజులు తమ స్వధర్మానుష్టమును కల్గి యాగములు నిర్వహించుదురు.

సావన వర్షాధిపతి కుజఫలమ్ (సావన సంఖ్య 122-384) (వర్షారంభము 17.7.2018 మంగళవారం)

శ్లో॥ అగ్నితస్కర రోగాస్యు ర్నృప విగ్రహతాభృశం ।
హతసస్యో బహువ్యాళో భౌమే వర్షాధిపే సతి ॥

ఈ సంవత్సరము సావన వర్షాధిపతి కుజుడు అయినందున రాజుల మధ్య విరోధమధికము. అగ్నిభయము. చోరభయము. రోగభయము అధికముగా ఉండును. పంటలు తక్కువగా పండును. సర్పభయం అధికము.

రాజా రవి ఫలమ్

శ్లో॥ అన్యోన్య వైరం క్షితిపాలకానాం నాత్యంబు ముంచంతి బలాహకాశ్చ ।
భూపాద్భయం శస్త్రభయం నరాణాం చోరాగ్ని భాధాబ్ద పతౌ దినేశే ॥

ఈ సంవత్సరము రాజు రవి అయినందున రాజులకు పరస్పర కలహాలు కలుగును. విశేషమై వర్షములు కురవక సమవృష్టి కల్గి ఉండును. ప్రజలకు రాజులవలన మరియు శస్త్రములవలన, విపత్తు ఏర్పడవచ్చును. చోర-అగ్ని బాధలు అధికముగా ఉండును.

రాజవాహనము గజము ఫలమ్

శ్లో॥ గజారూఢే వత్సరస్య సుభిక్షంచ ప్రజాసుఖం ।
వర్షకాలే సువృష్టిశ్చ సుఖిన సర్వజంతవః ॥

ఈ సంవత్సరము రాజవాహనము గజము అగుటచేత సకాలములో వర్షములు సుభిక్షము. ప్రజలు సర్వప్రాణులు సుఖము కల్గి ఉందురు.

మంత్రీ శని ఫలమ్

శ్లో॥ **మందవృష్టిర్మంద సస్యం సర్వేపాపరతా నరాః ।**

ప్రజాపీడా భవేన్నిత్యం సూర్యపుత్రస్య మంత్రితః ॥

ఈ సంత్సరము మంత్రి శని అగుట వలన సామాన్య వర్షములు కుఱియును. పంటలు మధ్యస్థముగా పండును. ప్రజలకు నిత్యము పీడ కలుగుచుండును.

సేనాధిపతి శుక్ర ఫలమ్

శ్లో॥ **యది సేనాధిపః కావ్యో నాల్పవృష్ట్యర్ఘ వృద్ధయః ।**

స్త్రీ పుంసయోస్సదా ప్రీతి రన్యోన్యమదనోత్సవైః ॥

ఈ సంవత్సరము శుక్రుడు సేనాధిపతి అగుట వలన స్వల్ప వర్షము కురియును. వస్తువులు ధరలు పెరుగును. స్త్రీ పురుషులు పరస్పరము కామకేళియందు ఆసక్తి కల్గి ఉందురు.

పూర్వ సస్యాధిపతి చంద్ర ఫలమ్

శ్లో॥ **జలధాన్యాని సర్వాణి స్థలధాన్యాని యానిచ ।**

వృక్ష సస్యాభివృద్ధిస్స్యాచ్చంద్రే సస్యాధిపే సతి ॥

ఈ సంవత్సరము చంద్రుడు సస్యాధిపతి అయినందున నీటి పంటలును, మెట్టు పంటలును విశేషముగా ఫలించును. సస్య వృద్ధియు మరియు వృక్షములకు మేలు కలుగును.

అపర సస్యాధిపతి రవి ఫలమ్

శ్లో॥ **గోధూమ యవముఖ్యాని కుళుత్థ చణకానిచ। సమృద్ధాని భవిష్యంతి రవౌ సస్యాధినాయకే ॥**

ఈ సంవత్సరము రవి అపర సస్యాధిపతి అగుటవలన గోధుమ, యవలు, ఉలువలు, సెనగలు మొ॥గు ధాన్యములు పూర్ణముగా పండగలవు.

ధాన్యాధిపతి రవి ఫలమ్

శ్లో॥ **మధ్య వృష్టిః ఫలం స్వల్ప మనర్ఘంచ మహోద్భయం ।**

రక్త సస్యాని జాయంతే సూర్యే ధాన్యాధిపే సతీ ॥

ఈ సంవత్సరము రవి ధాన్యాధిపతి అగుటచేత సామాన్య వర్షములు కురియును. పంటలు తక్కువగా పండును. వెలలు తగ్గును. మహాభయము కలుగును. ఎఱుపు రంగు పంటలు పూర్ణముగా పండును. ఎఱుపు రంగు నేలలు గూడా ఫలించును.

అర్ఘాధిపతి శుక్ర ఫలమ్

శ్లో॥ **అర్ఘాధిపే యదాశుక్రే సర్వధాన్యార్ఘ వృష్టి కృత్ ।**

శ్వేత ధాన్యం సుఫలితం సుభిక్షం స్యాచ్చ భూతలే ॥

ఈ సంవత్సరము శుక్రుడు అర్ఘాధిపతి అయినందున అన్ని ధాన్యములు వెలలు హెచ్చును.

మేఘాధిపతి శుక్ర ఫలమ్

శ్లో॥ **అతివృష్టి స్సుభిక్షంచ సస్యవృద్ధిర్ని రామయః ।**

క్షీర ప్రదాస్సదాగావ శుక్రే మేఘాధిపే సతి ॥

ఈ సంవత్సరము శుక్రుడు మేఘాధిపతి అగుట చేత మంచి వర్షములు కుఱియును. పంటలు సమృద్ధిగా ఫలించును. ప్రజలు రోగ రహితులై ఉందురు. గోవులు విశేషముగా పాలిచ్చును.

రసాధిపతి బుధ ఫలమ్

శ్లో॥ **మాగధీ మాలతీ జాజి ఫల కర్పూర గుగ్గులాః ।**

గుడాది రసవృద్ధిత్స్యామ్యేయది రసాధిపే ॥

ఈ సంవత్సరము బుధుడు రసాధిపతి అయినందున మాగధీ, మాలతి, జాజి, ఫలకర్పూర గుగ్గులు మరియు అగరు బెల్లము మొదలగు రసవస్తువులు సమృద్ధి యగును.

నీరసాధిపతి చంద్ర ఫలమ్

శ్లో॥ **ముక్తాఫలం రత్న సువర్ణబీజం కాంస్యాని ప్రస్తా భరణాని సర్వం ।**

అత్యర్ఘ తాస్యాచ్ఛుభం హి లోకే చంద్రో యదా నీరస నాయకో భవేత్ ॥

ఈ సంవత్సరము చంద్రుడు నీరసాధిపతి అగుటచేత ముత్యములు, సువర్ణము, కంచు, వస్త్రములు, ఆభరణములు విలువ, వెలలు కల్గియుండును.

ఉపనాయక ఫలమ్

శ్లో॥ **క్రూర గ్రహ క్రూరం శుభ గ్రహఫలం శుభం ।**

పురోహితాది సర్వేషాం భవదీశ సముద్భవం ॥

క్రూర గ్రహములు (సహజపాపులు) క్రూర ఫలములను, శుభ గ్రహములు శుభఫలములను ఇచ్చెదరు. మొత్తము 40 స్థానములలో, 22 శుభస్థానములు శుభగ్రహములకు, 18 స్థానములు పాపగ్రహములకు వచ్చినవి. కనుక శుభములే ఎక్కువ జరుగును. పరిపాలనా వ్యవస్థలో కొన్ని అవరోధములు ఏర్పడిననూ ప్రజలకు మేలు జరిగే పనులు చేస్తారు.

మేఘ నిర్ణయము

ఈ సంవత్సరములో నవ మేఘ పక్షమున పుష్కల నామక మేఘము ఏర్పడినది. **మేరోః రీశాన్య దిగ్భాగే మేఘోత్పత్తిః॥**

శ్లో॥ **మంద వృష్టిర్మంద తోయం మహావాయు ప్రవర్తతే । లక్షణం పుష్కలాభ్రస్య సర్వమూలాని నాశయేత్ ॥**

పుష్కల నామక మేఘము వలన సామాన్య వర్షము, అధిక వాయువు – జలము తక్కువగా ఉండుట మొదలగు ఫలములు కల్గును. పంటలకు అంతగా శ్రేయస్సు కలుగదు.

చతుర్మేఘ పక్షమున ద్రోణ నామక మేఘము :

శ్లో॥ **నిరంతరం మహావర్షం మధ్యదేశే తథైవచ । అశుభం సర్వలోకానం ద్రోణమేఘస్య లక్షణం ॥**

ఈ సంవత్సరము చతుర్మేఘ పక్షమున ద్రోణనామక మేఘము ఏర్పడినది. మేరుపునకు ప్రాగ్దిభాగములో ఏర్పడినది మధ్య దేశములో అతివర్షము కురియును. ఇతర ప్రదేశములలో అతి వర్షము కురియును. మధ్యదేశములో అతివృష్టి వలన ప్రజలకు పీడ కలుగును. తూర్పు సముద్ర తీర ప్రాంతములకు మంచి వర్షములు, వరదలు, వ్యాధులు.

చతుస్సముద్ర పక్షమున ఘృతనామక సముద్రము :

ఈ సంవత్సరము చతుస్సముద్ర పక్షమున ఘృతనామక సముద్రము ఏర్పడుట వలన **ఘృతే చాల్పతరా భవేత్** అను ప్రమాణానుసారము అల్ప వృష్టి సూచనలు కలవు.

సప్తవాయువులలో ఉద్వహనామక వాయువు :

ఈ సంవత్సరము ఉద్వహనామక వాయువు ఏర్పడుట వలన ఉద్వహేతు సువృష్టిస్యా అను ప్రమాణానుసారము సువృష్టి కలుగు సూచనలు గలవు.

నిశ్చలనామక విద్యుత్ ఫలమ్ :

ఈ సంవత్సరము నిశ్చల నామక విద్యుత్తు ఏర్పడినది. నిశ్చలాచచలాచేతి అను ప్రమాణానుసారము ధరలు తగ్గవచ్చును.

సౌమ్యనామక గర్జిత ఫలము: ఈ సంవత్సరము సౌమ్యనామ గర్జితము ఏర్పడుట చేత సౌమ్యాఖ్యేచాతి వృష్టిస్యాత్ అని ప్రమాణానుసారము సువృష్టి కలుగును.

కుళికనామక భూవాహక శేషఫలమ్ :

శ్లో॥ కుళికాఖ్యే భూమివహే సర్వ సస్య వినాశనం। అనువచనానుసారము ఈ సంవత్సరము కళికనామ భూవాహక శేషుడు భూభారము వహించుట వలన పంటలకు అరిష్టము కలుగవచ్చును.

ఆఢక నిర్ణయము

శ్లో॥ షష్ఠియోజన విస్తీర్ణం శతయోజన మున్నతం। ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే ॥
దశభాగా సముద్రేషు పర్వతేషుచ సప్తచ। ద్వౌభాగౌ భూమి పర్జన్య స్త్వేవం వర్షతి చత్రిధా ॥

ఈ సంవత్సరము దేవమానములచే వర్షము కొలుచుపాత్ర 60 యోజనముల విస్తీర్ణము కలిగి 100 యోజనముల ఎత్తు కలిగి ఉండును. ఇందులో 10 భాగములు సముద్రలో వర్షము కురియును. 7 భాగములు పర్వతముల యందు కురియును. 2 భాగములు భూమిపై కురియును. వర్షము కొలుచు పాత్ర వత్సరాది 4.6.18 అనగా అధిక జ్యేష్ఠ బ॥ పంచమి సోమవారము వరకు బ్రాహ్మణ బాలుని హస్తమున ఉండును. తదుపరి 24.1.18 వరకు అనగా పౌష్య బ.చవితి గురువారం వరకు యువ బ్రాహ్మణ హస్తమున ఉండును. తదుపరి వత్సరాంతము వర్షము కొలుచు పాత్ర వృద్ధ బ్రాహ్మణ హస్తమున ఉండును. వర్షము కొలుచు పాత్ర బ్రాహ్మణ హస్తమున (బాల, యవ్వన, వృద్ధ) ఉన్నపుడు వర్షము తక్కువగానే కురియును. భయోత్పాతము కలుగువచ్చును.


రవిచారే ఆర్ద్ర ప్రవేశకాల ఫలమ్

ఈ సంవత్సరము రవి 22.06.2018 నిజ జ్యేష్ఠ బ.దశమి శుక్రవారం ప.11.11 గం॥లకు ఆర్ద్ర ప్రవేశము చేసెను. ప్రవేశ సమయమునకు ఫరిఘ నామ యోగము, తైతుల కరణము, సింహలగ్నము సంభవించినది. ప్రవేశము పగలు సమయము కనుక సస్యములకు అరిష్టము. పూర్వాహ్ణము కనుక జగద్విపత్తు అని తెలిపిరి. ప్రవేశ సమయమునకు దశమి తిథి కనుక శుభములు కలుగును. శుక్రవారం కనుక శాంతిఫలము మరియు భూమి జలమయమగును. చిత్త నక్షత్రము వలన చిత్ర ధాన్యములు అనగా వివిధ వర్ణములుగల పంటలు ఎక్కువగా పండును. పరిఘనామ యోగము వలన ధరలు తగ్గును. తైతుల కరణము వలన శుభములు కల్గును. సింహలగ్నము వలన పశువృద్ధియగును. భరణ్యాది తృతీయ మండలం కనుక వృష్టి నాశనము (సరాసరి వర్షాభావ సూచనలు గలవు)

మేషసంక్రాంతి ఫలమ్

ఈ సంవత్సరము సూర్యభగవానుడు 14.4.18 అనగా చైత్ర బ.త్రయోదశి శనివారము రోజున ఉ.8.13 ని॥లకు మేషరాశిలో ప్రవేశించెను. ప్రవేశ సమయమునకు వృషభ లగ్నము ప్రవేశము పూర్వాహ్ణము కనుక అగ్నిభయము కలగువచ్చును. మరియు కలహప్రదము. శనివారము చేత అల్పవర్షము గలదు. కాని మరొక మతములో అతివృష్టి లేదా దుర్భిక్షము అని గలదు. సరాసరిగా శుభఫలము లేదు.

మకరసంక్రాంతి-సంక్రాంతి పురుష లక్షణము



శ్లో॥ **త్రిశిరం ద్విముఖం చైవ చతుర్వక్త్రం త్రినేత్రకం।**
లంబకర్ణం రక్తదంతం లంబభ్రూ దీర్ఘనాశికం।
అష్టబాహుం ద్విపాదంచ వికృతం కృష్ణవర్ణకం॥
శతయోజన మౌన్నత్యం విస్తీర్ణం ద్వాదశ స్మృతం।

ఏవం రూపం సవిజ్ఞేయం సంక్రాంతే పురుషస్యతు॥

ఈ సంవత్సరము సూర్యభగవానుడు 14.1.2019 అనగా పౌష్య శు.అష్టమి సోమవారం రోజున రా.గం.7.51 ని॥లకు ఉత్తరాషాఢ నక్షత్ర ద్వితీయ చరణ ప్రవేశముచే మకరరాశిలో ప్రవేశించెను. అనగా మకర సంక్రమణము జరిగినది. సంక్రమణ సమయమునకు

సోమవారం శు.అష్టమి సూ.ఉ.6.50, సూ.అ.6.00

అశ్విని నక్షత్ర బవనామ కరణం

సిద్ధయోగము, కర్కాటక లగ్నము. 17వ ముహూర్తము.

ప్రవేశ సమయానికి ధ్వాంక్ష నామధేయుడై వైశ్యులకు అరిష్టము కల్గించును. చందన స్నానము చేత సుభిక్షము కలుగును. శ్వేతాంబర ధారణచేత ఆరోగ్యము వర్ధిల్లును. కస్తూరీ గంధలేపనము వలన పుణ్య స్త్రీలకు అరిష్టము. పున్నాగ పుష్పములు ధరించుట చేత కీర్తి నాశనము సూచించుచున్నది. మాణిక్యమును ఆభరణముగా ధరించుట చేత మణినాశకరము. సువర్ణ పాత్ర యందు భుజించుటచేత ఆహారముఖ అవరోధములు అనగా దుర్భిక్షము. అన్నమును భుజించుట వలన దుర్భిక్షము కలుగజేయును. నారికేళ ఫలము భుజించుట వలన నారీకేళ ఫలముల వెలలు పెరుగును. భిళుండి అనగా ముసలాయుధమును కల్గి ఉండుట చేత క్షుద్బాధ అనగా ఆకలి బాధ కలుగును. శ్వేత ఛత్రమును ధరించుటచే ఆరోగ్య వర్ధనము. సింహవాహనారూఢుడు అగుటచేత మహాభయము కలిగించును. కించిన్మాత్ర చేష్టవలన అనగా చిరునగవు గలవాడు గనుక అతిశుభదాయకుడు. కూర్చుని ఉండుటచేత ధరలు మధ్యస్థముగా ఉండును. తూర్పుదిశగా ప్రయాణము చేయుట చేత తూర్పుదిశగా ఉండు ప్రాంతములకు అయా దేశ అధిష్ఠానమునకు అరిష్టము విరోధకరము. పుష్య శుక్ల పక్షమున సంక్రమణము చేత జగత్తుకు భయానక సంఘటనలు కల్గుసూచనలు గలవు. అష్టమీ తిథియందు సంక్రమణము చేత ధరాభివృద్ధి కల్గును. మరియు వర్షాభావము కలుగవచ్చును. సోమవారం రోజున సంక్రమణము జరుగుట చేత క్షేమము. ఆరోగ్యము సువృష్టి, సస్యవృద్ధి కలుగును. రాత్రియందు ప్రవేశము చేత అన్నాది ఆహారములకు ఇక్కట్లు కలుగవచ్చును. కర్కాటక లగ్నము వలన స్త్రీ ప్రమోదము కలుగును. 17వ ముహూర్తము వలన చతుష్పాద జంతువులకు (గుఱ్ఱములు, శునకములు, గజములు, ఒంటెలు మొదలగు) వానికి అరిష్టము. మరియు తెల్లని వస్త్రములు, ముత్యములు, వెండి, బియ్యమునకు ధరలు పెరుగును.

మకరసంక్రాంతి : పుణ్యకాలము – మకర సంక్రమణము 14.1.2019 రా.7.51 ని॥లకు అనగా సూర్యాస్తమయు తరువాత నాలుగు ఘడియల తర్వాత జరిగినది. కనుక పరదినం అనగా 15.1.2019 మంగళవారము రోజ ఉదయం సూర్యోదయాది ప.11.50 ని॥లకు ఐననూ సూర్యోదయాది ఎంతత్వరగా స్నాన, దానాదులు ఆచరిస్తే అంత పుణ్యప్రదము.

చంద్రచారే యోగ పంచక ఫలం

ఈ సంవత్సరము జ్యేష్ఠ శు.పాడ్యమి గురువారముమగుట చేత

శ్లో॥ **సుభిక్షం క్షేమ మారోగ్యం వృష్టి సస్య వివర్ధనం ।**
ప్రజారోగ్యం సుభిక్షంచ జ్యేష్ఠాదౌ గురువాసరే ॥

జనులకు సుభిక్షము కల్గి క్షేమము, ఆరోగ్యవంతులై యుందురు. అనుకూల వర్షములు కురిసి సస్యములు వృద్ధి పొందును. సమస్త జనులు సుఖింతురు.

ఈ సంవత్సరము ఆషాఢ శు. పంచమి మంగళవారము అగుటచేత

శ్లో॥ **ఆషాఢ సిత పంచమ్యాం భౌమవారో యదా భవేత్ ।**
బౌమే యుద్ధం విజానీయా త్ప్రజానాం పీడనం మహత్ ॥

ఆషాఢ శు. పంచమి మంగళవారం కావున ప్రజల పీడనము, యుద్ధభయము, పరస్పర కలహములు సంభవించు సూచన గలదు.

ఆషాఢ శుక్ల నవమీ స్వాతియుక్తము

శ్లో॥ ఆషాడస్య శుక్ల పక్షేతు నవమీ స్వాతి సంయుతా ।
వాయు సర్వత్ర సంవాతి భూమౌ బీజం నవాపయోత్ ॥

ఈ సంవత్సరము ఆషాఢ శు॥ నవమీ స్వాతీయుక్త మగుటచేత అతివాయువు చేత భీజావాపకమునకు అనుకూలముగాదు.

ఆషాఢ కృష్ణ దశమీ రోహిణీయుతము

శ్లో॥ **ఆషాఢే కృష్ణ పక్షేతు దశమీ రోహిణీయుతా ।**
సర్వసస్య సమృద్ధిస్యాత్సువృష్టిర్జాయుతే తదా ॥

ఈ సంవత్సరము ఆషాఢ కృష్ణ దశమీ రోహిణియుతము అగుటచేత సస్యములు వృద్ధి చెందును. మంచి వర్షములు కురియును. పుష్య బ॥ అమావాస్య సోమవారము అగుటచేత మంచి వర్షములు కురియును.

సముద్రరోహిణీ చక్ర ఫలమ్

ఈ సంవత్సరము రోహిణీ నక్షత్రము సంధియందు ఉండుటచేత ధాన్యములు ధరలు కల్గి ఉండును అనగా వెలలు అధికమగును.

చతుస్తంభాయన ఫలమ్

ఈ సంవత్సరము జ్యేష్ఠ శు॥ పాడ్యమి మృగశీర్ష నక్షత్రమగుట చేత వాయు సమృద్ధి అగును. ఆషాఢ శు॥ పాడ్యమికి పునర్వసు నక్షత్ర స్పర్శచేత ధాన్యవృద్ధి.

కర్తరీ నిర్ణయము

ఈ సంవత్సరము వైశాఖ బ॥ చవితి శుక్రవారము తేది. 4.5.18 రోజున రా.గం.8.51 ని॥లకు వాస్తుకర్తరి ప్రారంభమై అధిక జ్యేష్ఠ పౌర్ణిమ మంగళవారము తేది. 28.5.18 సోమవారము రోజున రా.గం.1.42 ని॥ వరకు ఉండును. అనగా వాస్తు కర్తరి 4.5.18 నుండి 28.5.18 వరకు.

అధికమాస ఫలం : జ్యేష్ఠమాసం

శ్లో॥ విధ్వరం భూమి పాధ్భీతి స్తస్కరాది భయం భవేత్ - ఘృతం తైలం తథా ధ్యానం సమర్ఘం స్సాద్ద్వి జ్యేష్టకే

ఈ సం॥ జ్యేష్ఠమాసం అధికమైనందున ప్రజలకు భయం, దొంగలభయం, అగ్ని ప్రమాదములు, నెయ్యి, నూనెలు, ఆహార ధాన్యముల ధరలు కొంత పెరుగుట, రాజయుద్ధము, పంటలకు అరిష్టము.

మౌఢ్య నిర్ణయము

గురు మౌఢ్యము: కార్తీక శు. చవితి 11.11.18 ఆదివారం మొదలు 9.12.18 మార్గశిర శు. విదియ ఆదివారం వరకు

శుక్ర మౌఢ్యము: ఈ సం॥ శుక్రుడు తులారాశి యందు, ఆశ్వీయుజ నవమి 18.10.18 గురువారం నుండి ఆశ్వీయుజ బ॥ షష్ఠి 30.10.18 మంగళవారం వరకు శుక్రమౌఢ్యమి.

పుష్కర నిర్ణయము

ఈ సంవత్సరము దేవగురువు బృహస్పతి ఆశ్వీయుజ శు॥ చవితి శుక్రవారము తేది. 12.10.18 రోజున భీమరథీ నదికి పుష్కరారంభమగును. అనగా 11.10.18 గురువారం అశ్వ శు.తదియ రోజున రా.గం.7.20 ని॥లకు బృహస్పతి విశాఖ 4వ పాద ప్రవేశము చేయును. కావున రాత్రి సమయంలో నదీ స్నానాదులు నిషిద్ధము కావున 12వ తేది శుక్రవారం ఉదయం నుండి భీమరథీ నదీ పుష్కరములు ప్రారంభమగును. ఈ పుష్కరములు 23.10.18 మంగళవారం అనగా అశ్వీయుజ శు.

చతుర్దశీ మంగళవారం వరకు ఉండును. కనుక పుష్కరసమయంలో పితృదేవతలకు శ్రాద్ధాది కర్మలు మరియు నదీ స్నానములు దానములు విశేష పుణ్యఫలము నిచ్చును.

కుజచార ఫలము

ఈ సంవత్సరము కుజ వక్రము 27.6.18 అనగా నిజ జ్యేష్ఠ శు॥ చతుర్దశి బుధవారము ఉదయాత్పూర్వము అనగా మంగళ వారము రాత్రి శ్రవణ నక్షత్రలో వక్రించెను. మరియు గత సంవత్సరము కుజుడు పూ.ఫ.నక్షత్రములో ఉదయించెను. కనుక పూ.ఫ. నక్షత్రము నుండి శ్రవణము 12వ నక్షత్రము కనుక కుజునకు అశ్రుముఖుడు అనుపేరు. తద్వారా రసనాశనము – వృష్టి నాశనము కలిగించును. మకర రాశిలో శ్రవణానక్షత్రములో వక్రించుట చేత రాజులకు హానియు మరియు గోవులకు, నరులకు, పక్షులకు పీడ కలుగును. మరియు 2.5.18 అనగా వైశాఖ బ॥ విదియ బుధవారము నుండి ఆశ్వీయుజ బ॥ చతుర్దశి మంగళవారం వరకు కుజుడు మకరరాశిలో స్థంభించి (కుజస్థంబన) ఉండుట వలన యుద్ధభయము, జల వైపరీత్యములు రాజులకు కలహములు రాష్ట్రాల మధ్యన జలవివాదములు ఏర్పడవచ్చును.

చైత్రమాసములో – చైత్రమాసములో కుజుడు మూల, పూర్వాషాఢ నక్షత్రములలో ఉండుట చేత ద్విజులకు, రాజులకు పీడ కలుగును.

వైశాఖమాసములో – పూర్వాషాఢ, ఉత్తరాషాఢ నక్షత్రములలో సంచారము చేత వరి, నువ్వులు, నూనె, నేయి మొదలగు వస్తువుల ధరలు పెరుగు సూచనలు గలవు.

అధిక జ్యేష్ఠమాసము నుండి – ఈ మాసమునందు శ్రవణము నందు ఉండుటచేత రోగములు,

భాద్రపదమాసంలో – బహుధాన్య ప్రాప్తి కాని మేఘములు వర్షించవు

ఆశ్వీజమాసంలో – వర్షములు కురియును, ధాన్యమునకు వెలలు సమముగా ఉండును.

కార్తీకమాసంలో – ధాన్యాదులు వృద్ధి చెందును. శతభిష నక్షత్రమున ఉండుటచేత మూషికవృద్ధి

మార్గశిరమాసంలో– ఈ మాసమున పూర్వాభాద్రయందు కుజుడు ఉండుటచేత నూలు, నువ్వులు, వస్త్రములు, దూది, పోకలకు వెలలు అధికము

పుష్యమాసంలో – ఈ మాసమున కుజుడు ఉత్తరాభాద్ర, రేవతి యందు ఉండుటచేత దుర్భిక్షము, వర్షాభావము అతిశీతలము మాసాంత్యమున ధాన్యలక్ష్మి వృద్ధి నొందుట, సుభిక్షము

మాఘమాసంలో– ఈ మాసమున కుజుడు అశ్విని, భరణి నక్షత్రములయందు సంచారము చేత అతిశీతలము, ద్విజులకు పీడ

ఫాల్గుణమాసంలో –ఈ మాసమున కుజుడు కృత్తిక నక్షత్రము యందు సంచారము చేత దేశోపద్రవము, తాపసాశ్రమ పీడ, ధాన్యము వెలలు పెరుగును.

బుధచార ఫలము

ఈ సంవత్సరము బుధుడు 23.3.18 శుక్రవారం అనగా చైత్ర శు॥ షష్ఠి శుక్రవారము రోజున బుధుడు వక్రించి 15.4.18 చైత్ర బ॥ చతుర్దశి ఆదివారం రోజున వక్రత్యాగమగును. రేవతి నక్షత్రములో వక్రించి ఉత్తరాభాద్ర నక్షత్రములో వక్ర త్యాగమగును. తదుపరి 26.7.18 అనగా ఆషాఢ శు॥ చతుర్దశి గురువారం రోజున ఆశ్లేష నక్షత్రములో వక్రించి 19.8.18 శ్రావణ శు॥ నవమి ఆదివారం రోజున ఆశ్రేష నక్షత్రములోనే వక్రత్యాగమగును. తదుపరి 17.11.18 కార్తీక శు॥ నవమి శనివారం రోజున జ్యేష్ఠ నక్షత్రములో వక్రించి 7.12.18 కార్తీక బ॥ అమావాస్య శుక్రవారం విశాఖ నక్షత్రములో వక్రత్యాగమగును. తిరిగి 5.3.19 మాఘ బ॥ చతుర్దశి మంగళవారం రోజు ఉ.భా.నక్షత్రములో వక్రించును. తద్వారా జనులకు మిశ్రమ ఫలము కలుగును.

చైత్రమాసంలో – బుధుడు రేవతి, ఉ.భా.నక్షత్రములలో సంచరించుట చేత కుంకుమాదులకు వెలలు పెరుగును. పశు పక్ష్యాదులకు ఆరోగ్యము.

వైశాఖమాసంలో – ఈ మాసములో బుధుడు రేవతి, అశ్విని నక్షత్ర సంచారము చేత చెరుకు, పాలు, నేయి మొదలైన రసాదులకు మధ్యమ ధరలు.

అధిక జ్యేష్ఠ మాసంలో – అధిక జ్యేష్ఠమాసంలో బుధుడు భరణి–కృత్తిక, రోహిణి, మృగశిర నక్షత్రములలో ఉండుటచేత జనవైరము, రోగబాధ, బ్రాహ్మణులకు పీడ, వెలలు పెరుగుట, మాసాంతము సుభిక్షము.

నిజ జ్యేష్ఠమాసంలో – ఈ నెలలో బుధుడు ఆర్ద్ర, పున, పుష్య, ఆశ్లే నక్షత్రములలో ఉండుటచేత మాసాంతంలో అన్యోన్యత రాజులకు భయము ఏర్పడును.

ఆషాఢమాసంలో– ఈ నెలలో కూడా పై నెలలోని ఫలితాలే కలుగును.

శ్రావణమాసంలో – మాసాంతంలో అల్పవర్షము

భాద్రపదమాసములో – ఈ నెలలో బుధుడు, పూ.ఫా, ఉత్త, హస్తా, చిత్ర నక్షత్రములలో ఉండుటచేత రాజయుద్ధము, మినుముల, పెసల ధరలు తగ్గును. సుభిక్షము, ద్విజులకు పీడ.

ఆశ్వీయుజమాసంలో – ఈ మాసంలో స్వాతి, విశాఖ, అనూరాధలలో ఉండుటచేత మందవృష్టి వ్యాధిభయము.

కార్తీకమాసములో – ఈ మాసంలో కూడా ఆశ్వీయుజ మాసఫలములే కలుగును.

మార్గశిరమాములో– ఈ మాసములో దాదాపు ధాన్యముల వెలలు పెరుగవచ్చును.

పుష్యమాసములో – పశు, పక్షి, బాలురకు పీడ కలుగు సూచనలు

మాఘమాసములో – శనగలు, బెల్లము మొదలగు ధాన్యములకు పీడ, వెలలు పెరుగును.

ఫాల్గుణమాసములో – గోపీడ, రాజ క్షోభము మొదలగు ఫలితములు సూచించుచున్నవి.

గురు సంచార ఫలము

ఈ సంవత్సరములో బృహస్పతికి రాశిత్రయ సంచారము కలిగినది. వత్సరాది నుండి ఆశ్వీయుజ శు॥ విదియ గురువారం అనగా 11.10.2018 వరకు తులారాశిలో ఉండును. తదుపరి ఫాల్గుణ బ॥ నవమి వరకు శుక్రవారం 29.3.19 వరకు గురువు వృశ్చికరాశియందు ఉండును. తదుపరి వత్సరాంతము వరకు తులారాశిలో ఉండును. ఈ విధంగా గురువుకి ఒకే సంవత్సరంలో రాశిత్రయ సంచారము జరిగినది. తద్వారా సరాసరిగా సస్యానుకూల వర్షములు కురియవచ్చును. స్త్రీలకు కొంత వరకు ఆరోగ్య భంగములు లేదా కొంత పీడ కలుగవచ్చును. మ్లేచ్ఛులకు కొంత ఇబ్బంది కలుగవచ్చును. తులారాశిలో గురువు వక్రము మరియు తులారాశిలోనే వక్రత్యాగము జరుగును. తద్వారా సుగంధ ద్రవ్యములు, దూది, ఉప్పు మొదలగునవి ధరలు పెరుగును. నక్షత్ర సంచార ఫలము చేత సామాన్య వర్షములు.

గురువు ఉదయాస్తమయ ఫలము : గురువు వృశ్చికరాశి గతుడైనపుడు జలసమృద్ధి ధనురాశి గతుడైనపుడు పంటలు వృద్ధి చెందును. గురువు వృశ్చికరాశిలో అస్తమయము, ఉదయము జరుగుటచేత రాజులకు, భయము – చోరభయము, నేత్ర రోగములు సంభవించు సూచన గలదు.

శుక్రచార ఫలము

శుక్రుడు తులారాశి యందు అస్తమించి తిరిగి తులారాశియందే ఉదయించుట వలన సరాసరిగా ఉండును.

గురుచార ఫలము (రాశిత్రయ సంచారము)

గురువు వత్సరాది 11.10.18 ఆశ్వీయుజ శు. విదియ గురువారం వరకు తులారాశియందు ఉండును. తదుపరి 29.3.19

ఫాల్గుణ బ.నవమి శుక్రవారం వరకు వృశ్చికరాశిలో ఉండును. తదుపరి వత్సరాంతం ధనురాశిలో ఉండును.

శనిచార ఫలము

ఈ సంవత్సరము శని ఆరంభములో పూషా నక్షత్రములో ఉండును. వైశాఖ శు॥ విదియ మంగళవారము తె॥గం.5.30 నకు పూషా నక్షత్రములో వక్రించి 6.9.18 శ్రావణ బ॥ ఏకాదశి గురువారం రోజు మూల నక్షత్రములో వక్రత్యాగమగును. ఈ సంవత్సరమంతయు శని, మూల, పూర్వాషాఢ నక్షత్రములలో సంచరించును. అనగా ధనుస్సురాశిలో సంచరించును. సముద్ర యుతమైన ద్వీపములు, మున్యాశ్రమములు వాయుపీడ గలవి అగును. విప్రులు వేదములయందు ఆసక్తి గలవారగుదురు. లోకమందు జనులు సుఖముగా ఉందురు.

రాహుకేతు చార ఫలము

ఈ సంవత్సరము రాహువు 6.3.19 అనగా మాఘ బ॥ అమావాస్య బుధవారము వరకు రాహువు కర్కాటక రాశిలోను, కేతువు మకరరాశిలోను ఉందురు. తదుపరి వత్సరాంతము రాహువు మిధునరాశిలోను, కేతువు ధనుస్సు రాశిలోను సంచరించెదరు. చోరభయము, బంగారము, వెండి వెలలు సమముగా ఉండును. కంచురాగి వెలలు పెరుగును. మరియు ప్రముఖ నాయకులకు లేదా దేశాధినేతలకు అరిష్టము.

తులారాశియందు ఫలమ్

శ్లో॥ తులాన్వితే దేవగురౌ సువృష్టి సంపూర్ణ ఫలంతి భూమౌ
యానహవస్తుని తులా దృతానిస్సునిస్తాని సర్వాణి దుర్లభాని

విశేష వర్షములు కురియును. పంటలు బాగా పండును. త్రాసుతో తూకముతో చేయు వస్తువుల ధరలు పెరుగవచ్చును.

వృశ్చికరాశియందు ఫలము

శ్లో॥ సురార్చితే వృశ్చికరాశి సంస్థే ధరా భవేత్సస్య సువృష్టి పూర్ణా
సర్వేపి వర్ణాస్సుఖినో భవంతి నాశంగతాస్సంకర జాతయస్సువః ॥

విశేష వర్షములు, ధాన్య సమృద్ధి ప్రజలు సంతోషాలతో ఉందురు. కొన్ని జాతులకు అరిష్టము.

ధనుస్సురాశి యందు ఫలము

శ్లో॥ వీతరోగ భయాస్సర్వే చాపస్థే దేవపూజితే హృదయా నందిని ధాత్రీ ఫలశాలి సువృష్టి ॥

పంటలు బాగుగా పండును. భూమి బలముతో సమృద్ధిగా ఉండును.

కూర్మ చక్రస్థిత శనిచార ఫలము

ఈ సంవత్సరము శని ధనుస్సురాశిలో సంచరించును. కూర్మ చక్ర స్థితి ఆధారముగా పరిశీలించినట్లయితే పారావతము, అవంతి, బర్భరదేశము పూర్వ మాళవ దేశము, సైంధవము, సురాష్ట్ర, త్రిగర్త, పారాశరము మొదలైన దేశాలకు అరిష్టము, స్త్రీ పాలిత రాజ్యమునకు అరిష్టము.

పశుపాలకుడు యముడగుటచే ఫలమ్

శ్లో॥ అనర్ఘ మల్ప వృష్టిశ్చ స్వల్ప క్షీరం తథా తృణం । పశుపీడా భవేన్నిత్యం యమశ్చే త్పశునాయకే ॥

ఈ సంవత్సరము పశుపాలకుడు యముడగుటచే అల్పవర్షము, తృణవృద్ధి, పశువులకు పీడయును. ధరలు లేకుండుట అల్పమగు పాలు ఉండును.

స్థాన రక్షకుడు గోపాలుడగుటచే ఫలమ్

శ్లో॥ పశువృద్ధి సుభిక్షంచ బహు సస్యార్ఘ సంపదః । సంపూర్ణ తృణ వృద్ధిస్స్యాద్గోపాలే పశునాయకే ॥

ఈ సంవత్సరము స్థానరక్షకుడు గోపాలుడగుటచే పశువృద్ధి, సుభిక్షము, చక్కని క్షీరములు, తృణవృద్ధి జరుగును. పశుపాలకుడు యముడు ఐనను, స్థానరక్షకుడు గోపాలుడుగాన అరిష్టము తగ్గి క్షేమము వృద్ధియగును.


గ్రహణము – సంపూర్ణ చంద్రగ్రహణము

ఈ సంవత్సరము సంపూర్ణ చంద్రగ్రహణము 27.7.18 ఆషాఢ శు.పూర్ణిమ శుక్రవారం రోజున సంపూర్ణ చంద్రగ్రహణము సంభవించును. కేతుగ్రస్తము – పింగళవర్ణము. ఈ గ్రహణము ఉత్తరాషాఢ నక్షత్రము, శ్రవన నక్షత్రములో మకరరాశియందు సంభవించును.

సూర్యాస్తమయము – సా.గం.6.51 ని॥లకు   గ్రహణస్పర్శ – రా.గం.11.51 ని॥లకు

నిమీలన లకాలం – రా.గం.12.59 ని॥లకు   మధ్యకాలము – రా.గం.1.49 ని॥లకు

ఉన్మీల కాలం – రా.గం.2.41 ని॥లకు   మోక్షకాలము – రా.గం.3.48 ని॥లకు



ఆద్యన్త పుణ్యకాలం – 3 గం. 56 ని. పాక్,ఆగ్నేయములలో స్పర్శ, ఈశాన్యంలో ఉన్మీలనం, పశ్చిమంలో మోక్షము.

సంపూర్ణ చంద్రగ్రహణమునకు 3 యామముల ముందునుండి వేధ అని అందురు అనగా 9 గం॥లు. నిత్య భోజన ప్రత్యాబ్ధికములు మధ్యాహ్నములోపు చేసుకొనవలెను. రాత్రి భోజనము కూడదు. బాలవృద్ధులకు ఉపహారములు, సూర్యాస్తమయంలోపు ముగించవలయును.

13.7.18	శుక్రవారం	సూర్యగ్రహణం భారత్‌లో కనపడదు
11.8.18	శనివారం	సూర్యగ్రహణం భారత్‌లో కనపడదు
06.1.19	ఆదివారం	సూర్యగ్రహణం భారత్‌లో కనపడదు
21.1.19	సోమవారం	చంద్రగ్రహణం భారత్‌లో కనపడదు

గ్రహణ గోచారము :

సింహ–వృశ్చిక–మీన–మేష రాశులవారికి శుభఫలము.

వృషభ–కర్కాటక–కన్యా–ధనుస్సు రాశులవారికి మధ్యమఫలం.

మిధున–తుల–మకర–కుంభ రాశులవారికి అధమఫలం.

గ్రహణ శాంతి విధానము :

గ్రహణము సంభవించినపుడు ఏఏ రాశులకు అయితే శాంతి పరిహారము అవసరమో ఆయారాశుల వారు ఈ క్రింది విధమైన శాంతి విధానమును ఆచరించవలెను. వెండిచేత చేయించిన సూర్యబింబమునుగాని, చంద్రబింబమునుగాని ఆయా గ్రహణములను అనుసరించి చేయించి, మరియు సువర్ణ నాగప్రతిమను నేతితో నిండిన తామ్రము లేదా కంచు పాత్రయందు ఉంచి, తిలలు, వస్త్రములు దక్షిణను కలిపి – మమ జన్మరాశి–జన్మనక్షత్ర స్థిత అముక గ్రహణ సూచిత సర్వారిష్ట శాంతి పూర్వక ఏకాదశ స్థాన స్థితి గ్రహణ సూచిత శుభఫలవాప్యర్థ బింబదామ కరిష్యే అని సంకల్పించి సూర్యుడినిగాని, చంద్రుడిని గాని అదే విధముగా రాహువు/కేతువులను ధ్యానించి –

శ్లో॥ తమోమయ మహాభీమ సోమసూర్య విమర్ధన   హేమతార ప్రదానేన మమశాంతి ప్రదోభవ

విదంతుద నమస్తుభ్యం సింహికానందనాచ్యుత   దానేనానేన నాగస్య రక్షమాం వేదజాద్భయాత్ ॥ అను మంత్రమును పఠిస్తూ ఇదం సౌవర్ణ రాహుబింబం (కేతు బింబం) నాగం–రజితం సూర్య (చంద్ర)బింబం ఘృత పూర్ణ కాంస్య (తామ్ర) పాత్రే నిహితం యథాశక్తి తిలవస్త్ర దక్షిణా సహితం గ్రహణ సూచిత అరిష్ట వినాశార్థం సమస్త శుభఫలా వ్యాపర్థః తుభ్యమహం సంప్రదదే–అను వాక్యములను పఠిస్తూ బ్రాహ్మణునికి దానం ఇవ్వవలయును.

సంక్రాంతి పుణ్యకాల సమయములు

రాశి	సంక్రాంతి సమయం	పుణ్యకాలం	పుణ్యకాల సమయం
మేషం	14.4.18 శని ఉ.8.13	విషువత్ పూప 10	14వ తేది ఉదయాది ప.12.13 వరకు
వృషభం	14.5.18 సోమ తె.5.03	హరిపద పూ 16	పూర్వం రాత్రి సమయం నిషేదము కనుక 15వ తేది ఉదయాది ఎంత త్వరగా ఆచరిస్తే అంత విశేషం
మిధునం	15.6.18 శుక్ర ప.11.36	శడశీతి ప 16	ప్రవేశాది సూర్యాస్తమయం వరకు
కర్కాటకం	16.7.18 సోమ రా.10.27	విషువత్ పూ 30	ఉ.10.27 నుండి అస్తమయం వరకు
సింహం	17.8.18 శుక్ర ఉ.6.50	హరిపద పూ 10	రాత్రి సమయం నిషేదం కనుక ఉదయాది ప.10.50 వరకు
కన్యా	17.9.18 సోమ ఉ.6.47	శడశీతి పూ 16	ఉదయాది ప.12.00 వరకు రాత్రి సమయం నిషేదం ఇచట పరమే ఆచరించాలి
తులా	17.10.18 బుధ సా.6.44	విషువత్ పూప10	పూర్వము అనగా ప.గం.2.44 నుండి సూర్యాస్తమయం వరకు
వృశ్చికం	16.11.18 శుక్ర సా.6.32	హరిపద పూ 16	పగలు 12.32 నుండి సూర్యాస్తమయం వరకు
ధనుస్సు	16.12.18 ఆది ఉ.9.09	శడశీతి ప 16	ప్రవేశాది ప.గం.3.33 వరకు
మకరం	14.1.19 సోమ రా.7.51	విషువత్ ప20/40	15వ తేది ఉదయాది ప.11.51 వరకు
కుంభం	13.2.19 బుధ ఉ.8.48	హరిపద పూ 16	ఉదయాది ప్రవేశం వరకు
మీనం	14.3.19 గురు తె.5.40	శడశీతి ప.16	15వ తేది సూర్యాస్తమయం వరకు

శ్రీ విళంబి నామ సం॥ర పర్వదిన నిర్ణయములు

శ్రీరామనవమి నిర్ణయము :

ఆదివారం 25.3.18 చైత్ర శు॥ అష్ట

ఉ. 8.02 ఉపరి నవమి తె.5.53 ఆర్ద్ర ప.2.21

సోమవారం 26.3 చైత్ర శు॥ దశ

రా.3.43 పున ప.12.53 – ఈ విధముగా ఉన్నందున

శ్రీరావనవమి విషయంలో మనకు ఈ సంవత్సరము స్మార్త, వైష్ణవ సంప్రదాయ పద్ధతులు అనుసారంగా స్మార్తులకు నవమి మధ్యాహ్న వ్యాపిత్వము కర్మకాలము కావున 25.3.18 ఆదివారం అష్టమితో కూడిన నవమి రోజుననే శ్రీరామనవమి వ్రతోపవాసాదులు ఆచరించవలయును.

ఇక వైష్ణవులకు

శ్లో ॥ నవమీ చాష్టమీ విద్ధాత్యాజ్యా విష్ణు పరాయణైః అను ప్రమాణానుసారము మరియు

శ్లో॥ యధాతు పూర్వదివసే నవమీ దూషితం భవేత్ – పరస్మిన్ కలామాత్రం నవమీ యదినాస్తిచేత్

శ్లో॥ కేవలం దశమీ మేవ ఉత్సవార్థం ప్రకల్పయేత్ మరియు

చైత్ర శుక్లాష్టమీ విద్ధాం రహితాం కలయాపిచ । పరవేధాయుతాం వాపి నవమీ దివసంపురా ॥ (పరమపురుష సంహిత)

అను ప్రమాణానుసారం ఇచట నవమి అవమా తిథి అయినందున అష్టమీ విద్ధ కల్గి ఉన్నందున నవమీ తిథి దూషితము కావున మరునాటి సూర్యోదయమునకు నవమి కలా మాత్రమైనా లేకున్ననూ అష్టమీ విద్ధ కల్గిన నవమిని వదలి దశమినాడే శ్రీరామనవమీ ఉత్సవాదులు ఆచరించవలయును.

నృసింహ జయన్తీ నిర్ణయము :

వైశాఖ శు॥ త్రయోదశి శనివారము ఉ.7.12 హస్తా ప.1.51

ఆదివారం వైశాఖ శు॥ చతుర్దశి ఉ.6.38 చిత్ర ప.2.05 –

ఈ విధముగా ఉన్నందున స్మార్తులకు చతుర్దశి ప్రదోషవ్యాప్తి కర్మకాలము. కావున వైశా శు.త్రయోదశి శనివారం తేది 28.4.18 రోజున వ్రతోపవాసాదులు ఆచరించవలయును.

ఇక వైష్ణవులు – వైష్ణవులకు త్రయోదశీ విద్ధ కల్గిన చతుర్దశి దూషితము.

శ్లో॥ అనంగేన సమాయుక్తా నైవోపోష్యా చతుర్దశీ
పూర్ణిమా సంయుతా కార్యా । నృసింహస్య చతుర్దశీ మరియు

శ్లో॥ వైశాఖేమాసి శుక్లాయాం చతుర్దశ్యాం మునీశ్వరా ।
పూర్వ వేధాదికం హిత్వా పరవేధాయుతా మపి ।
శుద్ధాంచ చతుర్దశీం వీక్ష్య ముహూర్తం వా కలాపినా ।
తస్మిన్నేవ దినేశౌరీం నృహరిం సమ్య గర్చయేత్ ॥
యః కరోతి నరో మోహాత్కామ విద్ధా చతుర్దశీ ।
ధనాపత్యైర్వియు జ్యేత తస్మాత్తాం పరివర్జయేత్ ॥
తథైవ స్వాతియుక్తాం వా వృషభే తనతు సంయుతాం
మధుమాస చతుర్దశ్యా రహితాం దివసంత్యజేత్ ॥ (ప.పు.సం) అను ప్రమాణానుసారం

త్రయోదశీ విద్ధ కల్గిన శనివారం (28.4.18) వదలి పూర్ణమీయుక్తమైన చతుర్దశీ ఆదివారం 29.4.18 రోజున శ్రీవైష్ణవులు నృసింహజయన్తి ఆచరించవలయును. స్వాతియోగము లేకున్ననూ వృషభ సంక్రమణము లేకున్ననూ విద్ధ లేనటువంటి చతుర్దశీ స్వీకరించవలయును అని సంహితలు తెలుపుచున్నవి.

దుర్గాష్టమీ నిర్ణయం :

మంగళవారం ఆశ్వీ శు.సప్త ఉ.10.16 ని॥లకు

(ది. 16.10.18) పూషా సా.6.22

ఆశ్వీ శు.అష్ట ప.12.49 లకు

ఉ.షా.రా.9.28 (17.10.18 బుధవారం) ఈ విధముగా ఉన్నందున

శ్లో॥ సప్తమీశల్య సంయుక్తా మోహద జ్ఞానతోపివా ।
మహాష్టమీం ప్రకుర్వాణో నరకం ప్రతిపద్యతే ॥
పుత్రాన్ హంతి పశూన్ హంతి హంతిరాష్ట్రం సరాజకం ।
సప్తమీ సంయుతానిత్యం శోక సంతాపకారిణి ॥
వర్జనీయ ప్రయత్నేన మనుజైః శుభకాంక్షిభిః ।
నవమీ సంయుతాష్టమ్యాం జగన్మాతర మంబికాం ॥
పూజయిత్వా ప్రయత్నేన విశోకో జాయతే నరః ।

అను ప్రమాణానుసారం సప్తమీయుక్త అష్టమి దూషితమైనందున శు॥ అష్ట బుధవారం రోజు దుర్గాష్టమి జరుపుకొనవలయును.

మహానవమి - విజయదశమీ నిర్ణయం :

ఆశ్వీ శు.అష్ట ప.12.49 ఉ.షా.రా.9.28 ని॥లకు 17.10.18 బుధవారం

శు. నవమి ప.3.29 శ్రవ రా. 12.33 ని॥లకు 18.10.18 గురువారం

శు.దశమి సా.5.57 ధని రా.3.24 ని॥లకు 19.10.18 శుక్రవారం ఈ విధంగా ఉన్నందున

శ్లో॥ నవమీ పూర్వ విద్ధాయాం హోమం యః కురుతే నృప ।
విత్తాపత్య కళత్రాది నాశయోత్సకలం యతః ॥
దశమీ సంయుతాయాచ నవమీ చాపరేహని ।
హోమం తత్ప్ర ప్రకుర్వీత బలిదానం తతః పరం ॥ అను ప్రమాణానుసారం అష్టమితో కూడిన నవమి దూశితము కావున నవమీ గురువారం 18.10.18 రోజున మహానవమి ఆచరించవలయును. ఇక విజయదశమి విషయంలో కర్మకాలం - 11వ ముహూర్తము , గౌణము - 15వ ముహూర్తము

శ్లో॥ ఈషత్సంధ్యామతి క్రాంతః కించిదుద్భిన్న తారకః
విజయోనామ కాలోయం సర్వకార్యార్థ సిద్ధిదః
అశ్వినస్య సితౌపక్షే దశమీ శ్రవణాన్వితా
విజయా దశమీ ప్రోక్తా సా చైవాత్యంత దుర్లభా
నవమీ శేష సంయుక్తాయా దశమ్యా మపరాజితా
దదాతి విజయం దేవి పూజితా జయవర్ధినీ
శ్రవణార్ష్యయుతా యాచా నవమ్యాచ పరేణవా ।
దదాతి విజయం దేవి సర్వేషాం సుఖకారిణి ॥ అను ప్రమాణానుసారం శు.నవమి గురువారం 18.10.18 రోజున గౌణ కాలమునకు మరియు విజయకాలమునకు శ్రవణయుత దశమి ఉన్నందున నవమీ శేష దశమీ గురువారం రోజుననే విజయ దశమీ ఆచరించవలయును. శు. దశమీ శుక్రవారం 18.10.18 రోజున రాజ్ఞాం పట్టాభిషేకము జరుపుకొనవలయును.

మకర సంక్రాంతి నిర్ణయము

పౌష్య శు.అష్ట సోమవారము తేది. 14.1.18 రోజున ఉత్తరాషాఢ 2వ పాద ప్రవేశంతో మకర సంక్రమణము రా.గం.7.51 ని॥లకు. సూ.అ.సా.గం.6.00లకు సంక్రమణం రా.గం.7.51. సూర్య అస్తమయం తరువాత అనగా 3 ఘడియల తరువాత సంక్రమణము అయిదు ఘడియలు తరువాత సంక్రమణము.

శ్లో॥ యధాస్తమయ వేళాయాం మకరం యాంతి భాస్కరా
ప్రదోషేవార్ధ రాత్రేవా స్నానం దానం పరేహని
రాత్రౌ స్నానం నకుర్వీత దానంచైవ విశేషతః
ప్రత్యూషే కర్కటం భానుః ప్రదోషే మకరం తుది
త్రింశకర్కటకే నాఢ్యః మకరేతు దశాదికం

శ్లో॥ సూర్యాస్తాత్తరం ఘటికాత్రయం సంధ్యా ।
తత్ర మకర సంక్రమే పూర్వ దినం పుణ్యం ॥

సూర్యాస్తమయము తరువాత 3 ఘడియలలోపు మకర సంక్రమణము అయితే పూర్వదినమే పుణ్యకాలము కాని ఇచట 3 ఘడియల తరువాత సంక్రమణం అయినది.

కనుక పరదినమే పుణ్యకాలము. అనగా మకర సంక్రమణమునకు సంక్రమణము తరువాత ఘడియల పుణ్యకాలము. పై శ్లోకముల ననుసరించి మకర సంక్రాంతి దినమున సూర్యుడు మకర ప్రవేశము మొదలుకొని పరమందు 40 ఘడియల పుణ్యకాలమని హేమాద్రియందు చెప్పబడినది. కనుక 14.1.18 సోమవారము రోజున రాత్రి 7.51 ని॥లకు సంక్రమణలు జరిగినది. కనుక 15వ తేది మంగళవారము రోజున సంక్రాంతి పండుగ జరుపుకొనవలయును. మరియు రాత్రి సమయమందు స్నానదానములు నిషిద్ధము కనుక 15వ తేది మంగళవారము అరుణోయాది ప.గం.11.51 ని॥లకు మకర సంక్రమణ పుణ్యకాలము.

కృష్ణాష్టమీ నిర్ణయం :

శ్రావణ బ॥ సప్తమి రా.8.47 కృత్తిక రా.8.48 2.9.18 ఆదివారం

శ్రావణ బ॥ అష్ట రా.7.20 రోహి రా.8.05 3.9.18 సోమవారం ఈ విధంగా ఉన్నందున

స్మార్తులకు శ్రావణ బ.అష్టమీ నిశీధ వ్యాప్తి కర్మకాలము కనుక శ్రావణ బ.అష్టమి ఆదివారం 2.9.18 రోజు నిశీధ వ్యాప్తి అష్టమి ఉన్నందున్న శ్రీకృష్ణాష్టమీ వ్రతోపవాసాదులు ఆచరించవలయును.

ఇక వైష్ణవులకు :

శ్లో॥ అష్టమీ సప్తమీ యుక్తా రోహిణీ కృత్తికాన్వితా । తద్దినం వర్జయెద్ధీమాన్ తదన్యే వాసరే చరేత్ ॥ మరియు

శ్లో॥ సప్తమీ విద్ధయాయుక్తా మష్టమీంచ తథైవచ । కృత్తికా వేద సహితాం రోహిణీంచ విసర్జయేత్ ॥ (ప.పు.సం) పై ప్రమాణము అనుసారము సప్తమీ విద్ధ కలిగిన అష్టమీ తిథిని అదేవిధముగా కృత్తికా విద్ధ కల్గిన రోహిణి వదలి శ్రీవైష్ణవులు శు. అష్టమి రోహిణి యుక్త సోమవారం 3.9.18న గోకులాష్టమి, కణ్ణన్ తిరునక్షత్రం ఆచరించవలయును.

ఏకాదశీ నిర్ణయము 7-8-2018

ఆషా బ. దశ ఉ.7.53

ఉపరి ఏకా తె. 5.15

(7.8.18 మంగళవారం)

ఆషా. బ.ద్వాద రా.2.10

8.8.18 బుధవారం

ఆషా బ.త్రయో రా.10.46

9.8.18 గురువారం ఈ విధంగా ఉన్నందున

శ్లో॥ విద్యాస్యేకాదశీ గ్రాహ్య పరతో ద్వాదశీయది ॥

పై ప్రమాణానుసారం దశమీ విద్ధయగు 8.8.18 మంగళవారం రోజున ఏకాదశి, 8.8.18న ద్వాదశి రోజున స్మార్తులకు

ఇక వైష్ణవులు :

శ్లో॥ విద్ధైకాదశీ యత్ర పరతో ద్వాదశీ యది ॥ ద్వాదశ్యాముపవాసంచ త్రయోదశ్యాంతు పారణం ॥

అను ప్రమాణముచే శ్రీవైష్ణవులు దశమీ విద్ధ కలిగిన ఏకాదశిని వదలి ద్వాదశినాడు అనగా 8.8.18 బుధవారం రోజున ఉపవసించి త్రయోదశీ గురువారం తేది. 9.8.18 రోజున పారణం చేయవలయును.

ఏకాదశీ నిర్ణయము : 3.11.18 శనివారం

2.11.18 శుక్రవారం నవ ఉ.7.10

ఉపరి దశ తె.5.10 / 3.11.18 శనివారం ఏకా రా.3.14

4.11.18 ద్వాద రా.1.24 - 5.11.18

సోమవారం / త్రయో రా.11.47 ఈ విధంగా ఉన్నందున

స్మార్తులు 3.11.18 శనివారం రోజున

ఏకాదశీ వ్రతోపవాసాదులు ఆచరించవలయును. వైష్ణవులకు మాత్రము దశమీ విద్ధ కల్గిన ఏకాదశి వర్జితము కావున

శ్లో॥ నవమీ శేషసంయుక్తా దశమీ సకలాయది ।

ద్వాదశ్యా ముపవాసంచ త్రయోదశ్యాంతు పారణం ॥

అను వచనానుసారం ద్వాదశీ ఆదివారం 4.11.18 నాడు ఉపవసించి త్రయోదశీ సోమవారం నాడు పారణ చేయవలయును. మరియు అరుణోదయ వేళలో కూడా దశమీ విద్ధ కల్గిన ఏకాదశీ తిథి వైష్ణవులకు త్యాజ్యము.

ఏకాదశీ నిర్ణయము : 18.12.18 మంగళవారం

18.12.18 మార్గ శు.దశమి

ఉ.7.57 మంగళవారం

19.12.18 మార్గ శు. ఏకా

ఉ.7.35 ఉపరి ద్వాదశి తె.6.26 ఈ విధముగా ఉన్నందున

శ్లో॥ ఏకాదశ్యుదయె కించిత్ పరేహ్ని ద్వాదశీ నచేత్ ।

త్వక్త్వా శుద్ధామపిస్మారైః కర్తవ్యా దశమీయుతా ॥

పై ప్రమాణానుసారం ఏకాదశీ బుధవారం శుద్ధముగా ఉన్ననూ పారణకు ద్వాదశి లేనందున శు.దశమీ మంగళవారం 18.12.18 రోజున స్మార్తులు ఉపవసించవలయును.

ఇక వైష్ణవులు – వైష్ణవులకు దశమీ విద్ధ త్యాజ్యము కనుక శు. ఏకాదశీ బుధవారం ఉపవసించి శు. త్రయోదశినాడు 20.12.18 గురువారం రోజు పారణ చేయవలయును.

మంజులై ఏకాదశీ నిర్ణయము

31.3.19 ఆదివారం ఫాల్గుణ

బ.ఏకా తె.6.04 / 1.4.19 సోమవారం ఫాల్గుణ బ.ద్వాద పూర్తి

2.4.19 మంగళవారం ఫాల్గుణ బ.ద్వాద

ఉ.8.39 ఈ విధంగా ఉన్నందున స్మార్తులు

శ్లో॥ ఏకాదశీ యదాశుద్ధా ద్వాదశీ యది వర్ధతే । ఉపవాసద్వయం తత్ర స్మార్తానాం మపి మంజుళం ।

ఉపవాసద్వయం ప్రోక్తం తత్రముఖ్యా పరామతా । పూర్వైవత్యాహితాగ్నీనాం గ్రాహ్యా వైదిక కర్మణాం ।

ముఖ్యత్వేన పరాప్యత్ర కృతా పుణ్యాధికాభవేత్ ॥

అను ప్రమాణానుసారం వైదిక ధర్మ కర్మ నిష్టులు, ఆహితాగ్నులు, స్మార్తులు శు.ఏకాదశీ త్యాజ్యము కాకున్ననూ ఇచట శుద్ధాదికయగు ద్వాదశి అధిక పుణ్యఫలప్రదమైనందున ఆది, సోమవారము లందు ఉపవసించి మంగళవారం పారణ చేయవలెను. ఇక వైష్ణవులు

సంపూర్ణ ద్వాదశీ యత్ర ద్వాదశీ యది వర్ధతే । ద్వాదశ్యాముపవాసంచ ద్వాదశ్యామేవ పారణం ॥

అను ప్రమాణానుసారం వైష్ణవులు బ.ద్వాదశీ సోమవారం 1.4.19 రోజున ఉపవసించి మంగళవారం పారణ చేయవలయును.

శ్రీ విళంబి నామ సంవత్సరము చైత్రాది (12) మాసములలో అర్ఘ్యానర్ఘములు

చైత్రమాసం : 5 ఆది, 5 సోమవారములు అన్ని రకముల ధాన్యములకు ధరల ధికముగా నుండును. దుర్భిక్షము, కొన్ని చోట్ల సుభిక్షము. అశుభము, వ్యవసాయ దారులకు ఉత్సాహము లేకుండుట, ధాన్యనాశనము, ఈ మాసంలో నూనెలు, ఉప్పు, అన్ని క్షారవస్తువులు,రసములు, మంచి గంధములు, సుగంధములు మందమునుండి తెలికగా మారును. గుఱ్ఱములు, గేదెలు, ఆవులు, లక్క, కోద్రవ, అన్నపానాదులు తెలికగా నుండును. గుగ్గిలము, బెల్లము, కర్పూరము, పాదరసము, ఇంగువ, కందులు తగ్గినట్లుగా కనిపించును. యవలు, వరి, గోధుమలు, పెసలు,మసూరి, అకుష్టములు, చక్కెర, పిప్పళ్ళు, పోకలు, మూలిక సంబంధములు, పొట్టు ధాన్యములు, పగడములు,శనగలు, అవిశలు, వ్రీహి మొదలగునవి మందముగా నుండును. బంగారము, ముత్సములు, దూది,తిలలు, కుసుంబ, నలుపురంగు వస్తువులు, అవిశలు, పట్టు వస్త్రములు నిలకడగా ఉండును.

వైశాఖమాసం : 5 మంగళవారములు. భయము, రసవస్తువులు క్షయించును.దుర్భిక్షము, పక్షులకు పీడ, అనారోగ్యమధికము, రాజకీయముల ప్రభావము విశేషముగా కనబడును. ఈ మాసములో పసుపు గోధుమలు, మసూర్లు, మిరపకాయలు, మిర్చి,మిరియాలు, వరి మందమైయుండును. నువ్వులు,నూనె, నేయి, పగడములు, శనగలు, బెల్లము, అవిశలు హెచ్చుతగ్గులుగా నుండవచ్చును. ఉప్పులు, అన్నిక్షార వస్తువులు, రసములు, మంచిగంధం తెలికగా నుండును. యవలు, వరి, గోధుమలు, చక్కెర,పోకలు,మూలిక సంబంధములు, తటస్థముగా నుండును. బంగారము, రత్నములు, వెండి, బెల్లము, మినుములు, పోకలు, ఖర్జూరము నిలకడగా నుండును.

అధిక జ్యేష్ఠమాసము : ఈ మాసములో 5 బుధవారములు. ధనధాన్యములకు సమమగు ధరలు, అతివృష్టి, రాష్ట్రభంగము కలుగు సూచనలు. ఈ మాసములో బంగారము, రత్నములు, బెల్లము, ధాన్యము, ఇంగువ, ఖర్జూరము మందములో తేజీగా కనపడును. గుగ్గిలము,లక్క,కర్పూరము, పాదరసము, కంచు మందముగానే కనపడును. వరి, ద్విదళ ధాన్యములు, తండులములు, శనగలు, పసుపు, గోధుమలు, మిర్చి, మిరియాలు మొదలగునవి తేజీలో మందముగా కనిపించును. మినుములు, పెసలు, సైంధవ లవణము ఉల్లి,సజ్జ, కంబళములు, యుగంధర ధాన్యము నిలకడగా ఉండును.

నిజజ్యేష్ఠమాసం : ఈ మాసములో 5 గురు, 5 శుక్రవారములు వచ్చుట వలన ప్రభుత్వములో మార్పులు, దుర్భిక్షము, ప్రజావృద్ధి, అతివృష్టి,అనావృష్టి, అచ్చటచ్చట మధ్యముగా వర్షించుట, రాజులు పరస్పరం విరోధము కలిగియుందురు. రోగభయం, ప్రజలలో పాపభీతి లేకుండుట. ఈ మాసములో నువ్వులు,నూనెలు, వస్త్రములు, నూలు అన్ని రకముల ఓషధులు దేవదారు మొ॥నవి మందము నుండి తెలికగా మారును.బంగారం, వెండి, ముత్యములు,అన్నాదికములు, వస్త్రములు నలుపు రంగు, కుసుంబరంగులు, కంబళ్ళు, శాలువలు, అన్ని క్షార వస్తువులు, రసవస్తువులు, మంచిగంధము, సుగంధము, ధాన్యములు, మిరియాలు, ఉల్లి, సజ్జ మందములో నుండును. ఆవాలు, ఇంగువ, పాదరసం, గుఱ్ఱములు,గేదెలు, ఆవులు, లక్క వివిధములగు అన్నాధికములు నిలకడలో నుండును. శనగలు, వరి, గోధుమలు, శర్కర, ఖండశర్కర, మసూర్ల ధాతువులు నిలకడలో నుండును. సరాసరి ఈ మాసము వ్యాపారస్తులకు కొంత ఊరట కలిగించును.

ఆషాఢమాసము : ఈ మాసములో 5 శనివారములు వచ్చుట వలన ప్రజలు రోగ బాధలచే పీడింపబడుదురు. గ్రామప్రజలు పలురకాల దుఃఖములనుభవింతురు. క్రయవిక్రయాలు నిరుత్సాహము. ఈ మాసములో బంగారము, నేయి, వెండి, వరి, ఆవాలు, సజ్జలు,నూనెలు, ఇంగువ మందముగా నుండును. పాదరసము, దూది, తిలలు, కుసుంబ, నలుపు

రంగులు, పట్టు వస్త్రములు, ఉప్పు, అన్ని క్షార వస్తువులు, రసవస్తువులు, రసములు, మంచిగంధము, సుగంధములు, పగడములు, శనగలు, బెల్లము, అవిశలు, గుర్రములు, గేదెలు, ఆవులు, లక్క, వివిధములగు అన్నపానాదులు తెలికగానుండును. మత్తుపానీయాలు, మత్తు పదార్థములు, అన్ని రకముల ధాన్యములు, అన్ని ఓషధులు నిలకడగా నుండును. ఎద్దులు, ఏనుగులు, ఒంటెలు, వాహనములు, కంబళములు నిలకడ కలిగియుండును.

శ్రావణమాసం : ఈ మాసములో 5 ఆదివారములు. రోగములు కలుగుట, దుర్భిక్షము, ధన నాశనము, ఈ మాసము బంగారము, వెండి ధాతువులు, మణులు, ముత్యములు, అన్యాది ద్రవ్యములు, నూనెలు, ద్రవ ధాన్యములు, మధు పానీయములు, మత్తు పానీయాలు, ఓషధులు, దేవదారు, మత్తు పదార్థములు, వ్రీహి, యువలు, శనగలు మొదలగునవి మందములో నిలువవచ్చు. ద్రాక్ష, ఖర్జూరము, పోకలు, ఏలకులు, ఖాజు, గుర్రములు మొదలగునవి తేజీలో నిలువవచ్చును. గేదెలు, ఆవులు, లక్క, అన్న పానీయాలు, మంచి గంధములు, అన్ని క్షార వస్తువులు, ఉప్పు, చింతపండు నిలకడలో నుండును. పసుపు, గోధుమలు, మసూర్లు, మిరపకాయలు, మిరియాలు, వరి మందముగా నుండును.

భాద్రపదమాసము : ఈ నెలలో 5 సోమ, 5 మంగళవారములు. ధన, ధాన్యాదులకు సమమగు ధర, గొప్ప భయము. ప్రజలలో భయమధికముగా యుండుట, అల్పవృష్టి ఈ మాసములో శనగలు, నువ్వులు, నెయ్యి, పగడములు, బెల్లము మాసారంభములో అధికముగానుండి మాసాంతములోగా మందమైనట్లుగా అగుపించును. ద్రాక్ష, ఖర్జూరము, పోకలు, యాలకులు, పెసలు, ఖాజు నిలకడగా నుండును. యవలు, వరి, గోధుమలు, మసూరి, చక్కెర, పిప్పళ్ళు మూలికలు, పొట్టు ధాన్యములు, మాసారంభములో నిలకడగా నుండి అధికముగా వుండవచ్చును. కంబళములు, శాలువలు, యుగంధర ధాన్యము, నువ్వులు, వెండి నిలకడగా నుండును. జంతువులు, లోహములు, మసూర్లు, మిరపకాయలు, మిర్చి, మిరియాలు అధికముగా కనిపించును. బంగారము, పాదరసం, వెండి, ముత్యములు, పగడములు, రత్నములు, దూది, నువ్వులు, కసుంబరంగు, పట్టు వస్త్రములు అధికముగా నిలకడ కలిగియుండును.

ఆశ్వీయుజ మాసం :ఈ మాసములో 5 బుధవారములు. ధనధాన్యములకు సమమగు ధరలు, అతివృష్టి, రాష్ట్రభంగము కలుగు సూచనలు. ఈ మాసములో బంగారము, రత్నములు, బెల్లము, ధాన్యము, ఇంగువ, ఖర్జూరము మందములో తేజీగా కనపడును. గుగ్గిలము,లక్క,కర్పూరము, పాదరసము, కంచు మందముగానే కనపడును. వరి, ద్విదళ ధాన్యములు, తండులములు, శనగలు, పసుపు, గోధుమలు, మిర్చి, మిరియాలు మొదలగునవి తేజీలో మందముగా కనిపించును. మినుములు, పెసలు, సైంధవ లవణము ఉల్లి,సజ్జ, కంబళములు, యుగంధర ధాన్యము నిలకడగా ఉండును.

కార్తీకమాసం : ఈ మాసములో 5 గురు, 5 శుక్రవారములు వచ్చుట వలన ప్రభుత్వములో మార్పులు, దుర్భిక్షము, ప్రజావృద్ధి, అతివృష్టి,అనావృష్టి, అచ్చటచ్చట మధ్యముగా వర్షించుట, రాజులు పరస్పరం విరోధము కలిగియుందురు. రోగభయం, ప్రజలలో పాపభీతి లేకుండుట. ఈ మాసములో నువ్వులు,నూనెలు, వస్త్రములు, నూలు అన్ని రకముల ఓషధులు దేవదారు మొ॥నవి మందము నుండి తెలికగా మారును.బంగారం, వెండి, ముత్యములు,అన్నాదికములు, వస్త్రములు నలుపు రంగు, కుసుంబరంగులు, కంబళ్ళు, శాలువలు, అన్ని క్షార వస్తువులు, రసవస్తువులు, మంచిగంధము, సుగంధము, ధాన్యములు, మిరియాలు, ఉల్లి, సజ్జ మందములో నుండును. ఆవాలు, ఇంగువ, పాదరసం, గుర్రములు,గేదెలు, ఆవులు, లక్క వివిధములగు అన్నాధికములు నిలకడలో నుండును. శనగలు, వరి, గోధుమలు, శర్కర, ఖండశర్కర, మసూర్ల ధాతువులు నిలకడలో నుండును. సరాసరి ఈ మాసము వ్యాపారస్తులకు కొంత ఊరట కలిగించును.

మార్గశిరమాసం : ఈ మాసములో 5 శనివారములు వచ్చుట వలన ప్రజలు రోగ బాధలచే పీడింపబడుదురు. గ్రామప్రజలు పలురకాల దుఃఖములనుభవింతురు. క్రయవిక్రయాలు నిరుత్సాహము. ఈ మాసములో బంగారము, నేయి, వెండి, వరి, ఆవాలు, సజ్జలు,నూనెలు, ఇంగువ మందముగా నుండును. పాదరసము, దూది, తిలలు, కుసుంబ, నలుపు రంగులు, పట్టు వస్త్రములు, ఉప్పు, అన్ని క్షార వస్తువులు, రసవస్తువులు, రసములు, మంచిగంధము, సుగంధములు, పగడములు, శనగలు, బెల్లము, అవిశలు, గుర్రములు, గేదెలు, ఆవులు, లక్క, వివిధములగు అన్నపానాదులు తెలికగానుండును.మత్తుపానీయాలు, మత్తు పదార్థములు, అన్ని రకముల ధాన్యములు, అన్ని ఓషధులు నిలకడగా నుండును. ఎద్దులు, ఏనుగులు, ఒంటెలు, వాహనములు, కంబళములు నిలకడ కలిగియుండును.

పుష్యమాసం : 5 ఆదివారములు, 5 సోమవారములు అన్ని రకముల ధాన్యములకు ధరలధికముగా నుండును. దుర్భిక్షము, కొన్ని చోట్ల సుభిక్షము. అశుభము, వ్యవసాయ దారులకు ఉత్సాహము లేకుండుట, ధాన్యనాశనము, ఈ మాసంలో నూనెలు, ఉప్పు, అన్ని క్షారవస్తువులు,రసములు, మంచి గంధములు, సుగంధములు మందమునుండి తెలికగా మారును. గుర్రములు, గేదెలు, ఆవులు, లక్క, కోద్రవ, అన్నపానాదులు తెలికగా నుండును. గుగ్గిలము, బెల్లము, కర్పూరము, పాదరసము, ఇంగువ, కందులు తగ్గినట్లుగా కనిపించును. యవలు, వరి, గోధుమలు, పెసలు,మసూరి, అకుష్టములు,చక్కెర, పిప్పళ్ళు, పోకలు, మూలిక సంబంధములు, పొట్టు ధాన్యములు, పగడములు,శనగలు, అవిశలు, వ్రీహి మొదలగునవి మందముగా నుండును. బంగారము, ముత్సములు, దూది,తిలలు, కుసుంబ, నలుపురంగు వస్తువులు, అవిశలు, పట్టు వస్త్రములు నిలకడగా ఉండును.

మాఘమాసం : ఈ మాసములో 5 మంగళ, బుధవారములు. ప్రముఖుల మరయుట, రాజకీయములలో మార్పులు, పదవీచ్యుతులగుట, పాలనా వ్యవస్థ మార్పు దేశములో విచ్ఛిన్నకర సంఘటనలు, మార్గములో దొంగలభయము, వైశ్యులకు శుభము, రసక్షయము ధరలందుబాటులో లేకుండుట, మేఘములు వర్షించుట,భూమి రసవంతముగా నుండుట. ఈ మాసములో సైంధవలవణము, ఉల్లి, సజ్జ, మినుములు, పెసలు, కంద మూలాదులు, అగరు, రక్తచందనము, మంచి గంధము, సుగంధము, కర్పూరము, బంగారము, రత్నములు, బెల్లము, పగడముల ధరలు అధికముగా నుండును. జంతువులు, లక్క, అన్నపానీయాలు నిలకడ కలిగియుండును. తెల్లని వస్తువులు, రసధాన్యములు, వస్త్రములు, ఉప్పు, దూది, ద్విదళములు నిలకడ కలిగియుండును. గుర్రములు, ఏనుగులు, ఎద్దులు, లోహములు, సారవస్తువులు, ద్రాక్ష, ఖర్జూరము మందముగా నుండవచ్చును. కంబళములు, శాలువలు నిలకడలో నుండును.

ఫాల్గుణమాసం : ఈ మాసములో 5 గురువారములు, 5 శుక్రవారములు వచ్చుట వలన ప్రభుత్వములో మార్పులు, దుర్భిక్షము, ప్రజావృద్ధి, అతివృష్టి,అనావృష్టి, అచ్చుటచ్చుట మధ్యముగా వర్షించుట, రాజులు పరస్పరం విరోధము కలిగియుందురు. రోగభయం, ప్రజలలో పాపభీతి లేకుండుట. ఈ మాసములో నువ్వులు,నూనెలు, వస్త్రములు, నూలు అన్ని రకముల ఓషధులు దేవదారు మొ॥నవి మందము నుండి తెలికగా మారును.బంగారం, వెండి, ముత్యములు,అన్నాదికములు, వస్త్రములు నలుపు రంగు, కుసుంబరంగులు, కంబళ్ళు, శాలువలు, అన్ని క్షార వస్తువులు, రసవస్తువులు, మంచిగంధము, సుగంధము, ధాన్యములు, మిరియాలు, ఉల్లి, సజ్జ మందములో నుండును. ఆవాలు, ఇంగువ, పాదరసం, గుర్రములు,గేదెలు, ఆవులు, లక్క వివిధములగు అన్నాధికములు నిలకడలో నుండును. శనగలు, వరి, గోధుమలు, శర్కర, ఖండశర్కర, మసూర్ల ధాతువులు నిలకడలో నుండును. సరాసరి ఈ మాసము వ్యాపారస్తులకు కొంత ఊరట కలిగించును.

శ్రీ విళంబి నామ సంవత్సర 2018-19 పండుగలు - విశేషములు

చైత్ర మాసము

18.3.18	ఆది	ఉగాదిపండుగ,తైలాభ్యంగనము, అనధ్యయనం, ప్రపాదానం, వసంత నవరాత్రారంభం
20.3.18	మంగ	డోలాగౌరివ్రతం
21.3.18	బుధ	గణేశదమన పూజ
22.3.18	గురు	లక్ష్మీపంచమి, నాగపూజ,
23.3.18	శుక్ర	స్కంధ దమనారోపణం
24.3.18	శని	సూర్యదమనారోపణం
25.3.18	ఆది	శ్రీరామనవమి స్మార్తానాం
26.3.18	సోమ	శ్రీరామనవమి వైష్ణవానాం,ధర్మదశమి
28.3.18	బుధ	విష్ణోర్ధమనోత్సవః, వామనద్వాదశి,
29.3.18	గురు	అనంగత్రయోదశి
31.3.18	శని	మదనపూర్ణిమ
3.4.18	మంగ	సంకష్టహర చతుర్థి

వైశాఖమాసం

18.4.18	బుధ	పరశురామజయన్తి అక్షయతృతీయ డోలాగౌరివ్రతం
20.4.18	శుక్ర	శ్రీశంకరభగవానుల జయన్తి
21.4.18	శని	శ్రీభగవద్రామానుజాచార్య జయన్తి
22.4.18	ఆది	కన్యాకుమారి గంగావతారౌ, మృకండు జయన్తి
25.4.18	బుధ	వాసవి కన్యకా జయన్తి
27.4.18	శుక్ర	పరశురామ ద్వాదశి
28.4.18	శని	నృసింహ జయన్తి (స్మార్త)
29.4.18	ఆది	నృసింహ జయన్తి (వైష్ణవ)
30.4.18	సోమ	అర్ధనారీశ్వర వ్రతం, సింధుస్నాన పుణ్యదినం, సంపద్గౌరివ్రతం, బుద్ధపౌర్ణిమ వ్యాసపౌర్ణిమ
3.5.18	గురు	సంకష్టహర చతుర్థి వ్రతం
10.5.18	గురు	శ్రీ హనుమజ్జయన్తి

జ్యేష్ఠమాసం

15.6.18	శుక్ర	శ్రీనృసింహభారతినామారాధనం, సోపపదం,బౌద్ధకల్కి జయన్తి
17.6.18	ఆది	ఉమావతారః
19.6.18	మంగ	వనగౌరీవ్రతం
22.6.18	శుక్ర	గంగాభగవతీవ్రతం, దశహరా పాపహర వ్రతం
24.6.18	ఆది	కూర్మజయన్తి,రామలక్ష్మణ ద్వాదశి
25.6.18	సోమ	శ్రీ విద్యారణ్యగురు చరణారాధనం
28.6.18	గురు	బిల్వత్రిరాత్రివ్రతం,
1.7.18	ఆది	సంకష్టహర చతుర్థీ వ్రతం
9.7.18	సోమ	కట్టెకోలై
13.7.18	శుక్ర	వటసావిత్రి వ్రతం

ఆషాఢమాసం

14.7.18	శని	జగన్నాథస్వామి రథోత్సవము
17.7.18	మంగ	స్కంధ పంచమి
18.7.18	బుధ	కుమార షష్ఠి
23.7.18	సోమ	తొలిఏకాదశి
27.7.18	శుక్ర	వ్యాసపౌర్ణిమ
29.7.18	ఆది	సికింద్రాబాద్ మహంకాళి జాతర
31.7.18	మంగ	సంకష్టహరచతుర్థి

శ్రావణమాసం

13.8.18	సోమ	స్వర్ణగౌరివ్రతం
14.8.18	మంగ	నాగచతుర్థి
15.8.18	బుధ	నాగపంచమి, గరుడ పంచమి
23.8.18	గురు	దామోదర ద్వాదశి
24.8.18	శుక్ర	వరలక్ష్మి వ్రతం
25.8.18	శని	ఋగ్వేదుపాకర్మ
26.8.18	ఆది	రాఖీ పూర్ణిమ, అపస్తంభఉపాకర్మ, యజ్ఞోపవీతధారణ
2.9.18	ఆది	కృష్ణాష్టమి
3.9.18	సోమ	వైష్ణవానాం గోకులాష్టమి
9.9.18	ఆది	పొలాల అమావాస్య

భాద్రపదమాసం

11.9.18	మంగ	సామోపాకర్మ బలరామజయన్తి

12.9.18	బుధ	శోడశోమా(వ్రతం, బలరామజయన్తి
13.9.18	గురు	వినాయక చవితి
		విద్యాగణపతి నవరాత్రోత్సవారంభ
15.9.18	శని	సూర్య పాపహర షష్టీలు
16.9.18	ఆది	అముక్తాభరణ సప్తమి
17.9.18	సోమ	దూర్వా, రాధాష్టమీలు
21.9.18	శుక్ర	కల్కిద్వాదశి
23.9.18	ఆది	అనంతవ్రతం
25.9.18	మంగ	ఉమామహేశ్వర వ్రతం,
		మహాలయ పక్షారంభః
28.9.18	శుక్ర	బృహత్యుమావ్రతం
		సంకష్టహర చతుర్థీవ్రతం,
		భరణీమహాలయ
30.9.18	ఆది	చంద్ర షష్టీ,కపిల షష్ఠి
2.10.19	మంగ	రుద్రాష్టమి,
3.10.18	బుధ	అవిధవా నవమి
8.10.18	సోమ	మహాలయ అమావాస్య
9.10.18	మంగ	దౌహిత్రుకృత మహాలయః

ఆశ్వీజమాసం

10.10.18	బుధ	శరన్నవరాత్రారంభము,
11.10.18	గురు	ప్రీతి ద్వితీయా
		స్తనవృద్ధి గౌరీవ్రతం
12.10.18	శుక్ర	భీమరధీ పుష్కరారంభం
13.10.18	శని	ఉపాంగ లలితాగౌరీ వ్రతం
15.10.18	సోమ	సరస్వతీపూజ
16.10.18	మంగ	దేవీత్రిరాత్ర కలశస్థాపనం
17.10.18	బుధ	దుర్గాష్టమీ
18.10.18	గురు	మహార్నవమి
18.10.18	గురు	విజయదశమి
21.10.18	ఆది	పద్మనాభ ద్వాదశి
24.10.18	బుధ	శరత్ పౌర్ణిమ, విద్యాశంకర
		భగవచ్చరణారాధనం
27.10.18	శని	చంద్రోదయ గౌరీవ్రతం,అట్లతద్దె
		సంకష్టహర చతుర్థీవ్రతం
3.11.18	శని	సర్వేషాం ఇందిరైకాదశి
4.11.18	ఆది	గోవత్స ద్వాదశి
5.11.18	సోమ	నరకచతుర్దశీ స్నానం
7.11.18	బుధ	దీపావళి,ధనలక్ష్మిపూజ,
		కేదారపూజ,ఘూర్జరాణాంవత్సరాది

కార్తీకమాసం

8.11.18	గురు	బలిపాద్యమి,ఆకాశదీప
		వ్రతారంభః
9.11.18	శుక్ర	భగినీ,యమ,ధన్వంతరీ ద్వితీయలు
10.11.18	శని	త్రిలోచనగౌరీ వ్రతం
11.11.18	ఆది	నాగచతుర్థి, వల్మీక పూజ
12.11.18	సోమ	నాగపంచమి
16.11.18	శుక్ర	గోష్టాష్టమీవ్రతం
17.11.18	శని	అక్షయనవమీవ్రతం
20.11.18	మంగ	యోగీశ్వర చిల్కు ద్వాదశి,
		క్షీరాబ్ధిపూజ, తులసీపూజ,
21.11.18	బుధ	వైకుంఠ చతుర్ధశి
22.11.18	గురు	తులసీవ్రతోద్యాపనం,
23.11.18	శుక్ర	వ్యాసపూర్ణిమ, కార్తీక పౌర్ణిమ,
26.11.18	సోమ	సంకష్టహర చతుర్థి

మార్గశిరమాసం

13.12.18	గురు	సుబ్రహ్మణ్య షష్ఠి
16.12.18	ఆది	ధనుర్మాస వ్రతారంభః
19.12.18	బుధ	వైకుంఠ ఏకాదశి
20.12.18	గురు	హనుమత్ వ్రతం
23.12.18	ఆది	ఆర్ద్రా దర్శనోత్సవః
25.12.18	మంగ	సంకష్టహర చతుర్థి
29.12.18	శని	కాలభైరవాష్టమి, వైకుంఠాష్టమి

పుష్యమాసం

14.1.19	సోమ	భోగి పండుగ
15.1.19	మంగ	మకరసంక్రాంతి
16.1.19	బుధ	కనుము పండుగ, సావిత్రీగౌరీవ్రతం
24.1.19	గురు	సంకష్టహర చతుర్థి
25.1.19	శుక్ర	త్యాగరాజస్వామి నామారాధనం

మాఘమాసం

9.2.19 శని తిలకుంద చతుర్థీ

10.2.19 ఆది వసంత పంచమి

12.2.19 మంగ రథసప్తమి, సూర్యచంద్ర అభోజ్యార్క వ్రతాని

16.2.19 శని సర్వేషాం భీష్మైకాదశి

17.2.19 ఆది తిల భీష్మ ద్వాదశీ

19.2.19 మంగ వ్యాసపౌర్ణిమ, సింధుస్నానం

22.2.19 శుక్ర సంకష్టహర చతుర్థీ

4.3.19 సోమ మహాశివరాత్రి

ఫాల్గుణమాసం

10.3.19 ఆది శాంత చతుర్థి

18.3.19 సోమ నృసింహద్వాదశి, అమలక పూజ

19.3.19 మంగ దక్షిణాత్యానాం కామదహనం

20.3.19 బుధ ఉత్తరాదీనాం కామదహనం

21.3.19 గురు మదనపౌర్ణిమ, హోళికోత్సవ వసంతోత్సవం

24.3.19 ఆది సంకష్టహరచతుర్థి

మన్వాది పుణ్యదినములు

20.3.18 మంగ ఉత్తమమన్వాదిః

31.3.18 శని రౌచ్యకమన్వాదిః

28.6.18 గురు భౌచ్యకమన్వాదిః

22.7.18 ఆది చాక్షుషమన్వాదిః

5.8.18 ఆది రుద్రసావర్ణిక మన్వాదిః

9.9.18 ఆది అగ్నిసావర్ణిక మన్వాదిః

12.9.18 బుధ తామసమన్వాదిః

2.10.18 మంగ సూర్యసావర్ణికమన్వాదిః

18.10.18 గురు స్వారోచిషమన్వాదిః

20.11.18 మంగ స్వాయంభువ మన్వాదిః

23.11.18 శుక్ర దక్షసావర్ణిక మన్వాదిః

30.11.18 శుక్ర ఇంద్రసావర్ణిక మన్వాదిః

17.1.19 గురు రైవతమన్వాదిః

12.2.19 మంగ వైవస్వతమన్వాదిః

21.3.19 గురు బ్రహ్మసావర్ణికమన్వాదిః

కల్పాది పుణ్యదినములు

22.3.18 గురు శ్వేతవరాహకల్పాదిః

16.4.18 సోమ కూర్మకల్పాదిః

3.5.18 గురు పార్థివకల్పాదిః

29.11.18 గురు సావిత్రీకల్పాదిః

16.12.18 ఆది ప్రళయకల్పాదిః

17.2.19 ఆది వరాహకల్పాదిః

23.3.19 శని బ్రహ్మకల్పాదిః

యుగాది పుణ్యదినములు

18.4.18 బుధ త్రేతాయుగాదిః

7.10.18 ఆది కలియుగాదిః

7.12.18 శుక్ర కృతయుగాదిః

6.3.19 బుధ ద్వాపరయుగాదిః

జయన్తి పుణ్యదినములు

22.3.18 గురు మత్స్య జయన్తి

25.3.18 ఆది శ్రీరామ జయన్తి

18.4.18 బుధ పరశురామ జయన్తి

28.4.18 శని నృసింహ జయన్తి

10.5.18 గురు హనుమజ్జయన్తి

15.6.18 శుక్ర బౌద్ధకల్కి జయన్తి

24.6.18 ఆది కూర్మజయన్తి

25.8.18 శని వరాహ జయన్తి

2.9.18 ఆది శ్రీకృష్ణ జయన్తి

12.9.18 బుధ బలరామ జయన్తి

21.9.18 శుక్ర వామన జయన్తి

24.7.18 నుండి 22.8.18 వరకు శాకవర్జ్యం

20.8.18 నుండి 19.9.18 వరకు దధివర్జ్యం

19.9.18 నుండి 19.10.18 వరకు క్షీరవర్జ్యం

20.10.18 నుండి 20.11.18 వరకు ద్విదళవర్జ్యం

వాస్తుకర్తరి

4.5.2018 నుండి 28.5.18 వరకు

యుగాంతర దినాని

15.5.18 సోమ ద్వాపరయుగాంతః

17.8.18 శుక్ర కృతయుగాంతః

16.11.18 శుక్ర త్రేతాయుగాంతః

రవి నక్షత్ర ప్రవేశములు

సం	నక్షత్రం	వారం	తేది	సమయం	లగ్నం	వాహనం	ఫలం
1.	అశ్విని	శని	14.4.18	ఉ.8.13	వృషభం	ఖర	ఉష్ణం
2	భరణి	శుక్ర	27.4.18	రా.12.01	మకరం	మండూక	జల్లులు
3.	కృత్తిక	శుక్ర	11.5.18	సా.6.12	తులా	మూషక	ఉష్ణం
4.	రోహిణి	శుక్ర	25.5.18	ప.2.21	కన్యా	అశ్వము	ఉష్ణం
5.	మృగశిర	శుక్ర	8.6.18	ప.12.16	సింహం	మేషము	వాయు
6.	ఆర్ద్ర	శుక్ర	22.6.18	ప.11.11	సింహం	గజము	స్వల్పవర్షం
7.	పునర్వసు	శుక్ర	6.7.18	ఉ.10.50	సింహం	మండూక	వర్షం
8.	పుష్యమి	శుక్ర	20.7.18	ఉ.10.17	కన్యా	ఖర	వర్షం
9.	ఆశ్లేష	శుక్ర	3.8.18	ఉ.9.15	కన్యా	అశ్వము	స్వల్పవర్షం
10.	మఖ	శుక్ర	17.8.18	ఉ.6.50	సింహం	మూషక	స్వల్పవర్షం
11.	పుబ్బ	గురు	30.8.18	రా.2.53	మిధునం	గజము	వర్షం
12.	ఉత్తర	గురు	13.9.18	రా.8.41	మేషం	మేష	స్వల్పవర్షం
13.	హస్త	గురు	27.9.18	ప.12.14	ధనుస్సు	మహిష	వాయువు
14.	చిత్త	బుధ	10.10.18	రా.1.12	కర్కాటక	జంబుక	వాయువు
15.	స్వాతి	బుధ	24.10.18	ప.11.43	ధనుస్సు	మయూర	వర్షం
16.	విశాఖ	మంగ	6.11.18	రా.7.53	వృషభం	ఖర	తుంపర
17.	అనూరాధ	సోమ	19.11.18	రా.1.53	వృషభం	జంబుక	చిరుజల్లులు
18.	జ్యేష్ఠ	ఆది	2.12.18	తె.6.14	వృశ్చికం	మూషక	స్వల్పతుంపర
19.	మూల	ఆది	16.12.18	ఉ.9.09	మకరం	ఖర	ఉష్ణము
20.	పూ.షాఢ	శని	29.12.18	ప.11.27	మీనం	మండూక	ఒకచో వర్షం
21.	ఉ.షాఢ	శుక్ర	11.1.19	ప.1.20	మేషం	మయూర	మంచు వర్షం
22.	శ్రవణం	గురు	24.1.19	ప.3.41	మిధునం	ఖర	శీతలం
23.	ధనిష్ఠ	బుధ	6.2.19	సా.6.47	సింహం	జంబుక	శీతలం
24.	శతభిషం	మంగ	19.2.19	రా.11.18	తుల	మయూర	అతిశీతలం
25.	పూ.భాద్ర	సోమ	4.3.19	తె.5.36	కుంభం	ఖర	ఒకచో వర్షం
26.	ఉ.భాద్ర	సోమ	18.3.19	ప.2.00	కటకం	అశ్వము	ఉష్ణము
27.	రేవతి	ఆది	31.3.19	సా.12.53	ధను	మయూర	జల్లులు

మధ్వ పుణ్యతిథుల పట్టిక

19.3.18	సోమ		వేదవ్యాస	తీ॥పు॥
25.3.18	ఆది		కవీంద్ర	తీ॥పు॥
29.3.18	గురు		సత్యవర	తీ॥పు॥
3.4.18	మంగ		వాగీశ	తీ॥పు॥
13.4.18	శుక్ర		సత్యవిజయ	తీ॥పు॥
18.4.18	బుధ		విద్యాధిరాజ	తీ॥పు॥
21.4.18	శని		శ్రీరామచంద్రాచార్య	తీ॥పు॥
15.6.18	శుక్ర		సత్యసంధ	తీ॥పు॥
26.6.18	మంగ		సత్యభినవ	తీ॥పు॥
30.6.18	శని		సత్యపూర్ణ	తీ॥పు॥
1.7.18	ఆది		రఘువర్య	తీ॥పు॥
20.7.18	శుక్ర		సత్యాధిరాజ	తీ॥పు॥
1.8.18	బుధ		శ్రీజయ	తీ॥పు॥
11.8.18	శని		శ్రీసత్యాధీశ	తీ॥పు॥
17.8.18	శుక్ర		శ్రీసత్యవర	తీ॥పు॥
28.8.18	మంగ		శ్రీరాఘవేంద్ర	తీ॥పు॥
19.9.18	బుధ		సత్యేష్టకామ	తీ॥పు॥
8.10.18	సోమ		మాధవ	తీ॥పు॥
15.10.18	సోమ		సత్యపరాయణ	తీ॥పు॥
17.11.18	శని		సత్యవర	తీ॥పు॥
19.11.18	సోమ		వేదనిధి	తీ॥పు॥
26.11.18	సోమ		విద్యానిధి	తీ॥పు॥
5.12.18	బుధ		పద్మనాభ	తీ॥పు॥
17.12.18	సోమ		సత్యనిధి	తీ॥పు॥
19.12.18	బుధ		సత్యనాధ	తీ॥పు॥
2.1.19	బుధ		రఘునాధ	తీ॥పు॥
18.1.19	శుక్ర		రఘూత్తమ	తీ॥పు॥
26.1.19	శని		సత్యకామ	తీ॥పు॥
27.1.19	ఆది		నరహరి	తీ॥పు॥
3.2.19	ఆది		విద్యాధీశ	తీ॥పు॥
4.2.19	సోమ		పురందరదాసర్	తీ॥పు॥
14.2.19	గురు		మధ్వనవమి,ఆనంద	తీ॥పు॥
8.3.19	శుక్ర		సత్యబోధ	తీ॥పు॥
9.3.19	శని		వాదిరాజస్వామిగళ్	తీ॥పు॥
10.3.19	ఆది		వ్యాసరాయగళ్	తీ॥పు॥
12.3.19	మంగ		సత్యవ్రత	తీ॥పు॥

వర్ష ధాన్యాదులు

వర్షం	11	విడంభ	9	రసనిష్ప	7	వైశ్యవృ	4	ప్రియం	10
ధాన్యం	7	మనోవేదన	7	ఫలాని	11	తన్నాశం	4	యవ	12
శీతం	13	ద్వేషం	3	ఉత్సాహం	9	శూద్రవృ	1	శ్యామ	6
తృణం	7	ప్రతిష్ట	15	కపటం	3	తన్నాశం	5	రాజమాష	14
ఉష్ణం	17	అప్రతిష్ట	9	నిష్కపటం	13	మ్లేచ్ఛవృ	3	నీవార	16
మారుతం	13	ద్యూత	19	ధార్మికం	17	తన్నాశం	4	సింభి	12
ప్రజావృద్ధి	15	మత్తత	11	అధార్మికం	1	సంకరవృ	4	పనసవృద్ధి	7
తన్నాశం	15	పురుష	19	గోవృద్ధి	1	తన్నాశం	3	నారికేళ	4
రాజవిద్వరం	11	స్త్రీ	9	తన్నాశం	13	నవరత్నవృ	3	మాతు	7
ఉగ్రం	5	దాతు	15	కీటకవృద్ధి	13	తన్నాశం	5	జంబీర	16
పుణ్యం	5	భయం	3	తన్నాశం	13	మరకతం	2	ఖర్జూర	10
పాపం	5	శౌర్యం	7	శలభవృద్ధి	1	మాణిక్యం	3	రంభాష	19
వ్యాధి	11	దుష్టనిగ్ర	11	తన్నాశం	1	వజ్రం	4	చూత	7
ఉపశమ	11	శిష్టపాలనం	15	మశకవృద్ధి	1	వైడూర్యం	5	కపిత్థ	19
ఆచారం	17	సత్యం	19	తన్నాశం	7	గోమేధికం	1	తింత్రిణి	25
అనాచారం	17	అసత్యం	5	మత్కృణ	4	పుష్యరాగం	1	ధాత్రీఫల	1
జన్మాని	15	విశ్వాసం	7	తన్నాశం	7	ఇంద్రనీల	1	అతివృష్టి	11
మరణాని	15	అవిశ్వాసం	9	వృశ్చికం	10	ప్రవాళ	1	అనావృష్టి	11
దేశోప	3	దయ	11	తన్నాశం	10	మౌక్తిక	1	మూషిక	5
దేశస్వా	17	నిర్దయ	13	వ్యాఘ్రం	13	ఇతరరత్న	1	శలభ	13
చోరభ	9	న్యాయం	15	తన్నాశం	10	సువర్ణం	6	శుకవృ	9
చోరభ.ని	15	అన్యాయం	17	పక్షివృద్ధి	3	రజితం	2	స్వచక్ర	3
అగ్నిభ	3	సస్యవృద్ధి	4	తన్నాశం	2	తామ్రం	8	పరచక్రభ	17
శాంతి	9	తన్నాశం	6	ధేనువృ	1	కాంస్యం	2	స్వప్నం	6
మృగోప	19	పశువృద్ధి	4	తన్నాశం	1	లోహం	12	సుషుప్తి	2
మృగక్ష	17	తన్నాశం	7	మహిషవృ	5	అయం	8	జాగ్రత	8
కీటకభ	3	శుకవృద్ధి	7	తన్నాశం	5	త్రపు	10	పైశూన్య	2
తన్నాశం	13	తన్నాశం	7	మృగవృద్ధి	1	సీసం	10	క్రోధం	12
మూషక	15	దృమకీట	8	తన్నాశం	4	రసవృద్ధి	6	సంగమం	8
తన్నాశం	9	తన్నాశం	8	చాగవృ	4	వ్రీహి	14	జ్ఞానం	10
సర్పోప	13	క్షుదా	9	తన్నాశం	1	శాలి	14	అజ్ఞానం	10
తన్నాశం	11	తృష్ణ	3	అశ్వవృద్ధి	3	కుళుత్త	14	భక్తి	6
కామ	3	నిద్ర	11	తన్నాశం	3	తిల	2	ధ్యానం	0
లోభ	7	ఆలస్యం	5	గజవృ	1	మాష	10	అండజ	11
మోహం	7	ఉద్యమ	11	తన్నాశం	1	ముద్గ	8	స్వేదజ	7
మదం	3	శాంతం	13	ఉష్ట్రవృద్ధి	2	సర్షప	2	ఉద్వీజ	13
మాత్సరం	13	క్రోధం	11	తన్నాశం	2	చణక	14	జరాయుజ	7
సుఖం	3	దంబం	3	విప్రవృద్ధి	3	ఆఢక	14	స్థావర	17
దుఃఖం	7	మిత్రభేదం	1	తన్నాశం	2	గోధుమ	12	జంగమ	13
భోగం	9	ఇష్టత	13	క్షత్రియవృద్ధి	5	కోద్రవ	4	విద్యుత్	0
				తన్నాశం	4			శిలాపాత	3
								గర్జితం	0

శ్రీ విళంబినామ సంవత్సరంలో వివాహాది శుభ ముహూర్తములు

					గృఆ	గృప్ర	ఉప	వివా	డోలా	నామ	అన్న	కేశ	అక్ష	వ్యాపా
మార్చి , 2018														
1. 26.3.18	చైత్ర శు.దశమి	సోమ	పున ఉ.8.20	మేషం	✔	-	✔	-	✔	✔	✔	✔	✔	✔
ఏప్రియల్, 2018														
2. 1.4.18	బ.పాడ్య	ఆది	చిత్ర ఉ.8.03	మేషం	✔	✔	✔	✔	✔	✔	✔	✔	✔	✔
3. 1.4.18	బ.పాడ్య	ఆది	చిత్ర రా.8.55	తుల	-	✔	-	-	✔	-	-	-	-	✔
4. 1.4.18	బ.పాడ్య	ఆది	చిత్ర తె.4.50	కుంభం	-	✔	-	-	-	-	-	-	-	-
5. 2.4.18	బ.విదియ	సోమ	స్వాతి ఉ.7.59	మేషం	✔	-	✔	-	-	✔	✔	✔	✔	✔
6. 4.4.18	బ.చవితి	బుధ	అనూ ఉ.7.50	మేషం	✔	✔	-	✔	-	✔	✔	✔	✔	✔
7. 4.4.18	బ.చవితి	బుధ	అనూ రా.8.52	తుల	-	✔	-	✔	-	-	-	-	-	-
8. 4.4.18	బ.చవితి	బుధ	అనూ తె.4.48	కుంభం	-	✔	-	✔	-	-	-	-	-	-
9. 6.4.18	బ.షష్ఠి	శుక్ర	మూల రా.8.35	తుల	-	-	-	✔	-	-	-	-	-	-
10. 11.4.18	బ.దశమి	బుధ	ధనిష్ట ఉ.7.24	మేషం	✔	✔	-	✔	-	✔	✔	✔	✔	✔
11. 11.4.18	బ.దశమి	బుధ	ధనిష్ట రా.8.28	తుల	-	✔	-	✔	✔	-	-	-	-	-
12. 11.4.18	బ.దశమి	బుధ	శత తె.4.22	కుంభం	-	✔	-	-	-	-	-	-	-	-
13. 12.4.18	బ.ఏకాదశి	గురు	శత ఉ.7.20	మేషం	✔	✔	-	✔	✔	✔	✔	✔	✔	✔
14. 19.4.18	వైశాఖ శు.చవితి	గురు	మృగ తె.3.38	కుంభం	-	-	-	✔	-	-	-	-	-	-
15. 20.4.18	శు.చవితి	శుక్ర	మృగ రా.8.39	వృశ్చికం	-	-	-	✔	-	-	-	-	-	-
16. 27.4.18	శు.ద్వాదశి	శుక్ర	హస్త రా.8.11	వృశ్చికం	-	-	-	✔	✔	-	-	-	-	-
మే,2018														
18. 5.5.18	బ.పంచమి	శని	ఉషా రా.2.41	కుంభం	-	✔	-	✔	-	-	-	-	-	-
19. 6.5.18	బ.షష్ఠి	ఆది	ఉషా రా.7.49	వృశ్చికం	-	✔	-	✔	✔	-	-	-	-	-
20. 6.5.18	బ.షష్ఠి	ఆది	ఉషా రా.2.34	కుంభం	-	✔	-	✔	-	-	-	-	-	-
21. 7.5.18	బ.సప్త	సోమ	శ్రవ ఉ.7.09	వృషభం	✔	✔	✔	-	✔	✔	✔	✔	✔	✔
22. 9.5.18	బ.నవమి	బుధ	ధనిష్ట ఉ.7.15	వృషభం	-	-	-	✔	-	-	-	-	-	-
23. 9.5.18	బ.నవమి	బుధ	శత రా.8.45	వృశ్చికం	-	-	-	✔	-	-	-	-	-	-
24. 9.5.18	బ.నవమి	బుధ	శత రా.2.22	కుంభం	-	✔	-	-	-	-	-	-	-	-
25. 10.5.18	బ.దశమి	గురు	శత ఉ.7.11	వృషభం	✔	✔	✔	✔	✔	✔	✔	✔	✔	✔
జూన్, 2018														
26. 19.6.18	నిజజ్యేష్ఠ శు.షష్ఠి	మంగ	ఉఫ తె.3.02	మేషం	-	✔	-	✔	-	-	-	-	-	-
27. 19.6.18	శు.షష్ఠి	మంగ	ఉఫ తె.4.30	వృషభం	-	✔	-	✔	-	-	-	-	-	-

శ్రీ విళంబినామ సంవత్సరంలో వివాహాది శుభ ముహూర్తములు

					గృఆ	గృప్ర	ఉప	వివా	డోలా	నామ	అన్న	కేశ	అక్ష	వ్యాపా
జూన్, 2018														
28. 21.6.18	శు.నవమి	గురు	హస్త ప.11.41	సింహం	-	-	-	✔	-	-	-	-	-	-
29. 21.6.18	నవమి	గురు	చిత్ర రా..2.35	మేషం	-	-	-	✔	-	-	-	-	-	-
30. 21.6.18	నవమి	గురు	చిత్ర తె.4.21	వృషభం	-	✔	-	✔	-	-	-	-	-	-
31. 22.6.18	దశమి	శుక్ర	చిత్ర ప.11.35	సింహం	-	-	-	✔	✔	✔	✔	✔	-	✔
జులై, 2018														
32. 1.7.18	నిజజ్యేష్ఠ బ.తదియ	ఆది	శ్రవ ఉ.10.30	సింహం	-	-	✔	✔	✔	✔	✔	✔	✔	✔
33. 1.7.18	బ.తదియ	ఆది	శ్రవ ప.11.45	కన్య	-	-	✔	✔	✔	✔	✔	✔	✔	✔
34. 1.7.18	బ.తదియ	ఆది	ధని తె.3.16	వృషభం	-	✔	-	✔	-	-	-	-	-	-
35. 5.7.18	బ.సప్తమి	గురు	ఉ.భా.ఉ.9.51	సింహం	-	-	✔	✔	✔	✔	✔	✔	✔	✔
36. 5.7.18	బ.సప్తమి	గురు	ఉ.భా.ప.12.15	కన్య	-	-	✔	-	✔	✔	✔	✔	✔	✔
37. 5.7.18	బ.సప్తమి	గురు	ఉ.భా.తె.3.31	వృషభం	-	-	-	✔	-	-	-	-	-	-
ఆగస్టు, 2018														
38. 15.8.18	శ్రవణ శు.పంచమి	బుధ	హస్త ఉ.7.55	సింహం	✔	-	-	✔	✔	✔	✔	✔	✔	✔
39. 15.8.18	శు.పంచమి	బుధ	హస్త ప.12.06	సింహం	✔	-	-	✔	✔	✔	✔	✔	✔	✔
40. 15.83.18	శు.పంచమి	బుధ	హస్త రా.11.21	మేషం	✔	✔	-	✔	-	-	-	-	-	-
41. 23.8.18	శు.ద్వాదశి	గురు	ఉషా ఉ.9.18	కన్య	✔	✔	-	✔	✔	✔	✔	✔	✔	✔
42. 24.8.18	త్రయోదశి	శుక్ర	శ్రవ ఉ.9.38	కన్య	✔	✔	-	✔	✔	✔	✔	✔	✔	✔
43. 24.8.18	త్రయోదశి	శుక్ర	శ్రవ రా.10.22	మేషం	-	-	-	✔	-	-	-	-	-	-
44. 26.8.18	పౌర్ణిమ	ఆది	శత రా.10.41	మేషం	-	✔	-	✔	-	-	-	-	-	-
45. 27.8.18	బ.పాడ్యమి	సోమ	శత ఉ.8.30	కన్య	✔	✔	-	-	✔	✔	✔	✔	✔	✔
46. 27.8.18	బ.పాడ్యమి	సోమ	శత ప.11.19	తుల	✔	-	-	-	✔	✔	✔	✔	✔	✔
47. 29.8.18	బ.తదియ	బుధ	ఉభా ఉ.8.19	కన్య	✔	✔	-	-	✔	✔	✔	✔	✔	✔
48. 29.8.18	బ.తదియ	బుధ	ఉ.భా ప.11.21	తుల	✔	-	-	✔	✔	✔	✔	✔	✔	✔
49. 29.8.18	బ.తదియ	బుధ	రేవ రా.10.11	మేషం	-	✔	-	✔	-	-	-	-	-	-
50. 30.8.18	బ.చవితి	గురు	రేవ ప.11.17	తుల	✔	-	-	✔	✔	✔	✔	✔	✔	✔
సెప్టెంబర్, 2018														
51. 6.9.18	శ్రావ బ.ఏకాదశి	ఆది	పున ఉ.7.57	కన్య	✔	-	-	-	✔	✔	✔	✔	✔	✔
డిసెంబర్, 2018														
52. 15.12.18	మార్గశిర శు.అష్టమి	శని	ఉభా తె.3.51	తుల	-	-	-	✔	-	-	-	-	-	-
53. 20.12.18	శు.త్రయోదశి	గురు	రోహి తె.4.51	వృశ్చికం	-	✔	-	-	-	-	-	-	-	-

శ్రీ విళంబినామ సంవత్సరంలో వివాహాది శుభ ముహూర్తములు

	గృఅ	గృప్ర	ఉప	వివా	డోలా	నామ	అన్న	కేశ	అక్ష	వ్యాపా
డిసెంబర్, 2018										
54. 29.12.18 బ.అష్టమి శని హస్త తె.4.24 వృశ్చికం	-	-	-	✔	-	-	-	-	-	-
55. 30.12.18 బ.నవమి ఆది చిత్ర తె.4.25 వృశ్చికం	-	✔	-	✔	-	-	-	-	-	-
56. 31.12.18 బ.దశమి సోమ స్వాతి ఉ.10.57 కుంభం	✔	-	-	-	✔	✔	✔	✔	✔	✔
ఫిబ్రవరి, 2019										
57. 6.2.19 మాఘ శు.విదియ బుధ శత ఉ.9.24 మీనం	✔	-	✔	✔	✔	✔	✔	✔	✔	✔
58. 6.2.19 శు.విది బుధ శత రా.1.42 వృశ్చికం	-	-	-	✔	-	-	-	-	-	-
59. 7.2.19 శు.తది గురు శత ఉ.9.21 మీనం	✔	-	✔	✔	✔	✔	✔	✔	✔	✔
60. 9.2.19 శు.చవితి శని రేవ రా.1.30 వృశ్చికం	-	-	-	✔	-	-	-	-	-	-
61. 10.2.19 శు.పంచ ఆది రేవ ఉ.8.58 మీనం	✔	-	-	-	✔	✔	✔	✔	✔	✔
62. 14.2.19 శు.నవమి గురు రోహి ఉ.8.45 మీనం	-	-	-	✔	-	-	-	-	-	-
63. 17.2.19 శు.ద్వాద ఆది పున ఉ.8.29 మీనం	✔	-	✔	-	✔	✔	✔	✔	✔	✔
64. 18.2.19 శు.చతు సోమ పుష్య ఉ.8.25 మీనం	✔	✔	✔	-	✔	✔	✔	✔	✔	✔
65. 21.2.19 బ.విదియ గురు ఉఫ ఉ.8.14 మీనం	✔	✔	✔	✔	✔	✔	✔	✔	✔	✔
మార్చి, 2019										
66. 8.3.19 ఫాల్గుణ శు.విది శుక్ర ఉ.భా.ప.11.25 వృషభం	✔	-	✔	✔	✔	✔	✔	✔	✔	✔
67. 13.3.19 శు.సప్త బుధ రోహి ఉ.6.52 మీనం	✔	✔	✔	✔	✔	✔	✔	✔	✔	✔
68. 13.3.19 శు.సప్త బుధ రోహి ఉ.10.47 వృషభం	✔	-	-	-	✔	✔	✔	✔	✔	✔
69. 22.3.19 బ.విది శుక్ర హస్త ఉ.10.12 వృషభం	✔	-	✔	✔	✔	✔	✔	✔	✔	✔

సంపూర్ణ చంద్రగ్రహణము : ఈ సంవత్సరము సంపూర్ణ చంద్రగ్రహణము 27.7.18 ఆషాఢ శు.పూర్ణిమ శుక్రవారం రోజున సంపూర్ణ చంద్రగ్రహణము సంభవించును. కేతుగ్రస్తము – పింగళవర్ణము. ఈ గ్రహణము ఉత్తరాషాఢ నక్షత్రము, శ్రవన నక్షత్రములో మకరరాశియందు సంభవించును.

గురు మౌఢ్యము: కార్తీక శు. చవితి 11.11.18 ఆదివారం మొదలు 9.12.18 మార్గశిర శు. విదియ ఆదివారం వరకు

శుక్ర మౌఢ్యము: ఈ సం॥ శుక్రుడు తులారాశి యందు, ఆశ్వీయుజ నవమి 18.10.18 గురువారం నుండి ఆశ్వీయుజ బ॥ షష్ఠి 30.10.18 మంగళవారం వరకు శుక్రమౌఢ్యమి.

గమనిక : క్రింద చూపబడిన ముహూర్తములు రహితములై, దోషాస్స్వల్పంగుణాధిక్యం అను న్యాయముచే గుణ ప్రధానముగా ముహూర్తములు వ్రాయబడినవి. ఎంత సూక్ష్మముగా పరిశీలించినను ప్రమధో ధీమతామపి అనునట్లు ఏవేని పొరపాట్లు సంభవించిన విజ్ఞులు ఈ ముహూర్తములు పునఃపరిశీలించి ఉపయోగించుకోగలరు.

(**గృహా:** గృహారంభం **గృ.ప్ర:** గృహప్రవేశం **ఉప:** ఉపనయనం **వివా:** వివాహం **డోలా:** డోలారోహణం **నామ:** నామకరణం **అన్న:** అన్నప్రాశనం **కేశ:** కేశఖండనం **అక్ష:** అక్షరాభ్యాసం **వ్యాపా:** వ్యాపారం).

పంచాంగ కర్త

శ్రీ విళంబి నామ సంవత్సర రాశి ఫలితములు



మేషరాశి - అశ్విని 1,2,3,4 (చూ,చే,చో,లా)

భరణి 1,2,3,4 (లీ,లూ,లే,లో)- కృత్తిక 1వ పాదము (అ)

ఆదాయము 2 వ్యయం 14 రాజపూజ్యం 5 అవమానం 7

ఈ రాశి వారికి గురువు వత్సరాది 11-10-2018 వరకు 7వ స్థానంలో తదుపరి 29-03-2019 వరకు 8వ స్థానంలో తదుపరి వత్సరాంతం 9వ స్థానంలో ఉండును. శని సంవత్సరం అంతా 9వ స్థానంలో ఉండును. రాహు, కేతువులు 4,10 స్థానాల్లో 7-03-2019 వరకు ఉండును. తదుపరి వత్సరాంతం 3,9 రాశులలో ఉండును.

మీ ఆత్మ స్థైర్యము మీకు శ్రీరారక్షయని తెలుసుకొనండి. మీలో ఉన్న సృజనాత్మకత సమయోచిత నిర్ణయాలు అనేక నిర్ణయాలలో మీకు సహాయపడవచ్చు పంచమ బృహస్పతిచే ఇష్టకామ్యార్థ సిద్ధి ఏర్పడుతుంది. ఇష్ట దేవతా అనుగ్రహము, కుల విద్యపై ఆసక్తి పెరగుతుంది. విద్యావిషయంలో అనేక క్రొత్త నిర్ణయాలకు శ్రీకారము. ధనప్రాప్తి అనూహ్య ధనాగమము సూచన కనిపించుచున్నది. కార్యానుకూలత బంధువర్గములో మీ పేరు ప్రతిష్ఠ పెరుగవచ్చును. శారీరక సౌఖ్యము కలుగవచ్చును. మీయొక్క స్థాయి కూడా పెరుగవచ్చును. మీరు పనిచేయు సంస్థలో కొంత మందిపైన అధిపత్యము వహిస్తారు. అవివాహితులకు వివాహప్రాప్తి, సంతానప్రాప్తి. వస్త్ర భూషణప్రాప్తి, సమాజములో గౌరవము పెరుగుతుంది. ఉద్యోగములో ప్రమోషన్లు లభించవచ్చును. వ్యాపారములో నూతన మార్గాన్వేషణ, అందులో సఫలమవుతారు. గతంలో ఇచ్చిన ధనం తిరిగి చేతికి అందుతుంది. కాని అంచెలంచెలుగా అందవచ్చును. నూతన గృహ నిర్మాణానికై బ్యాంకుల ద్వారా ఋణ సదుపాయము లభించగలదు. సమాజంలో ఉన్నతస్థాయిలో ఉన్న వారి పరిచయాలు కలుగుతాయి. తీర్థయాత్రలు చేస్తారు. సజ్జనసాంగత్యం మీరు చేసిన పనికి తగిన సత్కారము, పురస్కారము లభించ వచ్చును. మీ యొక్క వ్యక్తిగత గౌరవమునకై చేయ ప్రయత్నాలు ఫలిస్తాయి.

అయితే ప్రతి విషయములోను మితి మీరిన ఆత్మవిశ్వాసము మాత్రము పనికిరాదు. ఎదుటివారు ఎంత తక్కువస్థాయిలో ఉన్న మీరు ఏమాత్రం వారిని తక్కువ అంచనా వేయకండి. బృహస్పతి బలము సంవత్సర మధ్య కాలమునుండి అనుకూలముగా ఉన్ననూ, ప్రతి ప్రయత్నమునకు ఏ మాత్రము జాడ్యము చూపించక పట్టుదల అవసరము. ప్రతి విషయమున ఎక్కువగా కృషి చేయాలి. ఉద్యోగస్థులకు తీవ్రమైన పని ఒత్తిడి ఏర్పడవచ్చును. అదే విధంగా బాధ్యతలు కూడా పెరుగుతాయి. అనవసర, అప్రస్తుత మధ్యవర్తిత్వము చేసి మీకై మీరు అరిష్టాలకు స్వాగతం పలకకండి. కోర్టు వివాదములు కొంత బాధించగలవు.

విదేశీ ప్రయత్నాలు 2వ ప్రయత్నంగా ఫలించగలవు. నిరుద్యోగులకు ఉద్యోగప్రాప్తి కూడా కొంత ప్రయత్నానంతరము కలుగగలదు. పశ్చిమ దిక్కుకు ప్రయాణములు చేయవలసిన అవసరాలు. ఋణబాధల నుండి ఒక అమృతహస్తం వల్ల బయటపడతారు. రోగ నివృత్త కలుగుతుంది. మేనమామ గారి ఆరోగ్యము విషయంలో జాగ్రత్తలు అవసరం ఇతర సంప్రదాయస్థులతో స్నేహాలు, సంతానము యొక్క ఆరోగ్య విషయమై ధనం ఖర్చు చేయ వలసిన స్థితి, స్త్రీలు ముఖ్యముగా గర్భవతులు తమ ఆరోగ్య విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ పనికిరాదు. కొన్ని పరిస్థితులలో అర్థంకాని మానసిక స్థితి ఎదురుకుంటారు. ముఖ్యముగా వివాహ నిశ్చయ విషయంలో (వధూవరులు) నిర్ణయం తీసుకోవడం సమస్యగా మారుతుంది. స్త్రీ మూలక భయము, గర్భధారణ మేరకు వైద్యుణ్ణి సంప్రదించడం ఔషధసేవనము, నేత్రబాధ ఎదురుకావచ్చును. సరియైన వైద్యుడిని సంప్రదించుట ఉత్తమము. అశ్రద్ధ పనికిరాదు. అగ్ని, విద్యుత్తుతో జాగ్రత్తగా


ఉండాలి. మాటలు వాడిగా, వేడిగా రాకుండా జాగ్రత్త పడండి. వైరాగ్యభావాలు రావచ్చును. వత్సరాంతములో విదేశీ ప్రయత్నాలు లాభించవచ్చును. సఫలము కావచ్చును. పురాతన సంప్రదాయ విషయాలు, పురాణాలు ఇతిహాసాలపై ఆసక్తి, పుస్తక పఠనము, షేర్‌మార్కెట్‌లో కొంత సత్ఫలితము. వ్యవసాయ క్షేత్ర లాభము, ఉద్యోగములో స్థాయి పెరుగుట ఫలితము ఈ సంవత్సరము కపడుతుంది. విద్యార్థులకు పూర్వార్థము కన్నా ఉత్తరార్థము బాగుంటుంది. పోటీ పరీక్షలలో సత్ఫలితాలు సాధిస్తారు. ఈ సం॥ము ఈ రాశివారలు ఒకనెల అయినా గోసేవకు సహాయము చేయండి. ఒక వృక్షాన్ని పెంచండి. వృద్ధులకు, అంధులకు పేద విద్యార్థులకు వికలాంగులకు వీలయినంత సహాయము చేస్తూ సదాచారము సజ్జన సాంగత్యము శాస్త్రహితమైన పరిహారాలు చేస్తూ నిత్యం ప్రత్యేక శనిస్తోత్రం రామ, కుజ, గురు, రవి, ధ్యాన శ్లోకాలను పఠించండి. హనుమాన్ చాలీసా మరువవద్దు.

జన్మ స్థలాన్ని విడచి దూరప్రాంతములలో నివసించే అవకాశము. నూతన కార్యములు ఆరంభించే ముందు శ్రేయోభిలాషుల సలహామేరకు నడుచుకునుట మంచిది. ఎలక్ట్రానిక్ మొదలైన సాంకేతిక రంగములో ఉన్న వారికి తమ ప్రతిభకు తగిన ప్రతఫలం లభించును. ఉపాధ్యాయ వృత్తి ప్రభుత్వ రంగములో ఉద్యోగము చేయువారికి అనుకూలము. చాలాకాలంగా మీకు రావలసిన బకాయిలు లేదా స్థాయి పెరిగే ఉత్తర్వుల అందుకుంటారు. సంతానము యొక్క ఆరోగ్య విషయంలో ఒకింత జాగ్రత్త అవసరం. ఒక సమయంలో వైద్యుణ్ణి సంప్రదించుట, ఔషధ సేవనం తప్పకపోవచ్చును. ఒకానొక సందర్భంలో విద్యావిఘ్నము కలిగే పరిస్థితులు ఎదురవుతాయి. అయిననూ తమ సమయస్ఫూర్తి అచంచల దీక్ష, ఒక శ్రేయోభిలాషి సహకారము సలహాచేత ముందడుగు వేస్తారు. వాహనాలు నడుపునపుడు ఒకింత జాగ్రత్త అవసరం. సంవత్సర ఉత్తరార్థంలో అనూహ్యంగా ధనము చేతికందుతుంది. వివాహప్రాప్తి కోరిన వారితో వివాహము. గతంలో ఉన్న వివాహపరమైన వివాదాలు తీరుతాయి. తమ లక్ష్యాలను చేరుకుంటారు. దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనము లభిస్తుంది. బంధు వర్గమువారి సహాయ సహకారాలు అందుకుంటారు. తమ సోదరుల విద్యా అవకాశాలు మెరుగుపడతాయి. విద్యా విషయమై తమ ప్రయత్నాలు సఫలమవుతాయి. ముద్రణ, ప్రమాణాలు మొదలైన వాటిలో లాభాలు చూస్తారు.ధైర్యము పెరుగుతుంది. సంప్రదాయేతర స్నేహాలు, స్త్రీ పురుషుల విషయంలో తమ ధర్మాన్ని కాదని ఇతర ధర్మాలు స్నేహాలు చేస్తారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు అశ్రద్ధ చేయడం చెల్లించండి. వృత్తిలో కొంత అసంతృప్తి కేతువు స్థితి వల్ల ఏర్పడును. ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి అదాయ సూచనలు కలవు. తమ కులము లేదా మతము వారితో వివాదాలు అకారణ ఆవేశాలకు లోనుకాకండి. అహంభావి అనే ముద్రపడే అవకాశం గలదు. విషజంతు ప్రమాదము, విదేశాలలో ఉన్నవారు అచట చట్టపరమైన వివాదాలు ఎదుర్కొనుట సంభవించవచ్చు. తండ్రిగారి ఆరోగ్య విషయంలో అజాగ్రత్త పనికిరాదు. అగ్ని, జల సంబంధ విషయాలలో ఒకింత జాగ్రత్త అవసరం మొత్తం మీద ఈ రాశివారలకు శుభాలు ఎక్కువగా ఉన్నాయి. కొద్దిగా కొన్ని విషయాలలో జాగ్రత్త వహించినా ఇంకా ఉత్తమ ఫలితాలు పొందుతారు. శ్రీరామ రక్షా స్తోత్రం పారాయణం సర్వదారక్ష. రాహు, కేతు, గురు జపధ్యానం చేయుట గోసేవ వికలాంగులకు సహాయము, వృద్ధులకు సహకారం నిత్యం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రదక్షిణ మేలు చేయును.

మీ జీవితానికి ఒక స్థిరమైన దిశ, దశ ఏర్పడే అవకాశం గలదు. భవిష్యత్తుకై శాశ్వత స్థిర నివాసంగాని, శాశ్వత పథకాలుగాని రూపొందించుకుంటారు. ఉద్యోగంలో మీరు కోరుకున్న స్థాయి, గౌరవం లభిస్తాయి. సంతానం యొక్క విద్యా విషయమై స్థిరమైన కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటారు. సంతానం యొక్క అభివృద్ధి మీకు ఆనందాన్ని గౌరవాన్ని తెచ్చే విధంగా ఉంటుంది. ద్వితీయ సంతానం ఆరోగ్య విషయంలోగాని, విద్యా విషయంలోగాని స్వల్పమైన చికాకు ఏర్పడవచ్చును. ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. ప్రస్తుతం మీరు నిర్వహిస్తున్న విధి నిర్వహణతో బాటు అదనపు బాధ్యత కూడా నిర్వర్తించ

వలసి వస్తుంది. ధనము మాత్రం అంచనాలకు మించి ఖర్చుఅయ్యే అవకాశములు గలవు. స్థిరాస్థులు కొనుగోలు చేయునపుడు సంబంధించిన కాగితాలు పునః పరిశీలించివలసినది నూతన వ్యాపారములలో ప్రవేశించుట, అనూహ్యాంగా ధనము చేతికందుతుంది. గతంలో ఋణంగా ఇచ్చిన ధనం మిశ్రమ ఫలంగా చేతికందుతుంది. శతృవులు మిత్రులుగా మారే అవకాశం గలదు.

నూతన వాహనయోగము కలదు. లాభము వ్యయము సమానముగా ఉండే అవకాశము గలదు. ఎక్కువగా ఆలోచించకూడదు. ఏదో తెలియని అభద్రత వల్ల ఆరోగ్యమునకు ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలి. ధనము మాత్రము అనాలోచితముగా ఖర్చు చేయకూడదు. కోర్టు తగాదాలు, కోర్టు వ్యవహారాలు వీలయినంత వరకు దూరంగా ఉండుట మంచిది. భాగస్వామ్య వ్యాపారాలు చేయునపుడు అతి జాగ్రత్త అవసరము. పర్వత ప్రాంత సందర్శన, దివ్య క్షేత్ర సందర్శన ప్రాప్తి గలదు. ప్రయాణాలు మాటి మాటికి చేయవలసిన స్థితి ఏర్పడవచ్చును. అతి మంచితనము వల్ల కొన్ని ఇబ్బందులు తప్పకపోవచ్చును. తద్వారా తమ దాంపత్య చికాకులు తగ్గించుకునే అవకాశము గలదు. ఉద్యోగస్తులు పనివత్తిడి సకాలంలో చేయవలసిన పని పూర్తి చేయక పై అధికారులతో సమస్యలు ఉత్పన్నము కావచ్చును.కొందరికి ఉద్యోగ స్థిరత్వము ఏర్పడుతుంది. అదనపు బాధ్యతలను మోయవలసిన పరిస్థితి రావచ్చును. నిరుద్యోగులకు అధిక శ్రమచే ఉద్యోగము లభించును.కళాకారులకు శ్రమచే, అతి ప్రయాసచే ఫలితము ఉండవచ్చును. కొత్త అవకాశాల కొరకు సహనము, ఓర్పు అవసరము. మనస్సు ఉత్సాహంగా ఉన్నా శరీరము అందుకు సహకరించక పోవడం వలన వచ్చిన అవకాశాలతోనే సంతృప్తి చెందవలసి ఉంటుంది. సంతానము యొక్క ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు జాఢ్యము వదలి ఒక క్రమ పద్ధతిలో శ్రమించండి. కీర్తి ప్రతిష్టలు పెరుగవచ్చును. అదనపు బాధ్యతల వలన భావ సంఘర్షణ ఏర్పడుతుంది. విదేశీ ప్రయాణాలు అంతగా అనుకూలించక పోవచ్చును. తమ సంతానానికి వివాహ ప్రయత్నాలు సఫలమవుతాయి. శుభకార్యాచరణ గలదు. ఆర్థిక పరమైన వ్యాపారం చేసేవారు. అత్యుత్సాహాన్ని నియంత్రించుకొని ఒక క్రమపద్ధతిలో ముందుకు వెళ్ళాలి. ఉద్యోగంలో పదోన్నతి కలుగవచ్చును. నూతన విద్యలలో ప్రవేశిస్తారు. ప్రస్తుతమున్న వ్యాపారంగాని, ఉద్యోగం కాని మరొక ఆదాయం సమాంతరంగా ఏర్పడగలదు. మౌనేన కలహం నాస్తి అని తెలుసుకోవాలి. మీ వంశము కొరకు, వంశ పరువు ప్రతిష్ఠల కొరకు కొంత ధనవ్యయం చేస్తారు. వాస్తవము తెలుసుకునే ప్రయత్నము చేయండి. భవిష్యత్తు గురించి కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. క్రమ శిక్షణతో కూడుకున్న జీవితానికి శ్రీకారం చుడతారు. మీ ఇష్టానికి వ్యతిరేకంగా అనూహ్యముగా స్థానచలనము కలుగవచ్చును. అకాల భోజనము వలన కొంత చికాకు ఏర్పడవచ్చును. తమ సంతానము తనను నిర్లక్ష్యము చేస్తున్నారనే అపోహ, అనుమానము కలుగుతుంది. మీ కుటుంబ సభ్యులకై ఇతరులు చేసిన చాడీలను నమ్మే స్థితిలో ఉంటారు. ప్రస్తుతమున్న ఉద్యోగముతో పాటు మరేదైనా ఆదాయం కొరకు మార్గాన్వేషణ చేస్తారు. మొత్తం మీద ఈ రాశి వారలకు మిశ్రమ ఫలము ఉన్నది. ముఖ్యంగా ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. చట్ట పరమైన విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. శని, గురు, రాహు, రవి జపాలు, ధ్యానము చేయాలి. గోసేవ, మూగ ప్రాణలకు ఆహారము ఇచ్చుట వల్ల సమస్యల నుండి బయటపడవచ్చును.



వృషభరాశి - కృత్తిక 2,3,4 (ఈ,ఊ,ఏ)
రోహిణి 1,2,3,4(ఓ,వా,కీ,వూ)-మృగశిర 1,2(వే,వో)
ఆదాయము 11 వ్యయం 5 రాజపూజ్యం 1 అవమానం 3

ఈ రాశి వారికి 11-10-2018 వరకు గురువు 6వ స్థానంలో తదుపరి 29-03-2019 వరకు 7వ స్థానంలో తదుపరి వత్సరాంతం 8వ స్థానంలో ఉండును. శని 8వ స్థానంలో సంవత్సరమంతా ఉండును. రాహు, కేతువులు 7-03-2019 వరకు 3,9 స్థానాల్లో తదుపరి వత్సరాంతం 2,8 స్థానాల్లో ఉందురు.

ఈ విధమైన గ్రహస్థితిని పరిశీలించి చూడగా ఈ సంవత్సరము పనుల యందు నిరాశ-నిస్పృహలను దరిరానీయకండి. పనులు కాస్త ప్రయాసచే పూర్తి చేసుకునే అవకాశము గలదు. పనుల యందు మిశ్రమ ఫలితము లభించగలదు. ప్రతి క్షణమును ఉపయోగించుకునే ప్రయత్నము చేయండి. పట్టుదలతో స్వబుద్ధి, స్వశక్తితతో ముందుకు నడవండి. శ్రేయోభిలాషుల సలహాలు స్వీకరించండి. అయితే తొందరపాటు మాత్రము పనికిరాదు. కాలయాపన మీ

ప్రధాన శత్రువుని గ్రహించండి. పనులు చేయాలని, నూతన విద్యలు అభ్యసించాలని ఆలోచన, కుతూహలము, ఆరాటము ఉంటే సరిపోదు కదా! అందుకు కావలసిన కృషి అవసరము. **ఆరంభించి పరిత్యజించకుండా కష్టాలను ఎదురుకొని ధీరోన్నతులై పూర్తి చేసే ప్రయత్నము చేయండి.** అక్టోబరు వరకు అత్యుత్సాహము పనికిరాదు. గత సంవత్సరము కన్నా ఈ సంవత్సరము బాగుంటుంది. మీలో ఉన్న రహస్యాలని గాని, వృత్తి పరమైన, వ్యక్తిగతమైన విషయాలని సాధ్యమైనంత వరకు గోప్యంగా గంభీరముగా ఉంచే ప్రయత్నము చేయండి. శ్రమ మీది ఫలితము మరొక్కరిది అయ్యే అవకాశము గలదు. ఆరోగ్య విషయంలో మార్పు అనగా సమస్యలు తీర గలవు. స్త్రీలకు గత సంవత్సరము అనుభవించిన అవస్థలు తొలగిపోగలవు. దుర్జన సాంగత్యము పొంచి ఉన్నది. తస్మాత్ జాగ్రత్త ఆర్థిక పరమైన విషయాలలో అజాగ్రత్త, నిర్లక్ష్యము పనికిరాదు. వర్షారంభములలో పరోక్ష శత్రువుల ద్వారా సమస్యలు ఉత్పన్నము కావచ్చును. వృధా ప్రయాణములు చేయవలసిన పరిస్థితి అధిక ధనవ్యయము. స్నేహితతుల ద్వారా నమ్మక ద్రోహము, సోదరుల ద్వారా మానసిక అశాంతి, అనవసర వివాదము, ధనము సకాలములో చేతికందిననూ దానిని సద్వినియోగ పరుచుకోలేని పరిస్థితి వివాదాస్పద భూములు కాని, గృహ నిర్మాణ స్థలాలు కాని కొనుగోలు చేయకండి. అనవసర ప్రలోభాలకు లొంగకూడదు. అదాయ మార్గాలు కొందరికి కనిపించకపోవడం ఆర్థిక వనరులు లోపించుట మొ॥నవి సంభవించవచ్చును. కొందరికి పేదతనము శాపంగా మారును. తండ్రిగారి ఆరోగ్యము కాస్త చికాకు కల్గించ వచ్చును. వైద్యుడిని సంప్రదించుట, ఔషద సేవనము తప్పక పోవచ్చును. వాహనములు నడుపునపుడు తగు జాగ్రత్తలు అవసరము. నిర్లక్ష్యము అజాగ్రత్త పనికిరాదు. ఫేస్‌బుక్, స్నేహాల విషయంలో కూడా కాస్త నియంత్రణ అవసరము. స్వధర్మాచరణలో అనేక ఆటంకములు ఎదురయ్యే అవకాశము గలదు. **చట్ట వ్యతిరేకమైన సంఘ వ్యతిరేకమైన పనులు చేసే వారు పరిచమయ్యే అవకాశము గలదు.** తస్మాత్ జాగ్రత్త. పాప కార్యాసక్తి పెరగవచ్చును. మనస్సుకు వ్యతిరేకముగా ధనం ఖర్చు అయ్యే అవకాశము గలవు. వ్యాపార భాగస్వాముల మధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడిననూ, కాస్త ఓపిక వహించి ఏమయినా నిర్ణయం తీసుకొన దలచినచో అక్టోబరు వరకు కాస్త వేచి ఉండండి. మతపరమైన, ధర్మపరమైన, ఆధ్యాత్మిక పరమైన విధులు నిర్వహించే వారు అపఖ్యాతిపాలు అగుట జరుగవచ్చును. ప్రతి విషయంలోనూ ఒకింత ఓపిక అవసరము. ఆత్మీయుల ఆరోగ్య విషయంలో ఒకింత కలవరము. పరోక్ష అవమానములు ఎదురైనా ఓపికతో వాటిని సహించి సరియైన సమయానికై వేచి ఉండాలని నిర్ణయించుకుంటారు. సన్నిహితులతో అభిప్రాయ భేదాలు రావచ్చును. తగు జాగ్రత్త అవసరము. తమను ప్రేమించిన వారికి దూరంగా ఉండటయు, అన్యులతో స్నేహ సంపర్కాలు, సంతానము యొక్క ఆరోగ్య విషయంలో తగు శ్రద్ధ చూపాలి. వ్యాపార భాగస్వాములతో అనవసర వివాదాలకు దూరంగా ఉండండి. యజమానుల మధ్యన అభిప్రాయ భేదాలు రావచ్చును. వ్యసనాలకు దూరంగా ఉండండి. పాదములు, ఉదరము, కాళ్ళు మొ॥గు అవయవాలకు సంబంధించి సమస్యలు.

ఈ రకమైన ఫలితాలు చూసి కంగారు పడవలసిన అవసరము లేదు. అన్ని విధాల అనుకూలముగా ఉంటుంది. ఉద్యోగస్తులకు అభివృద్ధి కనపరుచున్నది. బాధ్యలతో పాటు పదోన్నతి మరియు వేతవ వృద్ధియగును. ఆర్థికపరమైన అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అభివృద్ధి కొరకు ఋణాలు చేయవలసి రావచ్చును. వ్యాపారస్తులు కూడా గతంలో ఉన్నటివంటి సమస్యలు పరిష్కారమవుతాయి. వ్యాపారంలో స్వంత యాజమాన్యము ఏర్పడవచ్చును. సంతానానికి ఉన్నత విద్యలు అందిస్తారు. అందు కొరకు కొంత ధనవ్యయము కావచ్చును. విద్యార్థులకు ఉన్నత విద్యలకై ప్రవేశాలు లభిస్తాయి. అవివాణితులకు వివాహ ప్రయత్నాలు సఫలము అవుతాయి. మీ వ్యక్తిత్వానికి తగిన గుర్తింపు లభిస్తుంది. సంస్కృతి, సంప్రదాయాలు కులాచారము మొ॥న విషయాలలో ప్రవేశము, ఆసక్తి పెరుగుతుంది. ఉన్నత స్థాయి వ్యక్తుల పరిచయం లభిస్తుంది. కొన్ని విషయాలు గోప్యంగా ఉంచవలసిన పరిస్థితి రావచ్చును. మీ అతి మంచి తనం వల్ల

ఒకానొక సందర్భంలో నిందలు భరించవలసిన పరిస్థితి ఉత్పన్నం కావచ్చును. స్థిరాస్థిని వృద్ధి చేసుకునే ప్రయత్నాలు సఫలమవుతాయి. విలువైన వస్తువులు జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఋణ భయము గలదు. తస్మాత్ జాగ్రత్త. అగ్ని, జల విషయంలో జాగ్రత్త అవసరము. వినోద-విహార యాత్రలలో నీటికి, అగ్నికి దూరంగా ఉండండి. ఇతరులు చేసిన తప్పులకు మీరు జవాబు చెప్పాల్సిన పరిస్థితి. కారణం మీ అతి మంచి తనము కావచ్చును. సంతానము కొరకు వేచి చూస్తున్న వారికి సంతాన సాఫల్యత గలదు. ముఖ్యమైన ప్రయాణాలు లాభిస్తాయి.

శారీరక సౌష్టవము, దేహకాంతి పెరుగుతుంది. పై అధికారుల సహాయము పెరుగుతుంది. నూతన వాహన ప్రాప్తి గలదు. వాక్ చాతుర్యము పెరుగుతుంది. జనాకర్షణ కూడా పెరుగుతుంది. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా మారుతాయి. విద్యార్థులకు శ్రీ హయగ్రీవస్తోత్ర పారాయణం ద్వారా మేధస్సు పెరుగుతుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. విదేశీయాన ప్రయత్నాలు కొద్దిగా ప్రయాసచే సఫలమవుతాయి.

కొందరికి స్థానచలము కనపడుచున్నది. ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు సకాలంలో చెల్లించే ప్రయత్నము చేయండి. అపరాధ రుసుము కట్టవలసిన పరిస్థితులు ఉత్పన్నము కావచ్చును. ఎంత ఆరాటపడిననూ మానసిక సంతృప్తి ఏర్పడక పోవుట, ప్రయాణాలలో విలువైన వస్తువులు తగు విధంగా భద్రపరుచుకోవాలి. విద్యార్థులు తమ పరీక్షలలో అన్నీ పేపర్స్‌లో ఒకేసారి ఉత్తీర్ణత సాధించుట సందేహము. మతపరమైన వివాదాలలో కొంత అపఖ్యాతి, అగౌరవము, ఎత్తు ప్రదేశాల పై సాహసకృత్యాలు చేయకండి. ప్రమాద సూచనలు కలవు.

దుర అహంకారము, గాంభీర్యము దరిరానీయకండి. సామాజిక సంబంధాలలో విఘాతము ఏర్పడవచ్చును. ఆకస్మిక ధన ప్రాప్తి అవకాశము గలదు. సంవత్సరము చివరలో కొందరికి విదేశీ ప్రయాణాలు చేసే అవకాశము గలదు. విదేశాలలో ఉన్న వారికి సంవత్సర మధ్యకాలంలో ఉద్యోగ ప్రాప్తి శాశ్వత నివాస స్థిరత్వానికి మార్గము సుగమము గాగలదు. తీర్థయాత్రలు చేసే అవకాశము గలదు. గృహంలో మరొక్క ఆదాయము అరుధంగాగలదు. వ్యవసాయములో లాభాలు చేకూరును. వృత్తిలో సత్కారాలు, సన్మానాలు లభించును.

ఉద్యోగంలో ఉన్నతస్థాయికి (ప్రమోషన్) ఎదుగుతారు. నూతన వాహనాలు సమకూర్చుకుంటారు. చరాస్తులు వృద్ధి పరుచుకుంటారు. ప్రేమ వివాహాలు సఫలము కావచ్చును. నూతనంగా వ్యాపారపరంగా భూములపై బంగారంపై లేదా షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడతారు. తమ సంతానానికి వారి భవిష్యత్తుకై పటిష్టమైన ప్రణాళికను సిద్ధం చేసి అమలు పరుస్తారు. ఉన్న శని ప్రభావము వలన అనేక విషయాలలో మీదే పై చేయి అవుతుంది. గతంలో విమర్శించిన వారు ప్రశంసిచడం చూసి ఆశ్చర్యపడతారు. మీ అంచానాలకు మించి ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. శతృవులు స్తబ్ధులై ఉంటారు. సుఖ, సౌఖ్యాలు పరిస్థితులను మీకు అనుకూలంగా మలుచుకుంటారు. జీవిత భాగస్వామితో చక్కని అనురాగ పూరితమైన వాతావరణం ఏర్పడుతుంది. శయ్యా సౌఖ్యము లభిస్తుంది. జనాకర్షణ పెరుగుతుంది. ప్రభుత్వపరంగా మీకు అందవలసిన ప్రయోజనాలను అందుకుంటారు. రాజకీయ లబ్ధి, పరపతి ఏర్పడుతుంది. నూతన గృహ నిర్మాణానికై మీరు చేయు కృషి ఫలిస్తుంది. మీ వృత్తికి తగిన మీ కృషికి తగిన గుర్తింపు లభిస్తుంది. కళాకారులకు చక్కని అవకాశాలు లభిస్తాయి. విలాసవంతమైన ఖరీదైన జీవితము గడిపే అవకాశాలు లభిస్తాయి. నూతన వాహనాలు కొనుగోలు చేసే అవకాశము గలదు. వ్యాపార భాగస్వాములపై మీదే పై చేయిగా ఉంటుంది. విదేశాలకు వెళ్ళాలనే ప్రయత్నము సఫలమౌతుంది. తనకు మాలిన ధర్మం చేయరాదని శాస్త్ర వచనం ఈ విషయాన్ని అక్షరాలా పాటించండి. కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంటా ఉంటాయి. గతంలో మధ్యలో వదలివేసిన పనులను మళ్ళీ ఆరంభిస్తారు. గతంలోని మీ ప్రవర్తనకు ప్రస్తుత ప్రవర్తనకు తేడాను చూసి మీరే ఆశ్చర్యపడతారు. గతంలో ఏర్పడిన కోర్టు వివాదాలు, కేసులు మొదలైన వాటిని సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకుంటారు. అత్యుత్సాహంతో పేరు ప్రతిష్టల కొరకు వెనకా, ముందు ఆలోచించక వృధాగా ధనాన్ని దుర్వినియోగపరిచే అవకాశాలున్నాయి. నూతన ఉద్యోగంలో కొంత పని వత్తిడి. అసంతృప్తి ఉంటుంది. చేయక తప్పని

పరిస్థితి ఉంటుంది. కుటుంబములో అర్థంగాని అశాంతి. చరాస్థిలో చలనం. వాహనాలు నడుపునపుడు జాగ్రత్త అవసరం. వత్సరాంతంలో కొంత మేలు జరిగే సూచనలు గలవు. శత్రు విజయం, అదృష్టం వరించుట, వివాహ ప్రాప్తి, ఆశయ సిద్ధి, దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం, బంధు మిత్రుల నుండి సహాయ సహకారాలు, విద్యలో సఫలం, ముద్రణా వ్యాపారంలో లాభాలు. స్నేహ లాభం, ధైర్యం పెరుగుట, ప్రేమ సఫలమగుట, మొత్తం మ జీద రాశి వాళ్ళకు ఇంకా ఉత్తమ ఫలితాల కొరకు వృక్షసేవ చేయుట. ఒక నెల అయినా గో సేవ చేయండి. శమీ వృక్షాన్ని పోషించండి.



మిథున రాశి– మృగశిర 3,4 (కా, కి)

ఆర్ద్ర 1,2,3,4 (కు,ఖం, ఙ్ఞ, ఛ), పునర్వసు 1,2,3 (కే,కో,హ)

ఆదాయము 14 వ్యయం 2 రాజపూజ్యం 4 అవమానం 3

ఈ రాశి వారికి గురువు వత్సరాది 11-10-2018 వరకు 5వ స్థానంలో తదుపరి 29-03-2019 వరకు 6వ స్థానంలో తదుపరి 7వ స్థానంలో ఉండును. శని సంత్సరమంతా 7వ స్థానంలో ఉండును. రాహు, కేతువులు 7-03-2019 2,8 స్థానాల్లో తదుపరి వత్సరాంతం 1,7 స్థానాల్లో ఉందురు.

గ్రహగమనము ఒకరి కొరకు ఆగదు. కాలము ఎవరి విషయంలోనూ పక్షపాతం చూపించదు. జీవిత సుఖ, దుఃఖ భ్రమణములో సమస్యలను అధిగమించే ప్రయత్నము ధైర్యముగా చేస్తూ, శాస్త్రపరమైన పరిహారములను శ్రద్ధగా ఆచరించినా అనేక సమస్యల నుండి బయటపడే అవకాశము గలదు. ఈ సంవత్సరము ఆదాయము ఉన్నా వ్యయము కూడా ప్రయోజనకరముగా చేస్తారు. ఉన్నత విద్యలకై తాము చేసే ప్రయత్నాలు ప్రయాసతో పూర్తి చేస్తారు. ఉద్యోగప్రాప్తి కూడా కలదు.అయితే ఆ ఉద్యోగము పూర్తిగా సంతృప్తినివ్వక సర్దుకుపోవడం సముచితమని గ్రహిస్తారు. విదేశీ ప్రయాణ అవకాశము అప్రయత్నముగా రావచ్చును. అది సంవత్సరాంతములో అవకాశాలు ఉన్నవి. లేదా తాము ఉన్న ప్రదేశమునైనా విడిచి ఇతర రాష్ట్రాలలో లేదా ఇతర ప్రదేశాలలో నివసించే అవకాశము గలదు. స్థాన చలనం సంభవించవచ్చును. తాము ప్రయత్నిస్తున్న ఉన్నత విద్యా విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. తాము ఎంత కృషిచేసినా, తమ కృషికి భగవదనుగ్రహము వల్ల కొన్ని రహస్యాలను ఎదుటివారికి తెలుపుట వలన కొత్త సమస్యలకు బీజం వేసిన వారవుతారు. తాము విధి నిర్వహణ బాధ్యతలను నిర్వర్తిస్తూ జోక్యము చేసుకోకూడదని గ్రహించండి. నొప్పింపక తానొవ్వక అన్న విషయాన్ని గమనించండి. విద్యార్థులు తామెంత కృషిచేసినా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నామనే నిరాశని వదలివేయండి. ఊహలు, కాలయాపన సోమరితనము తమకు తెలియకుండానే మీ చుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి. వాటిని ఛేదించే ప్రయత్నం చేయండి. సఫలమవుతారు. తాము ఊహించిన ఫలితము కాస్త తగ్గినా విజయాన్ని వరించామన్న ఆనందము పొందుతారు. విద్యార్థులు ముఖ్యముగా శ్రీ హయగ్రీవస్తోత్రము, దక్షిణామూర్తిస్తోత్రము పారాయణము చేయండి. ఆశ్చర్యకరముగా మంచి ఫలితాలను పొందుతారు. తక్కువ శ్రమతో ఎక్కువ లాభాన్ని పొందాలనే ఆలోచనలు చేస్తారు. తొందరగా అలసిపోయే శారీరక స్థితి ఏర్పడవచ్చును.

ఉద్యోగస్థులు తాము ఎంత శ్రమించినా గుర్తింపు రావడం లేదనే నిర్వేదము, నిరాశ చెందకుండా ఇప్పటి మీ సహనము. మీ కృషి భవిష్యత్తుతో గొప్ప ఫలితాలను పొందటానికి సోపానమని గ్రహించండి. మీ సహనానికి పరీక్ష ఎదురుకావచ్చును. ఎంత ఓపికతో ఉన్నా, ఎంతటి పేరు ప్రతిష్ఠ సంపాదించినా ఫలితము పొందడంలో నిరాశ ఎదురు కావచ్చును. అనాలోచితముగా స్థానచలన నిర్ణయాన్ని స్వాగతించకండి. స్థానభ్రష్టా నశోభంతే అను విషయాన్ని గ్రహించండి. ఆవేశపూరితమైన సంభాషణలకు దూరంగా ఉండండి. తమ ఉద్యోగములో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించండి. ప్రతి ఫైలును ఏ మాత్రము అజాగ్రత్తతో నిర్లక్ష్యము చేయరాదు. ఎవరో చేసిన పొరపాటుకు మీరు జవాబుదారీతనము, మీరు భాధ్యత వహించాల్సిన పరిస్థితులు రావచ్చును. చట్ట పరమైన విషయాలలో ప్రభుత్వానికి సంబంధించిన విషయాలలో అనుక్షణము చురుకుగా ఉండే ప్రయత్నము చేయండి. పోలీస్‌స్టేషనులు, కోర్టు తగాదాలు, న్యాయపరమైన వివాదాలు మిమ్ములను ఇబ్బందిపరిచే అవకాశము గలవు. అయినా తమ చాకచక్యంతో గతంలో మీరు సాధించిన విజయాలు, మంచి పేరువలన పై సమస్యల నుండి ఉపశమనము పొందుతారు. మీ యాజమాన్యం, ప్రభుత్వం నిజానిజాలను తెలుసుకుంటుంది. మీకు ఊరట కలుగుతుంది. కాని కాస్త ఆలస్యంగా వారు గుర్తించే


అవకాశము గలదు. ప్రమోషన్ రాలేదని నిరాశ చెందకండి. నిరుద్యోగులకు అతి ప్రయాసచే ఉద్యోగప్రాప్తి గలదు. కాని అది తమకు సంతృప్తినివ్వదు. తాము చదివిన చదువుకూ, ఉద్యోగానికి ఏ మాత్రం సంబంధం లేకుండా ఉండగలదు. సర్దుకుపోవడం సంతృప్తి పడడం అలవాటుచేసుకోవాలి. భవిష్యత్తులో మీరు పొందే ఒక మంచి ఫలితానికి ఇవి అన్నీ సోపానాలు కాగలవు.అత్యుత్సాహముతో తమకు సంబంధములేని విషయాలలో తలదూర్చకండి. తలనొప్పిని ఆహ్వానించకండి. ఆరంభించిన పనులు మధ్యలో నిలిచిపోయే అవకాశాలు గలవు. దీర్ఘకాలిక వ్యాధులు బి.పి.షుగర్ వంటివాటి పట్ల అశ్రద్ధ పనికిరాదు. అతి మంచితనము వలన మధ్యవర్తిగా మరియు సాక్షి సంతకాలు, బాధ్యతలు తాము భరించడం, మొదలయిన విషయాలలో జాగ్రత్తలు అవసరము. ఏ మాత్రము ఏమరపాటు పనికిరాదు. స్తోత్రములకు లొంగి తమకు తాము ఇబ్బందుల పాలు కాకూడదు. శ్రేయోభిలాషుల మాటలు వినుట ఎంతో శ్రేయోదామకము. తరువాత కొంత అనుకూలతగలదు.భయము, నిరాశ అవసరము లేదు. నిర్ణయాలు తీసుకునేముందు తమ మేలుకోరే వారి సలహా పాటించి నడుచుకొనుట శ్రేయోదాయకము, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు. శుభకార్యాచరణ అవకాశములు గలవు. తాము పనిచేయు యాజమాన్యం దగ్గర మీ యొక్క పాత్ర అవసరము పెరుగుతుంది. కాని దానికి తగిన ప్రతిఫలము పొందటంలో కొంత నిరాశ మిగులును. స్థిర చరాస్థులు కొనుగోలుచేసే అవకాశము గలదు. వాహనము నడుపునపుడు ఏ మాత్రం నిర్లక్ష్యము. అజాగ్రత్త, మితిమీరిన ఆత్మవిశ్వాసము పనికిరాదు. సంఘంలో గౌరవము, విలువ పెరుగుతుంది. తమ అవసరానికి మిమ్ములను పొగిడి తమ పనులు పూర్తి చేసుకుంటారు. కళాకారులు అతిగా శ్రమించాలి. ఉన్న వాటిని సమర్ధవంతంగా నిర్వహించే పనిచేయండి. ప్రస్తుత కర్తవ్యమునకు న్యాయం చేయండి. ఊహలలో విహరించడం వల్ల వర్తమానము నష్టపోయే అవకాశము గలదు. స్త్రీ,పురుష సాంగత్యాల విషయంలో అపోహలు, అవమానములు ఏర్పడే అవకాశము గలదు. స్నేహాల విషయంలో కొంత ఆలోచించాలి. ప్రాణస్నేహితుల ప్రవర్తన కొంత బాధించును. మొండి పనులను ఏ విధంగానైనా పూర్తి చేయాలనే పట్టుదల అధికమవుతుంది. లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల పెరుగుతుంది. కర్తవ్య నిర్వహణ న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన ఆదాయము మేలని భావిస్తారు. కుటుంబంలో ఆత్మీయుల ఆరోగ్య విషయంలో కొంత ధనవ్యయం మానసిక అలజడి ఎదురుకావచ్చును. నూతన వ్యాపారం ఆరంభం చేసే అవకాశాలు గలవు. తోబుట్టువుల, కుటుంబపరంగా పరిపూర్ణ సహాయసహకారాలు అందుతాయి. నూతన గృహనిర్మాణము చేయడం లేదా నిర్మించిన గృహాన్ని కొనుగోలు చేసే అవకాశాలు గలవు. దూర ప్రాంతాలలో ఉద్యోగము చేయువారికి స్వస్థల ప్రాప్తి గలదు. సమాజంలో ఉన్నతవ్యక్తుల పరిచయాలు, రాజకీయ నాయకుల పరిచయాలు ఏర్పడుతాయి. దూర ప్రాంతాలలో కలిసి ఉండే అవకాశాలు గలవు. అదనపు బాధ్యతలు నిర్వహించవలసిన పరిస్థితి రావచ్చును. ధార్మిక, సేవా కార్యక్రమాలలో మీ వంతు పాత్ర మీరు నిర్వర్తిస్తారు. కోర్టు వ్యవహారాలు చికాకు కల్గించవచ్చును. అవివాహితులకు వివాహ ప్రాప్తి గలదు. సంతాన ప్రాప్తి కలదు. నరఘోష అధికంగా ఉన్నది. ఉన్నత విద్యార్జనకై తాము చేయు ప్రయత్నాలు సఫలం అవుతాయి. మనోబలం పెరుగుతుంది. మీ సంతానం అభివృద్ధిలోకి వస్తారు. వారి భవిష్యత్తుకు కావలసిన మార్గాలను అన్వేషిస్తారు. కొందరి విషయంలో మీకు ఇష్టం లేకపోయినా వారికి సంబంధించిన బాధ్యతలను నిర్వర్తించ వలసి వస్తుంది. తల్లి తరపువారి ఆస్తి లభించే అవకాశం. తమ వారెవరో, పరాయి వారెవరో గుర్తిస్తారు. పరోక్ష శతృవులు అధికమవుతారు. అయినా ధైర్యం పెరుగుతుంది. పరాక్రమము అధికమవుతుంది. నేత్ర బాధ ఏర్పడే అవకాశం గలదు. అన్య స్థల నివాసము. జీవిత భాగస్వామి ప్రవర్తన మానసిక చింతకు గురికావచ్చును. మీరు పొందుతున్న పరపతి, పేరు ప్రతిష్టలు ఎదుటివారు అసూయ చెందేలా ప్రవర్తిస్తారు. విలువైన వస్తువులను జాగ్రత్తగా కాపాడుకోవాలి. కీర్తికాంక్ష పెరుగుతుంది. అహంకారి అనే ముద్రపడే అవకాశము గలదు. ఆరోగ్యమును అశ్రద్ధ చేయరాదు. ప్రత్యక్ష మిత్రులు పరోక్ష శత్రువులుగా మారే అవకాశం. కొన్ని సందర్భాలలో తమ ప్రవర్తన భవిష్యత్తు ప్రయోజనాలకు విఘాతం కలిగించవచ్చును. ఈ రాశి స్త్రీలకు ఈ సంవత్సరం కొంతవరకు ఊరట లభించును. అయితే తమను ఆదరించి వారిని నిరాదరించే పనిచేస్తారు. నూతన పరిచయం పాత వారిని మరిచిపోయేలా చేస్తాయి. తమ భార్య పేరుతో నడిచే వ్యాపారం కలిసివస్తుంది. పుణ్య కార్యాలు చేస్తారు. ఇచ్చిన ధనం సకాలంలో చేతికందక పోవచ్చును.

సరాసరిగా ఈ రాశివారికి శుభాశుభ మిశ్రమ ఫలితాలు ఉన్ననూ తమ ఆత్మ విశ్వాసము, తమ నైపుణ్యత, ఓపిక చాకచక్యము నిరూపించుకోగల అవకాశాలు విరివిగా గలవు.

మీ జీవిత ఆశయము నెరవేరే పరిస్థితులు అంత చేరువలో ఉన్నాయని గ్రహించండి. మీ కలలు నెరవేరుతాయి. మిమ్ములను ద్వేషించిన వారు మీ స్నేహమునకై ఆరాటపడతారు. తాము చేసిన పొరపాట్లను తెలుసుకొని పశ్చాత్తాపపడి మీ దరికి చేరుతారు. మీదే పై చేయి అవుతుంది. అయితే మితిమీరిన ఆత్మ విశ్వాసము అత్యుత్సాహము కొన్ని సందర్భాలలో ఇబ్బందులకు గురి చేసే అవకాశము కలదు. ఆత్మ విశ్వాసము పెరుగుతుంది. పొగడ్తలకు లొంగకండి. గతంలో జరిగిన సంఘటనలు భవిష్యత్తుకు ఒక పాఠంలాగా ఉపయోగించుకోండి. ఊహలలో విహరించకండి. తమవారు ఎవరో, పరవారు ఎవరో తెలుసుకొనే ప్రయత్నము చేయండి. ధనమే చేతికందుతంఉది. ఆర్థికముగా ఒక స్థితికి వస్తారు. భవిష్యత్తుకై చక్కని పునాదులు వేస్తారు. ఆచరించుటకు ఇదే మంచి సమయము. ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయి. శుభ కార్యాచరణ చేస్తారు. శత్రువులు, మిత్రులవుతారు. నూతన పరిచయాలు ఏర్పడుతాయి. మితిమీరిన ఆత్మ విశ్వాసము తగ్గించుకోవాలి. అవివాహితులకు వివాహప్రాప్తి, కోరుకున్న వారితో సఖ్యత. విద్యార్థులకు ఆత్మ విశ్వాసము పెరుగుతుంది. చక్కని ఫలితాలు పొందుతారు. మీ భవిష్యత్తుకు కావలసిన సలహాలు లభిస్తాయి. అహంకారి అనే ముద్రపడే అవకాశము గలదు. కుటుంబ గౌరవము పేరు ప్రతిష్ఠలు కొరకు విశేష కృషి చేస్తారు. వృధాగా కాలం గడపడం మానండి. ప్రతి క్షణాన్ని పురోభివృద్ధికి ఉపయోగించుకునే ప్రయత్నం చేయండి. స్త్రీ, పురుష స్నేహాలు ఏర్పడవచ్చును. ఆరోగ్య సమస్య కొంతవరకు బాగుపడుతుంది. కీళ్ళు, ఎముకలకు సంబంధించిన అవస్థలనుంచి కొంతవరకు ఉపశమనము పొందుతారు. స్థిత ప్రజ్ఞత ప్రదర్శించి చాలా సందర్భాలలో మీ అధిపత్యాన్ని చాటుకుంటారు.

మీ ప్రతిభా పాటవాలను మీ చుట్టూ ఉన్నవారు గుర్తిస్తారు. శారీరక సమస్యలు ఉన్నా మనస్సు ఉత్సాహంగా ఉంటుంది. వ్యాపార లాభాలు ఒక మార్గమున మీకు లాభసాటిగా ఉంటాయి. విదేశీ ప్రయత్నాలు లాభిస్తాయి. వివాహ సంబంధాలు సఫలము అవుతాయి. ధనము చేతికంది ఖర్చులు కూడా దానికి తగినట్లుగానే ఉండవచ్చును. ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తరచూ పాల్గొంటారు. అందుకొరకు ఆర్థిక సహాయము చేస్తారు. అయితే నరఘోష, అసూయ, ద్వేషాలు గత సంవత్సరము లాగానే భరించాల్సి వస్తుంది. సంతాన ప్రాప్తి గలదు. మీరు కొంతమందికి సహాయము చేస్తారు. భార్యా భర్తల మధ్యన సఖ్యత పెరుగుతుంది. అయితే ఇతర కారణాల వల్ల కొద్దిపాటి ఒక రకమైన విభేదము (తాత్కాలిక) ఏర్పడవచ్చును. ఉన్నత విద్యలకై మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. కళాకారులకు అనుకూల సమయము. రాజకీయ నాయకులకు కూడా అనుకూల సమయము. చాలా వివాదాలనుండి బయటపడతారు. పరోక్షంగా మీ శ్రేయోభిలాషులకు నిర్లక్ష్యము చేస్తారు. కొందరిని అవసరానికి ఉపయోగించుకొని వదలివేస్తారు. మీ జీవిత ఆగమము (ధన విషయములో) నెరవేర్చుకున్నామనే ఆనందం కలుగుతుంది. మీ గురించి ఇతరులు ఏమనుకుంటున్నారు తెలుసుకోవాలనే తపన పెరుగుతుంది. జీవితములో నిజమైన ప్రేమాభిమానాలు అంటే ఏమిటో నిరూపిస్తారు. ఆధ్యాత్మికగా ఒక చక్కని సహకారము లభిస్తుంది. కులాచార వర్తనము పెరుగుతుంది. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. మీ అభివృద్ధికై ఒక స్థానచలనము కూడా ఏర్పడవచ్చును. సంతానము యొక్క ప్రవర్తన మీకు సంతృప్తిగా ఉంటుంది. గతముకన్నా మెరుగవుతుంది. వారి విద్యా, ఉద్యోగ విషయాలు సంతృప్తినిస్తాయి. దాయాదుల ఆస్తి కొంత కలసి రావచ్చును. ప్రభుత్వ ఉద్యోగము లభించవచ్చును. అయితే శత్రు, ఋణ బాధలు పరోక్షముగా మిమ్ములను బాధించవచ్చును. శారీరక శ్రమ ఎక్కువగును. కొంతవరకు వ్యవహారపు చిక్కులు ఏర్పడ వచ్చును.

ఈ సంవత్సరం శని, కుజ,కేతు, గురు ధ్యానములు జపహోమాదులు నిర్వర్తించండి. నిత్యం హనుమాన్ చాలీసా, విష్ణు సహస్రనామ స్తోత్రం, దుర్గా స్తోత్రం, గణపతి అర్చన వారి వారి కుటుంబ ఆచారం ప్రకారం ధ్యానం చేసిన మేలు జరుగును.



కర్కాటకరాశి - పునర్వసు 4(హీ)

పుష్యమి 1,2,3,4(హూ,హే,హో,డా)- ఆశ్లేష 1,2,3,4(డీ,డు,డె,డో)

ఆదాయము 8 వ్యయం 2 రాజపూజ్యం 7 అవమానం 3

ఈ రాశి వారికి 11-10-2018 వరకు 4వ స్థానంలో గురువు, తదుపరి 29-03-2019 వరకు 5వ స్థానంలో

తదుపరి వత్సరాంతం 6వ స్థానంలో ఉండును. శని సంవత్సరమంతా 6వ స్థానంలో ఉండును. రాహు, కేతువులు 7-03-2019 వరకు 1, 7 స్థానాల్లో తదుపరి వత్సరాంతం 12, 6 స్థానాల్లో ఉండును.


ఈ విధమైన గ్రహస్థితి పరిశీలించి చూడగా ఈ సంవత్సరము యోగ దాయకంగా ఉన్నది. జీవితంలో అనేకమైన అనుభవాలు, ఉచితానుచితాలు, తాము చూసిన నమ్మిన మనుష్యులు మొదలైన అనేక విషయాలపై ఒక స్థిరమైన, పారదర్శకమైన దారి మీకు కనపడుతుంది. గతంలో కొందరి మనసును అనవసరంగా నిరాదరించామన్న విషయాన్ని తెలుసుకుంటారు. పాలు, నీళ్ళనను గ్రహిస్తారు. గోముఖ వ్యాఘ్రములను గుర్తిస్తారు. వారిని ద్వేషంతో కాకుండా ప్రేమగా దూరం ఉంచాలని నిర్ణయిస్తారు. ఈ సంవత్సరం అనేక స్థిర నిర్ణయాలు తీసుకుంటారు. నూతన వ్యాపారాలకై అన్వేషణ ఆరంభమవుతుంది. ప్రస్తుతమున్న వ్యాపారముపై పట్టు సాధించడానికి ప్రయత్నాలు చేస్తారు. కాని అది అంత సులభం కాదని గ్రహిస్తారు. సమయానికై నిరీక్షిస్తారు. మీ కలలు నెరవేరుతాయి. జీవితాశయము నెరవేరే అవకాశాలు అతి చెరువలో ఉన్నాయని గ్రహించండి. మిమ్మలను ద్వేషించిన వారు మీ స్నేహానికై ఆరాటపడతారు. అదే విధంగా మీ స్నేహాన్ని కోరే వారు కూడా ఆరాటపడు తుంటారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలు భవిష్యత్ జీవితానికి గుణపాఠమని గుర్తించండి. ఊహాలలో విహరించడం మానుకొని తమ, పర బేధము తెలుసుకునే ప్రయత్నం చేయండి. ధనము, హోదాతో స్నేహాలను, అభిమానాన్ని పొందలేమని గ్రహిస్తారు. ధనము చేతికందుతుంది. నూతన వ్యాపార భాగస్వాములను చేర్చుకుంటారు. భవిష్యత్తుకై చక్కని నిర్ణయాత్మకమైన పునాదులు వేస్తారు. నూతన పరిచయాలు వివాహప్రాప్తి, సంతానప్రాప్తి. కోరుకున్న వారితో సఖ్యత ఏర్పడుతుంది. ఆరోగ్య పరిస్థితి గతముకన్నా కొంత బాగుపడుతుంది. కీళ్లు, ఎముకలు, నరములకు సంబంధించిన అవస్థతలకు వైద్యపరమైన పరిష్కారం లభిస్తుంది. నరఘోషపై ఎప్పటికప్పుడు పరిహారములు చేసుకొనుట ఉత్తమం. జీవితంలో ధనము, హోద, విలాసాలు మాత్రమే ప్రధానము కాదని గ్రహిస్తారు. తోబుట్టువులతో సఖ్యత ఏర్పడుతుంది. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుండి కొంత వరకు ఉపశమనం లభిస్తుంది. జీవిత భాగస్వామి ఆరోగ్యము యధాస్థితి కొనసాగుతుంది. వారి ప్రవర్తన కూడా అదే విధంగా ఉండవచ్చును. మీ శ్రేయస్సుకోరే వ్యక్తులకు అభిమానించే వ్యక్తులకు ఏ విధమైన న్యాయము చేయలేకపోతున్నామనే ఆవేదన మీలో ఏర్పడుతుంది. ఆరోగ్య విషయంలో అశ్రద్ధ ఏ మాత్రం పనికిరాదు. శతృ, ఋణ బాధలు పరోక్షంగా బాధించవచ్చును. మీ నిర్లక్ష్యము అహంభావము వల్ల కొందరికి శ్రేయోభిలాషులకు దూరం కావలసిన పరిస్థితి రావచ్చును. జీవిత భాగస్వామి స్త్రీలు కాని, పురుషులు కాని వారి సలహా పాటించుట అన్ని విధాలుగా శ్రేయస్సునిస్తుంది. అతి మంచి తనము తమకు అసమర్ధంగా మారే అవకాశము గలదు. పొగడ్తలకు లొంగకూడదు. ఎదుటి వారి విలువైన వస్తువులపట్ల జాగ్రత్త అవసరం. తనకుమాలిన ధర్మం పనికిరాదు. కొందరికి సహాయం చేయబోతే అది మీ మెడకు చుట్టుకునే అవకాశము గలదు. ఋణ రూపకంగా ఇచ్చిన ధనం కాస్త తగ్గి చేతికందవచ్చును. మీ వ్యాపారంలో పేరు ప్రఖ్యాతులు రావడంలో మీ పాత్ర కీలకమవుతుంది. ఆత్మీయుల, బంధము ప్రవర్తన విస్మయానికి గురిచేస్తుంది. రాజకీయ పరపతి, రాజకీయ ఉన్నతి గలదు.

పాత్రత నెరుగక కొందరిని అతిగా విశ్వసించడం వలన కొంత నష్టపోతారు. నష్టాన్ని పూడ్చడంలో కొంతవరకు సఫల మవుతారు. గృహమార్పు సూచనలు కనపడుతున్నవి. నూతన స్వగృహ ప్రాప్తి అవకాశములు గలవు. కోర్టు వివాదములు మరియు కుటుంబ సామాజికపరమైన వివాదముల నుండి కొంత ఉపశమనం లభిస్తుంది. రాజకీయ పరంగా సంఘంలో ఉన్నత పదవి పొందే అవకావము గలదు. దూర ప్రాంతాల ప్రయాణం కొంతవరకు లాభించవచ్చు. వ్యాపారంలో పోటీతత్వము పెరుగుతుంది. తమ వారు పరాయివారు ప్రతి వారూ విమర్శిస్తుండటం ఒకింత నిరాశకు గురిచేస్తుంది. మీ స్వవిషయంలో ఇతరుల జోక్యం సహించరు. నష్టమైనా, లాభమైనా నిర్ణయాలు తామే తీసుకోవాలని నిర్ణయిస్తారు. కాని ఈ నిర్ణయం కొన్ని సందర్భాలలో వికటించే

అవకాశం కలదు. తమ శ్రేయస్సు కోరే వారి సలహా పాటించండి. మేలు చేస్తుంది. ఆరోగ్య విషయంలో అశ్రద్ధ పనికిరాదు. దీర్ఘకాలిక వ్యాధులు బాధించే అవకాశం కలదు. బిపి, షుగర్,మూత్ర సంబంధ వ్యాధులపై అశ్రద్ధ పనికిరాదు. వాహన మార్పులు చేసే అవకాశం గలదు. క్షణికావేశంలో, క్షణికానందం కొరకు కొన్ని పొరపాట్లు చేసే అవకాశం కలదు. తస్మాత్ జాగ్రత్త. తమ సంతానం వివాహ విషయమై కొంత కంగారు, ఆందోళన చెందే అవకాశం కలదు. నూతన గృహప్రాప్తి గలదు. కాని ధనం ఎక్కువగా ఖర్చు చేసే అవకాశం గలదు. మీరు ఋణంగా ఇచ్చినధనంగాని, లేదా ప్రభుత్వం నుండి పొందవలసిన, రావలసిన ధనం కాని, అనుమతులుకాని, అతి ప్రయాసచే మిశ్రమ ఫలితాన్ని పొందుతారు. ఈ సంవత్సరం వీలు అయినంతవరకు సహనం, మౌనం, తమకు సంబంధం లేని విషయాలలో జోక్యం చేసుకోకూడదు. కోర్టు వివాదాలను మధ్య మార్గంగా సంప్రదింపుల ద్వారా పరిష్కారం చేసుకుంటారు. వివాహ ప్రయత్నాలు సఫలం కావచ్చును. మీ తెలివి తేటలతో ఎదుటివారిని ఆకర్షించుకుంటారు. పుణ్యక్షేత్రాలను సందర్శించడం, దూర ప్రాంతాలను సందర్శించడం జరుగవచ్చు. ఉదర సంబంధమైన ఇబ్బందులు బాధించ వచ్చును. ఒక సందర్భంలో మీ శ్రేయస్సుకోరే వారిని మీ మాటలతో దూరం చేసుకునే అవకాశం కలదు. గృహంలో శతృత్వం ఉన్నవారు మిత్రులుగా మారుట, కొత్త శతృవులు ఏర్పడుట జరుగవచ్చును. వ్యాపారంలో తక్కువ శ్రమతో ఎక్కువ లాభాన్ని పొందాలని చూస్తారు. సఫలం అవుతారు. ఆవేశం అనర్థానికి దారి తీస్తుంది. రాజకీయంగా చురుకుగా పాల్గొన వలసిన పరిస్థితి వస్తుంది. రాజకీయంగా చురుకుగా పాల్గొనవలసిన పరిస్థితి వస్తుంది. సంతాన ప్రాప్తి గలదు. పిత్రార్జితం లభిస్తుంది. ఆస్తి వివాదాలు కొంత వరకు పరిష్కార మవుతాయి. అన్య స్నేహాలు కొంత అప్రతిష్ట తెచ్చే విధంగా ఉంటాయి. ఎదుటివారిపై ఏ విధంగానైనా ప్రతీకారం తీస్చుకోవాలని శతవిధాలా ప్రయత్నిస్తారు. ఆత్మీయుల ఆరోగ్యం ఆందోళన కల్గించే విధంగా ఉంటుంది. సంఘంలో అందరికీ అనుకూలంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. మనస్సుకు విరుద్ధంగా ప్రవర్తించాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. విదేశీయోగము కలదు. ఉన్నత విద్యలకై విదేశాలకు వెళ్ళాలనుకునే వారికి తాము కోరుకున్న స్థానంలో సీట్లు లభిస్తాయి. నూతన విద్యావకాశములు గలవు. విదేశాలలో ఉన్నవారికి శాశ్వత నివాస అనుమతి లభిస్తుంది. మాటలను అదుపులో ఉంచుకోవడం సర్వదా శ్రేయస్సునిస్తుంది. ఆస్తి విషయాలు, వివాదాలు పరిష్కారమవుతాయి. దాంపత్య వివాదాలు, సమస్యలు ఎదురుకావచ్చును. కొందరు గృహిణులకు ఉద్యోగం చేయవలసిన పరిస్థితి రావచ్చును. తమ సంతానానికి ఉన్నత విద్యా విషయంలోగాని, వారిని విదేశాలకు పంపే విషయంలోగాని మీరు చేసే ప్రయత్నాలు సఫలమవుతాయి. విద్యార్థులకు తాము కోరుకున్న స్థాయి లభిస్తుంది. ఎంసెట్ వంటి పరీక్షలలో ఫలితం సాధిస్తారు. ఉద్యోగస్తులకు నిత్యం సమస్యలు ఎదురుకావచ్చును. చిన్న చిన్న పొరపాట్లకు కూడా సంజాయిషీ ఇవ్వవలసిన పరిస్థితి రావచ్చును. ఒకానొక సందర్భంలో ఉద్యోగ విరమణ చేయాలనే ఆలోచనలు రావచ్చును. పై అధికారుల వలన తరుచూ సమస్యలు ఎదరుకావడం, ఎవరో చేసిన పొరపాటుకు తాము భాద్యత వహించవలసిన పరిస్థితి ఎదురవుతుంది. తమకు ఇష్టం లేని ప్రదేశానికి స్థానచలనం అవడం జరుగవచ్చును. నిరుద్యోగులకు ఇష్టం లేని ఉద్యోగం లభించే అవకాశం. తాము చదివిన చదువుకు లభించే ఉద్యోగానికి ఏ మాత్రం సంబంధం లేని విధంగా ఉండవచ్చును. ఉద్యోగస్థులు ఈ సమయంలో ఎంత ఓపికగా ఉంటే అంత భవిష్యత్తులో మేలు జరుగును. ఉద్యోగం మాని వేసి వ్యాపారం చేయాలనే ఆలోచన రావడం. ఏ మాత్రం మేలు చేయదు. ఉభయ భ్రష్టత్వం ఏర్పడుతుంది. వత్సరాంతంలో విద్యార్థులకు అతిగా శ్రమపడాల్సిన పరిస్థితి రావచ్చును. శ్రీ హయగ్రీవ స్తోత్రం చేయండి. అమోఘమైన మేధాశక్తి పెరుగుతుంది. దుర్జన సహవాసం వలన విద్యాభంగం.ప్రేమ దోమ అంటూ సమయాన్ని వృధా చేయకండి. తమ తల్లిదండ్రులకు అప్రతిష్ఠ తెచ్చే విధంగా ప్రవర్తించకండి. కళాకారులకు సామాన్యంగా ఉంటుంది. వ్యాపారస్థులకు ఐటి సంబంధించిన సమస్యలు రావచ్చును. హీన స్వభావులతో స్నేహం. శారీరక అనారోగ్యం బలహీనత రక్త సంబంధిత వ్యాధులు, సోదరులతో ద్వేషం, మర్యాద హాని, చిత్త చాంచల్యం, స్త్రీమూలక భయం, ప్రయాణ విఘ్నములు కలుగవచ్చును. ధర్మ కార్యాచరణం, వివాదాస్పద భూముల కొనుగోలు చేసే ఆలోచన, అనాచారము. మొత్తం మీద ఈ రాశివారలకు శుభాశుభ మిశ్రమ ఫలితములు కలుగుచున్నవి. ఇంకా ఉత్తమ ఫలితాల కొరకు శని, గురు, కేతు జపాలు ధ్యానము చేసిన మేలు జరుగును. గోపూజ చేయండి. శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం శ్రీ రామరక్షా స్తోత్రము చేసిన మేలు జరుగును.

స్థిరాస్తిని వృద్ధి చేస్తారు. సమాజంలో గతంలో నష్టపోయిన పరపతిని ప్రతిష్టను తిరిగి పొందుతారు. ఎవరైతే గతంలో

అవమానపరిచారో వారు నిజము తతెలుసుకొని పశ్చాత్తాప పడతారు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. మానసిక ఆనందముచే చక్కని స్థిర నిర్ణయాలు తీసుకుంటారు. దాంపత్య సౌఖ్యము ఏర్పడుతుంది. గతంలో ఉన్న అపోహలు, అవమానాలు సమసిపోతాయి. ఆస్తులు కొనుగోలు చేస్తారు. ప్రస్తుతమున్న ఆదాయానికి మరొక ఆదాయము తోడవును. తెలివితో చాకచక్యంతో శత్రువులపై అధిపత్యాన్ని సాధిస్తారు. వారు తీసుకున్న గోతిలో వారే పడేలా ఎత్తుకు పైఎత్తులు వేస్తారు. అవివాహితులకు చక్కని వివాహ సంబంధాలు నిశ్చయము అవుతారు. మానసిక సంతృప్తి ఏర్పడుతుంది. సంతానప్రాప్తి కలుగుతుంది. పుత్రసంతాన ప్రాప్తి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వారి పరిచయాలు ఏర్పడుతాయి. మీకు ఉన్నత గౌరవాలు స్థాయి దక్కుతుంది. విలువైన విలాస వంతమైన వస్తువులు కొనుగోలు చేస్తారు. వ్యాపారంలో అనేక రకాలైన క్రొత్త మార్గాలు అవలంభించి వ్యాపారంలో లాభాలు సాధిస్తారు. నష్టాలలో ఉన్న వ్యాపారాన్ని లాభాల బాటలో నడిపిస్తారు. సమాజంలో ముఖ్యమైన అనవసరమైన కొన్ని సేవా కార్యక్రమాలు చేస్తారు. ఉద్యోగస్తులకు ఉద్యోగంలో ఉన్నతస్థాయి అధికారుల ప్రశంసలు పొందుతారు. అదనపు, బాధ్యతలు నిర్వహించవలసి వస్తుంది. పని తీవ్రత, వత్తిడి పెరిగే అవకాశము గలదు. ఉద్యోగంలో ఉన్నతస్థాయికి (ప్రమోషన్) ఎదుగుతారు. నూతన వాహనాలు సమకూర్చుకుంటారు. చరాస్తులు వృద్ధి పరుచుకుంటారు. ప్రేమ వివాహాలు సఫలము కావచ్చును. నూతనంగా వ్యాపారపరంగా భూములపై బంగారంపై లేదా షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడతారు. తమ సంతానానికి వారి భవిష్యత్తుకై పటిష్టమైన ప్రణాళికను సిద్ధం చేసి అమలు పరుస్తారు. ఉన్న శని ప్రభావము వలన అనేక విషయాలలో మీదే పై చేయి అవుతుంది. గతంలో విమర్శించిన వారు ప్రశంసిచడం చూసి ఆశ్చర్యపడతారు. మీ అంచానాలకు మించి ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. శతృవులు స్తబ్ధులై ఉంటారు. సుఖ, సౌఖ్యాలు పరిస్థితులను మీకు అనుకూలంగా మలుచుకుంటారు. జీవిత భాగస్వామితో చక్కని అనురాగ పూరితమైన వాతావరణం ఏర్పడుతుంది. శయ్యా సౌఖ్యము లభిస్తుంది. జనాకర్షణ పెరుగుతుంది. ప్రభుత్వపరంగా మీకు అందవలసిన ప్రయోజనాలను అందుకుంటారు. రాజకీయ లబ్ధి, పరపతి ఏర్పడుతుంది. నూతన గృహ నిర్మాణానికై మీరు చేయు కృషి ఫలిస్తుంది. మీ వృత్తికి తగిన మీ కృషికి తగిన గుర్తింపు లభిస్తుంది. కళాకారులకు చక్కని అవకాశాలు లభిస్తాయి. విలాసవంతమైన ఖరీదైన జీవితము గడిపే అవకాశాలు లభిస్తాయి. నూతన వాహనాలు కొనుగోలు చేసే అవకాశము గలదు. వ్యాపార భాగస్వాములపై మీదే పై చేయిగా ఉంటుంది. విదేశాలకు వెళ్ళాలనే ప్రయత్నము సఫలమౌతుంది. తనకు మాలిన ధర్మం చేయరాదని శాస్త్ర వచనం ఈ విషయాన్ని అక్షరాలా పాటించండి. కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంటా ఉంటాయి. గతంలో మధ్యలో వదలివేసిన పనులను మళ్ళీ ఆరంభిస్తారు. గతంలోని మీ ప్రవర్తనకు ప్రస్తుత ప్రవర్తనకు తేడాను చూసి మీరే ఆశ్చర్యపడతారు. గతంలో ఏర్పడిన కోర్టు వివాదాలు, కేసులు మొదలైన వాటిని సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకుంటారు. అత్యుత్సాహంతో పేరు ప్రతిష్టల కొరకు వెనకా, ముందు ఆలోచించక వృధాగా ధనాన్ని దుర్వినియోగపరిచే అవకాశాలున్నాయి.



సింహరాశి – మఖ 1,2,3,4 (మ, మి, మూ, మే)

పుబ్బ 1,2,3,4 (మో, టా, టి, టు), ఉ.ఫ. 1 (టే)

ఆదాయము 11 వ్యయం 11 రాజపూజ్యం 3 అవమానం 6

ఈ రాశి వారికి 11-10-2018 వరకు 3వ స్థానంలో గురువు, తదుపరి 29-03-2019 వరకు 4వ స్థానంలో తుదపరి వత్సరాంతం 5వ స్థానంలో ఉండును. శని సంవత్సరమంతా 5వ స్థానంలో ఉండును. రాహు, కేతువులు 07-03-2019 వరకు 12, 6 స్థానాల్లో తదుపరి వత్సరాంతం 11, 5 స్థానాల్లో ఉంటారు.

చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కార దిశగా ముందుకు సాగుతాయి. విద్యార్థులు తమ పరిక్షలలో విశ్లేష ప్రతిభ ప్రదర్శిస్తారు. సన్మాన సత్కారాలు అందుకుంటారు. ఋణ బాధలు తీరుతాయి. ఒకానొక సమయంలో మితిమీరిన ఆత్మ విశ్వాసము పనికిరాదు మధ్యవర్తిత్వము చేయునపుడు తగు జాగ్రత్తలు అవసరము. ఎంత ధైర్యము పెరిగినా **'అనువు కాని చోట అధికులమనరాదు'** అను న్యాయాన్ని పాటించండి. విద్యాపరమైన విషయాలలో కొంత

అలసత్వము, సోమరి తనము పెరుగ వచ్చును. స్త్రీ,పురుష స్నేహాలు – పరచయాల విషయంలో అపోహలు, అవమానాలు ఏర్పడే సూచనలు గలవు. కరపాద బాధలు బాధించవచ్చును. సంవత్సరము మధ్య మధ్య భాగములో ప్రత్యక్ష మిత్రులు – పరోక్షం శత్రువులుగా మారే అవకాశము గలదు. తమకు సంబంధము లేని విషయమునై ఆసక్తి చూపి తమను తాము అరిష్టాలు స్వాగతించెదరు. రాహు–కేతు ప్రభావం వలన అనారోగ్యము నరములు, ఎముకలు, రక్తము నకు సంబంధించిన అవస్థలు ఎదుర్కొనవలసి వచ్చును. వాహనములు నడుపునపుడు తగు జాగ్రత్త అవసరము. స్నేహ ధర్మ కొరకు ఎవరో చేసిన పొరపాటుకు మీరు సంజాయిశి చెప్పవలసిన పరిస్థితి రావచ్చును. జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. ఎలర్జీ బాధించ వచ్చును.

వీరికి చాలా విషయాలలో సర్దుకుపోయే మనస్తత్వము కల్గియుండుట శ్రేయస్కరము. జీవిత భాగస్వామి యొక్క ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ వృధా ఖర్చులు చేస్తారు. ఈ విషయంలో ఒకింత జాగ్రత్త అవసరము. తమ శ్రేయోభిలాషులు, స్నేహితులు, మిమ్ములను అమితంగా ఇష్టపడే వారి యొక్క మాటలను సూచనలను పట్టినిచుకోకపోవడం ఇబ్బందికరంగా పరిణమించవచ్చును. గోముఖ వ్యాఘ్రాలను నమ్మి మోసపోయే అవకాశము గలదు. అవకాశము ఉన్నదని, అయాచిత ఋణము లభిస్తున్నదని అనాలోచితముగా ఋణములు చేసే అవకాశము గలదు. తస్మాత్ జాగ్రత్త. నూతన పరిచయాలు ఇబ్బంది గలిగించవచ్చును. కొత్త వ్యాపారాలతో పెట్టుబడులు పెట్టునపుడు ఒకింత ఆలోచించండి. స్వయంకృతాపరాధము సంభవించవచ్చును. ప్రస్తుత తమస్థాయిని తగ్గించడానికి అనేక ప్రయత్నాలు జరిగే అవకాశము గలదు. బాధ్యతలను విస్మరించకుండా జాగ్రత్త పడండి. మానసిక ప్రశాంతత లోపించవచ్చును. మనుజులు ఈ విధగా కూడా ఉంటారా! అని ఆశ్చర్యం కలుగుతుంది. దీనికి కారణం కొన్ని సందర్భాలలో మీ శ్రేయస్సుకోరే వారిని విస్మరించడమని తెలుసుకోవాలి. ఆస్తులు, భవనాలు మొదలైన వాటిని వృద్ధి చేసుకోవాలని ఆరాటము ఎక్కువౌతుంది. విలాసాలు, సువర్ణాభరణముపై ఆసక్తి పెరుగుతుంది. తాము అనుకున్నది సాధించడానికి కొంత వక్రమార్గ ఆచరణ కూడా చేయవలసిన పరిస్థితి రావచ్చు. ఆస్తులు మార్పిడి చేసే అవకాశము గలదు. భూవ్యాపారాలు కొంతవరకు లభిస్తాయి. మధ్యవర్తిత్వాలు, మధ్యవర్తి వ్యాపారాలు కొంతవరకు లభిస్తాయి. ఏమి చేసి అయినా అవాంతరాలు ఎదురైనా తోటి వారిలో మీ స్థాయిని పెంచుకునే ప్రయత్నము చేస్తారు. సఫలమవుతారు. సంప్రదాయ విషయాలపై ఆసక్తి, శ్రద్ధ చూపిస్తారు. వ్యాపారాన్ని స్వంతంగా నిర్వహించాలని ప్రయత్నాలు చేస్తారు. వ్యాపార భాగస్వాములను దూరంగా ఉంచాలని ప్రయత్నాలు చేస్తారు. రాజకీయ పరపతి ఉన్నత వ్యక్తుల పరిచయాలు ఏర్పడుతాయి. మీకంటూ ఒక వర్గాన్ని స్థిరపరుచుకుంటారు. నూతన భవన నిర్మాణానికి బ్యాంక్ ఋణాలకై ప్రయత్నాలు చేస్తారు. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మాకూడదో అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుంది. శక్తికి మించిన కార్యాలు చేయవలసిన పరిస్థితులు ఎదురవుతాయి. పేరుప్రతిష్టలకు లోపం ఉండదు. దైవానుగ్రహం పరిపూర్ణంగా ఉంది. ప్రతిష్టలకు లోటు ఉండదు. రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉన్నవారి వల్ల మీకు విశేషంగా సహకారం లభించవచ్చును. కండరాలు, కీళ్ళనొప్పులు అవస్థలు మాత్రం భరించక తప్పదు, బిపి, షుగర్ వంటి వ్యాధుల విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ, అజాగ్రత్త పనికిరాదు. నూతన విద్యలపై ఆసక్తి చూపిస్తారు.

స్థిరాస్తిని వృద్ధి చేస్తారు. సమాజంలో గతంలో నష్టపోయిన పరపతిని ప్రతిష్టను తిరిగి పొందుతారు. ఎవరైతే గతంలో అవమానపరిచారో వారు నిజము తెలుసుకొని పశ్చాత్తాప పడతారు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. మానసిక ఆనందముచే చక్కని స్థిర నిర్ణయాలు తీసుకుంటారు. దాంపత్య సౌఖ్యము ఏర్పడుతుంది. గతంలో ఉన్న అపోహలు, అవమానాలు నమసిపోతాయి. ఆస్తులు కొనుగోలు చేస్తారు. ప్రస్తుతమున్న ఆదాయానికి మరొక్క ఆదాయము తోడవును. తెలివితో చాకచక్యంతో శత్రువులపై అధిపత్యాన్ని సాధిస్తారు. వారు తీసుకున్న గోతిలో వారే పడేలా ఎత్తుకు పై

ఎత్తులు వేస్తారు. అవివాహితులకు చక్కని వివాహ సంబంధాలు నిశ్చయము అవుతారు. మానసిక సంతృప్తి ఏర్పడుతుంది. సంతానప్రాప్తి కలుగుతుంది. పుత్రసంతాన ప్రాప్తి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వారి పరిచయాలు ఏర్పడుతాయి. మీకు ఉన్న గౌరవాలు స్థాయి దక్కుతుంది. విలునైన విలాస వంతమైన వస్తువులు కొనుగోలు చేస్తారు. వ్యాపారంలో అనేక రకాలైన క్రొత్త మార్గాలు అవలంభించి వ్యాపారంలో లాభాలు సాధిస్తారు. నష్టాలలో ఉన్న వ్యాపారాన్ని లాభాల బాటలో నడిపిస్తారు. సమాజంలో ముఖ్యమైన అనవసరమైన కొన్ని సేవా కార్యక్రమాలు చేస్తారు. ఉద్యోగస్తులకు ఉద్యోగంలో ఉన్నత స్థాయి అధికారుల ప్రశంసలు పొందుతారు. అదనపు, బాధ్యతలు నిర్వహించవలసి వస్తుంది. పని తీవ్రత, వత్తిడి పెరిగే అవకాశము గలదు. ఉద్యోగంలో ఉన్నతస్థాయికి (ప్రమోషన్) ఎదుగుతారు. నతన వాహనాలు సమకర్చుకుంటారు. చరాస్తులు వృద్ధి పరుచుకుంటారు. ప్రేమ వివాహాలు సఫలము కావచ్చును. నూతనంగా వ్యాపారపరంగా భూములపై బంగారం పై లేదా షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడతారు. తమ సంతానానికి వారి భవిష్యత్తుకై పటిష్టమైన ప్రణాళికను సిద్ధం చేసి అమలు పరుస్తారు.

శతృవులు స్తబ్ధులై ఉంటారు. సుఖ, సౌఖ్యాలు పరిస్థితులను మీకు అనుకూలంగా మలుచుకుంటారు. జీవిత భాగస్వామితో చక్కని అనురాగ పూరితమైన వాతావరణం ఏర్పడుతుంది. శయ్యాసౌఖ్యము లభిస్తుంది. జనాకర్షణ పెరుగుతుంది. ప్రభుత్వపరంగా మీకు అందవలసిన ప్రయోజనాలను అందుకుంటారు. రాజకీయ లబ్ధి, పరపతి ఏర్పడుతుంది. నూతన గృహ నిర్మాణానికై మీరు చేయు కృషి ఫలిస్తుంది. మీ వృత్తికి తగిన మీ కృషికి తగిన గుర్తింపు లభిస్తుంది. కళాకారులకు చక్కని అవకాశాలు లభిస్తాయి. విలాసవంతమైన ఖరీదైన జీవితము గడిపే అవకాశాలు లభిస్తాయి. నతన వాహనాలు కొనుగోలు చేసే అవకాశము గలదు.

ధైర్యము పెరుగుతుంది. ఇతర సంప్రదాయ, మతాంతర, కులాంతర స్త్రీ, పురుషుల స్నేహాలు ఏర్పడుట, గర్భధారణ జరిగిన స్త్రీలు ప్రసూతి వరకు తగిన జాగ్రత్తలు తీసుకొనవలెను. విషజంతు భయము. కంటి దంత సమస్యలు, దూరప్రాంత ప్రయాణాలు చేయునపుడు తగు జాగ్రత్తలు అవసరము. మత ఛాందసవివాదాలకు దూరంగా ఉండండి. తండ్రి ఆరోగ్య విషయంలో అజాగ్రత్త పనికిరాదు. విలువైన వస్తువులు సువర్ణాభరణములు తగు జాగ్రత్తగా దాచుకోవాలి. చోరభయము కనబడుచున్నది. భార్య తరపున బంధువులతో వివాదములు. తాంత్రిక విద్య అభ్యసించిన వారి పరిచయాలు జ్వరబాధ,దీర్ఘకాలిక వ్యాధులకు లేదా తప్పని సరి పరిస్థితులలో శస్త్రచికిత్స, అల్సరు, చర్మ బాధలు బాధించవచ్చును.

మధ్యవర్తిత్వము చేయునపుడు తగు జాగ్రత్తలు అవసరం. తమ సంతానాన్ని ఉన్నత విద్యలకై విదేశాలకు పంపే ప్రయత్నము సఫలమవుతుంది. కోర్టు వివాదములు మధ్యవర్తిత్వము ద్వారా పరిష్కరించుకుంటారు. మొత్తం మీద ఈ రాశివారలకు శనిబలం అనుకూలంగా ఉన్నా గురుబలం ప్రతికూలంగా ఉన్నది కనుక గురుధ్యానం మరియు రాహుకేతు గోసేవ, శ్రీరామరక్షాస్తోత్ర పారాయణం, కృష్ణాష్టకము చేసిన మేలు జరుగును. అనాధ స్త్రీలకు వివాహం కొరకు సహాయం అర్జించే వారికి తమకు తోచిన సహాయం చేయండి. శుభాలు పొందండి.

సంవత్సరము యోగ దాయకంగా ఉన్నది. జీవితంలో అనేకమైన అనుభవాలు ఉచితానుచితాలు, తాము చూసిన నమ్మిన సమస్యలు మొదలైన అనేక విషయాలపై ఒక స్థిరమైన, పారదర్శకమైన దారి మీకు కనపడుతుంది. గతంలో కొందరి మనసును అనవసరంగా నిరాదరించామన్న విషయాన్ని తెలుసుకుంటారు. పాలు, నీళ్ళనను గ్రహిస్తారు. గోముఖ వ్యాఘ్రములను గుర్తిస్తారు. వారిని ద్వేషంతో కాకుండా ప్రేమగా దూరం ఉంచాలని నిర్ణయిస్తారు. ఈ సంవత్సరం అనేక స్థిర నిర్ణయాలు తీసుకుంటారు. నతన వ్యాపారాలకై అన్వేషణ ఆరంభమవుతుంది. సమయానికై నిరీక్షిస్తారు. మీ కలలు నెరవేరుతాయి. జీవితాశయము నెరవేరే అవకాశాలు అతి చెరువలో ఉన్నాయని గ్రహించండి. మిమ్ములను ద్వేషించిన

వారు మీ స్నేహానికై ఆరాటపడతారు. అదే విధంగా మీ స్నేహాన్ని కోరే వారు కూడా ఆరాటపడుతుంటారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలు భవిష్యత్ జీవితానికి గుణపాఠమి గుర్తించండి. ఊహలలో వివరించడం మానుకొని తమ, పర బేధము తెలుసుకునే ప్రయత్నం చేయండి. ధనము, హోదాతో స్నేహాలను, అభిమానాన్ని పొందలేమని గ్రహిస్తారు. ధనము చేతికందుతుంది. నూతన వ్యాపార భాగస్వాములను చేర్చుకుంటారు. భవిష్యత్తుకై చక్కని నిర్ణయాత్మకమైన పునాదులు వేస్తారు. నూతన పరిచయాలు వివాహప్రాప్తి, సంతానప్రాప్తి, కోరుకున్న వారితో సఖ్యత ఏర్పడుతుంది. ఆరోగ్య పరిస్థితి గతముకన్నా కొంత బాగుపడుతుంది. కీళ్లు, ఎముకలు, నరములకు సంబంధించిన అవస్థతలకు వైద్యపరమైన పరిష్కారం లభిస్తుంది. నరఘోషపై ఎప్పటికప్పుడు పరిహారములు చేసుకొనుట ఉత్తమం. జీవితంలో ధనము, హోద, విలాసాలు మాత్రమే ప్రధానము కాదని గ్రహిస్తారు. తోబుట్టువులతో సఖ్యత ఏర్పడుతుంది.

ఇంకా ఉత్తమ ఫలితాల కొరకు – అశిష్ట నివృత్తికి గో సేవ చేయండి, పేద విద్యార్థులకు, అనాధ వృద్ధులకు చేయూతనివ్వండి. దేవతా ఋషిలు ఉసిరి , మామిడి వృక్షాన్ని పోశించి ఆరాధించండి. శని, రాహు, కేతు, గురుధీశ్వర్లను పఠించండి. గోవుకి నల్లనువ్వులు, శనగలు, నల్ల మినుములు ఆహారంగా ఇవ్వండి.



కన్యారాశి – ఉత్తర ఫల్గుణి 2,3,4(టో, పా, పీ)

హస్తా 1,2,3,4 (పూ, ష, ణా, ఠా) – చిత్త 1, 2 (పె,పో)

ఆదాయము 14 వ్యయం 2 రాజపూజ్యం 6 అవమానం 6

ఈ రాశి వారికి 11-10-2018 వరకు గురువు 2వ స్థానంలో తదుపరి 29-03-2019 వరకు 3వ స్థానంలో తదుపరి వత్సరాంతం 4వ స్థానంలో ఉండును. శని వత్సరమంతా 8వ స్థానంలో, రాహు, కేతువులు 7-03-2019 వరకు 11, 5 స్థానాల్లో తదుపరి వత్సరాంతం 10, 4 స్థానాల్లో ఉందురు.

మీలో ఎంత శక్తి సామర్థ్యములు, ప్రజ్ఞా పాటవములు ఉన్ననూ తగు సమయంలో స్వయంగా ఉపయోగించుకోలేని పరిస్థితి ఉత్పన్నము అవుతుంది. మీరు ఇచ్చిన సలహాల వల్ల ఇతరులు ప్రయోజనాన్ని పొందటము చూసి ఆనందిస్తారు. కానీ మీకు మీరే నిర్ణయం తీసుకోలేని పరిస్థితి ఉత్పన్నమవుతుంది. ప్రతి పనికి ఒక పద్ధతిగా క్రమ శిక్షణగా అమలు చేసిన మేలు కలుగును. అయితే తొందరగా నిరాశ చెందకండా మీ కర్తవ్యాన్ని మీరు నిర్వర్తించండి. అతి శ్రీఘ్రముగా ఫలితలు మాత్రం ఆశించరాదు. విద్యార్థులు ఎక్కువగా శ్రమించాలి.అక్టోబర్ 11వ తేదీ వరకు గురు బలము అనుకూలము వల్ల ఆర్థిక సమస్యలు తొలగి, ఋణ బాధ తోలగి ఉండు ఊరుట కల్గును. పారిశ్రామిక వేత్తలు నూతన వ్యాపారముల కొరకు ఋణములు చేయవలసిన పరిస్థితి ఉత్పన్నం కావచ్చును. విద్యార్థులు తమ ఏకాగ్రత లోపం కాకుండా జాగ్రత్త పడాలి. విద్యార్థులు తమ ఉత్తీర్ణత శ్రేణి విషయంలో తృప్తి పడవలసి వచ్చును. అనవసర వివాదాలకు దూరంగా ఉండండి. అత్యాశతో అనర్థాలకు స్వాగతం పలకండి. **క్రొత్తది సంపాధించుకున్నా ఉన్నది కాపాడు కోవడం ఉత్తమని గ్రహించండి.** విదేశీయాన ప్రయత్నాలు ప్రయాసతో పూర్తి అయ్యే అవకాశం గలదు. వీలు అయినంత వరకు విదేశ ప్రయత్నాలు సురక్షితంగా చేయడం ఉత్తమము. సాంకేతిక పరమైన సమస్యలు తలెత్త వచ్చును. వత్సరారంభములో అవివాహితులకు వివాహం నిశ్చయమవుతుంది. ప్రేమ వివాహాలు విఫలమయ్యే అవకాశము గలదు. ఈ విధమైన గ్రహస్థితిని పరిశీలించి చూడగా ప్రతి కార్యమును ఆరంభించే ముందు ఒకటికి రెండు మారులు ఆలోచించవలసిన పరిస్థితి ఎదురుకావచ్చును. ఏదో తెలియని అభద్రత మీ పై మీకై తెలియనటువంటి ఆత్మస్థైర్యము లోపించే అవకాశము గలదు. పైకి మాత్రము మీ గౌరవానికి, గాంభీర్యానికి లోటు రానివ్వడం కొందరి విషయంలో మౌనమే మీ సమాధానమవుతుంది. సాటి వారి ముందు తక్కువకాకుండా మీ ఆత్మాభిమానుము గౌరవమును కాపాడుకునే ప్రయత్నము చేస్తారు. మీ ప్రవర్తన, ధర్మ మార్గాచరణం

మీ ధైర్యము అనేక సమస్యల నుండి కాపాడుతాయని తెలుసుకోండి. ఎదుటి వారిని అంత సులభముగా నమ్మకూడదని నిర్ణయించుకుంటారు. దగ్గరి స్నేహితులను కూడా సంశయాత్మకంగా చూడడము అలవాటుగా మారుతుంది. ఎట్టి పరిస్థితులలోను మధ్య వర్తిత్వము జరుపుట, హామీలు ఇచ్చుట, ముఖ్యముగా వివాహ సంబంధాలు నిశ్చయ విషయంలో మధ్య వర్తిత్వము మొదలైన విషయాలలో తగు జాగ్రత్తలు అవసరము. వీలైనంతవరకు దూరంగా ఉండుట ఉత్తమము. మంచి చేయాలనుకున్నా ఎదుటివారు స్వీకరించే స్థితిలో ఉండకపోవడము మనస్సుకు బాధ కల్గించవచ్చును. వృధా ఖర్చులు అధికమవుతాయి. అనవసరమైన అవేశాలకు లోనవడము వలన మీ శ్రేయోభిలాషులు మనసును గాయపరచిన వారవుతారు. ద్వితీయ సంతానము యొక్క వివాహము విషయంలో నిర్ణయము తీసుకోవడం కష్టమవుతుంది. వీలైనంత వరకు కొంత సమయము వాయిదా వేయడము ఉత్తమము. చాలా విషయాలలో నొప్పించక తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అను న్యాయాన్ని పాటిస్తారు. తమ సంతానము యొక్క విద్యా, ఉద్యోగ విషయంలో ఒకింత అసంతృప్తి ఉండవచ్చును. అయిననూ ఇది తాత్కాలికమని తెలుసుకోవాలి. ఆరోగ్య విషయమై ఏ మాత్రము అజాగ్రత్త పనికిరాదు. సమయానికి ఔషధ సేవనము విస్మరించడము తరుచుగా జరుగుతుంధి. ఎంతటి విపత్కర పరిస్థితులైనా ధైర్యముగా ఎదురుకుంటారు. తరువాత మీరే ఆశ్చర్యపడతారు. వివాదాలకు దూరంగా ఉండండి. ఒకింత సోమరితనము, ప్రతి విషయాన్ని వాయిదా వేయడము, అకారణ వివాదాలు, గృహంలో అశాంతి ఇష్టం ఉన్నా లేకున్నా కొందరితో స్నేహం చేయకతప్పక పోవచ్చును. జీవిత భాగస్వామితో చాలా విషయాలు దాచవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. చెప్పుడు మాటలు విని చెడిపోవడం కన్నా నిజానిజాలు తెలుసుకొని నిర్ణయాలు తీసుకోవడం ఉత్తమము. స్థానచలన అవకాశాలు గలవు. చాలా కాలంగా మిమ్మల్ని వేదిస్తున్న సమస్యకు పరిష్కారము లభిస్తుంది. తొందరపాటుతనము ఒకింత అహంభావము వలన కొంత నష్టము వాటిల్లవచ్చును. షుగర్, బిపి మొదలైన వ్యాధుల విషయంలో అశ్రద్ధ పనికిరాదు. తీర్ధయాత్రాఫలము దక్కుతుంది. తాత్కాలిక స్థానచలనం కనిపిస్తుంది. గృహంలో ఇంకొకరి ఆదాయం ఆరంభమగుట శుభ పరిణామం స్వస్థలము వదలి దూరంగా ఉండవలసిన పరిస్థితి లేదా తరచుగా ఉద్యోగరీత్యా లేదా వ్యాపారపరముగా పర్యటించవలసిన పరిస్థితి, స్థిర చరాస్థుల విషయంలో తీసుకునే నిర్ణయము శ్రేయోభిషుల సలహామేరకు తీసుకోవాలి. మీరు ఆశించిన ధరరాక, మధ్యవర్తులు లాభపడే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశము గలదు. ఆర్థికపరమైన వివాదాలు, ఒకరికి సహాయము చేయాలని మీరే చికాకుల పాలు కావడం మొదలైన పరిస్థితులు గోచరించుచున్నవి. కుటుంబ ప్రశాంతతకు భంగం వాటిల్లును. అవసరమైన వివాదాలతో, అపార్థాలతో, సతమతమవడం, లాటరీలు, షేర్ మార్కెట్, జూదము, బెట్టింగులు మొదలైన వాటి జోలికి వెళ్ళకుండా ఉండుట శ్రేయోదాయకము, శుభకార్యా చరణకై అధిక ధనవ్యయము. స్త్రీ వివాదముతో మీడియా పరముగా ప్రతిష్ఠ దెబ్బతినుట. అకారణ శతృత్వాలు, బంధుమరణము వల్ల మానసిక వేదన, దుర్జన సహవాసము, ఊహించని పరిణామము. తమకు సంబంధము లేని విషయాలలో దోషులుగా పరిగణించుట, చెడు సలహాలు ఇచ్చేవారి పట్ల ఒకింత జాగ్రత్తగా ఉండాలి. తమ ఆలోచనా విచక్షణ జ్ఞానాన్ని కొల్పోవుట, గతంలోని మీ ప్రవర్తనకు ప్రస్తుత మీ ప్రవర్ధనకు తేడాను గమనిస్తారు. కాని ఏమి చేయలేని పరిస్థితి, పరపతి, ప్రతిష్ఠకు ఇబ్బంది కలుగకుండా చూసుకుంటారు. వివాహంలో కొన్ని అడ్డంకులు ప్రభుత్వపరమైన విషయాలలో ఒకింత భయము. పనులు ఆలస్యము అవడము.

కాలము ఎవరి కోసమూ ఆగదు. ఉన్న సమయాన్ని విజ్ఞతతో ఉపయోగించుకొని బాగుపడటం విజ్ఞుల లక్షణం. జీవితాశయము నెరవేర్చుకోవడానికి కృషిచేస్తారు. దాదాపు సఫలమవుతారు. తమకు సంబంధము లేని విషయాల గురించి ఎక్కువగా ఆలోచించి సమయం వృధా చేయకండి. సమాజంలో మనమూ ఒక భాగమే కనుక కాలానికి ఎదురీదే ప్రయత్నము మానుకొని నలుగురితో పాటు మనమూ అనే భావనకు వస్తారు. ఎదుటి వారిలో లోపాలను వెతకటం మానివేసిన చాలా

మేలు జరుగుతుంది. విదేశాలకు వెళ్ళాలనుకునే వారు 2వ ప్రయత్నంగా సఫలం కావచ్చును. ఎక్కువగా శ్రమించాల్సిన పరిస్థితి కనబడుతున్నది. నూతన వ్యాపార ప్రవేశము జరుగవచ్చును. మీరు పెట్టుబడిగా పెట్టిన ధనము, ఇక రాదనుకొని నిర్ణయించుకున్న ధన విషయంలో శుభవార్త వింటారు. శుభకార్యా చరణ సత్కార్యాలకై ధనవ్యయము చేస్తారు.

గతంలో అనుభవించిన అనేక సమస్యల నుండి ఉపశమనము లభిస్తుంది. పేరు ప్రతిష్ఠలు వృద్ధి చెందుతాయి. చాలాకాలంగా అనుభవిస్తున్న ఆరోగ్య సమస్యలకు వైద్యపరమైన పరిష్కారము లభిస్తుంది. సమాజములో గౌరవము ప్రతిష్ట పెరుగుతుంది. పరోక్ష ప్రత్యక్ష శత్రువులు మీ స్నేహానికి ఆరాటపడతారు. అవివాహితులకు వివాహప్రాప్తి శుభకార్యాచరణ, ఉద్యోగస్తులకు తమ పదవిలో స్థాయిలో ఉన్నతి కలుగవచ్చును. వ్యాపారాన్ని వృద్ధి చేయడానికి విస్తృత పరచడానికి ప్రయత్నాలు చేస్తారు. సఫలమవుతారు. ఒక స్థిరాస్థిని అమ్మదలచుకొని, చివరి నిమిషంలో విరమించుకునే అవకాశము గలదు. దాంపత్య సౌఖ్యాన్ని పరిపూర్ణంగా అనుభవిస్తారు. సంఘ సేవా కార్యక్రమాలు అనాథ శరణాలయాలు మొదలగు వాటికి హితోధికంగా సహాయం చేస్తారు. విద్యార్థులు చక్కగా తమ ప్రతిభా పాటవాలను వృద్ధి పరచుకుంటారు. మెరిట్ స్కాలర్‌షిప్‌లు పొందే అవకాశము గలదు. విలాసవంతమైన జీవితాన్ని పొందుతారు. విలువైన ఆభరణాలు, ఖరీదైన వస్తువులు కొనుగోలు చేస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగప్రాప్తి అయినా తాము ఆ ఉద్యోగములో పూర్తిగా సంతృప్తి చెందకపోవచ్చును. ఉద్యోగ విషయమై ప్రస్తుత స్థలాన్ని వదలి మరొక చోట నివసించవలసిన పరిస్థితులు రావచ్చును. సంతానప్రాప్తి గలదు. ముఖ్యంగా పుత్రసంతానాన్ని పొందే కోరిక తీరవచ్చును. మానసికమైన ధైర్యము పెరుగుతుంది. ఆలోచనా శక్తి ఆత్మస్థైర్యము పెరుగుతాయి. ప్రాపంచిక సౌఖ్యాలు మీ దరికి చేరుతాయి. స్త్రీ, సౌఖ్యము. కోరిన వారితో వివాహ సూచన. వంశపారంపర్య ఆస్తులు సంక్రమించుట మొదలైన శుభ పరిణామాలు. పౌరుషమైన దర్పంతో కూడిన జీవితము లభించవచ్చును. ఆదాయ మార్గాలు పెరుగుట. సైనస్ సంబంధిత సమస్యలు ఉత్పన్నము కావచ్చును. కొందరికి వివాహ విషయంలో ఎటూ తేల్చుకోలేని పరిస్థితులు ఎదురుకావచ్చును. మంచి ఉద్యోగము లభించవచ్చును. స్థిరాస్థులు సంపాదించుట, వివాదంలో ఉన్న ఆస్తి మీ స్వాధీనమగుట. నూతన వ్యాపార ప్రారంభము. వ్యాపార భాగస్వాములపై ఆధిపత్యము చలాయించుట. మీ భాధ్యతలను, వృత్తిని, విధులను చాలా సమర్థవంతముగా చురుకుగా నిర్వహిస్తారు. మీ ఆధీనంలో నడుస్తున్న సంస్థలలోగాని, లేదా ఉద్యోగంలోగాని కొందరిని అనగా మీకు పరోక్షముగా సమస్యలు సృష్టిస్తున్న వారిని గుర్తించి వారిని ఆ స్థానమునుండి తొలగింపచేస్తారు. అధిపత్యాన్ని పొందుతారు. మీ స్థాయిని స్థానాన్ని పదిలపరచుకుంటారు. తమ తోబుట్టువులు వృద్ధిలోకి వస్తారు. చక్కని స్థానాన్ని పొందుతారు. స్వగృహము నిర్మించుకోవాలన్న కల నెరవేరుతుంది. వివాహప్రాప్తి దూరప్రాంత ప్రయాణాలలో తగు జాగ్రత్తలు అవసరము.

రాహు, గురు, కేతు, కుజ జపధ్యానాలు చేయండి. సంక్షేప రామాయణం మేలు చేస్తుంది. ఆకలితో ఉన్నవారికి అన్నదానం, వస్త్రదానం, గోసేవ మీకు అన్ని విధాలా శ్రేయస్సు, భవిష్యత్తునిస్తుంది.



తులారాశి - చిత్త 3,4 (రా,రి)

స్వాతి 1,2,3,4(రూ,రే,రో,తా)- విశాఖ 1,2,3 (తీ,తు,తే)

ఆదాయము 11 వ్యయం 5 రాజపూజ్యం 2 అవమానం 2

ఈ రాశి వారికి 11-10-2018 వరకు గురువు 1వ స్థానంలో తదుపరి 29-03-2019 వరకు 2వ స్థానంలో తదుపరి వత్సరాంతం 3వ స్థానంలో ఉండును. శని వత్సరమంతా 3వ స్థానంలో, రాహు, కేతువులు 7-03-2019 వరకు 10, 4 స్థానాల్లో తదుపరి వత్సరాంతం 9, 3 స్థానాల్లో ఉందురు.

చాలాకాలంగా అనుభవిస్తున్న అవస్థలు దూరమగును. తమపై తమకు ఆత్మ విశ్వాసము, ధైర్యము పెరుగును. గతంలో నిరాదరించినవారు ఆదరించుట, వారే మీ సహాయానికై అర్థించుట జరుగవచ్చును. అది మీకు గర్వంగా

పరిణమించవచ్చును. గతంలో మీరు వహించిన సహనానికి ప్రతిఫలం లభిస్తుంది. మంచి తనానికి అలస్యంగానైనా గుర్తింపు సత్ఫలితం ఉంటుందని సంతోషపడతారు. కళాకారులకు రెండవ ప్రయత్నంగా ఫలితము దక్కవచ్చును. నిరుద్యోగులకు ఉద్యోగప్రాప్తి, కాని లభించిన ఉద్యోగం సంతృప్తి నివ్వకపోవచ్చును. అయినా కొద్ది రోజులు ఓపికతో ఉండాలని నిర్ణయించుకుంటారు. వ్యాపారంలో వృత్తిలో పోటీ మాత్రము పెరుగుతుంది. నిలబడటానికి చేసే ప్రయత్నము ఫలిస్తుంది. సామాజిక, రాజకీయ పరంగా ఉన్నతస్థాయి వ్యక్తులను కలుస్తారు. ఆధ్యాత్మికంగా ప్రముఖస్థానంలో ఉన్న గొప్ప వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. ఉదర, కటి క్రింది భాగపు అనారోగ్య సమస్యలు బాధించవచ్చును. కొన్ని సందర్భాలలో మిమ్ములను ఇష్టపడే వ్యక్తులను దూరం చేసుకున్నందుకు పశ్చాత్తాప పడతారు. సంతానం యొక్క అభివృద్ధి ఆనందాన్ని ఇస్తుంది. చాలా కాలంగా మీరు శ్రమిస్తున్న కృషికి ఫలితందక్కుతుంది. ఎక్కువగా రహస్యాలను అవలంభిస్తారు.

గతం చాలా రోజుల నుండి అనుభవిస్తున్న అవస్థలు కొంతవరకు ఉపశమించినట్లు కనిపించినా ఇంకా ఫలితము చేతికి అందకపోయే సరికి ఒక విధమైన కంగారు ఏదో తెలియని అభద్రతా భావము ఏర్పడుతుంది. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో తెలియని అర్థంకాని పరిస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగ విషయంలో ఏ విధమైనటువంటి సాహస నిర్ణయాలు తీసుకోవడం మంచిదికాదు. సహనము, ఓర్పు ఇవి అలవరచుకోవాలి. చాలా కాలంగా ఉన్న సహనానికి ఒక పరీక్షా సమయము ఎదురుకావచ్చు. కాని మిమ్ములను అనేక విధాలుగా రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తారు. తద్వారా మీరు చేసే పొరపాటును తమకు అనుకూలంగా త్రిప్పుకునే ప్రయత్నాలు జరగవచ్చు. తస్మాత్ జాగ్రత్త. పనిభారము మానసిక వత్తిడి పెరగవచ్చును. సహోద్యోగులు తమ క్రింద పనిచేసే వారు తమ మాటను పూర్తిగా వినక, పై అధికారులకు జవాబు చెప్పలేక సతమతమవుతారు. గృహంలో కూడ ఒక విధమైన సహకార లోపం ఏర్పడవచ్చును. క్రోధం తగ్గించుకోవాలి. అనవసర ఆవేశము అనర్థాలకు హేతువు కావచ్చును. వాహనములు నడుపునపుడు పరధ్యానము, అజాగ్రత్త ఏ మాత్రం శ్రేయస్సు కాదు. ఇంటర్నెట్ ఉపయోగంలో కూడా నియంత్రణ అవసరము. చాలా రహస్యాలు ముఖాముఖిగా మాట్లాడుకోవడం ఉచితము. తమను ఎక్కువగా ఇష్టపడే వారిని నిర్లక్ష్యము చేయడం, నిర్లక్ష్యం చేసేవారికోసం వెంటపడడం, వారికి అనేక విధాలుగా సహాయమందించడం చేస్తారు. కాని తమ ప్రయత్నానికి గుర్తింపుగాని, ఫలితముగాని ఉండకుండా పోతుంది. తమ పరభేదాన్ని గుర్తించండి. అనుబంధాలకు విలువనివ్వండి. ఎండమావులకై ఆరాటపడకండి. బంధువులతో అకారణ ద్వేషాలు, వివాదాలు చిరాకు కల్గిస్తాయి. తమ ప్రయత్నాలలో ఫలితము చేతికందినట్లే అంది జారిపోవడం మానసిక వ్యధకు కారణ మవుతుంది. విలాసవంతమైన, ఖరీదైన గృహోపకరణాలు, అలంకార వస్తువులు అప్పు చేసైనా కొనుగోలు చేస్తారు. ఎదుటివారి ముందు తాము ఏమిటో నిరూపించుకోవాలనే ప్రయత్నం చేస్తారు. విషమ పరిస్థితులలో కూడా తమ ఆత్మ విశ్వాసమును ధైర్యాన్ని తగ్గనీయరు. ఆకలితో ఉన్నా సింహం గడ్డితినదని, మీ ప్రవర్తన ద్వారా నిరూపిస్తారు. స్త్రీ విబేధాలు కనపడుచున్నవి. సంవత్సరము ఉత్తరార్థంలో వివాహ ప్రయత్నాలు సఫలము కావచ్చును. కుల దేవతారాధన చేస్తారు. అనుగ్రహము పొందుతారు. ధనం సంపాదించినట్లు కనపడినా చేతిలో అవసరానికి ధనం ఉండదు. లోకం దృష్టిలో ధనవంతులు. నిజ జీవితంలో అందుకు విరుద్ధంగా ఉంటుంది. నరఘోష విపరీతంగా ఉన్నది. శత్రువులపై ఆధిపత్యానికై వారిని అదుపు చేయడానికై అనేక విధాలుగా ప్రయత్నించాల్సి వస్తుంది. స్థిరాస్థి అమ్మకానికి పెడతారు. అయితే అప్రయత్నం కొంత వాయిదా పడవచ్చు. స్థిరాస్థిని తప్పని పరిస్థితులలో అయిష్టముగా అమ్మకానికి పెట్టవలసిన పరిస్థితులు రావచ్చును. విలువైన వస్తువులను భద్రపరచుకోవడంలో ఏ మాత్రం అశ్రద్ధ పనికిరాదు. మీ ముందు నిలబడే అర్హతలేనివారు కూడా మీకు సలహాలు ఇవ్వడము ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. ఉద్యోగంలో మాత్రం తొందరపాటు చర్యలు ఉండరాదు. కొందరికి తమ స్వయంకృతాపరాధములే రావలసిన ప్రమోషన్లు రాకపోవడం తమకన్నా తక్కువస్థాయివారు

అందల మెక్కడం మనో వేదనకు కారణం అవుతుంది. అధికారుల నుండి తగిన గుర్తింపు ప్రోత్సాహము లభించును. ఎవరో చేసిన తప్పకు తాము సంజాయిషీ చెప్పవలసిన స్థితి ఏర్పడుతుంది. చట్ట వ్యతిరేకమైన పనులు చేసేవారు దరికి చేరకుండా ముందే గ్రహించి దూరం ఉంచండి. ప్రలోభాలకి లొంగి ప్రతిష్టను భంగపరచుకోవద్దు. ఊహలు తారు మారు కావచ్చును. గృహములో ఏదో తెలియని అశాంతి. బంధువుల అనారోగ్యము అరిష్ట సూచనలు. ఆస్తులు వివాదాస్పదమగుట, వంశపారంపార్య ఆస్తుల విషయంలో కలహాలు, కోర్టు గొడవలు కోరికలు పూర్తిగా పరిష్కారమవును.

ఈ విధమైన గ్రహస్థితి పరిశీలించగా సంవత్సరము పూర్వార్థము అన్ని విధాలుగా యోగదాయకముగా ఉంటుంది. చాలా కాలంగా మీరు అనుభవిస్తున్న అవస్థలనుండి ఉపశమనము లభించే అవకాశము గలదు. జీవితములో అనేకమైన అనుభవాలు, ఉచితానుచితాలు తాము చూసిన, నమ్మిన మనుష్యులు మొదలైన అనేక విషయాలపై ఒక స్థిరమైన పారదర్శకమైన ఆలోచన దారి మీకు కనపడుతుంది. గోముఖ వ్యాఘ్రములను గుర్తిస్తారు. వారిని ద్వేషంతో కాకుండా మంచితనంతో దూరం ఉంచాలని నిర్ణయిస్తారు. జీవితాశయము నెరవేర్చుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు. దాదాపుగా సఫలమవుతారు. ఊహలలో విహరించడం మానుకొని తమ, పర భేదము తెలుసుకొని, హోదా ధనంతో మంచితనాన్ని మంచి స్నేహాన్ని పొందలేమని గ్రహిస్తారు.

స్థిరాస్తిని వృద్ధి చేస్తారు. సమాజంలో గతంలో నష్టపోయిన పరపతిని ప్రతిష్టను తిరిగి పొందుతారు. ఎవరైతే గతంలో అవమానపరిచారో వారు నిజము తెలుసుకొని పశ్చాత్తాప పడతారు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. మానసిక ఆనందముచే చక్కని స్థిర నిర్ణయాలు తీసుకుంటారు. దాంపత్య సౌఖ్యము ఏర్పడుతుంది. గతంలో ఉన్న అపోహలు, అవమానాలు సమసిపోతాయి. ఆస్తులు కొనుగోలు చేస్తారు. ప్రస్తుతమున్న ఆదాయానికి మరొక్క ఆదాయము తోడవును. తెలివితో చాకచక్యంతో శతృవులపై ఆధిపత్యాన్ని సాధిస్తారు. వారు తీసుకున్న గోతిలో వారే పడేలా ఎత్తుకు పైఎత్తులు వేస్తారు. అవివాహితులకు చక్కని వివాహ సంబంధాలు నిశ్చయము అవుతారు. మానసిక సంతృప్తి ఏర్పడుతుంది. సంతానప్రాప్తి కలుగుతుంది. పుత్రసంతాన ప్రాప్తి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వారి పరిచయాలు ఏర్పడుతాయి. మీకు ఉన్నత గౌరవాలు స్థాయి దక్కుతుంది. విలువైన విలాస వంతమైన వస్తువులు కొనుగోలు చేస్తారు. వ్యాపారంలో అనేక రకాలైన క్రొత్త మార్గాలు అవలంభించి వ్యాపారంలో లాభాలు సాధిస్తారు. నష్టాలలో ఉన్న వ్యాపారాన్ని లాభాల బాటలో నడిపిస్తారు. సమాజంలో ముఖ్యమైన అనవసరమైన కొన్ని సేవా కార్యక్రమాలు చేస్తారు. ఉద్యోగస్తులకు ఉద్యోగంలో ఉన్నతస్థాయి అధికారుల ప్రశంసలు పొందుతారు. అదనపు, భాధ్యతలు నిర్వహించవలసి వస్తుంది. పని తీవ్రత, వత్తిడి పెరిగే అవకాశము గలదు. ఉద్యోగంలో ఉన్నతస్థాయికి (ప్రమోషన్) ఎదుగుతారు. నూతన వాహనాలు సమకూర్చుకుంటారు. చరాస్తులు వృద్ధి పరుచుకుంటారు. ప్రేమ వివాహాలు సఫలము కావచ్చును. నూతనంగా వ్యాపారపరంగా భూములపై బంగారంపై లేదా షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడతారు. తమ సంతానానికి వారి భవిష్యత్తుకై పటిష్టమైన ప్రణాళికను సిద్ధంచేసి అమలు పరుస్తారు.

శని ప్రభావము వలన అనేక విషయాలలో మీదే పై చేయి అవుతుంది. గతంలో విమర్శించిన వారు ప్రశంసిచడం చూసి ఆశ్చర్యపడతారు. మీ అంచనాలకు మించి ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. శతృవులు స్తబ్ధులై ఉంటారు. సుఖ, సౌఖ్యాలు పరిస్థితులను మీకు అనుకూలంగా మలుచుకుంటారు. జీవిత భాగస్వామితో చక్కని అనురాగ పూరితమైన వాతావరణం ఏర్పడుతుంది. శయ్యాసౌఖ్యము లభిస్తుంది. జనాకర్షణ పెరుగుతుంది. ప్రభుత్వపరంగా మీకు అందవలసిన ప్రయోజనాలను అందుకుంటారు. రాజకీయ లబ్ధి, పరపతి ఏర్పడుతుంది. నూతన గృహనిర్మాణానికై మీరు చేయు కృషి

ఫలిస్తుంది. మీ వృత్తికి తగిన మీ కృషికి తగిన గుర్తింపు లభిస్తుంది. కళాకారులకు చక్కని అవకాశాలు లభిస్తాయి. విలాసవంతమైన ఖరీదైన జీవితము గడిపే అవకాశాలు లభిస్తాయి. నూతన వాహనాలు కొనుగోలు చేసే అవకాశము గలదు. వ్యాపార భాగస్వాములపై మీదే పై చేయిగా ఉంటుంది. విదేశాలకు వెళ్ళాలనే ప్రయత్నము సఫలమౌతుంది. తనకు మాలిన ధర్మం చేయరాదని శాస్త్ర వచనం ఈ విషయాన్ని అక్షరాలా పాటించండి. కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంటా ఉంటాయి. గతంలో మధ్యలో వదలివేసిన పనులను మళ్ళీ ఆరంభిస్తారు. గతంలోని మీ ప్రవర్తనకు ప్రస్తుత ప్రవర్తనకు తేడాను చూసి మీరే ఆశ్చర్యపడతారు. గతంలో ఏర్పడిన కోర్టు వివాదాలు, కేసులు మొదలైన వాటిని సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకుంటారు. అత్యుత్సాహంతో పేరు ప్రతిష్టల కొరకు వెనకా, ముందు ఆలోచించక వృధాగా ధనాన్ని దుర్వినియోగపరిచే అవకాశాలున్నాయి. నూతన ఉద్యోగంలో కొంత పని వత్తిడి, అసంతృప్తి ఉంటుంది. చేయక తప్పని పరిస్థితి ఉంటుంది.

గోసేవ, మహాలక్ష్మి స్తోత్ర, శ్రీ సుందరకాండ పారాయణం, శని, రాహు, కేతు కుజ ధ్యాన శ్లోకాలు పఠించుట వల్ల మేలు జరుగుతుంది. వృద్ధులకు సహకరించండి. మాతాపితరులను గౌరవించండి.



వృశ్చికరాశి - విశాఖ 4 (తో)

అనూరాధ 1,2,3,4(నా,నీ,నూ,నే), జ్యేష్ఠ 1,2,3,4 (నో,యా,యి,యు)

ఆదాయము 2 వ్యయం 14 రాజపూజ్యం 5 అవమానం 2

ఈ రాశి వారికి 11-10-2018 వరకు గురువు 12వ స్థానంలో తదుపరి 29-03-2019 వరకు 1వ స్థానంలో తదుపరి వత్సరాంతం 2వ స్థానంలో ఉండును. శని వత్సరమంతా 2వ స్థానంలో, రాహు, కేతువులు 7-03-2019 వరకు 9, 3 స్థానాల్లో తదుపరి వత్సరాంతం 8, 2 స్థానాల్లో ఉందురు.


ఈ విధమైన గ్రహస్థితిని పరిశీలించి చూడగా శుభాశుభ మిశ్రమ ఫలములు కనపడుచున్నవి. గతం చాలా రోజుల నుండి అనుభవిస్తున్న అవస్థలు కొంతవరకు ఉపశమించినట్లు కనిపించినా ఇంకా ఫలితము చేతికి అందకపోయే సరికి ఒక విధమైన కంగారు ఏదో తెలియని అభద్రతా భావము ఏర్పడుతుంది. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో తెలియని అర్థంకాని పరిస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగ విషయంలో ఏ విధమైనటువంటి సాహస నిర్ణయాలు తీసుకోవడం మంచిదికాదు. సహనము, ఓర్పు ఇవి అలవరచుకోవాలి. చాలా కాలంగా ఉన్న సహనానికి ఒక పరీక్షా సమయము ఎదురుకావచ్చు. కాని మిమ్ములను అనేక విధాలుగా రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తారు. తద్వారా మీరు చేసే పొరపాటును తమకు అనుకూలంగా త్రిప్పుకునే ప్రయత్నాలు జరగవచ్చు. తస్మాత్ జాగ్రత్త. పనిభారము మానసిక వత్తిడి పెరగవచ్చును. సహోద్యోగులు తమ క్రింద పనిచేసే వారు తమ మాటను పూర్తిగా వినక, పై అధికారులకు జవాబు చెప్పలేక సతమతమవుతారు. గృహంలో కూడ ఒక విధమైన సహకార లోపం ఏర్పడవచ్చును. క్రోధం తగ్గించుకోవాలి. అనవసర ఆవేశము అనర్థాలకు హేతువు కావచ్చును. వాహనములు నడుపునపుడు పరధ్యానము, అజాగ్రత్త ఏ మాత్రం శ్రేయస్సు కాదు. ఇంటర్నెట్ ఉపయోగంలో కూడా నియంత్రణ అవసరము. చాలా రహస్యాలు ముఖాముఖిగా మాట్లాడుకోవడం ఉచితము. తమను ఎక్కువగా ఇష్టపడే వారిని నిర్లక్ష్యము చేయడం, నిర్లక్ష్యం చేసేవారికోసం వెంటపడడం, వారికి అనేక విధాలుగా సహాయమందించడం చేస్తారు. కాని తమ ప్రయత్నానికి గుర్తింపుగాని, ఫలితముగాని ఉండకుండా పోతుంది. తమ పరభేదాన్ని గుర్తించండి. అనుబంధాలకు విలువనివ్వండి. ఎండమావులకై ఆరాటపడకండి. బంధువులతో అకారణ ద్వేషాలు, వివాదాలు చిరాకు కల్గిస్తాయి. తమ ప్రయత్నాలలో ఫలితము చేతికందినట్లే అంది జారిపోవడం మానసిక వ్యథకు కారణ మవుతుంది.

విలాసవంతమైన, ఖరీదైన గృహోపకరణాలు, అలంకార వస్తువులు అప్పు చేసైనా కొనుగోలు చేస్తారు. ఎదుటివారి ముందు తాము ఏమిటో నిరూపించుకోవాలనే ప్రయత్నం చేస్తారు. విషమ పరిస్థితులలో కూడా తమ ఆత్మ విశ్వాసమును ధైర్యాన్ని తగ్గనీయరు. ఆకలితో ఉన్నా సింహం గడ్డితినదని, మీ ప్రవర్తన ద్వారా నిరూపిస్తారు. స్త్రీ విబేధాలు కనపడుచున్నవి. సంవత్సరము ఉత్తరార్థంలో వివాహ ప్రయత్నాలు సఫలము కావచ్చును. కుల దేవతారాధన చేస్తారు. అనుగ్రహము పొందుతారు. ధనం సంపాదించినట్లు కనపడినా చేతిలో అవసరానికి ధనం ఉండదు. లోకం దృష్టిలో ధనవంతులు. నిజ జీవితంలో అందుకు విరుద్ధంగా ఉంటుంది. నరఘోష విపరీతంగా ఉన్నది. శతృవులపై ఆధిపత్యానికై వారిని అదుపు చేయడానికై అనేక విధాలుగా ప్రయత్నించాల్సి వస్తుంది. స్థిరాస్థి అమ్మకానికి పెడతారు. అయితే అప్రయత్నం కొంత వాయిదా పడవచ్చు. కార్యరూపం దాల్చవచ్చును. స్థిరాస్థిని తప్పని పరిస్థితులలో అయిష్టముగా అమ్మకానికి పెట్టవలసిన పరిస్థితులు రావచ్చును. విలువైన వస్తువులను భద్రపరచుకోవడంలో ఏ మాత్రం అశ్రద్ధ పనికిరాదు. మీ ముందు నిలబడే అర్హతలేనివారు కూడా మీకు సలహాలు ఇవ్వడము ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. ఉద్యోగంలో మాత్రం తొందరపాటు చర్యలు ఉండరాదు. కొందరికి తమ స్వయంకృతాపరాధములే రావలసిన ప్రమోషన్లు రాకపోవడం తమకన్నా తక్కువస్థాయివారు అందల మెక్కడం మనో వేదనకు కారణం అవుతుంది. అధికారుల నుండి తగిన గుర్తింపు ప్రోత్సాహము లభించును. ఎవరో చేసిన తప్పుకు తాము సంజాయిషీ చెప్పవలసిన స్థితి ఏర్పడుతుంది. చట్ట వ్యతిరేకమైన పనులు చేసేవారు దరికి చేరకుండా ముందే గ్రహించి దూరం ఉంచండి. ప్రలోభాలకి లొంగి ప్రతిష్టను భంగపరచుకోవద్దు. ఊహలు తారు మారు కావచ్చును. గృహములో ఏదో తెలియని అశాంతి. బంధువుల అనారోగ్యము అరిష్ట సూచనలు. ఆస్తులు వివాదాస్పదమగుట, వంశపారంపార్య ఆస్తుల విషయంలో కలహాలు, కోర్టు గొడవలు కోరికలు పూర్తిగా తీరకపోవుట.

చాలాకాలంగా అనుభవిస్తున్న అవస్థలు దూరమగును. తమపై తమకు ఆత్మ విశ్వాసము, ధైర్యము పెరుగును. గతంలో నిరాదరించినవారు ఆదరించుట, వారే మీ సహాయానికై అర్థించుట జరుగవచ్చును. అది మీకు గర్వంగా పరిణమించవచ్చును. గతంలో మీరు వహించిన సహనానికి ప్రతిఫలం లభిస్తుంది. మంచి తనానికి ఆలస్యంగానైనా గుర్తింపు సత్ఫలితం ఉంటుందని సంతోషపడతారు. కళాకారులకు రెండవ ప్రయత్నంగా ఫలితము దక్కవచ్చును. నిరుద్యోగులకు ఉద్యోగప్రాప్తి, కాని లభించిన ఉద్యోగం సంతృప్తి నివ్వకపోవచ్చును. అయినా కొద్ది రోజులు ఓపికతో ఉండాలని నిర్ణయించుకుంటారు. వ్యాపారంలో వృత్తిలో పోటీ మాత్రము పెరుగుతుంది. నిలబడటానికి చేసే ప్రయత్నము ఫలిస్తుంది. సామాజిక, రాజకీయ పరంగా ఉన్నతస్థాయి వ్యక్తులను కలుస్తారు. ఆధ్యాత్మికంగా ప్రముఖస్థానంలో ఉన్న గొప్ప వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. ఉదర, కటి క్రింది భాగపు అనారోగ్య సమస్యలు బాధించవచ్చును. కొన్ని సందర్భాలలో మిమ్ములను ఇష్టపడే వ్యక్తులను దూరం చేసుకున్నందుకు పశ్చాత్తాప పడతారు. సంతానం యొక్క అభివృద్ధి ఆనందాన్ని ఇస్తుంది. చాలా కాలంగా మీరు శ్రమిస్తున్న కృషికి ఫలితందక్కుతుంది. ఎక్కువగా రహస్యాలను అవలంభిస్తారు. తనవారే తమకు అపకారం చేసే ఉద్దేశంతో ఉన్నారని తెలుసుకుంటారు. కోల్పోయిన పరపతి లభిస్తుంది. సంతానం క్రమమార్గంలో నడుస్తారు. ఆకస్మిక అనూహ్య ధనప్రాప్తి కనబడుతుంది. శతృవులపై అధిపత్యాన్ని సాధిస్తారు. విద్యార్థులు ప్రథమార్థం కన్నా ద్వితీయార్థము చక్కని ఫలితాలు పొందుతారు. పోటీ పరీక్షలలో విజయాన్ని సాధిస్తారు. ఏలినాటి శని ప్రభావము ఉన్ననూ బృహస్పతి అనుకూలము, మరియు ఏలినాటి శని చివరి సమయము కనుక గతంలో అవస్థలు అనుభవించిన వారికి చాలావరకు జులై తరువాత మేలు జరుగును. శనిధ్యానం నిత్యం చేయండి. ఇంకా ఉత్తమమైన ఫలితాలు పొందండి. విద్యార్థుల

హయగ్రీవస్తోత్రం చేయండి. పోటీ పరీక్షలలో ఫలితాన్ని పొందండి. ఉద్యోగస్తులు లక్ష్మి నృసింహకరావలంబ స్తోత్రం చేయండి. ఉన్నతస్థాయి పొందండి. స్త్రీలు శ్రీ కనకధారా స్తోత్రం చేయండి. సంఘ సేవా కార్యక్రమాలు చేస్తారు. మేధాశక్తి పెరుగుతుంది. పుత్ర సంతాన ప్రాప్తి. గౌరవప్రదమైన జీవితం. పర్వత ప్రాంతాలు, నీటి ప్రాంతాలు సందర్శించేటపుడు జాగ్రత్తలు అవసరము. వ్యాపారాన్ని విస్తృతపరుస్తారు. దాంపత్య జీవితానందాన్ని పొందుతారు. వత్సరారంభంలో మాత్రం శారీరక బలహీనత బాధిస్తుంది.మానసిక ప్రశాంతత లోపించుట పాపభూయిష్టమైన ఆలోచనలు భార్యలేక భర్త ఆరోగ్య సమస్యలు, తమ దగ్గర పనిచేయు పనివారు సరిగా స్థిరంగా ఉండకపోవుట, నేత్ర బాధ ఊహించని చికాకులు, మరియు రక్త సంబంధీకులకు అనారోగ్య సమస్యలు, తెలియని భయము, కాళ్ళకు గాయములు, స్థానమార్పు మొదలైన సమస్యలు వత్సరారంభమున ఉన్ననూ, సం॥ర మధ్య కాలమునుండి చాలావరకు అనుకూలతలు ఏర్పడును. ఆదాయ మార్గాలు సుగమము అవుతాయి. పేరుప్రతిష్టలు పెరుగుతాయి. పండితులకు సన్మాన గౌరవాలు దక్కుతాయి. మేనమామ ఆరోగ్యానికి ఇబ్బందులు. ఆధ్యాత్మికత జ్ఞానము, శ్రద్ధ పెరుగుట, ఉదర సంబంధిత ఇబ్బందులు. లివరు, కామెర్లు, బిపి, షుగరు మొదలగు వాటి పట్ల అశ్రద్ధ పనికిరాదు. మత జాడ్యము పెరుగుట మొదలైన ఫలితము సరాసరిగా ఏర్పడుసూచన గలదు. ఈ రాశి స్త్రీలకు గత సం॥రము కన్నా ఈ సారి అనుకూలముగా ఉంటుంది. అన్యుల సహాయమునకై ఆశపడక స్వంత శక్తిని నమ్ముకోని మీరు ఏమిటో నిరూపించుకొనే సమయమని గ్రహించండి. విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశాలలో ఉన్నవారికి శాశ్వత నివాసయోగ్యత లభించవచ్చును. భవిష్యత్తు గురించి ఉజ్వలమైన భవిష్యత్తు గలదని చక్కని దారులు గలవని ఆ దిశలో ఆలోచిస్తారు. అవకాశాలు వస్తాయి. గోసేవ, మహాలక్ష్మి స్తోత్ర, శ్రీ సుందరకాండ పారాయణం, శని, రాహు, కేతు కుజ ధ్యాన శ్లోకాలు పఠించుట వల్ల మేలు జరుగుతుంది. వృద్ధులకు సహకరించండి. మాతాపితరులను గౌరవించండి.

పనుల యందు ఆలస్యము, తమ సహనానికి ఒక పరీక్షలాగా ఉండును. పితృ సంబంధ ఆస్తి తమ పేరుపై మారుట, నూతన గృహ నిర్మాణ ఆలోచనలు, పనులన్నియు ఆలస్యముగా మిశ్రమ ఫలితంగా నెరవేరును. తొందరపాటు నిర్ణయాలు తీసుకొనరాదు. శ్రేయోభిలాషుల సలహా కొంత మేలు చేయును. వత్సరాది నుండి 3 నెలల వరకు కొంత అనుకూలము గలదు. ధనము కాస్త ఆలస్యంగానైనా చేతికందుతుంది. కులాచార ప్రవర్తన ఏర్పడుతుంది. స్వగృహ ప్రాప్తికై ఆరాటము. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తారు. తల్లి ఆరోగ్యము ఇబ్బందికరముగా ఉండవచ్చును. ఔషధ సేవనము అవసరం కావచ్చును. స్త్రీ సౌఖ్యము, అన్య పరిచయాలు ఏర్పడవచ్చును. ధనము అనాలోచితముగా ఖర్చు చేసే అవకాశము గలదు. ధనాన్ని కాపాడు కోవడం విజ్ఞుల లక్షణమని తెలుసుకోవాలి. వృధా భ్రమణం, స్వజనులచే దూషింపబడుట, గతంలో పొగడినవారే ఇప్పుడు విమర్శించుట ఆశ్చర్యానికి, వైరాగ్యానికి గురిచేస్తుంది. తమను అభిమానించే వారికి విలువనివ్వకపోవడం, అభిమానించని వారికై పరితపించడం జరుగుతుంది. ఈ విషయంలో ఆశాభంగం కలుగవచ్చును. కన్యాధానం ఫలితం కలదు. తమ సంతానానికి వివాహాలు చేస్తారు.పేరు ప్రతిష్టా వృద్ధి చేందుతాయి. విశేషమైన దైవకార్యం చేస్తారు.తమ యొక్క సంతానం అభివృద్ధి చెందుతారు. విదేశీ ప్రయత్నాలు లాభిస్తాయి. వివాదస్పద విషయాలకు దూరంగా ఉండండి. తక్కువ శ్రమతో ఎక్కువ లాభాన్ని పొందాలనే ఆశను విడనాడండి. స్త్రీ మూలక వివాదాలు రాకుండా జాగ్రత్తపడండి. శని, రాహు,గురు, కుజ జపదానాలు లాభిస్తాయి. సుందరకాండ పారాయణం చేయండి.



ధనస్సు రాశి - మూల 1,2,3,4 (యే,యో,బా,బీ)

పూ.షా.1,2,3,4(బూ,ధా,భా,ఢా),ఉ.షా.1(బే)

ఆదాయము 5 వ్యయం 5 రాజపూజ్యం 1 అవమానం 5

ఈ రాశి వారికి 11-10-2018 వరకు గురువు 11వ స్థానంలో తదుపరి 29-03-2019 వరకు 12వ


స్థానంలో తదుపరి వత్సరాంతం 1వ స్థానంలో ఉండును. శని వత్సరమంతా 1వ స్థానంలో, రాహు, కేతువులు 7-03-2019 వరకు 8, 2 స్థానాల్లో తదుపరి వత్సరాంతం 7, 1 స్థానాల్లో ఉందురు.

ఈ విధమైన గ్రహస్థితి పరిశీలించి చూడగా శుభాశుభ మిశ్రమ ఫలితములు కనపడుచున్నవి. వత్సరారంభంలో గురుబలము కొంత అనుకూలముగా ఉండును. పనుల యందు ఆలస్యము, తమ సహనానికి ఒక పరీక్షలాగా ఉండును. పితృ సంబంధ ఆస్తి తమ పేరుపై మారుట, నూతన గృహ నిర్మాణ ఆలోచనలు, పనులన్నియు ఆలస్యముగా మిశ్రమ ఫలితంగా నెరవేరును. తొందరపాటు నిర్ణయాలు తీసుకొనరాదు. శ్రేయోభిలాషుల సలహా కొంత మేలు చేయును. ధనము కాస్త ఆలస్యంగానైనా చేతికందుతుంది. కులాచార ప్రవర్తన ఏర్పడుతుంది. స్వగృహ ప్రాప్తికై ఆరాటము. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తారు. తల్లి ఆరోగ్యము ఇబ్బందికరముగా ఉండవచ్చును. ఔషధ సేవనము అవసరం కావచ్చును. స్త్రీ సౌఖ్యము, అన్య పరిచయాలు ఏర్పడవచ్చును. ధనము అనాలోచితముగా ఖర్చు చేసే అవకాశము గలదు. ధనాన్ని కాపాడు కోవడం విజ్ఞుల లక్షణమని తెలుసుకోవాలి. వృధా భ్రమణం, స్వజనులచే దూషింపబడుట, గతంలో పొగడినవారే ఇప్పుడు విమర్శించుట ఆశ్చర్యానికి, వైరాగ్యానికి గురిచేస్తుంది. తమను అభిమానించే వారికి విలువనివ్వకపోవడం, అభిమానించని వారికై పరితపించడం జరుగుతుంది. ఈ విషయంలో ఆశాభంగం కలుగవచ్చును. మే తరువాత పరిస్థితులు అర్థంగాని రీతిలో ఉండును. ఎదుటివారికి సలహాలిచ్చి వారి అభివృద్ధికి కారణమయినవారు తమ విషయంలో మాత్రం ఎటూ తేల్చుకోలేని స్థితి ఏర్పడవచ్చును. తనపై తనకు నమ్మకం తగ్గుట జరుగును. మతిమరుపు, కటి నుండి కంఠం వరకు ఒక రకమైన అనారోగ్యం వ్యాధి భయం ఏర్పడవచ్చును. ఔషధ సేవనం తప్పకపోవచ్చును. బంధుజనముతో విద్వేషాలు ఏర్పడే సూచనలు కలవు. జ్యేష్ఠ సంతానానికి వివాహ ప్రయత్నాలు చేస్తారు. కాని అందుకు ధనము సర్దుబాటు కొరకు అనేక ప్రయత్నాలు చేయవలసి వచ్చును. పాప కార్యాచరణకై మనస్సు ఆకర్షితమగును. తస్మాత్ జాగ్రత్త. మధ్యవర్తిత్వము చేయు సమయమున చాలా ఓపిక, తెలివిగా ప్రవర్తించుట అవసరం. వత్సరాంతమందు కొంత పేరు ప్రతిష్ఠ వచ్చిననూ కేవలం మీచే పనులు తీసుకోవడానికి మిమ్ములను పొగడుచున్నారని గ్రహిస్తారు. వాక్కాఠిన్యము, నాలుక అదుపులో ఉంచుకోవాలి. జీవిత భాగస్వామిని ఆదరించండి, వారి మనస్సు గాయపరచకుండా ప్రవర్తించండి. తద్వారా అనేక శుభఫలితాలు పొందండి. శత్రువులపై తమదే అధిపత్యమయ్యే విధంగా ప్రవర్తిస్తారు. అందుకు ప్రతిక్షణము జాగ్రత్త పడవలసిన అవసరం గలదు. శత్రుధనాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తారు. వృధా ప్రయాణాలు చేయవలసివచ్చుట, ప్రతి చిన్నపనికైననూ ఎక్కువ మారులు ప్రయాణించుట జరుగును. మందబుద్ధి ఏర్పడే అవకాశములు గలవు. సంపాదన, ఖర్చు సమపాళ్ళలో ఉంటుంది. కళత్ర విచారము. జీవిత భాగస్వామితో తరచూ వివాదములు. గృహంలో ఆశాంతికి మీరు కూడా కారణము కావచ్చును. అందుచేత మౌనేన కలహం నాస్తి అను ధర్మాన్ని పాటించండి. కొంతవరకు మీ తెలివి తేటలతో శత్రువులపై ఆధిపత్యాన్ని పొందుతారు. శత్రుధనాన్ని పొందడం జరుగవచ్చు. భార్యయొక్క లేదా భర్త యొక్క ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. సమయానికి వైద్యుడిని సంప్రదించాలి. నిర్లక్ష్యం పనికిరాదు. నరములకు సంబంధించిన బాధలు ఉండవచ్చును. ఆశాభంగం ఏర్పడవచ్చును. ప్రతి పనియందు తెలియని అసంతృప్తి, ఎంత శ్రమించినా అందవలసిన ఫలము అందకపోవడం, నైరాశ్యానికి గురి చేస్తుంది. నిద్రాభంగం, అకాల భోజనం, ప్రతి పనిని అది పూర్తి అగువరకు రహస్యం పాటించాలి. ఏలినాటి శని చివరి దశ కనుక పనులు ఆలస్యంగా పూర్తిచేస్తారు. నమ్మిన వారే మోసం చేసే ఉద్దేశ్యంతో ఉన్నారనే విషయం తెలిసి బాధపడతారు. తమ ఎదురుగా ఒక మాట చాటుగా మరో మాట మాట్లాడే వారిని చూసి లోకంలో ఈ విధమైన మనుషులు కూడా ఉంటారా అనే ఆవేదన ఏర్పడుతుంది. ఏదో తెలియని అసంతృప్తి, నిర్వేదం కాలం వృధాగా నడుస్తున్నదనే భావన. ప్రాణ స్నేహితులతో కూడా విభేదాలు వచ్చే అవకాశం. కుటుంబంలో ఒక రకమైన అశాంతి. ఈ రాశి ఉద్యోగస్థులకు సంవత్సర ఆరంభంలో కొద్దిపాటి అనుకూలతలు ఏర్పడవచ్చును. ప్రమోషన్లు, ఇంకా అందవలసిన ప్రయోజనాలు పొందడానికి మీ విశేష కృషి అవసరం. ఉద్యోగ స్థాన చలనము సూచనలు కలవు. ప్రతి క్షణము మీ నిజాయితి, మీ నైపుణ్యం చూపించు కొనవలసిన పరిస్థితి ఏర్పడవచ్చును. మీ ముందు నిలబడే అర్హతలేనివారు కూడా అందలమెక్కడం ఆశ్చర్యాన్ని, ఆవేదననూ కలుగ చేస్తుంది. మనము కాల భ్రమణంలో ఉన్నాము కనుక తప్పదు. భగవధ్యానము, సజ్జన సాంగత్యంతో ఈ రకమైన ప్రభావాన్ని కొద్దిగా తగ్గించుకొనవచ్చును. ఉపశమనము పొందవచ్చును. ప్రైవేట్ సంస్థలలో పనిచేసే వారికి తరచూ ఉద్యోగం మారే స్థితి రావచ్చును. ఒక దగ్గర స్థిరంగా మనస్సు నిలువక పోవడం జరుగవచ్చును.

కోపము, ఆవేశం అదుపులో ఉంచుకొనుట శ్రేయస్సునిస్తుంది. ఈ రాశి విద్యార్థులకు ఆరంభంలో అనుకూలంగా ఉన్నది. వృధా భ్రమణం ఊహలలో విహరించడం, కాలయాపన వదలి మీ విద్యపై దృష్టి పెట్టండి. చక్కని ఫలితాలు సాధించగలరు. సమయాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడం ఉత్తముల లక్షణము. విదేశాలలో విద్యకై వెళ్ళువారు విశేష కృషి చేయండి. అందుకు ఇదే తగిన సమయం. అయితే ప్రయాసతో కార్య సాఫల్యం ఏర్పడుతుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. కాని ఏ ప్రదేశంలో సీటు ఒప్పుకోవాలో నిర్ణయం చేయలేకపోతున్నారు. నిత్యం శ్రీ హయగ్రీవ స్తోత్రం పారాయణం చేయండి. మేధాశక్తిని, జ్ఞాపకశక్తిని పెంచుకోండి. ప్రభుత్వ పరంగా కొంత అనుకూలతగలదు. రాజకీయ రంగంలో ఉన్నవారికి తాము ఆశించినంత స్థాయి కాకున్నా దానికి తగిన స్థాయి లభించును. విశేషకృషి చేయండి. శని శాంతి చేయండి. దేవీ ఆరాధన చేయండి. అఖండ విజయం సాధించండి. వ్యాపారస్థులు ఏ నిర్ణయం తీసుకునే ముందైనా ఒకటికి నాలుగుసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. నూతన వ్యాపార అవకాశాలు లభిస్తాయి. ఒంటరి పోరాటం మానుకొని శ్రేయోభిలాషుల మాట వింటే మంచిది. జీవిత భాగస్వామి కంట నీరు రాకుండా జాగ్రత్తపడండి. అనవసర, అకారణ, అపోహల వల్ల గృహశాంతిని భంగపరచుకోరాదు. నూతన గృహ నిర్మాణం. తమ కల నెరవేరే అవకాశం గలదు. అయితే కొంత ధనము ఎక్కువగా ఖర్చు అయ్యే అవకాశం గలదు. ప్రస్తుత సమయంలో భవిష్యత్ జీవితానికి ఒక గుణపాఠం కాగలదు. ఎవరు తనవారు పరాయి వారేవరో తెలుస్తుంది. సంతానం యొక్క ప్రవర్తన కొంత చిరాకు కల్గించే అవకాశం కలదు. విభేదాలకు, వివాదాలకు దూరంగా ఉండండి. దాంపత్య విభేదాలు, వ్యాపారాలలో లాభాలు ఆశించినంత రాకున్నా ఉన్న ధనాన్ని కాపాడుకుంటే సంపాదించినట్లేనని భావించండి. ప్రయాసచే పనులు పూర్తిచేసే అవకాశం తమ ప్రమేయం లేకున్నా ఎవరో చేసిన పొరపాటుకు తాము భాద్యత వహించవలసిన స్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతమున్న ప్రదేశాన్ని వదలి కొత్త ప్రదేశాలలో నివాసం కొరకు ప్రయత్నాలు చేస్తారు. ఏది అవసరమో అది మానివేసి అనవసర విషయాలపై శ్రద్ధ చూపిస్తారు. సంతాన ప్రాప్తి కలదు. మౌనంతో అనేక సమస్యల నుండి బయటపడవచ్చును. కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకొని నిత్యం శని ధ్యానం, గురు,కుజ,రాహు ధ్యాన, జపాదులు మేలు చేయును. గత సంవత్సరం కన్నా కొద్దిగా మార్పు ఉన్ననూ కొద్ది పాటి నియమాలతో జీవితాన్ని సుఖమయంగా మార్చుకొనవచ్చును. వస్త్రదానం, గోసేవ, వృక్షములకు ప్రతిరోజు నీరు పోయండి. మేలు జరుగుతుంది.

నీచజన సహవాసం వలన ప్రతిష్ఠాభంగం జరుగుట, స్త్రీ పురుషులకు స్నేహం విషయంలో కొంత నియంత్రణ, బాధ్యతలు తెలుసుకొనుట ముఖ్యమైన విషయం. గతం పునరావృతమౌతుందనే భయం వెంటాడవచ్చును. కాని జూన్ నుండి బృహస్పతి బలము తోడగుట చేత క్లిష్ట సమస్యలు చివరి నిమిషంలో ఒక శ్రేయోభిలాషి సహకారం చేత తప్పించు కొందురు. వివాహప్రాప్తి గలదు. స్వేచ్ఛావివాహ విషయమై కొంత వివాదము. అనిశ్చిత స్థితి మొదలగు చికాకులు ఏర్పడే అవకావం గలదు. దాచిన సొమ్ము అంతా ఒక చెడు సలహా పాటించుటచే బుడిదలో పోసిన పన్నీరుగా మారే అవకాశం గలదు. స్వబుద్ధి ఉపయోగించండి. ధర్మాధర్మ న్యాయాన్యాయ విచక్షణ చేయండి. చెప్పుడు మాటలు తమ ఆత్మీయులను దూరం చేయవచ్చు. నూతన గృహనిర్మాణ ఆలోచన కలిసివచ్చును. కాని కొద్దిగా అధిక వ్యయం చేత పూర్తి చేస్తారు. సంఘంలో గొప్పవారి పరిచయాలు ఏర్పడతాయి. తమ వృత్తిపరమైన పేరు ప్రతిష్ఠ ఏర్పడతాయి. లోకం దృష్టిలో విపరీతంగా పనులలో ఉన్నవారిగా ఉంటారు. కాని దానికి తగిన ప్రతిఫలం మాత్రం లేదని ఆవేదన చెందుతారు. ఎంత కృషి చేసినా రావలసిన ధనము, ఆదాయం రానందున మనోవేదన తీవ్రమౌతుంది. అతి మంచితనం, మోహమాటము మొదలగు లక్షణాలచే పై పరిస్థితులు ఏర్పడుతాయి. కాలం వృధాగా గడిచినదనీ వీలైనంత శీఘ్రముగా ధనం సంపాదించుకోవాలిన, ఆదాయ వనరులు పెంచుకోవాలని విపరీత ప్రయత్నాలు చేస్తారు. పేరు సంపాదిస్తారు. కాని ధనం రావడం సందేహమే, సంతానం భవిష్యత్తు గురించి తీవ్రంగా ఆలోచిస్తారు. వారి భవిష్యత్తుకు కావలసిన పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. దాంపత్య సమస్యలు తీవ్రమయ్యే అవకాశము గలదు. చిన్న విషయము కూడా చిలికి, చిలికి గాలివాన లాగా మారే అవకాశం గలదు. అన్య స్నేహాల వలన తమ పరపతికి మచ్చ ఏర్పడే అవకాశం గలదు. అభిమానించే వ్యక్తులు ఆదరించడం లేదనే బాధ తీవ్రమవుతుంది. ఒకానొక సమయంలో మనసులోని విషయాలు చెప్పలేక, దాచుకోలేక సతమతమవుతారు. అందని ద్రాక్షకై తపించుట అవివేకమని తెలుసుకోవాలి. గతంలో పెట్టుబడిగా పెట్టిన ధనానికి మిశ్రమ ఫలితము దక్కుతుంది. నష్టమైనా, లాభమైనా ఒక సమస్య పరిష్కారమైనందున సంతోషిస్తారు. తండ్రి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి. ఔషధ సేవనం, ధన వ్యయం జరిగే అవకాశాలు గలవు. విలువైన వస్తువులు భద్రముగా కాపాడుకోవాలి. చోరభయం కలదు.

జాగ్రత్త అగ్ని సంబంధమైన ప్రమాదములు. ప్రభుత్వ పరమైన భయము చేయని తప్పుకు ఫలితము అనుభవించుట, దేహ కాంతి తగ్గుటయు, అతికోపము, తమ మాటలచే ఇతరుల మనస్సు గాయపరచుట, శుభ కార్యాచరణకై ధనవ్యయం, మొదలగు సమస్యలు ఎదురయ్యే సూచనలు గలవు. అయితే జూన్ నుండి కొంతవరకు ఉపశమనం లభించవచ్చును. కులాచార వర్తనం. గృహలాభం, మృష్టాన్న భోజనము, స్త్రీ స్నేహములు, తద్వారా స్వజన దూషణము, తరచూ అనారోగ్యము, దానికన్నా ఏదో జరుగబోవుచున్నదనే భయం, అకాల భోజనము, అజీర్తి ఏర్పడుట, ధనము చేతికందడంలో అనేక అవరోధములు, మతిమరుపు, హృదయపరమైన అనారోగ్యము, బంధువులతో విరోధములు, స్వజన ద్వేషము, స్త్రీ జన విరోధములు ఏర్పడవచ్చును. తమ సంతానము ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. పాతశతృవులు విజృంభించుట సమసిపోయిన సమస్యలు పునరావృతమగుట జరగవచ్చును. ఏలినాటి శని ద్వితీయ భ్రమణం జరుగుచున్నవారికి ధనము సంపాదిస్తారు. భూములు, వాహనాలు, గృహములు కొనుగోలు చేస్తారు. పరపతి పెరుగుతుంది. అయితే దీనితో సమానంగా నరఘోష, పరోక్ష శతృత్వములు, నిందారోపణలు భరించవలసిన స్థితి రావచ్చును. రాజకీయ రంగంలో ఉన్నవారికి ఉన్నతస్థాయి లభించవచ్చును. నామినెటేడ్ పోస్టు లభించవచ్చును. విదేశీయోగం తద్వారా ధనలాభం లభిస్తుంది. ప్రత్యేక శని సోత్ర పారాయణం, గోపూజ వల్ల మేలు జరుగును.



మకర రాశి - ఉ.షా 2,3,4 (భో,జా,జి)

శ్రవణం 1,2,3,4 (జూ,జె,జో,ఖ),ధనిష్ఠ 1,2 (గా,గీ)

ఆదాయము 8 వ్యయం 14 రాజపూజ్యం 4 అవమానం 5

ఈ రాశి వారికి 11-10-2018 వరకు గురువు 10వ స్థానంలో తదుపరి 29-03-2019 వరకు 11వ స్థానంలో తదుపరి వత్సరాంతం 12వ స్థానంలో ఉండును. శని వత్సరమంతా 12వ స్థానంలో, రాహు, కేతువులు 7-03-2019 వరకు 7, 1 స్థానాల్లో తదుపరి వత్సరాంతం 6, 12 స్థానాల్లో ఉందురు.

ఈ విధమైన గ్రహస్థితి పరిశీలించి చూడగా ఈ సంవత్సరము ఏలినాటి శని ప్రభావము ఉన్నమా సంవత్సర ఉత్తరార్థములో పనులు ఆలస్యంగానైలి పూర్తి చేస్తారు. ఆర్థికంగా కొంత చికాకు ఉన్ననూ ఏదో విధంగా ధనం చేతికందుతుంది. విపరీత మైన మానసిక సంఘర్షణ లోనవుతారు. ఏదొక తెలియని అభద్రత ఏర్పడుతుంది. మీ ముందు నిలిచి మాట్లాడి లేని వారు కూడా మీకు సలహాలు ఇవ్వటము, పరోక్షముగా విమర్శించుట ఆశ్చర్యాన్ని కలుగ చేస్తుంది. కాలవైపరీత్యము ఈ విధంగా ఉంటుందా అని నిర్వేదానికి లోనవుతారు. వ్యాపారస్తులు అధిక శ్రమచేత పనులు పర్తి చేసుకుంటారు. ప్రలోభాలకు లొంగి దాచిన ధనం వృద్ధి చేసుకోకూడదు క్రొత్తది సంపాదించుకున్నా, ఉన్నది కాపాడుకోవడం ఉత్తమమని గ్రహించండి.

ఉద్యోగస్తులు అనవసర విషయాలపై ఆసక్తి చూపకండి, తొందరపడి అత్యుత్సాహంతో మీ అధికారులు పట్లగాని, మీ యాజమాన్యం పై పట్లగాని అనుచితముగా మాట్లాడకండి, మాట పెదవి దాటితే వృధికి దాటుతుందని గ్రహించండి. మాటలు చేరవేచే వారుంటారు. తస్మాత్ జాగ్రత్త, తమ సంతానం ప్రయోజకులుగా ఉంటారు. తాము కోరుకున్న విద్యా సంస్థలలో తాము కోరుకున్న కోర్సులలో ప్రవేశాలు లభించ వచ్చును. విద్యార్థులకు ద్వితీయార్థము మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారు. నిత్యం ప్రత్యేక శనిస్తోత్రము శ్రీ హేమశ్రీవ స్తోత్ర పారాయశము చేయండి. ధార్మిక సేవా, సామాజిక సేవా కార్యక్రములు నిర్వహిస్తారు. అందిన ధనాన్ని సద్వినియోగపరుస్తారు. దైవ సంబంధిక కార్యక్రమాలలో ఆగుశ్రద్ధ చూపి అనిదులో నిమగ్నమవుతారు. తల్లి గారి ఆరోగ్య విషయంలో ఔషద సేవనం, వైద్యుణ్ణి సంప్రదించుట, ఒక సమయంలో కాస్త ఆందోళన. అడగకుండా అప్పు ఇస్తున్నారని అత్యాసకు పోయి అనర్థాలకు ఆహ్వానించకండి. మీ నుంచి సహాయం పొందిన వారి నుండి మరల వారి నుండి అనుకూల స్పందన రాకపోవడం ఆవేదనకు గురిచేస్తుంది. కోర్టు వ్యవహారాలు మిశ్రమ ఫలంగా మధ్యే మార్గంగా పరిష్కారమవుతాయి. విద్యార్థులు కాస్త కృషి చేయండి. పోటీ పరీక్షలలో విజయం మీ

చెంతనే ఉంటుంది. ఉద్యోగస్తులు తమకు లభించిన ఉద్యోగాలను కాపాడుకోవాలి. తొందరపడి చెప్పుడు మాటలు విని రాజీనామ చేయరాదు. స్త్రీలు ఆవేశం తగ్గించుకోవాలి. గర్భిణులు వైద్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. వాహన మార్పు కనపరుచున్నది. ఉత్తరార్థంతో గృహ నిర్మాణ ఆలోచనలు సార్థికత.

నూతన పరిచయాలు ఏర్పడతాయి. జీవితంలో ఆత్మస్థైర్యము. ధైర్యము పెరుగుతుంది. ఎలర్జీ వంటి సమస్యలు బాధించవచ్చును. సమస్య కొంత దీర్ఘకాలికంగా ఉండవచ్చును. తల్లిదండ్రుల ఆరోగ్య విషయంలో ఒకింత ధనవ్యయము, వీరికి తాంత్రిక, నరఘోష మొదలైన క్షుద్ర విద్య బాధితులు అయ్యే అవకాశము గలదు. నిత్యము శ్రీలక్ష్మినృసింహ కరావలంబ స్తోత్రము పారాయణం చేయండి. అనేకమైన దృష్టశక్తుల నుండి విముక్తి పొందండి. సంవత్సరాంతంలో గర్భధారణ సమస్యలు, విషజంతు పీడయు, నిర్లక్ష్యము, కంటి మరియు దంత సమస్యలు బాధించుట, ఇతరులచే మోసగింపబడుట, అన్యస్త్రీ వివాదములు, కుటుంబములో తరచ అకారణ కలహాలు, స్థలమార్పు గోచరించుచున్నది. రక్త సంబంధీకులకు అనారోగ్య సూచనలు, మధ్యవర్తుల ద్వారా అపోహలు, చెప్పుడు మాటలు వినుటద్వారా మానసిక అశాంతి కాళ్ళకు, పాదాలకు గాయాలు కాకుండా జాగ్రత్త పడండి. వానములు నడుపునపుడు జాగ్రత్త. అయినా కొద్దిపాటి సమస్యలు ఎదురైనన గతము అనుభవాల ప్రభావం చేత ఎత్తుకుపై ఎత్తులు వేసి ఆర్థికముగా అభివృద్ధి చెందుతారు. వృత్తి పరముగా వృద్ధిలోకి వస్తారు. మేన మామలకు ఆరోగ్యములో కొంత చికాకు కనిపించుచున్నది. పాండిత్య ప్రతిభ పెరుగుతుంది. గొప్ప పండితుడిగా చెలామణి అవుతారు. ఋణ బాధలు తొలగుతాయి. ఆధ్యాత్మిక, సేవా రంగాలలో ప్రవేశిస్తారు. సేవ చేస్తారు. ఒక ప్రాణ స్నేహితునికి మీ సహాయము అవసరమవుతుంది. సహాయము చేస్తారు. కోర్టులలో ఉన్న దంపతుల సమస్యలు మధ్యమార్గంగా పరిష్కరించుకుంటారు. మొండి పట్టుదలల చేత దాంపత్య సమస్యలు మీకై మీరు సృష్టించుకో కూడదు. జ్ఞాపకశక్తి తగ్గడం అపనిందలు, భరించవలసివచ్చును. సమస్యలు వత్సరాంతంలో సంభవించవచ్చును. చేయని దోషమునకు మీరు సంజాయిషీ చెప్పుకోవడం బాధ కల్గించును. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారము లభిస్తుంది. విదేశీయానము కొరకు ప్రయత్నాలు శ్రద్ధగా చేయండి. ఫలితము లభిస్తుంధి. పోటీ పరీక్షలలో చక్కని విజయాన్ని సాధిస్తారు. కుటుంబ సభ్యుల పరిపూర్ణ సహకారాన్ని పొందుతారు. ప్రభుత్వపరమైన కాంట్రాక్టులు లభిస్తాయి. ఖర్చులను నియంత్రించుకొనుట ఉత్తమము. అధికాశతో వివాదస్పదమైన ఆస్తులను కొనుగోలు చేయాలని ప్రయత్నిస్తారు. తస్మాత్ జాగ్రత్త. తమ సంతానానికి శుభకార్యాచరణ. తన కోపమే తన శత్రువని తెలుసుకోవాలి. ఆవేశము అనర్థానికి కారణం కావచ్చును. విద్యార్థులకు అనుకూలంగా ఉన్నది తాము కోరుకున్న స్థానాలలో ప్రవేశము లభించగలదు. వ్యవసాయదారులకు అనుకూలముగా ఉన్నది. మీ పరిచయానికి, స్నేహానికి ఇతరులు ఆసక్తి చూపుతారు. జీవిత భాగస్వామి యొక్క పరిపూర్ణ సహకారం లభిస్తుంది. సంతానం యొక్క పురోగతి సంతృప్తి కరముగా ఉంటుంది. కన్యాదాన ఫలం దక్కుతుంది. ఉద్యోగములో ఉన్నతస్థానానికి వెళ్ళగలరు. కాని ఒకింత ఓపిక అవసరము. నిజం నిష్ఠూరంగా ఉంటుంది. కనుక తమ భావాన్ని అభిప్రాయాన్ని ఎదుటి వారు అర్థం చేసుకునే రీతిలో సాత్వికంగా తెలియజేయండి. విమర్శించే వారిని మచ్చిక చేసుకునే ప్రయత్నము చేయండి. సాటి వారి ముందు మీరు ఏమిటీ నిరూపించుకోవాలనే తపన పెరుగుతుంది. ఆ దిశలో ముందడుగు వేస్తారు. మంచి ప్రయోజనాలకై ధనవ్యయం చేస్తారు.

గతం చాలా రోజులు నుండి అనుభవిస్తున్న అవస్థలు కొంతవరకు ఉపశమించినట్లు కనిపించినా ఇంకా ఫలితము చేతికి అందకపోయే సరికి ఒక విధమైన కంగారు ఏదో తెలియని అభద్రతా భావము ఏర్పడుతుంది. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో తెలియని అర్థంకాని పరిస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగ విషయంలో ఏ విధమైనటువంటి సాహస నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదు. సహనము, ఓర్పు ఇవి అలవరచుకోవాలి. చాలా కాలంగా ఉన్న సహనానికి ఒక పరీక్షా సమయము ఎదురుకావచ్చు. కాని మిమ్ములను అనేక విధాలుగా రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తారు. తద్వారా మీరు

చేసే పొరపాటును తమకు అనుకూలంగా త్రిప్పుకునే ప్రయత్నాలు జరగవచ్చు. తస్మాత్ జాగ్రత్త. పనిభారము మానసిక వత్తిడి పెరగవచ్చును. సహోద్యోగులు తమ క్రింద పనిచేసే వారు తమ మాటను పూర్తిగా వినక, పై అధికారులకు జవాబు చెప్పలేక సతమతమవుతారు. గృహంలో కూడా ఒక విధమైన సహకార లోపం ఏర్పడవచ్చును. క్రోధం తగ్గించుకోవాలి. అనవసర ఆవేశము అనర్థాలకు హేతువు కావచ్చును. వాహనములు నడుపునపుడు పరధ్యానము, అజాగ్రత్త ఏ మాత్రం శ్రేయస్సు కాదు. ఇంటర్నెట్ ఉపయోగంలో కూడా నియంత్రణ అవసరము. చాలా రహస్యాలు ముఖాముఖిగా మాట్లాడుకోవడం ఉచితము. తమను ఎక్కువగా ఇష్టపడే వారిని నిర్లక్ష్యము చేయడం, నిర్లక్ష్యం చేసేవారి కోసం వెంటపడడం, వారికి అనేక విధాలుగా సహాయమందించడం చేస్తారు. కాని తమ ప్రయత్నానికి గుర్తింపుగాని, ఫలితముగాని ఉండకుండా పోతుంది. తమ పరభేదాన్ని గుర్తించండి. అనుబంధాలకు విలువనివ్వండి. ఎండమావులకై ఆరాటపడకండి బంధువులతో అకారణ ద్వేషాలు, వివాదాలు చిరాకు కల్గిస్తాయి. తమ ప్రయత్నాలలో ఫలితము చేతికందినట్లే అంది జారిపోవడం మానసిక వ్యధకు కారణమవుతుంది. విలాసవంతమైన, ఖరీదైన గృహోపకరణాలు, అలంకార వస్తువులు అప్పు చేసైనా కొనుగోలు చేస్తారు. ఎదుటి వారి ముందు తాము ఏమిటో నిరూపించుకోవాలనే ప్రయత్నం చేస్తారు. విషమ పరిస్థితులలో కూడా తమ ఆత్మ విశ్వాసమును ధైర్యాన్ని తగ్గనీయరు. ఆకలితో ఉన్నా సింహం గడ్డితినదని, మీ ప్రవర్తన ద్వారా నిరూపిస్తారు. స్త్రీ విబేధాలు కనపడుచున్నవి. సంవత్సరము ఉత్తరార్థంలో వివాహ ప్రయత్నాలు సఫలము కావచ్చును. కుల దేవతారాధన చేస్తారు. అనుగ్రహము పొందుతారు. ధనం సంపాధించినట్లు కనపడినా చేతిలో అవసరానికి ధనం ఉండదు. విలువైన వస్తువులను భద్రపరచుకోవడంలో ఏ మాత్రం అశ్రద్ధ పనికిరాదు. మీ ముందు నిలబడే అర్హతలేనివారు కూడా మీకు సలహాలు ఇవ్వడము ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. ఉద్యోగంలో మాత్రం తొందరపాటు చర్యలు ఉండరాదు. కొందరికి తమ స్వయంకృతాపరాధములే రావలసిన ప్రమోషన్లు రాకపోవడం తమకన్నా తక్కువ స్థాయివారు అందల మెక్కడం మనో వేదనకు కారణం అవుతుంది. అధికారుల నుండి తగిన గుర్తింపు ప్రోత్సాహము లభించును. ఎవరో చేసిన తప్పుకు తాము సంజాయిషీ చెప్పవలసిన స్థితి ఏర్పడుతుంది. చట్ట వ్యతిరేకమైన పనులు చేసేవారు దరికి చేరకుండా ముందే గ్రహించి దూరం ఉంచండి. ప్రలోభాలకి లొంగి ప్రతిష్టను భంగపరుచుకోవద్దు. ఊహలు తారు మారు కావచ్చును. గృహములో ఏదో తెలియని అశాంతి, బంధువుల అనారోగ్యము అరిష్ట సూచనలు. ఆస్తులు వివాదాస్పదమగుట, వంశపారంపార్య ఆస్తుల విషయంలో కలహాలు, కోర్టు గొడవలు కోరికలు పూర్తిగా తీరకపోవుట. భవిష్యత్తు గురించి ఉజ్జ్వలమైన భవిష్యత్తు గలదని చక్కని దారులు గలవని ఆ దిశలో ఆలోచిస్తారు. అవకాశాలు వస్తాయి. గోసేవ, మహాలక్ష్మి స్తోత్ర, శ్రీ సుందరకాండ పారాయణం, శని, రాహు, కేతు కుజ ధ్యాన శ్లోకాలు పఠించుట వల్ల మేలు జరుగుతుంది. వృద్ధులకు సహకరించండి. మాతాపితరులను గౌరవించండి. వృక్ష సేవ చేయండి పర్యావరణాన్ని రక్షించండి. బిల్వ వృక్షాన్ని పోషించండి.

ఆరోగ్య విషయంలో అజాగ్రత్త పనికిరాదు. స్నేహితుల విషయంలో జాగ్రత్త అవసరం. దుర్జన సాంగత్యము కలదు. వివాహ ప్రయత్నాలు సఫలం కావటానికి విపరీతముగా కృషి చేయవల్సి వస్తుంది. భార్య ఆరోగ్య విషయంలో అజాగ్రత్త ఏమాత్రము పనికిరాదు. ఎలర్జీ సమస్యలు బాధింపవచ్చును. అయినను సంవత్సరం చివరిలో ఆర్థిక లాభము, ఉద్యోగములో ప్రమోషను, స్థానచలనము జరుగవచ్చును. వ్యాపార భాగస్వాముల మధ్య అనవసరమైన అపోహలు ఏర్పడే అవకాశము కలదు తస్మాత్ జాగ్రత్త.



కుంభరాశి - ధనిష్ట 3,4 (గూ.గే)

శతభిషం 1,2,3,4 (గో,సా,సి,సు) - పూ.భా. 1,2,3 (సే,సో,దా)

ఆదాయము 8 వ్యయం 14 రాజపూజ్యం 7 అవమానం 5

ఈ రాశి వారికి 11-10-2018 వరకు గురువు 9వ స్థానంలో తదుపరి 29-03-2019 వరకు 10వ స్థానంలో తదుపరి వత్సరాంతం 11వ స్థానంలో ఉండును. శని వత్సరమంతా 11వ స్థానంలో, రాహు, కేతువులు 7-03-2019 వరకు 6, 12 స్థానాల్లో తదుపరి వత్సరాంతం 5, 11 స్థానాల్లో ఉందురు.


ఈ విధమైన పరిస్థితిని పరిశీలించి చూడగా ఈ సంవత్సరము శ్రావణమాసం నుండి విశేషమైనటువంటి ఫలితములు కలుగగలవు. మీ జీవితానికి ఒక స్థిరమైన దిశ, దశ ఏర్పడే అవకాశం గలదు. భవిష్యత్తుకై శాశ్వత స్థిర నివాసంగాని, శాశ్వత పథకాలుగాని రూపొందించుకుంటారు. ఉద్యోగంలో మీరు కోరుకున్న స్థాయి, గౌరవం లభిస్తాయి. సంతానం యొక్క విద్యా విషయమై స్థిరమైన కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటారు. సంతానం యొక్క అభివృద్ధి మీకు ఆనందాన్ని గౌరవాన్ని తెచ్చే విధంగా ఉంటుంది. ద్వితీయ సంతానం ఆరోగ్య విషయంలోగాని, విద్యా విషయంలోగాని స్వల్పమైన చికాకు ఏర్పడవచ్చును. ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. ప్రస్తుతం మీరు నిర్వహిస్తున్న విధి నిర్వహణతో బాటు అదనపు బాధ్యత కూడా నిర్వర్తించ వలసి వస్తుంది. ధనము మాత్రం అంచనాలకు మించి ఖర్చుఅయ్యే అవకాశములు గలవు. స్థిరాస్థులు కొనుగోలు చేయునపుడు సంబంధించిన కాగితాలు పునః పరిశీలించివలసినది నూతన వ్యాపారములలో ప్రవేశించుట, అనూహ్యంగా ధనము చేతికందుతుంది. గతంలో ఋణంగా ఇచ్చిన ధనం మిశ్రమ ఫలంగా చేతికందుతుంది. శతృవులు మిత్రులుగా మారే అవకాశం గలదు. మీ స్నేహాన్ని మీ ఆశ్రయాన్ని కోరే అవసరం మీ ప్రత్యర్థులకు వస్తుంది. పుణ్యక్షేత్ర సందర్శనం చేస్తారు. జనాకర్షణ, ఆత్మాభిమానం పెరుగుతుంది. నూతన వాహన లాభం, ఎంతటి కార్యాన్నయినా సమర్ధవంతంగా నిర్వహించగలరనే పేరు వస్తుంది. వ్యాపారస్థులకు మే వరకు అనుకూలంగా ఉన్నది. తరువాత మనస్సు, శరీరం సహకరించక పోవడం, సహనం తగ్గుట తదితర సమస్యలు ఉత్పన్నం కావచ్చును. అనవసర వృధా ఖర్చులు పెరిగే అవకాశం గలదు. భూములు కొనుగోలు చేయుటయందు ఫలితాన్ని సాధిస్తారు. గత అనుభవాలు భవిష్యత్తుకు పాఠంలా ఉపయోగించుకుంటారు. ప్రయోగాత్మక వ్యాపారాలు గాని ఇతర విషయాలు గాని అన్నిటికి స్వస్తి పలికి శాశ్వతమైన ప్రశాంతమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవడంలో శ్రద్ధ చూపిస్తారు. పరుగెత్తి పాలు త్రాగడం కన్నా నిలబడి నీరు త్రాగడం మేలని నిర్ణయించుకుంటారు. ఈ రాశి ఉద్యోగస్థులకు అనుకూలంగా ఉంది. మీకు అందవలసిన ప్రయోజనాల కొరకు లేదా స్థాన చలనం కొరకు విశేషకృషి చేయండి. సంవత్సరాంతంలో చిన్న చిన్న సమస్యలు ఉత్పన్నము కావచ్చునను. వత్సరారంభంలో ఈ రాశి నిరుద్యోగులకు ఉద్యోగం లభించే అవకాశం గలదు. ఉద్యోగ క్రమబద్ధీకరణ కూడా జరుగును. విద్యార్థులు వత్సరారంభంలో చక్కని ఫలితాలు పొందుతారు. మేధస్సు, గ్రహణ శక్తి వృద్ధి నొందుతాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. అయితే భవిష్యత్తు కొరకు చేయవలసిన ఉపాయాలు ఇప్పుడే ఆరంభించుట మంచిది. విదేశాలకు వెళ్ళాలనుకునే వారికి మేల్కొపు అనేక అవకాశాలు గలవు. కుటుంబంలో మీ స్థాయి మీ విలువ పెరుగుతుంది. తోటి వారు మీ అవసరాన్ని గుర్తిస్తారు. ఖనిజ వ్యాపారాలు చేసేవారికి అనుకూల సమయం ప్రభుత్వ పరంగా పొందవలసిన అనుమతులు పొందటానికి ఇప్పుడే బీజం వేసి ఉంచండి. దరఖాస్తు పెట్టుకోవడం, పైరవీలు చేసుకోవడం మంచిది. జీవిత భాగస్వామి యొక్క పరిపూర్ణ సహకారం లభిస్తుంది. జీవిత భాగస్వామి మాటవినిన మేలు జరుగును. కుటుంబంలో అన్యోన్య సహకారం లభించును. సంతాన ప్రాప్తి గలదు. ప్రతిష్టాత్మకమైన వారితో పరిచయం ఏర్పడగలదు. స్వర్ణ, వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు. ఋణబాధ తీర్చుడానికి విశేషకృషి చేస్తారు. సఫలమవుతారు. రాజకీయంగా అనుకూలంగా ఉన్నది. మే లోపు ఎన్నికలలో విజయం సాధించే అవకాశం గలదు. ప్రత్యర్థిపై పట్టుసాధించడానికి మీరు వేసే ప్రతి అడుగు మీకు అనుకూలమవుతుంది. సమాజానికి కీడు చేసే పనులు చేయడానికి మిమ్ములను ప్రోత్సహిస్తారు జాగ్రత్త. ఏదైనా సాధించాలని పట్టుదలతో ఉంటారు, సాధిస్తారు. స్థిరాస్తులకు విలువ పెరుగుతుంది. సమాజంలో నిజమైన సేవా కార్యక్రమాలు చేయడానికి

పూనుకుంటారు. స్త్రీ విభేదాలు అకారణ కలహాలు ఏర్పడకుండా జాగ్రత్త పడండి. ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమములో మీ వంతు సేవ చేస్తారు. సంతానం యొక్క అభివృద్ధి మీకు ఆనందాన్ని ఒకింత గర్వాన్ని ఇస్తుంది. స్వతంత్ర వివాహాలు పెద్దల అంగీకారంతో జరుగుతాయి. ఉద్యోగంలో గతంలో ఉన్న అనేక సమస్యలనుండి బయటపడతారు. పొత్తి కడుపు లేదా ఉదర సంబంధిత సమస్యలు బాధించవచ్చును. ఔషధ సేవనం తప్పక పోవచ్చును. కోర్టు వ్యవహారాలు పరిష్కారమౌతాయి. చోరభయం కలదు. జాగ్రత్త ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల విషయంలో నిర్లక్ష్యం పనికిరాదు. విదేశాలకు వెళ్ళవలసి రావచ్చును. కీళ్ళ నొప్పులు, నరాల బలహీనత హృదయ సంబంధిత బాధలు, వాటికి గతిన ఔషధ సేవనం తప్పకపోవచ్చును. ఉన్నత చదువులు చదవాలనే ఆశ ఫలిస్తుంది. ఎంత నియంత్రణగా ఉండాలని ప్రయత్నించినా ఒక రకమైన నిందారోపణలు ఎదురుకొంటారు. విదేశాలలో స్థిరనివాస యోగ్యత ఏర్పడుతుంది. వివాహప్రాప్తి, మీ వాక్‌చాతుర్యంచే కొందరి జీవితంలో చాలా మార్పులు తీసుకువస్తారు. ధార్మిక, ఆధ్యాత్మిక రంగంలో ఉన్నవారికి జనాకర్షణ ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. ఒకరి జీవితానికి పూర్తిగా సహకారం అందించాలని ప్రయత్నిస్తారు. సఫలమౌతారు. ప్రభుత్వ గౌరవం, రాజలాంఛనములు అనుభవిస్తారు. తన సొమ్ము అయిననూ దాచుకొని అనుభవించవలయును. అగ్ని సంబంధమైన ప్రమాదములు రాకుండా జాగ్రత్త పడాలి. విద్యుత్తుకు దూరంగా ఉండడం చేయాలి. రాజభయం, దేహకాంతి తగ్గుట, గతంలో మీ మాటకు ప్రస్తుత మాటకు వ్యత్యాసం ఉంటుట, తరచూ విమర్శలకు లోనగుట, మొండి ధైర్యం ఏర్పడుట, కోపం, ఆరోగ్య విషయంలో మాత్రం శ్రద్ధ అవసరం. శని వలన వత్సరారంభంలో పుత్ర సుఖం, మానసిక నిర్మలత్వము, అభీప్సితార్ధ సిద్ధి, ద్రవ్యప్రాప్తి, స్త్రీ సౌఖ్యము మొదలగు ఫలితము ఉన్ననూ, వత్సరాంతంలో ఏలినాటి శని ఆరంభం చేత ఒకింత భయం, వృథా ధనవ్యయం, కొన్ని విషయాలలో నిర్ణయం తీసుకొనలేకపోవుట, మర్యాదహాని, అజీర్తి, గృహశాంతి లోపించుట ఫలితము కనపడచున్నది. పుత్రులు సరిగా ఆదరించకపోవడం, సమాజంలో సంపాదించిన గౌరవాన్ని ఇంటివారు గుర్తించలేకపోవడం, చిత్త చాంచల్యం, వాగ రోగమును, స్త్రీ మూలక భయం, ప్రయాణమందు విఘ్నములు, శారీరక శ్రమ, వ్యవహార చిక్కులు, శతృ, ఋణ, రోగములు. తీర్థయాత్ర ఫలము దక్కును. తల్లి ఆరోగ్యము జాగ్రత్తగా కాపాడుకోవాలి. రాజనీతి, ఎత్తుకు పై ఎత్తులు వేయడంలో సఫలమవుతారు. ఆశలు వదలుకున్న కొన్నపనులు అనూహ్యంగా సఫలమౌతాయి.

విదేశీ ప్రయత్నాలు రెండవ ప్రయత్నంగా లాభించవచ్చును. విదేశాలలో ఉన్న మీ స్నేహితులు శ్రేయోభిలాషుల వల్ల ధనసహాయము లభించవచ్చును. అతి ప్రయాసపైన స్థిరాస్థిని వృద్ధి చేసుకునే ప్రయత్నము చేస్తారు. ఈ సం॥ము మీలో ప్రధాన లోపము ప్రతి పనిని వాయిదా వేయటము, భక్తి మార్గ పయనము. బంగారు ఆభరణములలో పెట్టుబడి పెట్టాలనే ఆలోచనలు రావడము. షేర్ మార్కెట్ రంగములో ప్రయాణించుట, మీలో కార్యసామర్థ్యము ఉన్న దానిని గుర్తించి ఉపయోగించుకోలేకపోవుట ఒక సమస్యగా మారుతుంది. అనాలోచితంగా కొంత ధనాన్ని సద్వినియోగించలేకపోవడం, ప్రభుత్వ పరంగా అందవలసిన ప్రయోజనాలు వాయిదాల రూపంలో అందుట, నిర్ణయం తీసుకోవడంలో ఒకరి సహాయం అవసరము, వృత్తి ఉద్యోగములో ఉన్నతి. సంవత్సర పూర్వార్ధంలో లభించును. విదేశీ అవకాశాలు లభించును. సంతానప్రాప్తి, వివాహ ప్రాప్తి,.ఇంకా ఉత్తమమైన ఫలితాల కొరకు గురు,శని, రాహు, కేతు, జప దానాదులు చేసిన మంచిది. శ్రీ సుదర్శనస్తోత్రము, శ్రీ లక్ష్మీనృసింహస్తోత్రము, గణపతి స్తోత్రం దుర్వార్చన మొదలగునవి తమ తమ వంశాచార అనుసారముగా చేసిన మేలు జరుగును.

మీరు కోరుకున్న ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు ఇష్టమైన ప్రదేశానికి స్థానచలనం, హోదా, పరపతి ఇవి అన్నీ పెరుగుతాయి. కన్యాదాన ప్రాప్తి కలదు. ఉద్యోగం క్రమబద్ధీకరింపబడే అవకాశం గలదు. నూతన వాహనప్రాప్తి, అత్యుత్సాహంతో ప్రతిపనిలోనూ మీరు పాలు పంచుకోవడం అనర్ధానికి దారితీయవచ్చును. పెద్దల సంస్మరణార్థం ఒక మంచి పని చేస్తారు. వ్యాపారంలో

భాగస్వాములతో సఖ్యత అనుకూలత ఏర్పడుతుంది. నూతన విద్యా ప్రవేశాలు. అతి మంచితనాన్ని తమ అసమర్థతగా లోకం భావించడాన్ని చూసి ఆవేదన పడతారు. మారడానికి ప్రయత్నం చేస్తారు. బ్యాంకుల ద్వారా ఋణసహాయం తీసుకొని క్రొత్త వ్యాపారాలు ఆరంభించాలని ప్రయత్నాలు చేస్తారు. కోర్టు వ్యవహారాలు కొంత చికాకు కలిగించే అవకాశం గలదు. వాహనాలు నడుపునపుడు జాగ్రత్త అవసరం. అగ్ని, జల సంబంధిత ప్రమాదములు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు అవసరం. విద్యార్థులకు చివరలో అనుకూలంగా ఉన్నది. గట్టి ప్రయత్నం ఆత్మస్థైర్యముతో ముందుకు వెళ్ళండి. చక్కని ఫలితాలు ఏర్పడతాయి. ఆలోచనలు మాని, తక్కువ శ్రమతో ఎక్కువ లాభాన్ని పొందాలనే ఆలోచన మాని, వాస్తవంలో జీవించండి. శ్రీహయగ్రీవ స్తోత్రాన్ని పారాయణం చేయండి. ధారణాశక్తి పెరుగుతుంది. జీవిత భాగస్వామ్యులతో తరచు వివాదాలు రాకుండా జాగ్రత్తపడండి. ప్రభుత్వ కాంటాక్టులు, ఖనిజ సంబంధిత భూ వ్యాపారాలు చేస్తారు. లాభాలు గడిస్తారు. భవిష్యత్తుకు కావలసిన అనేక విషయాలను మీకు అనుకూలంగా మలచుకుంటారు. రాజదర్శనం, శరీరపోషణము, తమకు ఇష్టమైన కార్యములను సిద్ధించే వరకు అలుపెరగని కృషి చేస్తారు. గతంలో చేసిన కొన్ని పొరపాట్లకు పశ్చాత్తాపపడతారు. జీవన విధానాన్ని మార్చుకునే ప్రయత్నం చేస్తారు. ఉద్యోగ విషయంలో అనాలోచిత నిర్ణయం అనర్థానికి దారి తీయవచ్చు. ధనం చేతికందుతుంది.సంతాన సౌఖ్యము, వారి అభివృద్ధిని చూసి ఆనందిస్తారు. మీరు గర్వంగా తలెత్తుకునే స్థాయికి మీ సంతానం అభివృద్ధి చెందుతారు. స్త్రీ, సౌఖ్యము మానసిక నిర్మలత్వము ఏర్పడుతుంది అభీప్సితార్థ సిద్ధి ఏర్పడుతుంది. కొన్ని సందర్భాలలో చిత్త చాంచల్యము, స్త్రీ జన విరోధము, ప్రయాణాలలో వస్తునష్టము, అకాల భోజనము వాహన ముద్రాధికారములు లభించును. పేరు ప్రతిష్టలు లభించును. భూ వసతి కలుగును. ఈ విధంగా ఈ రాశివారికి శుభఫలితాలు సంవత్సరం మధ్యకాలము నుండి అనుభవిస్తారు. ఇంకా ఉత్తమమైన ఫలితాల కొరకు గురు,శని, రాహు, కేతు, జప దానాదులు చేసిన మంచిది. శ్రీ సుదర్శనస్తోత్రము, శ్రీ లక్ష్మీనృసింహస్తోత్రము, తమ తమ వంశాచార అనుసారముగా చేసిన మేలు జరుగును.



మీన రాశి - పూ.భా.4 (దీ)

ఉ.భా.1,2,3,4(దూ,షం,ఝా,థా),రేవతి 1,2,3,4(దే,దో,చా,చి)

ఆదాయము 5 వ్యయం 5 రాజపూజ్యం 3 అవమానం 1

ఈ రాశి వారికి 11-10-2018 వరకు గురువు 8వ స్థానంలో తదుపరి 29-03-2019 వరకు 9వ స్థానంలో తదుపరి వత్సరాంతం 10వ స్థానంలో ఉండును. శని వత్సరమంతా 10వ స్థానంలో, రాహు, కేతువులు 7-03-2019 వరకు 5, 11 స్థానాల్లో తదుపరి వత్సరాంతం 4, 10 స్థానాల్లో ఉందురు.

అత్యుత్సాహము పనికిరాదు. ఆరోగ్యము జాగ్రత్తగా ఉంచుకోవాలి. వ్యసనాలకు, దురలవాట్లు, దుర్జన సహవాసం దరికి రానీయకండి. తోబుట్టువులతో కలహాలు మనఃస్పర్థలు రాకుండా జాగ్రత్త వహించండి. ఇతరుల గురించి ఎక్కువగా ఆలోచించడం వలన మానసిక నిరాశ ఏర్పడవచ్చును. పాప కార్యాలపై ఆసక్తి పెరుగవచ్చును. తాంత్రిక విద్యలపై ఆసక్తి పెరుగుట, ప్రేమ విఫలము, భార్య లేదా భర్తకు ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరము. గర్భధారణ కల్గిన స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సమాజద్రోహులు పరిచయమయ్యే అవకాశం గలదు. వారిపట్ల జాగ్రత్త అవసరం. స్నేహితులు ప్రస్తుతం అధికంగా వాడుచున్న ఫేస్‌బుక్, వాట్సప్‌ల వాడకంలో జాగ్రత్త అవసరం. స్థాన చలనము, నష్టాన్ని కలిగించు వ్యాపారం వైపు అనగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలని పొందాలని, తక్కువ సమయంలో కోటీశ్వరులవాలనే ఆలోచనల పట్ల అప్రమత్తత అవసరము. దైనందిన జీవితము మరియు నిత్య విధులపై సోమరితనము, వాయిదా తత్త్వము పెరుగుట. ధూమపాన, మద్యపానాలకి దూరంగా ఉండండి నోటి సమస్యలు బాధించవచ్చును. మీ యొక్క ఆత్మస్థైర్యము చేత విచక్షణా జ్ఞానము చేత అధిగమిస్తారు. వంశపారంపర్య ఆస్తులు సంక్రమించవచ్చు. కుల విద్యపై ఆసక్తి పెరుగుతుంది. నూతన విద్యలపై ఆసక్తి, ప్రవేశము కలుగవచ్చును. విద్యార్థులకు అనుకూలంగా ఉన్నది. ప్రతిక్షణమును ఉపయోగించుకునే

ప్రయత్నము చేయండి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. విదేశాలకు వెళ్ళాలనే ప్రయత్నం సం॥ర పూర్వార్థంలో సఫలం కావచ్చును. విదేశాలలో ఉన్నవారికి శాశ్వత నివాసయోగ్యత లభించగలదు. తాము కోరుకున్న ప్రదేశానికి స్థానచలనము కలుగవచ్చును. విద్యార్థులు నిత్యం శ్రీహయగ్రీవ స్తోత్రం పారాయణం చేయండి. చక్కని అమోఘమైన మేధాసంపత్తి సమయస్ఫూర్తి చురుకుదనము పెరుగుతుంది.

తొందరపాటు ఏ మాత్రము పనికిరాదు. వ్యాపారంలో పోటీదారులపై తెలివిగా ప్రవర్తించవలసిన సమయము. తమవారు ఎవరో, పరాయి ఎవరో తెలుసుకునే ప్రయత్నం చేయండి. వ్యాపార రహస్యాలను తెలివిగా, ఇతరులకు చేరకుండా ప్రవర్తించండి. చిన్న విషయానికి కూడా ఎక్కువగా కష్టపడి కృషి చేయవలసిన సమయము, అనూహ్యముగా అనాలోచితముగా ధనవ్యయము కనపడుచున్నది. నూతన నిర్ణయాలు తీసుకునే ముందు తొందరపాటు పనికిరాదు. ముహూర్త నిర్ణయము మరియు గోచారము కొంతవరకు అనుకూలముగా ఉన్ననూ మితిమీరిన ఆత్మస్థైర్యము ఎదుటివారిని తక్కువగా అంచనా వేయడము, దురహంకారము మొదలైన విషయాలు దరికి రానీయకండి. ఆరోగ్యము అశ్రద్ధ చేయరాదు. ఆరోగ్య సమస్యలు ఎదురయినా ఉపశమనము నివారణ మార్గాలు లభిస్తాయి. తద్వారా కొంత మానసిక, శారీరక బాధ ఏర్పడినా వాటిని అధిగమిస్తారు. వ్యాధులకు సరియైన సమయంలో రోగ నిర్ధారణ జరిగి ఉపశమనము పొందుతారు. స్త్రీలు గర్భసంబంధమైన సమస్యలపై వైద్యుని సలహా పాటించాలి. ఒంటరితనమును అనుభవించడము, విపరీతమైన ఆలోచనలు రావడం జరుగవచ్చును. జీవిత భాగస్వామికి అనారోగ్య సూచనలు, దుర్జన సహవాసాలకు దూరంగా ఉండండి. మీ యొక్క పరపతికి ప్రతిష్ఠకు భంగము కలుగకుండా జాగ్రత్త పడవలయును. కనపడని శతృబాధ సూచన కలదు. వ్యాపారంలో ఒకింత జాగ్రత్తలు అవసరం. నూతనంగా పెట్టుబడులు పెట్టునపుడు జాగ్రత్త అవసరము. ఉద్యోగస్తులు అత్యుత్సాహంతో తమలోని రహస్యాలను తమ వృత్తిపరమైన నైపుణ్యానికి సంబంధించిన రహస్యాలను బయటపెట్టడము వలన ఒకింత ఇబ్బందికర వాతావరణము ఏర్పడవచ్చును. శ్రమమీది ఫలితము మరొకరిది కావచ్చును. విష జంతువుల వల్ల ఒకింత భయము ఏర్పడవచ్చును. అర్థంకాని అనారోగ్యము, దీర్ఘకాలిక వ్యాధులు చికాకు కలిగించే అవకాశం గలదు. ఉద్యోగస్తులకు స్థానచలన సూచన గలదు. దాంపత్యములో అపోహలు, అనవసరమైన వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తపడవలయును. ఈ క్షణము ప్రశాంతత, మరుక్షణంలో ప్రళయము వంటి పరిస్థితులు ఎదురుకావచ్చును. అనవసరమైన వివాదాలకు దూరంగా ఉండండి. అకారణంగా అకస్మాత్తుగా కలహాలు సంభవించే అవకాశము గలదు. స్త్రీ, పురుష స్నేహాల విషయంలో ఇబ్బందికరమైన సంఘటనలు సంభవించే అవకాశము గలదు. స్థిరాస్తులు జాగ్రత్తగా కాపాడుకోవాలి. మితిమీరిన ఆత్మ విశ్వాసము పనికిరాదు. మూత్ర సంబంధమైన లేదా కటినుండి జానువుల మధ్యన అనారోగ్య సూచనలు. కొందరికి వివాహ సంబంధాలు తప్ప పోవటమో లేదా వివాహవయస్సుకు పూర్వమే వివాహ ప్రయత్నాలు జరుగుట సంభవించవచ్చును. కొన్ని సందర్భములలో తనవారినే అనగా జీవిత భాగస్వామితోగాని, తమ సంతానముతోగాని తరచుగా అసత్యము పలుకుట, ముఖ కవళికలో మార్పు, మధ్యస్థమైన వివాదాలకు,మధ్యవర్తిత్వాలకు జమావతులకు కాస్త దూరంగా ఉండండి. తనకోపమే తనశతృవని తెలుసుకొండి. మీ మనస్సు ఎంత నిర్మలమైనా ఎంత ప్రేమమయమైనా ఉన్నా దానిని మీరు సరియైన విధంగా బహిర్గతము చేయకపోవడం వల్ల మీరు అహంకారిగా ముద్రపడతారు. భాగస్వామ్య వ్యాపారాలు జాగ్రత్తగా చేయాలి.

నైరాశ్యము చోటు చేసుకునే అవకాశము గలదు. కాలయాపన, జాఢ్యము మీకు ప్రధాన శతృవులుగా మారకుండా జాగ్రత్త పడాలి. తమకు తెలియకుండానే ఊహలలో విహరించడము వలన సమయము వృధా అయ్యే అవకాశము గలదు. విదేశీ ప్రయత్నాలు సంవత్సరము చివర భాగంలో అనుకూలించవచ్చును. విద్యలో ముందడుగు వేస్తారు. సంతాన పురోగతి

బాగుంటుంది. శుభ కార్యాచరణచేత ధనవ్యయము, అంచనాలకు మించి ధనము ఖర్చు అయ్యే సూచన గలదు. చాలా కాలంగా వాయిదా పడిన పనులను పూర్తి చేస్తారు. అపరిష్కృతముగా ఉన్న సమస్యలు పరిష్కార దిశగా అడుగులు వేస్తాయి. కాని ప్రయాసచేత పనులు పూర్తి చేసే అవకాశము గలదు. మితిమీరిన ఆత్మ విశ్వాసము పనికిరాదు. వత్సరారంభములో ముఖ్యంగా బృహస్పతి పంచమస్థాన స్థితిచేత, గతములో జరిగిన అన్ని సంఘటనలలో నిజానిజాలు తెలుసుకుంటారు. స్థిరాస్థులు వృద్ధి చేసుకుంటారు.

సంతానప్రాప్తి కలదు. అవివాహితులకు వివాహ ప్రాప్తి కలదు. సమాజంలో స్థాయి మరియు కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. ప్రభుత్వ పరంగా రావలసిన బకాయిలు కాని ఇతరమైన ప్రయోజనాలు కాని పొందుతారు. జీవిత భాగాస్వామియొక్క ఆరోగ్యము కొంత కలత చెందించవచ్చును. ఉద్యోగస్తులకు ప్రమోషన్లుగాని, తమ ఆధీనములో పనిచేయువారి సహకారాలు కాని లభించవచ్చును. ఇష్ట కన్యా ప్రాప్తి, నూతన వస్త్ర భూషణాదులు లభించుట, ఆభరణాలు కొనుగోలు చేసే అవకాశము గలదు. ఉన్నత విద్యా ప్రాప్తి. విదేశీయాన ప్రయత్నాలు సఫలము కావచ్చును. చక్కని విశ్వ విద్యాలయంలో ప్రవేశము లభించవచ్చును. పుత్ర సంతానప్రాప్తి, గతంలో తాము పెట్టిన పెట్టుబడులకు చక్కని లాభాలు రావచ్చును. సమాజంలో ఉన్నతస్థాయిలో ఉన్న వారియొక్క పరిచయము, సాంగత్యము లభించవచ్చును. తీర్థయాత్ర సందర్శనము ఆదాయము యొక్క వనరులు పెరుగుట. నీతి, నిజాయితీగల వారియొక్క సహచర్యము లభించవచ్చును. తాము శ్రమించిన కార్యానికి తగిన ప్రశంసలు అందుకుంటారు. పేరు ప్రతిష్ఠ పెరుగుతుంది. తాము చేస్తున్న వృత్తిపట్ల పరిపూర్ణమైన సంతృప్తి కల్గియుంటారు. శతృవులపై విజయాన్ని సాధిస్తారు.

మొత్తం మీద వీరికి శుభాశుభ మిశ్రమ ఫలితము కలుగుతున్నది. ఇంకా ఉత్తమమైన ఫలితాల కొరకు మహా సుదర్శన హోమం, రామరక్షా స్తోత్రం, గోసేవ, పేద కన్యకి వివాహ విషయంలో సహాయం చేసిన మేలు జరుగును.

సంవత్సర ద్వితీయార్థం నుండి మీ వ్యక్తిత్వానికి గౌరవం పెరుగుతుంది. ప్రేమచే అందరి మనస్సు ఆకర్షిస్తారు. వివాహ ప్రాప్తి గలదు. సంతానప్రాప్తి గలదు. అన్యోన్య దాంపత్య జీవితం లభిస్తుంది. ఆర్థికంగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అనుకూలంగా ఉంటుంది. విదేశాలలో ఉన్నవారికి అనుకూలంగా ఉన్నది. స్థిరాస్థి వృద్ధి చేసుకుంటారు. అయిష్టంగా కొందరిని ఆదరించవలసిన స్థితి ఏర్పడవచ్చును. ఊహలలో విహరించడం మాని జీవితానికి ఏది అవసరమో ఏది ఆచరణ యోగ్యమో, ఏది సాధ్యము అది ఆలోచించి విజ్ఞతతో నిర్ణయించుకోవాలి. అసాధ్యమైన విషయాలపై ఆసక్తి పెంచుకోవడం అవివేకమని తెలుసుకోవాలి. ఆరోగ్యంపట్ల అశ్రద్ధ పనికిరాదు. మీరు కోరుకున్న ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు ఇష్టమైన ప్రదేశానికి స్థానచలనం, హోదా, పరపతి ఇవి అన్నీ పెరుగుతాయి. కన్యాదాన ప్రాప్తి కలదు. ఉద్యోగం క్రమబద్ధీకరింపబడే అవకాశం గలదు. నూతన వాహనప్రాప్తి, అత్యుత్సాహంతో ప్రతిపనిలోనూ మీరు పాలు పంచుకోవడం అనర్థానికి దారితీయవచ్చును. పెద్దల సంస్మరణార్థం ఒక మంచి పని చేస్తారు.

వ్యాపారంలో భాగస్వాములతో సఖ్యత అనుకూలత ఏర్పడుతుంది. నూతన విద్యా ప్రవేశాలు. అతి మంచితనాన్ని తమ అసమర్థతగా లోకం భావించడాన్ని చూసి ఆవేదన పడతారు. మారడానికి ప్రయత్నం చేస్తారు. వాహనాలు నడుపునపుడు జాగ్రత్త అవసరం. అగ్ని, జల సంబంధిత ప్రమాదములు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు అవసరం. విద్యార్థులకు చివరలో అనుకూలంగా ఉన్నది. గట్టి ప్రయత్నం ఆత్మస్థైర్యముతో ముందుకు వెళ్ళండి. గతంలో చేసిన కొన్ని పొరపాట్లకు పశ్చాత్తాపపడతారు. జీవన విధానాన్ని మార్చుకునే ప్రయత్నం చేస్తారు.

స్వస్తిశ్రీ విళంబినామ సం॥ చైత్రమాసం ఉత్తరాయణం వసంత ఋతువు హూణ 2018 శక సం॥ 1940

సూ.ఉ.	సూ.అ				
6.23	6.26		18	ఆది	శు.పాడ్యమి రా.6.32 ఉ.భా.రా.8.09 శుక్ల రా.7.17 కింస్తు ఉ.6.42 శే.వ.ఉ.7.35నకు సమార్ఘః దక్షిణ శృంగోన్నత పీతవర్ణ చంద్రోదయ, **ఉగాది పండుగ** తైలాభ్యంగనము అనధ్యయన ప్రపాదానం వసంత నవరాత్రారంభము - శక ఫాల్గుణం 27
6.22	6.27		19	సోమ	విదియ సా.5.53 రేవ రా.8.09 బ్రంహ్మ సా.5.37 కౌల సా.5.53 ఉ.వ.8.09 మొ 9.45 కు
6.21	6.27		20	మంగ	తదియ సా.4.49 అశ్వి రా.7.45 ఐంద్ర ప.3.39 గర సా.4.49 ప.వ.3.49 మొ 5.23 పున తె.వ.5.03 మొ డోలాగౌరీవ్రతం
6.20	6.27		21	బుధ	చవితి ప.3.28 భర రా.7.01 వైధృ ప.1.25 భద్ర ప.3.28 శే.వ.ఉ.6.36కు శక ఫాల్గుణం 30 గణేశ దమనపూజ
6.19	6.27		22	గురు	పంచమి ప.1.51 కృత్తి సా.6.05 విష్కం ఉ.10.59 మొ 8.06 తిథిద్వయం (5-6) శక చైత్రం 1 లక్ష్మీపంచమి, నాగపూజనం, **మత్స్యజయన్తి** బాల ఉప 1.51 ఉ.వ.6.33 మొ 8.06 కు
6.18	6.27		23	శుక్ర	షష్ఠి ప.12.02 రోహి సా.4.56 ప్రీతి ఉ.8.24 ఉపరి ఆయు తె.5.41 తైతు ప.12.02 ఉ.వ.9.20 మొ 10.52 పున రా.వ.10.14 మొ 11.47 స్కందదమనారోపణం
6.18	6.28	మార్చి	24	శని	సప్తమి ఉ.10.05 మృగ ప.3.41 సౌభా రా.2.54 వణ ఉ.10.05 రా.వ.11.38 మొ 1.08 సూర్యాదమనారోపణం
6.17	6.28		25	ఆది	అష్టమి ఉ.8.02 ఉపరి నవమి తె.5.53 ఆర్ద్ర ప.2.21 శోభ రా.12.02 బవ ఉ.8.02 రా.వ.1.38 మొ 3.08 అవమా స్మార్తానాం శ్రీరామనవమి
6.16	6.28		26	సోమ	దశమి రా.3.43 పున ప.12.53 అతిగం రా.9.06 తైతు సా.4.48 రా.వ.8.24 మొ 9.54 **వైష్ణవానాం శ్రీరామనవమి**, ధర్మదశమి
6.15	6.28		27	మంగ	ఏకాదశి రా.1.31 పుష్య ప.11.26 సుక సా.6.10 వణ ప.2.37 రా.వ.11.28 మొ 12.58 సర్వేషాం కామదైకాదశీ డోలోత్సవ
6.14	6.28		28	బుధ	ద్వాద రా.11.23 ఆశ్లే ఉ.9.59 ధృతి ప.3.16 బవ ప.12.27 రా.వ.9.20 మొ 10.51కు విష్ణోర్దమనోత్సవ, వామన ద్వాదశి
6.14	6.29		29	గురు	త్రయో రా.9.22 మఖ ఉ.8.39 శూల ప.12.27 కౌల ఉ.10.22 ప.వ.4.14 మొ 5.46 అనంగత్రయోదశి, **మహావీరజయన్తి**
6.13	6.29		30	శుక్ర	చతు రా.7.34 పూ.ఫ.ఉ.7.25 గండ ఉ.9.46 గర ఉ.8.27 ప.వ.2.22 మొ 3.54 కు స్త్రీణాం చంద్రదర్శనం
6.12	6.29	○	31	శని	పౌర్ణి సా.6.06 ఉ.ఫ.ఉ.6.30 ఉపరి హస్తా తె.5.55 వృద్ధి ఉ.7.19 ఉపరి ధృవ తె.5.10 భద్ర ఉ.6.48 ప.వ.2.42 మొ 4.16 మృత్యుయోగః మదనపౌర్ణిమ, దమనోత్సవః హనుమజ్జయంతి, కూచవరం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో విశేష ఉత్సవం
6.11	6.29		1	ఆది	బ॥ పాడ్యమి ప.5.05 చిత్త తె.5.51 వ్యాఘా తె.3.25 కౌల సా.5.05 ప.వ.1.55 మొ 3.30కు శక చైత్రం 11
6.10	6.30		2	సోమ	విది సా.4.35 స్వాతి పూర్తి హర్ష రా.2.06 గర సా.4.35 ప.వ.11.35 మొ 1.13కు
6.09	6.30		3	మంగ	తది సా.4.45 స్వాతి ఉ.6.21 వజ్ర రా.1.21 భద్ర సా.4.45 ప.వ.12.14 మొ 1.55 సంకష్టహర చతుర్థి
6.08	6.30	ఏప్రియల్, 2018	4	బుధ	చవి సా.5.32 విశా ఉ.7.30 సిద్ధి రా.1.05 బాల సా.5.32 ప.వ.11.49 మొ 1.32 కు
6.08	6.30		5	గురు	పంచ రా.7.01 అనూ ఉ.9.20 వ్యతీ రా.1.20 కౌల ఉ.6.12 ప.వ.3.29 మొ 5.15
6.08	6.30		6	శుక్ర	షష్ఠి రా.9.04 జ్యేష్ఠ ప.11.41 వరీ రా.1.59 గర ఉ.8.02 వర్జ్యం లేదు
6.07	6.30		7	శని	సప్త రా.11.31 మూల ప.2.32 పరి రా.2.55 భద్ర ఉ.10.17 ప.వ.12.44 మొ 2.32 పున రా.వ.1.21 మొ 3.09
6.07	6.31		8	ఆది	అష్ట రా.2.04 పూ.షా.సా.5.35 శివ తె.3.54 బాల ప.12.49 రా.వ.2.36 మొ 4.25 కు
6.06	6.31		9	సోమ	నవ తె.4.35 ఉ.షా.రా.8.40 సిద్ధ తె.4.48 తైతు ప.3.23 రా.వ.1.06 మొ 2.54కు మృత్యుయోగః
6.05	6.31		10	మంగ	దశ పూర్తి శ్రవ రా.11.23 సాధ్య తె.5.27 వణ సా.5.39 తె.వ.3.47 మొ 5.32 త్రిద్యుస్పృక్
6.04	6.31		11	బుధ	దశ ఉ.6.41 ధని రా.1.41 శుభ తె.5.40 భద్ర ఉ.6.41 వర్జ్యం లేదు
6.03	6.31		12	గురు	ఏకా ఉ.8.13 శత రా.3.18 శుక్ల తె.5.21 బాల ఉ.8.13 ఉ.వ.9.21 మొ 11.04కు సర్వేషాం వరూధిన్యేకాదశీ
6.02	6.32		13	శుక్ర	ద్వాద ఉ.9.05 పూ.భా.తె.4.12 బ్రంహ్మ తె.4.29 తైతు ఉ.9.05 ఉ.వ.9.56 మొ 11.36కు అత్యర్ఘ్యః
6.02	6.32		14	శని	త్రయో ఉ.9.11 ఉ.భా. తె.4.28 ఐంద్ర తె.5.03 వణ ఉ.9.11 ప.వ.1.55 మొ 3.32 మాసశివరాత్రి మేష సంక్రమణం ఉ.8.13 శనిత్రయోదశి
6.01	6.32		15	ఆది	చతు ఉ.8.39 రేవ తె.4.05 వైధృ రా.1.08 శకు ఉ.8.39 సా.వ.4.16 మొ 5.50 కు
6.00	6.32	●	16	సోమ	అమా ఉ.7.28 ఉపరి శు.పాడ్య తె.5.48 అశ్వి రా.3.11 విష్కం రా.10.46 నాగ ఉ.7.28 రా.వ.11.21 మొ 12.53 అవమా సోమవారవ్రతం

చైత్రమాసము 18.3.18 నుండి 16.4.18 వరకు

రవిచారః

18.3	ఆది	ఉ.భా.1	ఉ.8.01
21.3	బుధ	ఉ.భా.2	సా.4.28
24.3	శని	ఉ.భా.3	రా.1.05
28.3	బుధ	ఉ.భా.4	ఉ.9.53
31.3	శని	రేవ 1	సా.6.51
3.4	మంగ	రేవ 2	రా.3.59
7.4	శని	రేవ 3	ప.1.15
10.4	మంగ	రేవ 4	రా.10.40
14.4	శని	అశ్వి 1	ఉ.8.13

కుజచారః

19.3	సోమ	మూల 3	ఉ.6.38
24.3	శని	మూల 4	రా.3.48
30.3	శుక్ర	పూ.షా.1	రా.3.15
5.4	గురు	పూ.షా.2	తె.5.39
12.4	గురు	పూ.షా.3	ఉ.11.40

బుధచారః

23.3	శుక్ర	బుధవక్రారంభం	
29.3	గురు	రేవ 1	తె.5.04
3.4	మంగ	ఉ.భా.4	ఉ.9.23
7.4	శని	ఉ.భా.3	సా.6.36
15.4	ఆది	బుధవక్రత్యాగము	

గురుచారః నాస్తి

శుక్రచారః

18.3	ఆది	రేవ 2	ప.1.50
21.3	బుధ	రేవ 3	ఉ.6.24
23.3	శుక్ర	రేవ 4	రా.11.03
26.3	సోమ	అశ్వి 1	సా.3.48
29.3	గురు	అశ్వి 2	ఉ.8.35
31.3	శని	అశ్వి 3	రా.1.29
3.4	మంగ	అశ్వి 4	సా.6.28
6.4	శుక్ర	భర 1	ప.11.32
8.4	ఆది	భర 2	తె.4.42
11.4	బుధ	భర 3	రా.9.55
14.4	శని	భర 4	ప.3.14

శనిచారః నాస్తి

రాహుకేతుచారౌ నాస్తి

రశుచబు			
	18.3		రా
కే	ఆది		
కుశ		గు	

రశుచబు			
	19.3		రా
కే	సోమ		
కుశ		గు	

రశుబు	చ		
	20.3		రా
కే	మంగ		
కుశ		గు	

రశుబు	చ		
	21.3		రా
కే	బుధ		
కుశ		గు	

రశుబు		చ	
	22.3		రా
కే	గురు		
కుశ		గు	

రశుబు		చ	
	23.3		రా
కే	శుక్ర		
కుశ		గు	

రశుబు			చ
	24.3		రా
కే	శని		
కుశ		గు	

రశుబు			చ
	25.3		రా
కే	ఆది		
కుశ		గు	

రశుబు			చ
	26.3		రా
కే	సోమ		
కుశ		గు	

రబు	శు		
	27.3		చరా
కే	మంగ		
కుశ		గు	

రబు	శు		
	28.3		చరా
కే	బుధ		
కుశ		గు	

రబు	శు		
	29.3		రా
కే	గురు		చ
కుశ		గు	

రబు	శు		
	30.3		రా
కే	శుక్ర		చ
కుశ		గు	

రబు	శు		
	31.3		రా
కే	శని		
కుశ		గు	చ

రబు	శు		
	1.4		రా
కే	ఆది		
కుశ		గు	చ

రబు	శు		
	2.4		రా
కే	సోమ		
కుశ		గుచ	

రబు	శు		
	3.4		రా
కే	మంగ		
కుశ		గుచ	

రబు	శు		
	4.4		రా
కే	బుధ		
కుశ	చ	గు	

రబు	శు		
	5.4		రా
కే	గురు		
కుశ	చ	గు	

రబు	శు		
	6.4		రా
కే	శుక్ర		
కుశ	చ	గు	

రబు	శు		
	7.4		రా
కే	శని		
కుశచ		గు	

రబు	శు		
	8.4		రా
కే	ఆది		
కుశచ		గు	

రబు	శు		
	9.4		రా
కేచ	సోమ		
కుశ		గు	

రబు	శు		
	10.4		రా
కేచ	మంగ		
కుశ		గు	

రబు	శు		
	11.4		రా
కేచ	బుధ		
కుశ		గు	

రబు	శు		
చ	12.4		రా
కే	గురు		
కుశ		గు	

రబు	శు		
చ	13.4		రా
కే	శుక్ర		
కుశ		గు	

బుచ	శుర		
	14.4		రా
కే	శని		
కుశ		గు	

బుచ	రశు		
	15.4		రా
కే	ఆది		
కుశ		గు	

బు	రచశు		
	16.4		రా
కే	సోమ		
కుశ		గు	

స్వస్తిశ్రీ విళంబి నామ సం॥ వైశాఖమాసం ఉత్తరాయణం వసంత ఋతువు మే 2018 శక సం॥ 1940

సూ.ఉ.	సూ.అ				
5.59	6.32		17	మంగ	శు॥ విది తె.3.45 భర రా.1.56 ప్రీతి రా.8.07 బాల సా.4.47 ప.వ.12.18 మొ 1.49కు దక్షిణ శృంగోన్నత రక్తవర్ణ చంద్రోదయ శూన్యార్థః
5.59	6.33	ఏప్రియల్	18	బుధ	తది రా.1.29 కృత్తి రా.12.27 ఆయు సా.5.12 తైతు ప.2.38 ప.వ.1.12 మొ 2.42 దగ్ధయోగః అక్షయతృతీయ **పరశురామ జయన్తి**
					డోలాగౌరీ వ్రతం, గంగానది స్నాన పుణ్యదినం
5.58	6.33		19	గురు	చవి రా.11.08 రోహి రా.10.51 సౌభా ప.2.10 వణ ప.12.18 ప.వ.3.23 మొ 4.53 పున తె.వ.4.04 మొ 5.34
5.57	6.33		20	శుక్ర	పంచ రా.8.45 మృగ రా.9.15 శోభ ఉ.11.09 బవ ఉ.9.56 తె.వ.5.06 మొ శక చైత్రం 30 శ్రీ శంకరజయన్తి
5.57	6.33		21	శని	షష్ఠి సా.6.28 ఆర్ద్ర రా.7.41 అతిగం ఉ.8.08 ఉపరి సుక తె.5.13 కౌల ఉ.7.36 శే.వ.6.36కు శక వైశాఖం 1 **శ్రీ భగవద్రామానుజ జయన్తి**
5.56	6.34		22	ఆది	సప్త సా.4.16 పున రా.6.18 ధృతి రా.2.24 వణ సా.4.16 ఉ.వ.7.00 మొ 8.31 పున రా.వ.1.53 మొ 3.24 కన్యాకుమారి గంగావతారౌ
					మృకండు జయన్తి, భాను సప్తమి
5.56	6.34		23	సోమ	అష్ట ప.2.15 పుష్య సా.5.03 శూల రా.11.43 బవ ప.2.15 తె.వ.5.16 మొ తిథి ద్వయం (8,9)
5.55	6.34		24	మంగ	నవ ప.12.25 ఆశ్రే ప.3.59 గండ రా.9.11 కౌల ప.12.25 శే.వ. ఉ.6.48కు
5.54	6.34		25	బుధ	దశ ఉ.10.47 మఖ ప.3.05 వృద్ధి రా.6.49 గర ఉ.10.47 రా.వ.10.52 మొ 12.26కు **శ్రీ వాసవికన్యనా జయన్తి**
5.54	6.35		26	గురు	ఏకా ఉ.9.20 పూఫ ప.2.26 ధృవ సా.4.39 భద్ర ఉ.9.20 రా.వ.9.31 మొ 11.05 సర్వేషాం మోహిన్యైకాదశి ఏకాదశీ గురువార వ్రతం
5.53	6.35		27	శుక్ర	ద్వాద ఉ.8.07 ఉ.ఫ.ప.2.01 వ్యాఘా ప.2.39 బాల ఉ.8.07 రా.వ.10.22 మొ 11.58కు
5.52	6.35		28	శని	త్రయో ఉ.7.12 హస్తా ప.1.51 హర్ష ప.12.55 తైతు ఉ.7.12 రా.వ.9.58 మొ 11.35కు మృత్యుయోగః స్మార్తానాం నృసింహజయన్తి,శనిత్రయోదశి
5.52	6.36		29	ఆది	చతు ఉ.6.38 చిత్త ప.2.05 వజ్ర ఉ.11.28 వణ ఉ.6.38 రా.వ.7.52 మొ 9.31కు స్త్రీణాం చంద్రదర్శనం, **వైష్ణవానాం నృసింహ జయన్తి**
5.51	6.36	○	30	సోమ	పౌర్ణి ఉ.6.29 స్వాతి ప.2.46 సిద్ధి ఉ.10.21 బవ ఉ.6.29 రా.వ.8.39 మొ 10.20కు వ్యాసపౌర్ణిమ, అర్ధనారీశ్వర సంపద్గౌరీవ్రతం
5.51	6.36		1	మంగ	బ॥ పాడ్య ఉ.6.48 విశా ప.3.56 వ్యతీ ఉ.9.38 కౌల ఉ.6.48 రా.వ.8.13 మొ 9.56కు
5.50	6.36		2	బుధ	విది ఉ.7.41 అనూ సా.5.38 వరీ ఉ.9.20 గర ఉ.7.41 రా.వ.11.45 మొ 1.31 కు
5.50	6.37		3	గురు	తది ఉ.9.05 జ్యేష్ఠ రా.7.51 పరి ఉ.9.29 భద్ర ఉ.9.05 వర్జ్యం లేదు సంకష్టహర చతుర్థి
5.49	6.37		4	శుక్ర	చవి ప.11.05 మూల రా.10.31 శివ ఉ.10.01 బాల ఉ.11.05 రా.వ.8.46 మొ 10.31కు పంచమీతిథిః వాస్తుకర్తరీ ప్రారంభము
5.49	6.37		5	శని	పంచ ప.1.21 పూషా రా.1.32 సిద్ధ ఉ.10.51 తైతు ప.1.21 ఉ.వ.9.21 మొ 11.09 కు శూన్యతిథిః
5.48	6.38		6	ఆది	షష్ఠి ప.3.55 ఉ.షా.తె.4.39 సాధ్య ఉ.11.53 వణ ప.3.55 ఉ.వ.10.35 మొ 12.23కు
5.48	6.38		7	సోమ	సప్త సా.6.29 శ్రవ పూర్తి శుభ ప.12.55 బవ రా.6.29 ఉ.వ.9.10 మొ 10.58కు
5.47	6.38		8	మంగ	అష్ట రా.8.42 శ్రవ ఉ.7.38 శుక్ల ప.1.47 బాల ఉ.7.36 ప.వ.12.04 మొ 1.51 కు
5.47	6.39		9	బుధ	నవ రా.10.27 ధని ఉ.10.11 బ్రంహ్మ ప.2.18 తైతు ఉ.9.40 సా.వ.6.00 మొ 7.44కు
5.46	6.39	మే 2018	10	గురు	దశ రా.11.29 శత ప.12.11 ఐంద్ర ప.2.19 వణ ప.11.02 సా.వ.6.55 మొ 8.36కు శ్రీహనుమజ్జయంతి
5.46	6.39		11	శుక్ర	ఏకా రా.11.41 పూ.భా.ప.1.26 వైధృ ప.1.45 బవ ప.11.40 రా.వ.11.12 మొ 12.49కు సర్వేషాం అపరైకాదశి
5.46	6.40		12	శని	ద్వాద రా.11.05 ఉ.భా.ప.12.49 విష్కం ప.12.30 కౌల ప.11.39 రా.వ.1.41 మొ 3.16
5.45	6.40		13	ఆది	త్రయో రా.9.45 రేవ ప.1.31 ప్రీతి ఉ.10.39 గర ఉ.10.31 వర్జ్యం లేదు మాసశివరాత్రి
5.45	6.40		14	సోమ	చతు రా.7.47 అశ్వి ప.12.31 ఆయు ఉ.8.14 ఉపరి సౌభా తె.5.20 భద్ర ఉ.8.51 ఉ.వ.8.40 మొ 10.12కు
					పునః రా.వ.9.28 మొ 10.58 వృషభ సంక్రమణము తె.5.03 శూన్యార్థః
5.45	6.41	●	15	మంగ	అమా సా.5.18 భర ఉ.10.55 శోభ రా.2.05 నాగ సా.5.18 రా.వ.9.57 మొ 11.26కు శక వైశాఖం 25

వైశాఖమాసము 17.4.18 నుండి 15.5.18 వరకు

రవి చారః

17.4 మంగ అశ్వి 2 సా.5.54
20.4 శుక్ర అశ్వి 3 రా.3.46
24.4 మంగ అశ్వి 4 ప.1.48
27.4 శుక్ర భర 1 రా.12.00
1.5 మంగ భర 2 రా.10.21
4.5 శుక్ర భర 3 రా.8.51
8.5 మంగ భర 4 ఉ.7.28
11.5 శుక్ర కృత్తి 1 సా.6.12
14.5 సోమ కృత్తి 2 తె.5.03

కుజచారః

18.4 బుధ పూ.షా.4 రా.10.25
25.4 బుధ ఉ.షా.1 ప.3.20
2.5 బుధ ఉ.షా.2 సా.4.10 మకరేకుజ
9.5 బుధ ఉ.షా.3 తె.4.31

బుధచారః

23.4 సోమ ఉ.భా.4 సా.6.01
27.4 శుక్ర రేవ 1 రా.3.36
1.5 మంగ రేవ 2 ప.2.03
4.5 శుక్ర రేవ 3 ప.1.25
6.5 మంగ రేవ 4 తె.5.54
9.5 బుధ అశ్వి 1 ప.5.31
11.5 శుక్ర అశ్వి 2 రా.1.23
14.5 సోమ అశ్వి 3 ఉ.6.14

శుక్రచారః

17.4 మంగ కృత్తి 1 ఉ.8.38
19.4 గురు కృత్తి 2 రా.2.08
22.4 ఆది కృత్తి 3 రా.7.45
25.4 బుధ కృత్తి 4 ప.1.28
28.4 శని రోహి 1 ఉ.7.18
30.4 సోమ రోహి 2 రా.1.15
3.5 గురు రోహి 3 రా.7.19
6.5 ఆది రోహి 4 ప.1.30
9.5 బుధ మృగ 1 ఉ.7.48
11.5 శుక్ర మృగ 2 రా.2.13
14.5 సోమ మృగ 3 రా.8.46

గురుచార : 19.4 గురు విశా 2 ఉ.8.05

శనిచారః నాస్తి 18.4 బుధ శని వక్రారంభం

రాహుకేతుచారౌ గురు పుష్య 4 రాహు, శ్రవ 2 కేతు సా.5.10

బు	రచశు		
	17.4		రా
కే	మంగ		
కుశ		గు	

బు	రచశు		
	18.4		రా
కే	బుధ		
కుశ		గు	

బు	రశు	చ	
	19.4		రా
కే	గురు		
కుశ		గు	

బు	ర	శుచ	
	20.4		రా
కే	శుక్ర		
కుశ		గు	

బు	ర	శు	చ
	21.4		రా
కే	శని		
కుశ		గు	

బు	ర	శు	చ
	22.4		రా
కే	ఆది		
కుశ		గు	

బు	ర	శు	
	23.4		చరా
కే	సోమ		
కుశ		గు	

బు	ర	శు	
	24.4		చరా
కే	మంగ		
కుశ		గు	

బు	ర	శు	
	25.4		రా
కే	బుధ		చ
కుశ		గు	

బు	ర	శు	
	26.4		రా
కే	గురు		చ
కుశ		గు	

బు	ర	శు	
	27.8		రా
కే	శుక్ర		
కుశ		గు	చ

బు	ర	శు	
	28.4		రా
కే	శని		
కుశ		గు	చ

బు	ర	శు	
	29.4		రా
కే	ఆది		
కుశ		గుచ	

బు	ర	శు	
	30.4		రా
కే	సోమ		
కుశ		గుచ	

బు	ర	శు	
	1.5		రా
కే	మంగ		
కుశ		గుచ	

బు	ర	శు	
	2.5		రా
కే	బుధ		
కుశ	చ	గు	

బు	ర	శు	
	3.5		రా
కేకు	గురు		
శ	చ	గు	

బు	ర	శు	
	4.5		రా
కేకు	శుక్ర		
చశ		గు	

బు	ర	శు	
	5.5		రా
కేకు	శని		
చశ		గు	

బు	ర	శు	
	6.5		రా
కేకుచ	ఆది		
శ		గు	

బు	ర	శు	
	7.5		రా
కేకుచ	సోమ		
శ		గు	

బు	ర	శు	
చ	8.5		రా
కేకు	మంగ		
శ		గు	

బు	ర	శు	
చ	9.5		రా
కేకు	బుధ		
శ		గు	

	బుర	శు	
చ	10.5		రా
కేకు	గురు		
శ		గు	

	బుర	శు	
చ	11.5		రా
కేకు	శుక్ర		
శ		గు	

చ	బుర	శు	
	12.5		రా
కేకు	శని		
శ		గు	

చ	బుర	శు	
	13.5		రా
కేకు	ఆది		
శ		గు	

	చబుర	శు	
	14.5		రా
కేకు	సోమ		
శ		గు	

	చబు	ర	శు
	15.5		రా
కేకు	మంగ		
శ		గు	

స్వస్తిశ్రీ విళంబి నామ సం॥ అధిక జ్యేష్ఠమాసం పురుషోత్తమ మాసం ఉత్తరాయణం గ్రీష్మ ఋతువు మే/జూన్ 2018 శక సం॥ 1940

సూ.ఉ.	సూ.అ		తేది	వారం	వివరాలు
5.44	6.41		16	బుధ	శు॥ పాడ్య ప.2.29 కృత్తి ఉ.8.59 అతిగం రా.10.37 బవ ప.2.29 రా.వ.11.31 మొ 12.59 తిథిద్వయం (1,2)
					సమశృంగోన్నత పీతవర్ణ చ ంద్రోదయః అత్యర్ఘః
5.44	6.42		17	గురు	విది ప.11.27 రోహి ఉ.6.48 ఉపరి మృగ తె.4.33 సుక రా.7.02 కౌల ప.11.27 ఉ.వ.11.52 మొ 1.20కు
5.44	6.42	మే	18	శుక్ర	తది ఉ.8.25 ఉపరి చవితి తె.5.29 ఆర్ద్ర రా.2.23 ధృతి ప.3.28 గర ఉ.8.25 ప.వ.12.12 మొ 1.39కు అవమా
5.43	6.42		19	శని	పంచ రా.2.44 పున రా.12.24 శూల ప.12.02 వణ సా.4.04 ప.వ.1.24 మొ 2.52కు
5.43	6.42		20	ఆది	షష్ఠి రా.12.19 పుష్య రా.10.44 గండ ఉ.8.42 కౌల ప.1.29 ఉ.వ.7.51 మొ 9.21కు
5.43	6.42		21	సోమ	సప్త రా.10.13 ఆశ్లే రా.9.24 వృద్ధి ఉ.5.50 ఉపరి ధృవ తె.3.07 గర ప.11.13 ఉ.వ.10.50 మొ 12.20 శక వైశాఖం 31
5.43	6.43		22	మంగ	అష్ట రా.8.31 మఖ రా.8.29 వ్యాఘా రా.12.45 భద్ర ఉ.9.18 ఉ.వ.8.56 మొ 10.28కు పునః తె.వ.4.17 మొ 5.50కు శక జ్యేష్ఠం 1
5.43	6.43		23	బుధ	నవ రా.7.14 పూ.ఫ.రా.7.55 హర్ష రా.10.42 బాల ఉ.7.49 తె.వ.3.04 మొ 4.40కు
5.42	6.44		24	గురు	దశ రా.6.19 ఉ.ఫ.రా.7.45 వజ్ర రా.9.00 తైతు ఉ.6.43 తె.వ.4.14 మొ 5.50కు
5.42	6.44		25	శుక్ర	ఏకా సా.5.47 హస్తా రా.7.58 సిద్ధి రా.7.35 భద్ర సా.5.47 తె.వ.4.11 మొ 5.50కు సర్వేషాం పురుషోత్తమైకాదశీ
5.42	6.45		26	శని	ద్వాద సా.5.40 చిత్త రా.8.36 వ్యతీ సా.6.29 బాల సా.5.40 రా.వ.2.26 మొ 4.07కు
5.42	6.45		27	ఆది	త్రయో సా.5.58 స్వాతి రా.9.37 వరీ సా.5.43 తైతు సా.5.58 తె.వ.3.33 మొ 5.16 కు
శ్రీవిష్ణుం జగతాంనాథం జ్ఞాన విజ్ఞాన మోక్షదమ్ । మహాపాప హరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥8

సూర్యాష్టకం పఠేన్నిత్యం గ్రహపీడా ప్రణాశనం । అపుత్రో లభతే పుత్రం, దరిద్రో ధనవాన్ భవేత్ ॥ 9

ఆమిషం మధుపానంచ, యః కరోతి రవేర్దినే । సప్తజన్మ భవేద్రోగీ, జన్మకర్మ దరిద్రతా ॥ 10

స్త్రీతైల మధుర మాంసాని, యేస్త్యజేత్తు రవేర్దినే । న వ్యాధి శోక దారిద్ర్యాం, సూర్యలోకం స గచ్ఛతి ॥ 11

దశరథ ప్రోక్త శని స్తోత్రమ్

ఓం నమః కృష్ణాయ నీలాయ–శితికంఠ నిభాయ చ । నమః కాలాగ్ని రూపాయ–కృతాంతాయచవైనమః ॥1

నమో నిర్మాంస దేహాయ – దీర్ఘ శ్మశ్రు జటాయచ । నమో విశాల నేత్రాయ – స్థూలరోమ్ణేచ వై పునః ॥ 2

నమో దీర్ఘాయ శుష్కాయ – కాలదంష్ట్ర నమోఽస్తుతే । నమోస్తు కోటరాక్షాయ – దుర్నిరీక్షాయ వై నమః ॥3

నమో నీలమధూకాయ – నీలోత్పల నిభాయ చ । నమో ఘోరాయ రౌద్రాయ – భీషణాయ కరాళినే ॥ 4

నమస్తే సర్వ భక్షాయ – బలీముఖ నమోఽస్తుతే । సూర్యపుత్ర నమస్తేఽస్తు – భాస్కరాభయదాయ చ ॥ 5

అధో దృష్టే నమస్తేఽస్తు – సంవర్తక నమోస్తుతే ।నమో మందగతే తుభ్యం – నిస్త్రింశాయనమోస్తుతే । 6

తపసా దగ్ధ దేహాయ – నిత్యం యోగరతాయ చ । నమో నిత్యం క్షుధార్తాయ – అతృప్తాయ చ వై నమః ॥7

జ్ఞానచక్షు ర్నమస్తేఽస్తు – కశ్యపాత్మజసూనవే । తుష్టో దదాసి వై రాజ్యం – రుష్టో హరసి తత్ క్షణాత్ ॥ 8

దేవాసుర మనుష్యా శ్చ – సిద్ధ విద్యాధరోరగాః । త్వయా విలోకితా స్సర్వే – నాశం యాంతి సమూలతః ॥9

ఓం నమస్తే కోణ సంస్థాయ – పింగళాయ నమోఽస్తుతే ।నమస్తే బభ్రురూపాయ – కృష్ణాయ చ నమోస్తుతే ॥10

నమస్తే రౌద్ర దేహాయ – నమస్తే చాంతకాయ చ ।నమస్తే యమ సంజ్ఞాయ – నమస్తే సౌరయే విభో ॥ 11

నమస్తే మందరూపాయ – శనైశ్చర నమోఽస్తుతే । ప్రసాదం కురు మే దేవ – వరార్థోహ ముపాగతః

ప్రసాదం కురు మే దేవేశ – దీనస్య ప్రణతస్య చ ॥ 12

ఇతి శని స్తోత్రమ్

నవగ్రహ ధ్యానములు

నవగ్రహములు	శ్లో॥	ఆదిత్యాయచ సోమాయ, మంగళాయ బుధాయచ। గురు, శుక్ర, శనిభ్యశ్చ, రాహవే కేతవే నమః	
సూర్యగ్రహము	శ్లో॥	జపా కుసుమ సంకాశం, కాశ్యపేయం మహాద్యుతిమ్। తమోరిం సర్వపాపఘ్నం, ప్రణతోస్మి దివాకరమ్॥	
దానము:		గోధుమలు, సువర్ణ, ఎరుపు వస్త్రము	(జప సంఖ్య 6,000)
చంద్రగ్రహము	శ్లో॥	దధిశంఖ తుషారాభం। క్షీరోదార్ణవ సంభవమ్। నమామి శశినం సోమం। శంభోర్మకుట భూషణమ్॥	
దానము:		బియ్యము, వెండి, తెలుపు వస్త్రము	(జప సంఖ్య 10,000)
అంగారక గ్రహము	శ్లో॥	ధరణీ గర్భ సంభూతం। విద్యుత్కాంచన సన్నిభమ్। కుమారం శక్తి హస్తంచ। మంగళం ప్రణమామ్యహమ్॥	
దానము:		కందులు, రాగి, ఎరుపు వస్త్రము	(జప సంఖ్య 7,000)
బుధగ్రహము	శ్లో॥	ప్రియంగు గుళికాశ్యామం। రూపేణాః ప్రతిమం బుధమ్ సౌమ్యం సౌమ్య గుణోపేతం। తం బుధం ప్రణమామ్యహమ్॥	
దానము:		పెసలు (పప్పు), ఇత్తడి, ఆకుపచ్చ వస్త్రము	(జప సంఖ్య 17,000)
గురు గ్రహము:	శ్లో॥	దేవానాంచ ఋషీణాంచ। గురుంకాంచన సన్నిభమ్। బుద్ధిమంతం త్రిలోకేశం। తం నమామి బృహస్పతిమ్॥	
దానము:		శనగలు (పప్పు), బంగారము, పసుపు వస్త్రము	(జప సంఖ్య 16,000)
శుక్రగ్రహము:	శ్లో॥	హిమకుంద మృణాళాభం। దైత్యానాం పరమం గురుమ్। సర్వశాస్త్ర ప్రవక్తారం। భార్గవం ప్రణమామ్యహమ్॥	
దానము:		బొబ్బర్లు, వెండి, తెలుపు వస్త్రము	(జప సంఖ్య 20,000)
శనిగ్రహము:	శ్లో॥	నీలాంజన సమాభాసం। రవిపుత్రం యమాగ్రజమ్। ఛాయామార్తాండ సంభూతం। తం నమామి శనైశ్చరమ్॥	
దానము:		నువ్వులు, స్టీలు (ఇనుము), నలుపు వస్త్రము	(జప సంఖ్య 19,000)
రాహుగ్రహము:	శ్లో॥	అర్ధకాయం మహావీరం। చంద్రాదిత్య విమర్ధనమ్। సింహికాగర్భ సంభూతం। తం రాహుం ప్రణమామ్యహమ్॥	
దానము:		మినుములు (పప్పు), కంచు, బూడిదరంగు వస్త్రం	(జపసంఖ్య 18,000)
కేతుగ్రహము:	శ్లో॥	ఫలాశపుష్ప సంకాశం। తారకా గ్రహమస్తకమ్। రౌద్రం రౌద్రాత్మకం ఘోరం। తం కేతుం ప్రణమామ్యహమ్॥	
దానము:		ఉలవలు, పంచలోహములు, మిశ్రమ వర్ణము గల వస్త్రము	(జపసంఖ్య 7,000)

ఓం శ్రీ మహా గణాధిపతయే నమః

వివాహాది శుభకార్యములకు ఉపయుక్త విషయములు

1. శుభకర్మలయందు విడువదగిన మహాదోషములు: దుష్ట తిథి, వార, నక్షత్ర, యోగ కరణములు, విష్కంభం, అతిగండ శూల, గండ, వ్యాఘాత, వజ్ర, వ్యతీపాత, వరీ, వైధృతియోగములు, విష్టి, శకుని, చతుష్పాత్, నాగవం, కింస్తుఘ్నం, సంక్రాంతి, అయనములు, పాపక్రాంతి, పాపదృష్ట లగ్నములు, అష్టమకుజుడు, షష్ట శుక్రుడు, పాపగ్రహకర్తరీ, జన్మలగ్న చంద్రలగ్నములు, అష్టమలగ్నము లగ్న చంద్రుడు, షష్టాష్ట ద్వాదశ చంద్రుడు, సగ్రహ చంద్రుడు (పాపులతో కలసిన చంద్రుడు), వేదాక్రాంతులు, పాపగ్రహ నక్షత్రములు, వర్జ్యము, దుర్ముహూర్తములు, తిథి, నక్షత్ర లగ్న సంధులు మహాపాతలు యివి విడువదగినవి.

2. జన్మరాశి – నామరాశి విచారము: వరుని జన్మనక్షత్రమును వధువు జన్మనక్షత్రమును చూచుట శ్రేష్ఠము (ప్రథమ పక్షము). వరుని జన్మ నక్షత్రము వధువు నామ నక్షత్రము చూడవచ్చును. (ద్వితీయ పక్షము) వధూవరుల నామనక్షత్రములచే చూచుట (తృతీయ పక్షము).

3. జన్మ – నామ నక్షత్ర విచారము: దేశ, గృహ, గ్రహ, జ్వర, దాన, వ్యవహార రాజసేవ, మంత్ర, పునర్వివాహ యుద్ధాది కార్యములకు నామ నక్షత్రము శ్రేష్ఠము. వివాహాది శుభకార్యములన్నింటికి జన్మ నక్షత్రము శ్రేష్ఠము. **జన్మ నక్షత్రమందు జేయదగిన కార్యములు** నిషేకము, యాగము, చౌలము, అన్నప్రాశనము, వ్యవసాయము, ఉపనయనము, పట్టాభిషేకము, భూసంపాదనము, అక్షరాభ్యాసము మొ॥నవి.

4. జన్మ నక్షత్రమందు చేయకూడని కార్యములు: పుంసవనము, యుద్ధము, సీమంతము, గర్భాదానము, కార్యము, శ్రాద్ధము, ఔషధసేవ, ప్రయాణము, వివాహము చేయకూడదు. స్త్రీలకు వివాహ విషయమై జన్మనక్షత్రము శ్రేష్ఠము గాన దోషము లేదు.

5. ఏకోదరులకు సంస్కార నిర్ణయము: అన్నదమ్ములకు సమానమైన సంస్కారము ఏకముహూర్తములో చేయరాదు. ఇది శాస్త్ర నిర్ణయము. సమాన సంస్కార విషయమై ఆరు మాసములు సంధి యుండుట శ్రేష్ఠము (ఇది ప్రథమ పక్షము). సంవత్సరము మారిన (ద్వితీయ పక్షము). అయనము, ఋతుభేదములున్న అధమము (తృతీయ పక్షము) అన్న, చెల్లెలుకు సమాన సంస్కారము ఏకముహూర్తములో చేయవచ్చును. తన కుమార్తెనిచ్చిన గృహము నుండి తన కుమారునకు కన్యను తేకూడదు. జ్యేష్ఠపుత్రికా పుత్రులకు చేయు సంస్కారమును విడిచి కనిష్ఠ పుత్రికా పుత్రులకు చేయకూడదు. పుత్రికా వివాహము తర్వాత పుత్ర ఉపనయనము చేయకూడదు.

6. త్రిజ్యేష్ఠ విచారణము: తొలి చూలు వరుడు, తొలుచూలు కన్యక, జ్యేష్ఠమాసము (ప్రథమ పక్షము) రెండు జ్యేష్ఠలు మధ్యమము (ద్వితీయ పక్షము) మూడు జ్యేష్ఠలు (అధమము). పరాశరమతమున తొలిచూలు వరుడు ద్వితీయాది గర్భజాతయగు వధువును, తొలిచూలు వధువు ద్వితీయాది గర్భజాతుడగు వరుని వివాహ విషయమై జ్యేష్ఠమాసము శుభకరము.

7. రాశికూటములు చూచు వివరములు: స్త్రీ రాశినుండి, పురుషరాశికి (2–12) మృత్యువు, (12–2) ఆయుష్యము (3–11) దుఃఖము (11–3) సుఖము (4–10) ప్రీతి (10–4) విరోధము (5–9) సౌభాగ్యము (9–5) వైధవ్య ము (6–8) కలహం (8–6) ప్రీతి (7–7) శుభము కాలామృతమతమున (3–11) శుభముగా తీసుకొనబడినది.

పనికివచ్చే ద్విర్ద్వాదశములు : (మీన–మేష) (వృషభ–మిధున) (కటక–సింహ) (కన్య–తుల) (వృశ్చి–ధను) (మక–కుంభ)
పనికివచ్చే ఏకాదశ త్రికములు: (కట–వృష) (కుంభ–ధను) (మీన–మకర) (వీటికి 3–11 శుభము).
పనికివచ్చే దశచతుర్ధములు: (కటక–మేషం) (వృభ–కుంభ) (కన్యా–మిధు) (వృశ్చిక–సింహ) (మకర–తుల) (మీన–ధను)
పనికివచ్చే నవపంచకములు : (మిధు–కుంభ) (మకర–కన్య) (మీన–వృశ్చి)

పనికివచ్చే షష్టాష్టకములు: (వృశ్చి–మేష) (కటక–ధను) (మీన–సింహ) (కుంభ–కటకం) (మకర–మిధున) (వృషభ–తుల).

సమసప్తకములకు: (సింహ–కుంభ) (మకర–కట) ఇవి తప్ప మిగిలినవి శుభము.

8.వధూవరులకు ఏక నక్షత్రము అయిన పనికిరానివి: భరణి, మృగ – ఆశ్రేష, హస్త, ఉ.షాఢ, శతభిషం.

దంపతులకు ఏక నక్షత్రమైన పనికి వచ్చు నక్షత్రములు : కృత్తి – రోహి – ఆర్ద్ర – మఖ – పుష్య – చిత్త, శ్రవణ, ఉత్తరాభాద్ర – రేవతి మొ॥నవి (మిగిలిన నక్షత్రములు మధ్యమము).

దంపతులకు ఏకరాశి అయిన యెడల భిన్నపాదం – భిన్న నక్షత్రము ఉండిన శుభము.

9.ఏకనాడి పరిహార నక్షత్రములు:

శ్లో॥ ఉత్తరాశతతారాచపూర్వాభాద్ర పునర్వసూ
రౌద్రమూలాశ్వినిసప్త ఏకనాడినదోషబాక్

ఉత్తరా, శతభిషం, పూర్వాభాద్ర, పునర్వసూ, ఆర్ద్రమూల అశ్వినీ ఇవి ఏకనాడి దోషపరిహారములో నున్నవి

మద్యైకనాడి (మధ్యనాడి) పరిహార నక్షత్రములు:

శ్లో॥ తోయానురాధ పసుపుష్య చిత్రాః భగేందుభేయన్య నరన్యసర్తు
మద్యైకనాడీ సహినాడీ దోష అరుంధతీమేన యథాపశిష్ఠాః

పూ.షాఢ–అనూరాధ–ధనిష –పుష్యమి–చిత్త – పూ.ఫల్గుణి–మృగశిర ఈ నక్షత్రములలో మద్యైకనాడీ దోషము లేదు.

అంత్యైకనాడీ దోషపరిహారము:

శ్లో॥ వహ్నిర్విశాఖ సార్పాచశ్రవణే మఘాతథా।
ఉత్తరాషాఢ రోహిణ్యాం అంత్యనాడీనదోషబాక్॥

కృత్తికా – విశాఖ – ఆశ్రేష – శ్రవణం – మఖ, ఉత్తరాషాఢ – రోహిణి ఈ నక్షత్రములలో అంత్యైకనాడీ దోషము లేదు.

10. శ్లో॥ స్వగణం చోత్తమం ప్రీతి – మధ్యమం దైవమానుషం
అధమం దేవదైత్యానాం మృత్యోర్మానుష రాక్షసమ్॥

వధూవరులకు ఏకగణమైన శుభము, దేవ మనుష్య గణములు మధ్యమము. దేవ రాక్షసగణములు అధమము. మనుష్య రాక్షస గణములు మృత్యువు.

పనికివచ్చే రాక్షస గణ నక్షత్రములు: ఆశ్రేష – చిత్ర విశాఖ, జ్యేష్ఠ, మూల, శతభిషం నక్షత్రములలో స్త్రీకి గల రాక్షసగణ దోషం లేదు. ఏకాధిపత్యమైనను, రాశి – యోని, గ్రహమైత్రము, నాడి, ఇవి సహజముగా శుభముగా నున్నను స్త్రీలకు గల రాక్షసగణ దోషం లేదు. (ఇది శాస్త్ర సమ్మత విషయం). రాశీ కూటాదులకు 18 గుణములకన్న అధికముగానున్న రాక్షసగణ దోషము లేదు.

11. యోని కూటమందలి వైరివర్గ జంతువులు: (కుక్క - లేడి) (పాము - ముంగిస) (సింహ - ఏనుగు) (కోతి - మేక) (గుఱ్ఱం - ఎనుబోతు) (గోవు - వ్యాఘ్రం) (పిల్లి - ఎలుక).

12. కుజదోష విచారము

జన్మలగ్నము నుండి **1-2-4-7-8-12** - శరీరమునకు

జన్మరాశి నుండి **2-4-7-8-12** - మనస్సునకు

శుక్రుని నుండి **2-4-7-8-12** - దాంపత్య సుఖమునకు

కుజుడు దోషమిచ్చునని శాస్త్ర వచనము. కనుక ఈ స్థితులలో యున్న కుజుడు దోషప్రదుడగుచున్నాడు. జాతకమునందు గల గ్రహముల కలయిక, దృష్టులు - స్థితి కారణములచే కుజదోష పరిహారములు కలుగుచున్నవి.

కుజదోష పరిహారములు

1. దంపతుల జాతకమునందు పై విధముగా నున్న కుజుడు సమాన దోషమిచ్చుటచే దోష పరిహారమగును.

దోషము సమతుల్యము చేయుటకు

లగ్నము నుండి కుజదోషములు - 3 పాళ్ళు

చంద్రుని నుండి కుజదోషములు - 2 పాళ్ళు

శుక్రుని నుండి కుజదోషములు - 1 పాలు

(ఇది సామాన్య నియమము)

2. దంపతుల జాతకములందు సప్తమాధిపతి, లగ్నాధిపతి బలవంతులై కేంద్ర కోణములలో యుండుటయు, లగ్న - సప్తమాధిపతులకు తాత్కాలిక మిత్రృత్వం కలిగియున్నచో కుజదోష ప్రభావము యుండదు.

3. లగ్న-సప్తమాధిపతులకు షష్టాష్టక స్థితి కలిగియున్న దాంపత్యము అనుకూలముగా యుండదు. ఈ స్థితిలో కుజదోషము యున్నచో దాంపత్యమునకు విఘాతము కల్గును. కుజదోషము లేనిచో వివాహము చేయవచ్చును (దోషము సమాన మగుచున్నది - సామాన్య నియమము).

4. సప్తమస్థానమును గాని, సప్తమాధిపతిని గాని - పూర్ణచంద్ర బుధ - గురు - శుక్రులలో ఎవరైనా చూచినను, దశమకేంద్రమున శుభగ్రహము యున్నను కుజదోష ప్రభావము యుండదు.

5. దంపతులు మేష-కర్కాటక-సింహ-వృశ్చిక-ధను-మీన-మకర రాసులయందు (జన్మలగ్నము లేక జన్మరాశి) జన్మించిన వారలకు కుజదోష ప్రభావము యుండదు.

6. 2వ ఇంట కుజదోషము - మిధున-కన్యలకు లేదు

4వ ఇంట కుజదోషము - మేష-వృశ్చికములకు లేదు

7వ ఇంట కుజదోషము - మకర-కటములకు లేదు

8వ ఇంట కుజదోషము - ధనుస్సు-మీనములకు లేదు

12వఇంట కుజదోషము - వృషభ-తులలకు లేదు

మరియు కుజుడు - గురు - బుధులతో చేరినను, లేక వారిచే వీక్షింపబడినను లేక వీరికి కుజుడు కేంద్రకోణములందు యున్న కుజదోషము లేదు.

గమనిక: పై దోషపరిహారములు లేని కుజుడు కేవలము దశాంతర్దశల యందు దోషమును ఇచ్చును. జాతకములలో కుజదశ దాటినను లేక 60 సం॥ల పైన కుజదశ వచ్చినను దోషము యొక్క ప్రభావము యుండదు. దోషమును కలిగి యున్నవారు కుజప్రీతికై జపమును చేయుట, పగడమును ఆభరణములందు ధరించుట శుభము.

13. వివాహమునకు శుక్రదోషము: శుక్రుడు పురుషజాతకమందు కళత్రకారకుడగును. స్త్రీ జాతకమునకు భర్తృ కారకుడగును. అందుచే 6-8-12 స్థానములయందుండి పాపగ్రహముల యొక్క సంబంధము నైననూ దృష్టి అయినను పురుషజాతక మందున్నచో స్త్రీకిని, స్త్రీ జాతకమందున్నచో పురుషునికిని దోషము సంభవించును. ఆ పురుష స్త్రీకిని ఇట్లుండినను లేకున్నను శుభము జరుగును.

14. మూలా నక్షత్ర 4వ పాదమందు పుట్టిన స్త్రీ మామకు, ఆశ్రేష నక్షత్ర 1వ పాదమందు పుట్టిన స్త్రీ అత్తకు, జ్యేష్ఠా నక్షత్రమందు పుట్టిన స్త్రీ పతి యొక్క జ్యేష్ఠ సోదరునకు, విశాఖ నక్షత్రమందు పుట్టిన స్త్రీ వివాహకాలమున పతి కనిష్ఠ సోదరునికి మారకురాలనియు మూలా, ఆశ్రేష, జ్యేష్ఠ, విశాఖ నక్షత్రములయందు పుట్టిన పురుషుడు పై వారలకు మారకుడని కొందరు చెప్పిననూ యీ దోషము స్త్రీలకు గాని పురుషులకు లేదు.

15. వైశ్యుల గోత్ర విచారణ: సీ॥ నాయకప్రధమంబునారి తృతీయంబు మానుగగూడిన మనుమరాలు పురుషుణి మూడోది పూబోణి మొదటిది దనరంగ కలిసిన తల్లివావి, పిల్లవానికి రెంట పిల్లది మూడింట పొసగచేసిన నాతి పుత్రికగు। పరగనాధుని మూట పడుచుది రెంటను అమరిన నాతి మేనత్తయగును। కూడనొకటి పతి పతిరెంట కోడలౌను, వరుని రెంటను పతియాది మరదలగును. పిల్లలిద్దరి ఒకటైన చెల్లెలగును। వైశ్య గోత్రంబులీరీతి వరుసదెలసి పెండ్లి చేయతగుననిరి పెద్దలపుడు.

16. స్సుముహూర్తమునకు పంచకరహితం చేయు విధము: (1) శుక్ల ప్రతిపదాది తిధులను (2) భానువారాదిగా వారములను (3) అశ్విన్యాది నక్షత్రములను (4) మేషాది లగ్నముల కగు సంఖ్యలను కలిపి 9చే భాగించుట (మొదటి పక్షము). గత తిధి, తాత్కాలిక లగ్న సంఖ్య కలిపి 9చే హరించుట (ద్వితీయ పద్ధతి) ధృవకరీత్యా పంచకరహితం.

శ్లో॥ వేదపంచ ఋతు బాణాబ్ధి త్రిద్వేకాభ్రందు ద్రుగ్గుణాః
మేషాదీనాం క్రమేణైవాలగ్నానాం దృవకాస్మృతాః॥

తా॥ మేషమునకు 4 వృషభం 5 మిధునం 6 కర్కటకం 5 సింహం 4 కన్యకు 3 తుల 2 వృశ్చికమునకు 1 ధనుస్సు 0 మకరం 1 కుంభం 2 మీనం 3 ఈ ప్రకారముగా దృవక సంఖ్యను చేర్చి పంచకరహితం చేయవలయును. రహితం అనగా 9చే భాగించగా మిగిలిన శేష సంఖ్య 3,5,7,9 వచ్చిన శుభము, 1,2,4,6,8 వచ్చిన అశుభము. 0 వచ్చిన 9గా భావించవలెను.

దృవకరీత్యా పంచకరహితం చేయు శుభకార్యములు: శ్లో॥ గమనే కృషి వాణిజ్యేతటాకే ధననిక్షిపేత్ శివలింగ ప్రతిష్ఠాయాం రహితం దృవకాన్వితం॥ శివలింగ ప్రతిష్ఠాదులకును, దృవకరహితం చేయవలయును.

శ్లో॥ ఏకో మత్యుర్ద్వయోవహ్నిశ్చత్వారో రాజపంచకః ।
షట్పోరోవసురోగస్యాత్ ఇత్యేతైః పంచకస్మృతా॥
సేవాయాంరాజకం, మార్గేచోటిరం రాజాగ్ని మాలయే।
మౌంజీబంధన ఉద్వాహే రోగం మృత్యుంచవర్జయేత్॥

రాజసేవయందు రాజపంచకమును ప్రయాణమందు చోరపంచకమును నూతన గృహారంభమునకు రాజపంచకము, అగ్ని పంచకమును, ఉపనయన వివాహములయందు రోగపంచకము, మృత్యు పంచకము ప్రయత్నము చేత విడువదగినవిగా తెలియవలెను.

శ్లో॥ త్యజేత్భాను వారేతురోగం శనౌమృత్యుకం భూమి పుత్రేతువహ్నిమ్।
గురౌసోమవారేచ రాజానం బుధేభార్గవే తస్కరాఖ్యం

ఆదివారమున రోగ పంచకం శనివారము మృత్యుపంచకం, మంగళవారము అగ్నిపంచకము, సోమ, గురువారములయందు రాజపంచకం బుధ, శుక్రవారములయందు చోరపంచకమును విడువవలయును.

శ్లో॥ చోరంరోగం త్యజేత్ రాత్రౌ దివారాజాగ్నిమేవచ
అర్ధరాత్రే త్యజేత్ మృత్యుపంచకం తత్రదృశ్యతే

తా॥ రాత్రికాలమందు చోరరోగ పంచకము దినాసమయమందు రాజ, అగ్ని పంచకము అర్ధరాత్రియందు మృత్యుపంచకము ప్రయత్నముచేత విడువదగినది.

17. రజస్వలా విషయమై దుష్ట తిథి వార నక్షత్రము: శుక్ల, కృష్ణ పక్షములయందును పాడ్యమి, చవితి, నవమి, ద్వాదశి, చతుర్దశులు, అమావాస్య ఆది, మంగళ, శనివారములును, భరణి, కృత్తికా, ఆర్ద్ర, ఆశ్లేష, మఖ, పూ.ఫ, జ్యేష్ఠ, పూ.షా, పూ.భాద్ర ఈ నక్షత్రములలో ప్రథమ రజస్వల అయినచో శాస్త్రోక్తముగా శాంతి చేసి తిరిగి మంచి కాలమందు రజస్వల అగువరకు గర్భాదానము చేయకూడదు. నక్షత్రము దుష్టమైనచో హోమశాంతి జరుపవలయును మరియు వ్యతీపాత, వైధృతి, పరిఘ పూర్వార్ధము, సంక్రమణ, గ్రహణకాలము, నిద్రాసమయము ఇవియు శుభమైనవి కావు మరియు ప్రాతః కాలమున సౌభాగ్యవతి పూర్వాహ్ణమున యాత్రలు చేయునది, మధ్యాహ్నమందు పుత్ర, ధనవతియు, సాయంకాలమున దోషము, ఉభయ సంధ్యలయందు దోషము, అర్ధరాత్రమున దోషము, ఉషఃకాలమున సౌభాగ్యవతియు అగును

18. జనన విషయమై దుష్టతిథి వార నక్షత్రము: మాసఫలము: ఆషాఢ, ఆశ్వీజ, కార్తీక, పౌష్యమాసములు దుష్ఫలితములను మిగతా మాసములు శుభఫలితములను యిచ్చును.

పక్షఫలము: శుక్లపక్షము శుభఫలమును కృష్ణపక్షమున అశుభమును కలుగజేయును.

తిథులఫలము: చవితి,నవమి,అమావాస్యలలో దుష్ఫలితములు, మిగతా తిథులు శుభమును యిచ్చును

దివారాత్రఫలము: దివాసమయం శుభము.రాత్రిసమయము అశుభఫలితమును యిచ్చును.

వారఫలమ్: మంగళ, శనివారములు తప్ప మిగిలిన వారములు శుభము.

నక్షత్రముల ఫలమ్: అశ్విని, భరణి, కృత్తికా, రోహిణి, ఆర్ద్ర, పుష్య, ఆశ్లేష, మఖ, పూఫ, ఉఫ, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, పూషాఢ, పూ.భాద్ర, రేవతి యివి శాంతి జరుపవలసిన నక్షత్రములు.

నక్షత్రపాద వివరణ ఫలమ్: అశ్విని 1పాదము పితృగండం, ఈ దోషం 3 నెలల వరకు ఉండును. కావున హోమశాంతి చేయవలయును. 2,3,4 పాదములు సామాన్య శాంతి, భరణి 3వ పాదం శిశుగండము. ఈ దోషము 27 రోజుల వరకు యుండును. కావున విశేషశాంతి జరుపవలెను. 1,2,4 పాదములు సామాన్య శాంతి. కృత్తికా 1 పాదము పితృగండము, 2,3,4 పాదములు సామాన్య దోషము, రోహిణి 1 పాదము మేనమామకు, 2 పాదము తండ్రికి, 3వ పాదము తల్లికిని, 4వ పాదము శుభము. ఆర్ద్ర నక్షత్రము ఏ పాదమైనను సామాన్య శాంతి చేయవలయును.పుష్యమి 1వ పాదము

మేనమామకు, 2వ పాదము పితామహునికి, 3,4 పాదములు సామాన్య దోషము. ఆశ్లేష 1వ పాదము సామాన్య దోషము, 2వ పాదము శిశుగండము, 3వ పాదము తల్లికిని, 4వ పాదము తండ్రికి దోషము. ఇది సువర్ణ దానము వలన శాంతించును. మఖ 1వ పాదము పితృగండం, ఈ దోషం 5 నెలల వరకు వుండును. 2,3,4 పాదములు సామాన్య దోషము. ఇది అశ్వ ప్రతిమ దానము వలన శాంతించును. పూర్వఫల్గుణి ఏ పాదమైనను సామాన్య దోషము. ఉత్తర ఫల్గుణి 1-4 పాదములు మాతృ, పితృ, సహోదరులకు గండం. ఇది తిలపాత్రదానం చేయుటచే శాంతించును. 2,3 సామాన్య దోషము. చిత్త 1,2,3 పాదములు పితృ, మాతృ సహోదరులకు గండం, ఇది 6 నెలల వరకు దోషం ఉండును. ఇది వస్త్రదానముచే శాంతించును. చిత్త 4వ పాదము కుటుంబమునకు దోషము. కనుక హోమశాంతి విశాఖలో ఏపాదమైనను సామాన్య శాంతి,జ్యేష్ఠా నక్షత్ర ఆద్యంత ఘడియలను 10 భాగములు చేసి అందు 1వభాగము మాతామహునికి, 2వ భాగం పితామహునికి 3వ భాగం మేనమామలకు, 4వభాగము తల్లికిని, 5వ భాగము శిశువునకు, 6వ భాగం గోత్రీయులకును, 7వభాగం మాతాపితరులకు, 8వ భాగం సోదరులకు, 9వ భాగం మామగారికి, 10వభాగం సమస్తమునకు దోషము. కనుక హోమశాంతి, గోదానముచే శాంతించును. మూలా నక్షత్ర ఆద్యంత ఘడియలను 15 భాగములు చేసి 1వ భాగము పితృదోషము,2 తల్లికి, 3 అన్నదమ్ములకు, 4 తోబుట్టువులకు, 5 మామకు, 6 తండ్రి తోబుట్టువులకు, 7 తల్లి తోబుట్టువులకు, 8 పెదతండ్రికి 9 భార్య తండ్రికి 10 పశువులకు, 11 నౌకర్లకు, 12 శిశువుకు, 13 భ్రాతలకు, 14 ఆడ తోబుట్టువులకు, 15 మాతామహునికి మరియు మూలా నక్షత్రము 1వపాదము తండ్రికి, 2వపాదము తల్లికి, 3వపాదము ద్రవ్యమునకు 4వ పాదము దోషము లేదని ఫలగ్రంథమందు జెప్పబడినది. ఏ పాదమైననూ యధాశక్తి శాంతి చేసి మహిష ప్రతిమాదానము చేయవలయును. పూ.షాఢ మరియు పుష్యమీ నక్షత్రములకు పూర్వాభాద్ర ప్రథమ గర్భజనితులకు ఎక్కువ దోషము మిగతావారికి సామాన్యశాంతి, రేవతీ నక్షత్రము 4వ పాదము పితృగండము. ఇది సువర్ణదానము వలన శాంతించును. 1,2,3 పాదములు సామాన్య దోషము.

గమనిక: గ్రహణసమయమందును, రాహు,గుళిక,యమగండ కాలములందు విషఘటి కాలమందు, ఎదురుకాళ్ళ జననమందు ప్రేగువేసుకుని పుట్టినప్పుడు దుష్ట నక్షత్రములు కాకున్నను యధావిధిగా శాంతి చేసుకునుట శాస్త్ర సమ్మతము.

తిథ్యంతగండము: అమావాస్య ప్రతిపత్తుల యొక్క సంధి, పూర్ణిమా ప్రతిపదసంధి, పంచమీ షష్ఠి సంధి, దశమేకాదశ సంధి పై సంధి గడియలు శిశుగండము సంధియనగా 2 ఘడియలు.

రాశి గండము: మీనమేషముల సంధి, కటక సింహ సంధి, వృశ్చిక ధనుస్సుల సంధి, శిశుగండము సంధికాలము 30 విఘడియలు, దోష పరిహారమునకు చేయు శాంతి విధానము: నక్షత్ర, నవగ్రహ, అపమృత్యుజపములు, హోమము, రుద్రాభిషేకము, అశ్వత్థ ప్రదక్షిణము అన్నదానము యధావిధిగా చేసినచో శాంతి జరుగును. తిథి గండమునకు వృషభ ప్రతిమను నక్షత్ర గండమునకు గోప్రతిమను లగ్నగండమునకు సువర్ణదానము చేయవలెను.

బాలారిష్ట దోషములు: జననకాల లగ్నమునకు చంద్రుడు 8టను కుజుడు 7టను రాహు 9టను శని 1టను 3ట గురువును రవి 5టను శుక్రుడు 6టను బుధుడు 4టను కేతువు 12 నున్నచో బాలారిష్టము సంభవించును. శిశువు జన్మించిన లగ్నమునకు 1-5, 6-7-8-12 లగ్నములయందు పాపగ్రహములు ఉండిననూ బాలారిష్టదోషము సంభవించును.

బాలారిష్ట దోషభంగము: శిశువు జన్మించిన లగ్నమునకు పై చెప్పిన స్థానములయందు ఆయా గ్రహములుండినను ఆయా లగ్నములను శుభగ్రహములు చూచినను, కేంద్రస్థానములందు ఒక శుభగ్రహమైన ఉండినను బాలారిష్ట దోషము

భంగమై దీర్ఘాయుష్యము కలుగును.

తిక ప్రసవము: ముగ్గురు పుత్రులపైన పుత్రిక జన్మించిననూ, ముగ్గురు పుత్రికలపైన పుత్రుడు పుట్టినను తల్లిదండ్రులకును మరియు కులమునకు గొప్ప యరిష్టము. జ్యేష్ఠునికి ధనహానియు, అరిష్టమును కలుగును. కనుక ఈ దోష శాంతికై యధోక్త శాంతి జరుపవలయును.

గండపురుషస్థితి: మాఘ, ఫాల్గుణ, వైశాఖ, శ్రావణ మాసములయందు, ఆకాశమందును, ఆశ్వీ, చైత్ర, భాద్రపద, కార్తీక మాసములలో పాతాళమందును, జ్యేష్ఠ, ఆషాఢ, మార్గశిర, పౌష్యములయందు గండపురుషుడు భూలోక సంచారము చేయును. కావున గండపురుషుడు భూమియందు సంచరించు కాలమున దుష్ట నక్షత్రము మొదలగు వాటియందు రజస్వలా జననములైనచో విశేష దోషము కలుగును. ఇతర లోకములందున్నప్పుడు దుష్టకాలమందు జననాదికమైననూ కొంచెము దోషముండును.

శిశువు దంతసహిత జనన విచారము: శిశువు దంతములతో జననమైననూ లేక ఊర్ధ్వ దంతములు కలిగిననూ శాంతి జరుపవలెను. 1వ నెలలో దంతములు వచ్చిన శిశువునకు, 2వ నెలలో దంతములు వచ్చిన సోదరులకు, 3వ నెలలో దంతములు వచ్చిన అక్కచెల్లెంద్రకు, 4వ నెలలో తల్లికి, 5వ నెలలో అన్నలకు దోషమగును. 6 నుండి 1 నెలల వరకు దంతములు కలిగిన శుభము. 2వ నెలలో దారిద్ర్యము సంభవించును. దంతములచే జన్మించినను ఊర్ధ్వ దంతములు కలిగిననూ మేనమామ పెరుగు అన్నము పాత్రను శిశువు చేతిలో యుంచి కుడికాలి బొటనవ్రేలితో పై దంతములను తాకిన శాంతి కలుగును.

19. వాస్తు విషయమున గ్రామార్వణము: 'అ' అక్షరము మొదలు గ్రామ నామ ప్రథమాక్షరము వరకు గణన చేయగా వచ్చిన సంఖ్య ఒకచోట ఉంచి మరల 'అ' అక్షరము మొదలు గృహ యజమాని నామ ప్రథమాక్షరము వరకు లెక్కించి మొదటి సంఖ్యకు కుడి ప్రక్కన చేర్చి 8చే భాగించగా శేషము ధనమగును. మొదటి ప్రతిని రెండవ ప్రతికి కుడిప్రక్కన చేర్చి 8చే భాగించగా శేషము ఋణమగును. ఇట్లేర్పడిన ధన, ఋణ సంఖ్యలలో ధనము ఎక్కువగా వున్న గ్రామార్వణమగును.

క్షేత్రార్వణము: అ,క,చ,ట,త,ప,య,శ అనెడి 8 వర్గములకు ప్రాగాదిగా 8 దిక్కులు స్థానములగును. అట్టి వర్గములకు ప్రాగాదిగా గరుడ, బిడాల, సింహ, శునక, సర్ప, మూషిక, గజ, శశకములు అధిపతులగును. యజమాని నామ ప్రథమాక్షరము ఏ వర్గమందుండునో ఆ వర్గమునకు 5వ వర్గం శత్రువర్గం అగును. కావున ఆ వర్గమునందు గృహనిర్మాణము చేయకూడదు.

రాశ్యార్వణము: యజమాని నామరాశి మొదలు **5,9** రాసులయందు నివాసము చేసిన బంధుపోషకుడగును. **2,6,10** అపకీర్తి పొందును. **3,7,11** రాసులందు ఇతరులపై ఆధారపడి జీవించును. **4,8,12** రాసులయందు హాని కలుగును.

గ్రామార్వణం నక్షత్రముచే చూచు పద్ధతి: గ్రామ నక్షత్రము మొదలు నామ నక్షత్రము వరకు లెక్కించి ఈ క్రింది ప్రకారముగా ఫలమును చూచుకొనవలయును. మొదటి **5** నక్షత్రముల వరకు ధనలాభము, తర్వాత **3** నక్షత్రముల వరకు ధనవ్యయం, తర్వాత **5** నక్షత్రముల వరకు ధనధాన్యప్రదము. తర్వాత **6** నక్షత్రముల వరకు దరిద్రము, తదుపరి **1** నక్షత్రము భయం, తర్వాత **4** నక్షత్రములు సంపద తర్వాత **1** నక్షత్రము అరిష్టం, తర్వాత **1** నక్షత్రం దుఃఖం, తర్వాత **1** నక్షత్రం వివాదం.

20. గృహ వాస్తు విషయములు: గృహ నిర్మాణము చేయు స్థలము దక్షిణ, పశ్చిమ దిశలయందు ఎత్తుగా ఉండిన యజమానికి సౌఖ్యప్రదము. అట్లుండకున్న దరిద్రము కలుగును. ఇతరుల ఇంటివాడుకపు నీరు తమ ఇంటికి వచ్చునట్లు ఉండెనేని హాని కలుగును. తమ ఇంటి వాడుకపు నీరు తూర్పు, ఈశాన్య ఉత్తర దిక్కులకు పోవుట శుభకరము. తమ ఇంటికి తూర్పు, పశ్చిమ, ఉత్తర దిక్కులయందు బావి ఉండిన గృహపతికి లక్ష్మీప్రదము. తూర్పున స్నానగృహము, ఆగ్నేయమున వంట గృహము, దక్షిణమున పడక గృహము, నైఋతి దిక్కున ఆయుధ గృహము, పశ్చిమమున భోజన గృహము, వాయువ్యమున పశువుల గృహము, ఉత్తరమున ధన గృహము, ఈశాన్యమున దేవగృహము ఉండిన శుభకరము.

కర్తరిలో చేయతగిన కార్యములు: ఉపనయనము, వివాహము, యజ్ఞము, మంటపాదులు కట్టుట మొదలగునవి కర్తరిలో చేయవచ్చును.

కర్తరిలో చేయతగని కార్యములు: వృక్షములు నరకుట, ఏరువాక, వ్యవసాయము, గడ్డికి సంబంధించిన పనులు, విత్తనములు వేయుట, భూమి త్రవ్వుట, గ్రామ నిర్మాణము, సంభోగము, క్షౌరము, ఆరామము, తటాకము, బావి, నూతన బండి, గుఱ్ఱపు స్వారి, దేవాలయ నిర్మాణము ఇత్యాది కర్తరిలో చేయకూడదు.

మౌఢ్యమందు చేయతగని కార్యములు: బావి త్రవ్వుట, తటాకము నిర్మించుట, యాగము, తీర్థయాత్రలకు పోవుట, పుట్టు వెంట్రుకలు, దేవతా ప్రతిష్ఠ, వివాహ ఉపనయనములు - విద్యారంభం, గృహారంభం, గృహప్రవేశము, కర్ణవేధ, మంత్రానుష్ఠానము, పట్టాభిషేకం మొదలగునవి గురు, శుక్ర, మౌఢ్యములలో చేయరాదు.

మౌఢ్యమందు చేయతగిన కార్యములు: నక్షత్ర గోచార శాంతులు గ్రహజపహోమాది శాంతులు, అభిషేకము, వ్రతములు సమస్తమైన శాంతి కర్మలకు మౌఢ్య దోషము లేదు.

విశాఖలో చేయకూడని కార్యములు: నూతన గృహప్రవేశము, పాత ఇల్లు సరుదుట, గుడిశెలు విప్పి కట్టుట, వ్యవసాయ ఆరంభం, చెట్టు నరకుట, నారపనులు, కర్రచేత చేయు పనులు, గడ్డికోత, క్రొత్త ధాన్యము భుజించుట, నూతన వస్త్రధారణ ఇవి విశాఖలో చేయకూడదు.

గృహనిర్మాణ విషయమై క్షేత్ర నవవర్గ గణితము: గృహనిర్మాణ పొడవును వెడల్పుచే గుణించిన క్షేత్రీకృత పదము ఏర్పడును. అట్టి పదమునకు ఈ క్రింది చెప్పబడిన సంఖ్యలచే గుణించి భాగసంఖ్యలచే భాగించగా నవవర్గ గణితము ఏర్పడును.

నవవర్గం	ధనం	ఋణం	వారం	తిథి	నక్షత్రం	ఆయం	ఆయుష్యం	అంశ	దిక్కృతి
గుణకారం	**8**	**3**	**9**	**6**	**8**	**9**	**9**	**6**	**9**
భాగాహారం	**12**	**8**	**7**	**30**	**27**	**8**	**120**	**9**	**8**

వాస్తు పురుషస్థితి: వాస్తు పురుషుడు భాద్రపద, ఆశ్వీజ, కార్తీక, మాసములయందు తూర్పు శిరస్సుగాను మార్గశిర, పుష్య, మాఘ మాసములలో దక్షిణ శిరస్సుగాను, ఫాల్గుణము, చైత్రం, వైశాఖము మాసములలో పడమటి శిరస్సుగాను, జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ మాసములలో ఉత్తర శిరస్సుగాను ఎడమ ప్రక్కకు తిరిగి శయనించును. కావున వాస్తు పురుషుని పాదము యొక్క దిక్కునను, చూచు దిక్కునను వదలి అతని శిరస్సు వైపు, వీపున దిక్కుయందు కట్టెడి గృహమునకు మధ్యభాగమున వాస్తు శాస్త్ర ప్రకారము శంఖుస్థాపన చేయవలయును.

21. గృహము నందలి శయన విధి దిశలు: శిరస్సు తూర్పు ముఖముగా నుంచి పరుండిన ఐశ్వర్యము, దక్షిణమున

ఆయుష్షు, ధన వృద్ధి, పడమర యందు సంతాన వృద్ధి, ఉత్తరమున వ్యాధి, మృత్యుభయమును కలుగు. తానుండు గృహమున దక్షిణమందును, మామగారి గృహమున తూర్పునందును, యాత్రయందు పడమర యందును శిరస్సు నుంచి పరుండిన శుభములు గలుగును. ఉత్తరమున శిరస్సునుంచి యెచ్చటనైనను పరుండరాదు. తృణమునందును, దేవాలయము నందును, పాషాణము నందును, అంగణము నందును, ద్వారదేశము నందును, గృహ మధ్యభాగమునందును, శ్మశానమందును, వృక్షమూలమందును, నాలుగు త్రోవలు గల స్థలమందును, తల్లి, అక్క, వదినె – మొదలగు స్త్రీల యొక్క సన్నిధియందును శయనింప గూడదని ధర్మప్రవృత్తి యందు చెప్పబడినది.

22. తైలస్నాన నిర్ణయము: అభ్యంగ స్నానము ఆదివారము చేసిన అందము పోవును. సోమవారము చేసిన ధననాశనము, మంగళవారము చేయగూడదు. బుధవారము చేసిన బుద్ధి కలుగును. గురువారము చేసిన బుద్ధి పోవును. శుక్రవారము చేసిన ధననష్టము కలుగును. శనివారము చేసిన సంపత్తు కలుగును. ధనకాముకుడైనవాడు శుక్రవారము మధ్యాహ్నోత్తరము అభ్యంగన స్నానము చేయవలయును.

ఆదివారము నాడు పుష్పమును, గురువారము నాడు గరికను, మంగళవారమునాడు మన్నును, శుక్రవారము నాడు గోమయమును నూనెలో కొంచెముగ వేసి అభ్యంగ స్నానము చేసిన యెడల ఆ వారదోషము లేదు.

23. పుట్టు మచ్చల ఫలము: కణతయందు పుట్టుమచ్చ యుండిన ఆకస్మిక ధన ప్రాప్తియును, ఖ్యాతియును కలుగును. చెక్కిళ్ళయందు మచ్చయుండిన స్వల్పధనము గలవాడగును.ముక్కునందు మచ్చయుండిన తలచిన కార్యములన్నియు సఫలము చెందును.గడ్డమందు మచ్చయుండిన ధనాతిశయమును, కీర్తియును కలుగును. పై పెదవి యందు గాని, క్రింది పెదవియందు గాని స్త్రీ పురుషులకు మచ్చయుండిన కామాసక్తి గలిగియుందురు.గొంతుప్రక్క మచ్చయున్న దాయాదుల వలన ధనప్రాప్తి, కంఠమునందున్న పెండ్లి మూలకముగా ధనలాభము, కుడి స్థనము మీద మచ్చయున్న ఎక్కువ ఆడ సంతానము గలిగి కష్టపడును. ఎడమ స్థనమందున్న ఇష్టకార్య సిద్ధి, కడుపున మచ్చయున్న బుద్ధి మాంద్యము, కుడి తొడయందు మచ్చయుండిన సంపదయును వివాహ మూలక ధనమును కలుగును.ఎడమ తొడయందు మచ్చయుండిన దరిద్రముచే పీడితుడగును. కుడి మోకాలి యందు మచ్చయున్న స్త్రీ సౌఖ్యము, కార్యానుకూలము కలుగును. స్త్రీలకు కుడి మోకాలియందు మచ్చయున్న గౌరవము, నీతి గలిగియుండును. ఎడమ మోకాలి యందు మచ్చయున్న అల్పబుద్ధి కలుగును. స్త్రీలకు ఎడమ మోకాలియందు మచ్చయున్న ఎక్కువ పురుష సంతానము కలుగును. పిక్కలయందు మచ్చయున్న యోచనాజ్ఞాన శూన్యము, బద్ధకమును, ఆయాసమును గలవాడగును. మడిమెలయందు మచ్చయున్న కార్యములందు నేర్చును.చుఱుకుదనమును గలవారలగుదురు. బొడ్డుకింద మచ్చయుండిన బలహీనుడగును. కుడి భుజమునందున్న జ్ఞానము, నేర్పు, మొదలగు మంచి గుణములు గలవాడగును.ఎడమభుజమున మచ్చయుండిన మిక్కిలి మూర్ఖుడును,కలహప్రియుడు అగును కుడి చేతియందు మచ్చయుండిన ధైర్యము, బలము అగును. ఎడమ చేతియందున్న కార్యమును మనో నిశ్చయము గలుగును.మోచేతికి దగ్గర మచ్చయుండిన చపలచిత్తము, స్నేహితులతో విరోధము గలవాడగును. మోజేతులయందు మచ్చయున్న సౌఖ్యము, సంపద గలుగును. ముక్కునకు రెండు ప్రక్కలలో మచ్చయున్నను దేశయాత్ర చేయును. తొడల క్రింద మచ్చగల స్త్రీలు ఎల్లప్పుడు శరీరబాధ, దుఃఖము గలవారగుదురు.నెత్తియందు మచ్చయుండిన దయాదాక్షిణ్యాదులు లేని కోపియగును. అరచేతియందు మచ్చయుండిన ధనధాన్య సమృద్ధి, కుడిచెవియందున్న గౌరవము, ధనము కలుగును. ఎడమ చెవయందు మచ్చయున్న జలగండము, కుడి పాదమున మచ్చయున్న గొప్పబుద్ధి

గలవాడగును. ఎడమ పాదమునందు పుట్టు మచ్చయుండిన ఆకస్మికముగా వ్యాధియును, దురదృష్టమును కలుగును.

24. సర్ప శకునము: ప్రయాణమయి వెళ్ళుచుండగా జూచినచో పోట్లాట గల్గును. అద్భుతములు పుట్టును. అందులో ఒకటి పారిపోవుచుండగా రాజయినను ధనహీనుడయి స్థానభ్రష్టుడగును. ప్రయాణమయి వెళ్ళుచుండగా దారిలో చచ్చిన పామును జూచిన చచ్చిన వార్త వినును. రెండు పాములు గలసి సంభోగించు చుండగా చూచిన శుభము కలుగును. పాము చెట్టునుంచి క్రిందికి దిగుచుండగ జూచిన దరిద్రము చెట్టు ఎక్కుచుండగా చూచిన శుభము కలుగును. పాము పోయిన బాట కనబడగా కాలు వెనుకబెట్టుచు ఆ బాటను కాలితో తుడిచి ప్రయాణము చేసినచో శుభములు కలుగును. ఎడమవైపు నుండి కుడివైపునకు బోయిన ధనము పోవును. రోగములు గలుగును. పాము తన్ను చూచి పడగెత్తి ఆడినచో శుభము, కళ్యాణము సిద్ధించును. పామును మరియొక పాము మ్రింగుచుండగా చూచిన కణపు వచ్చును.

25. అపశకున శాంతి: ఏ పనిని గాని చేయబూనినపుడు అపశకునమైన యెడల ఆ కార్యమును విడచి పాదప్రక్షాళన చేసికొని భగవంతుని ధ్యానించి మరల ప్రయత్నించిన కార్యము నిర్విఘ్నముగా నెరవేరును.

26. కాకి శకునము: ఒక కాకి తీర్చినయెడల మంచిది. రెండు కాకులు తీర్చిన శుభఫలము, మూడు కాకులు తీర్చిన రాజ్యలాభము, తీర్చికట్టిన యెడల కష్టము, తీర్చక కట్టిన యెడల దైన్యమును కలుగును. పలుమారు కట్టిన తీర్చిన కార్యసిద్ధి యగును. దూరము నుండి తీర్చెనేని ఆలస్యముగ కార్యసిద్ధి యగును. సమీపమున నుండి తీర్చినేని మేలు కలుగును. ఊరినుండి గాని, యింటి నుండి గాని బయలు వెడలునపుడు కాకి తీర్చెనేని మేలు కలుగును. ఊరి ముందర గాని, యింటి ముందర గాని ప్రవేశించునపుడు కట్టెనేని మేలు కలుగును. కాకి శకునమును గూర్చి మార్గమధ్యమందు విచారించనక్కరలేదు. ఊరిముందరను, ఇంటి ముందరను మాత్రమే కాకి శకునం గూర్చి పరీక్షింపవలయును. ఎడమనుండి కుడికి బోవుట తీర్చుట యనియు, కుడినుండి యెడమకు బోవుట కట్టుట యనియు తెలియవలెను.

27. సుడివలన గలుగు ఫలములు: స్త్రీకి పిరుదుమీద సుడియుండిన పరగృహములో చాకిరి చేయును. కంఠమునందు సుడియుండిన సంతానము లేదు. ముఖమునందు సుడియుండిన విధవయగును. గడ్డమునందును, మీసమునందును, భుజములయందును, చెవులయందును వెంట్రుకలు లేకుండిన భోగభాగిని యగును.

28. స్వప్న ఫలము: పగటి వేళలో దృశ్యమగు స్వప్నము నిష్ప్రయోజనము. రాత్రులలో 1వ జాము స్వప్నము 1 సంవత్సరములోను, 2వ జామున స్వప్నము 3 మాసములలోను, 3,4 జాముల స్వప్నము 1 నెలలోను, వేకువ జామున స్వప్నం ఆ క్షణంలోను ఫలించును. శుభస్వప్నములు గలిగితే నిద్రించరాదు. దుస్వప్నములు గాంచితే కరచరణాదులను శుద్ధి చేసికొని నిశ్చింతతో దేవుని ధ్యానించి నిద్రించవలెను.

శుభస్వప్నములు – గోవులు, వృషభం, అశ్వం, ఏనుగు, రాజమందిరం, దేవాలయం, పర్వత శిఖరం, వృక్షారోహణం, సురాపానం, మాంసభక్షణం, పెరుగన్నం భుజించుట, ధవళ వస్త్రధారణం, రత్నాభరణములు చూచుట, చందనములను కొనుట అమేధ్యము దేహములో తగులుట, స్వర్ణం, ఇవి జూచిన శుభము.

ధవళ వస్త్రములు ధరించుకొని, చందనాదులందుకొన్న స్త్రీ ఆలింగనము చేసుకొన్న సంపత్ప్రాప్తి, పావుకోళ్ళు, ఛత్రం, ఖడ్గం దృశ్యమైన సుఖ భోజనం, ఆకులు, వక్కలు, కర్పూరం, అగరు, చందనం, ధవళ పుష్పములు దృశ్యమైన స్వల్పసంపద, వృక్షారోహణం, ధవళవర్ణం కలిగిన సర్పం కరచుట, నీడలో పాము, తేలు కరచుట, సముద్రము దాటుట, అగ్నియందు చిక్కుకొనుట, బంధనబద్ధుడగుట, గోధుమలు యివి దృశ్యమైన యెడల ద్రవ్యలాభము, మనోధైర్యమును సూచించును.

విప్రులు,రాజులు,పుష్పములు, ఆభరణము లు, వృక్షములు, పర్వతములు, అద్దము, మాంసము, పుష్పహారములు, నదులు, చెరువులు దాటుట, యిట్టి స్వప్నముల వలన వ్యాధి పరిహారమై సంపత్ప్రాప్తిని కలుగచేయును.

అశుభ స్వప్నములు: రక్త వస్త్రములు ధరించుట, విచారం, ప్రవాహ మధ్యమున కొట్టుకొని పోవుట, సూర్యచంద్రుల కాంతి తగ్గి యుండునట్లు గాంచుట, నక్షత్రములు రాలుట – యివి వ్యసనకరము సూచించును.

నూనె, నెయ్యి, దీపములోని ఘృతమును బూసికొనుట, ప్రత్తిచెట్లు యివి దృశ్యమైన వ్యాధిని సూచించును. ఎర్రని వస్త్రమును ధరించిన స్త్రీ ఆలింగనము చేసికొనుట, మహిషమును, ఖరము కట్టియుంచిన శకటారోహణము – యివి అశుభము సూచించును.

29. శుభ శకునములు: సుమంగళి, కన్య, దాసి, జంట బ్రాహ్మణులు, మంగళ వాయిద్యం, పుష్పం, ఫలం, ఛత్రం, అన్నం, చెఱకు, పాలు, పెరుగు, మాంసము అగ్ని, కల్లు, పసుపు, గుఱ్ఱం, పసుపు వస్త్రములు, రాజులు, ముత్యాలు, అక్షతలు, పురుగులు, చిలుక, జింక, నెమలి, చందనం, నార దీపం, స్త్రీ సమూహం, పసుపు, పుష్పహారం, శంఖు, మామిడాకు, రసము పూసిన అద్దము యివి ఎదురుగా రావడము శుభము కల్గును.

30. అశుభ శకునము: విధవ, ఒంటి బ్రాహ్మణుడు, ముగ్గురు కోమట్లు, పాము, పులి, కట్టెలు, కొడవలి, జంట శూద్రులు, గొడ్డలి, గడ్డపార, నూనె, కొత్తకుండ, మజ్జిగ, తుమ్ములు, దగ్గులు, వేషధారి, వాన, పిడుగు, గాలి, ఉపవాసం, క్షౌరం, దుఃఖం, పొగతో కూడిన అగ్ని, వైద్యుడు, ఈడిగవాడు, కుష్ఠురోగి, నిచ్చెన, ఇనుము, బోడితల, ఏడ్పు శబ్దం, కుంటివాడు, గ్రుడ్డివాడు పలుకరించటం అశుభ శకునములు.

31. బల్లిపడే శాస్త్రం: శిరస్సు కలహం, కుడిచెవి మేలు, ముఖం పట్టాభిషేకం, ముక్కు వ్యాధి, గొంతు సంతోషం, రొమ్మున నొప్పి, కుడి భుజం సౌఖ్యం, ఎడమ భుజం స్త్రీ భోగం, కుడిచెయ్యి పీడ, ఎడమ చెయ్యి మేలు, కడుపు ధాన్యలాభం, బొడ్డు ధనలాభం, పక్కలు లాభం, తొడ తల్లిదండ్రికి పీడ, మోకాలు సుఖం, పాదం ప్రయాణం, పిర్రలు సుఖం, గోరు ద్రవ్యనష్టం, పెదవి రాజదర్శనం, పై పెదవి వ్యయం, గుహ్యం మరణం, వీపు ధన నాశనం, కాలివ్రేళ్ళు భయం, కన్ను ద్రవ్యం, కుడిచెయ్యి (వ్రేళ్ళు) స్త్రీ దుఃఖం, ఎడమ చెయ్యి (వ్రేళ్ళు) భయం, దేహములో పరుగెత్తితే దీర్ఘాయువు.

32. క్రయవిక్రయ వాణిజ్యారంభమునకు: 2,5,7,10,13,15 తిథులు, ఆది, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్వి, రోహి, మృగ, పుష్య, ఆశ్రే, పూర్వాత్రయం, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవ, శత, రేవతి నక్షత్రములు, కన్యా, ధనుస్సు, వృశ్చి, మీనం, కుంభ, మిధున లగ్నములు ఇవి శుభము.

33. ప్రయాణ ఉపయుక్త విషయములు: ప్రయాణ నక్షత్రములు: మృగశిర, అశ్విని, పుష్యమి, పునర్వసు, హస్త, అనూరాధ, శ్రవణం, మూల, ధనిష్ట, రేవతి ఈ నక్షత్రములు సర్వయాత్రలకును ప్రశస్తములు.

వారఫలములు: మంగళవారము నాడు తూర్పు దిక్కునకు ప్రయాణమైన లాభము. సోమ–శనివారముల యందు దక్షిణ దిశకు వెళ్ళిన ద్రవ్యలాభము, బుధ–గురు వారములయందు పడమట దిక్కునకు ప్రయాణము కార్యసిద్ధి, ఆది–శుక్రవారములు ఉత్తరపువైపు ప్రయాణము ధాన్య లాభము.

శూలలు: శని–సోమ వారములు తూర్పునకును, గురువారము దక్షిణమునకు, ఆది–శుక్రవారములు పడమరకును, బుధ–మంగళ వారములు ఉత్తరమునకు వారశూలలుగాన ఆయా వారములయందు ప్రయాణము చేయగూడదు. భోజనాంతరము రాత్రియందు వారశూల దోషము లేదు.

ప్రయాణమునకు తిథి ఫలము: శుక్ల పాడ్యమి దుఃఖము, బహుళ పాడ్యమి శుభము, విదియ తదియలందు కార్యసిద్ధి, చవితి హాని, పంచమి శుభము, షష్టి కలహము, సప్తమి సౌఖ్యము, అష్టమి నవములు కష్టము, దశమ్యేకాదశులు ధనము, ద్వాదశి నష్టము, త్రయోదశి శుభము, చతుర్దశి మధ్యమము, పూర్ణిమ, అమావాస్యలు ప్రాణహాని కలుగును.

34. సమ్ముఖ చంద్ర పురశ్శుక్ర దోషములు:

శ్లో॥ మేషే మృగేంద్రే ధనుషీందురైంద్ర్యాం। వృషేచకన్యా మృగయో రవాచ్యాం। కుంభేతులాయాం మిధునే ప్రతిచ్యాం। మీనాళి కర్కాటక రాశీషూత్తరే॥

మేష, సింహ, ధనుస్సులకు (తూర్పు దిశ) వృషభ కన్యా, మకరములకు (దక్షిణ దిశ) కుంభ, తులా, మిధునములకు (పశ్చిమ దిశ) మీన, వృశ్చిక, కర్కాటకములకు (ఉత్తర దిశ) శుక్రచంద్రులు ఏ రాసుల యందున్నప్పుడు ఆ రాశ్యుక్త దిశయందు ఉందురు.

కావున తాను ప్రయాణమై పోవు దినమున చంద్రుడుండు దిశను తెలిసికొనవలెను. యెదురు దిశయందుండిన సౌమ్యము, కుడిచేతి దిశ ధనలాభము, యెడమచేతి దిశ ద్రవ్యహాని, వెనుక భాగమున దుఃఖము, విచారము కల్గించును. గర్భిణీ స్త్రీ, శిశు సహిత స్త్రీ, నూతన వధువు, వీరలు శుక్రుడు తూర్పు దిక్కున నున్నప్పుడు పశ్చిమ దిశనుండి వాయువ్య ఉత్తర ఈశాన్య తూర్పు దిశలకు ప్రయాణము చేయకూడదు. శుక్రుడు పశ్చిమ దిశయందుండునప్పుడు తూర్పు దిశ నుండి ఆగ్నేయము దక్షిణము నైఋతి పశ్చిమములకు ప్రయాణము చేయకూడదు. ఏకగ్రామమునందును దుర్భిక్షరాజవిద్వర వివాహ తీర్థయాత్రలలో ఈ దోషము వర్తించదు.

35. గ్రహములకు స్వర్ణాదిమూర్తి నిర్ణయము: గ్రహము రాశి ప్రవేశ సమయమున చంద్రుడున్న రాశి వరకు స్వజన్మ రాశి నుండి యెంచగా **1-6-11** వచ్చిన సువర్ణమూర్తి యనియు, **2-5-9** వచ్చిన రజజితమూర్తి యనియు, **3-7-10** వచ్చిన తామ్రమూర్తి యనియు **4-8-12** వచ్చిన లోహ మూర్తి యనియు తెలియవలెను. మరియు గురు శుక్రులు సువర్ణమూర్తులైన, బుధ, చంద్రులు రజిత మూర్తులైన రవి, కుజులు తామ్రమూర్తులైన శని, రాహు, కేతువులు లోహమూర్తులైన శుభము అన్ని గ్రహములకు సువర్ణ మూర్తిత్వమున శుభము.

36. గుణ విభాగము: వర్ణం 1 గు, వశ్యం 2 గు, తార 3 గు, యోనిమైత్రికి 4 గు. గ్రహమైత్రికి 5గు, గణమైత్రికి 6గు, రాశికూటమునకు 7గు. నాడీ భేదమునకు 8గు ఈ యెనిమిది కూటములకు 36 గుణములు వచ్చును. వధూవరులకు 18 గు. కన్న తక్కువ యుండరాదు. పదునెనిమిది కన్న యెక్కువగా యున్న శుభము.

37. ద్వారశూలలు: ద్వారమునకు ఎదురుగా వీధియున్న గృహ యజమానికి కీడు, వృక్షమున్న బాలులకు పీడ, ద్వారమునకు రెండంతల ఎత్తుకంటె దూరముగా నున్న దోషము లేదు. ద్వారమునకెదుట బురదయున్న దుఃఖము. జలదారి యున్న ధనవ్యయం. దేవతా విగ్రహమున్న నాశనం, బ్రాహ్మణుని గృహమున్న కులక్షయము కలుగును.

38. పూర్ణాహుతి: చేయదలచిన రోజున శుక్ల ప్రతిపదాదిగా తిథులున్ను భానువారాదిగా వారములును వీటిలో **1** కలిపిన మొత్తమును నాల్గుచే భాగించగా **1-2** మిగిలిన అగ్నిహోత్రుడు పాతాళము నందుండును. కనుక ప్రాణార్థహానిన్ని, **3-4** మిగిలిన భూమియందు అగ్నిహోత్రుడు వుండును. కనుక సౌఖ్య ధనలాభమున్ను కలుగును. రవి-బుధ-శుక్ర-శని-చంద్ర-కుజ-గురు-రాహు-కేతు సూర్యుడున్న నక్షత్రము మొదలుకొని నిత్య నక్షత్రము వరకు లెక్కించి పైచెప్పిన రవ్యాది గ్రహములకు మూడేసి నక్షత్రముల చొప్పున చూడగా శుభగ్రహ సంబంధమైన నక్షత్రం శుభ ఫలము

నిచ్చును. క్రూరగ్రహ సంబంధమైన నక్షత్రం అశుభము నిచ్చును.

39. తేనెపట్టు, పుట్టలు, మొండిచేతులు యింటియందు కలిగిన యెడల ఫలము: గృహ మధ్యమందున దక్షిణ భాగమందును, ఈశాన్య మందును, నైఋతియందును ఆగ్నేయమునందును తేనెపట్లు గాని పుట్టలు గాని, మొండిచేతులు గాని కలుగకూడదు. అట్లు కలిగిన యెడల ఆ పుట్టలను శాస్త్ర విధి ప్రకారం తీసివేసి ఆ గృహమును ఆరు మాసముల వరకు విడిచిపెట్టి అనంతరము శాస్త్రోక్త విధిగా శాంతి చేసి ఆ గృహమందు ప్రవేశింపవలెను. అట్లు శాంతి చేయక ఆ గృహమందు ప్రవేశించిన యెడల ఆ యింటి వారికి అపమృత్యు దోషము కలుగుచుండును.

40. బీజచక్రము (విత్తనములు వేయుటకు): రాహు సంచార నక్షత్రము మొదలు ఇష్టదిన నక్షత్రము వరకు లెక్కించి అయిన సంఖ్యచే ఫల మెరుంగవలెను. **1-2-3** నక్షత్రములు హాని (సస్య నాశనం) **5-6-7** నక్షత్రములు చేనుకాటుక పట్టును. **9-10-11-13- 14-15-17-18-21-22-23** నక్షత్రములు అన్న సమృద్ధి. **25-26-27** నక్షత్రములు పొల్లు పోవుట, **4-8-12-16-20-24** నక్షత్రములయందు మిడుతలు మొదలగు క్రిమి, కీటకములచే హాని కలుగును.

41. పిడుకల కుచ్చుకు: హస్త-పుష్య-స్వాతి-మూల-శ్రవణం-అనూరాధ ఈ నక్షత్రములయందును, గురు-బుధ-సోమ వారములయందును పిడుకలకుచ్చుకు శుభము. సూర్యస్థిత నక్షత్రం మొదలు దిన నక్షత్రము వరకు లెక్కించి ఫలం నెరుంగవలయును. **6** నక్షత్రములు మరణం, **6** నక్షత్రములు శుభం, **2** నక్షత్రములు అశుభం, తరువాత **4** నక్షత్రములు సర్పభయము, తర్వాత **5** నక్షత్రములు శుభము, తర్వాత **5** నక్షత్రములు రోగభయం.

42. క్రొత్త ధాన్యము భుజించుటకు: షష్టి, అష్టమి అమావాస్యలు శని మంగళ వారములు విడిచి పుష్య-పున-అశ్వి-మూల-ధని-రోహి-రేవ-చిత్త-శ్రవ-శత-హస్త-స్వాతి-మఖ - మృగ-అనూ-ఉత్తర-ఉషా-ఉభా నక్షత్రములలో యజమానికి 8 యింట చంద్రుడు లేకుండా చూచి క్రొత్త ధాన్యము భుజించవలెను.

43. డోలా చక్రం: సూర్యుడున్న నక్షత్రము మొదలుకొని నిత్య నక్షత్రం వరకు లెక్కించగా **3** డోలా మధ్యమము, **3** సుఖం **4** పూర్వభాగం, ఆరోగ్యము, **5** దక్షిణభాగం అరిష్టం, **5** పశ్చిమ భాగం సౌఖ్యం, ఉత్తర భాగం వ్యాధి భయం, **12**వ రోజు మించినయెడల ఈ చక్రశుద్ధి గల దినము నందు శిశువును డోలాయందుంచవలయును.

44. పితృతిథి నిర్ణయ పరిజ్ఞానం: అహఃప్రమాణ ఘటికలను ఐదుగా విభజింప: **1** ప్రాతః **2** సంగమ **3** మధ్యాహ్న **4** అపరాహ్ణ **5** సాయాహ్నకాలము లేర్పడును. నాల్గవ కాలమైన అపరాహ్ణమున వ్యాపించి యుండు తిథి శ్రాద్ధాది పైతృక సత్కర్మకు ముఖ్యము. ఒక తిథి రెండు రోజులు వ్యాపించి యుండిన, ఏ దినమున నధికముగా యుండునో దాని నాచరింపవలయును. రెండు రోజులలో అపరాహ్ణవ్యాప్తి సమముగా నుండినచో పూర్వదినమే ముఖ్యము. రెండు అపరాహ్ణములలోను వ్యాపించకపోయిన పూర్వదినమున సాయాహ్న వ్యాప్తి చక్కగ నుండిననాడే ముఖ్యయము. రెండు అపరాహ్ణములలోను సమానముగా నుండినపుడు, తిథి వృద్ధి పక్షమున 2వ రోజున, తిథిక్షయపక్షమున 1వ నాడును కర్తవ్యము.

శ్లో॥ క్షీణమాణేతు పూర్వైన వర్ధమానేతు వైపరా।

సమత్వేపి తథైవస్యాదపరాహ్ణాద్వయేయది। విశేష తిథులు లేని సందర్భమున, సమస్త సత్కర్మలకును సూర్యోదయ కాలమున ఏ తిథి యుండునో అది ముఖ్యము.

45. గృహనిర్మాణమున వాస్తు విషయములు :

1.గృహము నిర్మించుస్థలము చతురస్రము లేక దీర్ఘ చతురస్రాకారముగాను యుండవలెను.ఆ స్థలముయందు మట్టిదిబ్బలు (అనగా పాముపుట్టలు) చెత్త, మురికి కాలువలు లేకుండాను, దేవాలయము యొక్క గోపుర, ధ్వజముల నీడ పడకుండ ఉండాలి. ఇట్టి స్థలమున శల్యసంబంధ దోషములు కాని, స్మశాన స్థలము గాని కాకుండా చూడాలి.

2.స్థలము కొనుచున్నప్పుడు యజమాని గ్రామార్వణము మరియు దిశార్వణము ద్వారా ఏ దిశయందు సింహద్వారము ఉండవలెనో తెలుసుకొని స్థలము కొనవచ్చును.

3. గృహము నిర్మించునప్పుడు గృహము యొక్క నవవర్గగణితము ద్వారా ఆయా శుద్ధి చేయించి ఆయుర్దాయము గల గృహము నిర్మించాలి.

4.గృహము యొక్క నాలుగు దిశలయందు ఖాళీ స్థలమును వదలి గృహనిర్మాణము చేయాలి.తూర్పు ఉత్తర దిశలయందు ఎక్కువ స్థలమును తూర్పుకన్న పశ్చిమ మందు తక్కువగాను, పశ్చిమము కన్న దక్షిణ దిశలో తక్కువగా స్థలమును వదలి గృహనిర్మాణము చేయాలి.

5.గృహము నైఋతి నుండి దక్షిణ దిశను కలుపుకొని ఉత్తరదిశగా నిర్మించాలి. నైఋతి దిశ గది నుండి అన్ని గదులలో ఈశాన్యము పల్లముగా వుండునట్లు ఫ్లోరింగ్ చేయాలి.

6.గృహమునందు ఈశాన్యమున దేవతామందిరం తూర్పున స్నానగృహము ఆగ్నేయమున వంటగది, దక్షిణ నైఋతి, వాయువ్య, ఉత్తర దిశలలో శయన గదులు, పశ్చిమమున భోజనశాల, నైఋతి వైపు స్టోర్ రూము వుండునట్లు నిర్మించాలి.

7.ముఖ్యముగా మరుగుదొడ్లు గృహమునకు దూరంగా ఆగ్నేయము మొదలు వాయువ్య దిశ వరకు అనుకూలముగా నిర్మించుకోవచ్చు. గృహమునకు కలిపి నిర్మించుట శాస్త్ర సమ్మతము కాదు. అయినప్పటికి అటాచ్‌డుగా వేసుకోదలచిన వారు పై తెలిపిన దిశలలోనే నిర్మించాలి. మరియు టాయిలెట్‌లో గోడ పూజగది గోడ ఒకటే కాకూడదు. ఈ రెండింటి మధ్య ఖాళీ స్థలము ఉండి తీరాలి.

8.గృహమును చతురస్రాకారముగా నిర్మించాలి. మరో ఆకారములో నిర్మించదలచిన ముఖ్యంగా కోణములు గమనించాలి.ఈ కోణములు 6 లేక 8 ఉండవచ్చును. బేసి సంఖ్యలో కోణములున్న గృహమునకు దోషము కల్గును.

9. గృహమునకు నాలుగు దిశలలో ద్వారములుంచిన వాస్తు దోషములు చాలా వరకు తగ్గును. గృహములో ద్వారములు 1,2,4,6,8,12,16, ఈ సంఖ్యలలో ఉండాలి. కిటికీలు ఈ సంఖ్యలలోనే ఉండాలి. ఒకే శ్లాబు క్రింద వచ్చిన ద్వారములు లెక్కలో తీసుకోవాలి. గృహమునకు దూరంగా యున్నవి గణనలో రావు. మరియు ద్వారములు ఎదురెదురుగా వుండాలి. గోడలో నిర్మించు అలమరాలు ఎన్నయినా నిర్మించుకోవచ్చును. వీటికి సంఖ్య చెప్పబడలేదు.

10.గృహము యొక్క ఈశాన్య భాగములో బావిత్రవ్వించాలి. గృహము యొక్క కోణము గాని శ్లాబు యొక్క కోణము గాని బావిని వేధించుట లేక కప్పివేయుట జరుగకూడదు. నీటి కుండీలను ఈశాన్య ఉత్తర దిశల మధ్య స్థలమందు లేక ఈశాన్య తూర్పు దిశల మధ్య స్థలమందు నిర్మించాలి. మరో దిశలో గాని మూలయందు గాని నిర్మించరాదు. వాటర్ ట్యాంక్ విషయమై శ్లాబు పై భాగమున నైఋతి దక్షిణ పశ్చిమ దిశలను మాత్రమే తీసుకొనవలయును.

11.గృహము యొక్క వాడుక నీరు తూర్పు, ఈశాన్య, ఉత్తర దిశల నుండి బయటకు పోయేట్లు చూసుకోవాలి. ఇతరుల ఇళ్ళలోని వాడుక నీరు ఆవరణకు ఎదురుగా గాని, లోపలకు గాని ప్రవేశించరాదు.

12.గృహమునకు వృక్ష, కూప, ద్వార శూలలు ఉండకూడదు. సింహద్వారము కెదురుగా, వృక్షము, కూపములు,

రహదారి ఉన్న పై తెల్పిన శూలదోషములు సంభవించును. మరియు ఎదురింటి గోడ అంచుకు సింహద్వారమును వేధించకూడదు. ఈ దోషములు గృహ యజమానికి అరిష్టదాయకము. కావున పై దోషములు లేకుండా చూసుకోవాలి. **గమనిక:** పై వాస్తు నియమములను క్షుణ్ణంగా గమనించి గృహనిర్మాణము గావించిన ఎన్నియో వాస్తు దోషములు తగ్గించుటకు అవకాశము కల్గును. నిర్మింపబడిన గృహములకు కూడా పై నియమముల ప్రకారము గృహమును సంస్కరించుకోవచ్చును. అలా గృహమును సంస్కరించలేని వారు వాస్తు మత్స్య యంత్రములను పునశ్చరణ గావించి శుభముహూర్తములో గృహమునందు ఈశాన్య భాగమున స్థాపన జరిపించిన ఆయురారోగ్య ఐశ్వర్యములు పొందగలరు.

శంఖుస్థాపనాది ముహూర్తములకు యోగ్యమైన తిథి వార నక్షత్రాదులను, లగ్నములను తెలియజేయు పట్టిక

శంఖుస్థాపన

తిధులు : 1-3-5-7-10-13

వారము : సోమ-బుధ-గురు-శుక్ర

నక్షత్రము: అశ్వి-రోహి-మృగ-పున-పుష్య-ఉఫ-హస్త-చిత్త-అనూ-ఉషా-శ్రవ-ధని- శత-ఉభా-రేవ

లగ్నములు: వృష-మిధు-కన్యా-ధను-కుంభ-మీనం

విశేషములు: చతుర్ధ శుద్ధి అష్టమి శుద్ధి

గృహప్రవేశము

తిధులు : 1-3-5-7-10-13

వారము : సోమ-బుధ-గురు-శుక్ర

నక్షత్రము :రోహి-మృగ-ఉఫ-చిత్త-అనూ-ఉషా-ధని-శత-ఉభా-రేవ శుభం- పుష్యమి మధ్యమం

లగ్నములు: వృష-మిధు-కన్యా-వృశ్చి-ధను-కుంభ-మీనం

విశేషములు: చతుర్ధ శుద్ధి అష్టమి శుద్ధి, వృషభ కలశచక్రశుద్ధి

నిషేకము

తిధులు : 2-3-5-7-10

వారము : సోమ-బుధ-గురు-శుక్ర

నక్షత్రము అశ్వి-రోహి-ఉఫ-హస్త- స్వాతి-అనూ-మూల-ఉషా-శ్రవ- శత-ఉభా

లగ్నములు: వృష-మిధు-కర్క-కన్య-తుల-ధను-కుంభ-మీనం

విశేషములు: లగ్న శుద్ధి మాఘాది పంచకం శుభం

గర్భాదానము

తిధులు : 2-3-5-7-13

వారము : సోమ-బుధ-గురు-శుక్ర

నక్షత్రము : రోహి-మృగ-పున-పుష్య- ఉఫ- హస్త-చిత్త- స్వాతి- అనూ-ఉషా-శ్రవ- ధని-శత- ఉభా

లగ్నములు: మేష-వృష-కట-కన్యా-తుల- ధను-మీనం.

విశేషములు: లగ్నశుద్ధి, పంచపర్వ వ్రత దినములు కాని దినములు

పుంసవనము సీమంతము

తిధులు : 2–3–5–7–10–11–13–15

వారము : సోమ–బుధ–గురు–శుక్ర

నక్షత్రము : అశ్వి–రోహి–మృగ–పున– పుష్య– ఉఫ–హస్త–చిత్త– స్వాతి–అనూ–మూల–ఉషా– శ్రవ – ధని–శత– ఉభా–రేవ

లగ్నములు: వృశ్చి,సింహ, లగ్నములు తప్ప ఇతర లగ్నములు

విశేషములు : తృతీయ నవమ శుద్ది 4,6,8 మాసములు

నామకరణము జాతకర్మ

తిధులు : 2–3–5–7–10–11–13

వారము : సోమ–బుధ–గురు–శుక్ర

నక్షత్రము : అశ్వి–రోహి–పున–పుష్య– ఉఫ–హస్త–స్వాతి–అనూ–ఉషా–శ్రవ–ధని–శత–ఉభా

లగ్నములు: వృష–మిధు–కట–కన్య–తుల– ధను– మీనం.

విశేషములు: అష్టమి శుద్ధి పక్షచ్ఛిద్రములు కాని దినములు

ఉపనయనము

తిధులు : 5–7–10–కృష్ణా 2–3

వారము : సోమ–బుధ–గురు–శుక్ర–ఆది మధ్యమం

నక్షత్రము : అశ్వి–రోహి–మృగ–పున– పుష్య– ఉఫ–హస్త–చిత్త– స్వాతి–అనూ–ఉషా–శ్రవ– ధని–శత– ఉభా–రేవ

లగ్నములు: వృష–మిధు–కట–కన్యా–ధను –మీనం.

విశేషములు: అష్టమి శుద్ధి ప్రదోషానధ్యాయః కేంద్ర పాపగ్రహ రహితం

వివాహము

తిధులు : 2–3–5–7–10–13

వారము : బుధ–గురు–శుక్ర–శని–ఆది మధ్య

నక్షత్రము : రోహి–మృగ–మఘ–ఉఫ– హస్త– స్వాతి–అనూ–మూల–ఉషా– ధని–శత– ఉభా–రేవ

లగ్నములు: వృష–మిధు–కట–తుల–కన్య– ధను– మీనం

విశేషములు: సప్తమ శుద్ధి మాఘాది పంచకం శుభం

నూతన వస్త్రధారణ

తిధులు : 2–3–5–7–10–13

వారము : సోమ–బుధ–గురు–శుక్ర

నక్షత్రము : అశ్వి–రోహి–మృగ–పున–పుష్య– ఉఫ–హస్త–చిత్త– స్వాతి–అనూ–మూల – ఉషా– శ్రవ–ధని–శత–ఉభా–రేవతి

లగ్నములు: వృష–మిధు–కట–కన్య–తుల–ధను–మీనం

విశేషములు: తృతీయశుద్ధి

కూపారంభము

తిధులు : 2-3-5-7-10-13

వారము : సోమ-గురు-శుక్ర

నక్షత్రము : రోహి-మృగ-పుష్య- ఉఫ- హస్త- అనూ-జ్యేష్ఠ-మూల-ఉషా-శ్రవ-శత-ఉభా

లగ్నములు: కట-మక-మీన శుభం, కుంభ- వృష మధ్యమం

విశేషములు: లగ్నమందు చంద్ర శుక్రులు ఉత్తర ఈశాన్య భాగాలు శుభం

ప్రయాణము

తిధులు : 2-3-5-7-10-13

వారము : సోమ-బుధ-గురు-శుక్ర

నక్షత్రము : అశ్వి-మృగ-పుష్య-పున- హస్త- అనూ- మూల-శ్రవ- ధని-రేవ

లగ్నములు: మేష-వృష-కట-కన్య-తుల- ధను- మీనం

విశేషములు: వారశూలలు పనికిరావు

బీజావాపనము

తిధులు : 2-3-5-7-10-13

వారము : సోమ-బుధ-గురు-శుక్ర

నక్షత్రము : అశ్వి-రోహి-మృగ-పుష్య-మఘ-ఉఫ-హస్త-చిత్త- స్వాతి- అనూ- మూల-ఉషా-శ్రవ- ధని-శత-ఉభా-రేవతి

లగ్నములు: వృష-మిధు-కట-కన్య-వృశ్చి- ధను- మీనం.

విశేషములు: అష్టమి శుద్ధి ఏవన్నె విత్తులకు ఆవన్నె గ్రహవారములు మంచివి

డోలారోహణం

తిధులు : 2-3-5-7-10-13

వారము : సోమ-బుధ-గురు-శుక్ర

నక్షత్రము : అశ్వి-రోహి-మృగ-పున- పుష్య- ఉఫ-హస్త-చిత్త-స్వాతి-అనూ-ఉషా-ఉభా- రేవ

లగ్నములు: వృష-మిధు-కట-కన్యా- తుల- ధను -మీనం.

విశేషములు: అష్టమి శుద్ధి 1-3-5 మాసములు శుభం

అన్నప్రాశన

తిధులు : 2-3-5-7-10-13

వారము : సోమ-బుధ-గురు-శుక్ర

నక్షత్రము : అశ్వి-రోహి-మృగ-పున- పుష్య- ఉఫ-హస్త-చిత్త- స్వాతి- అనూ- ఉషా-శ్రవ-ధని-శత- ఉభా-రేవ

లగ్నములు: వృష-మిధు-కట-కన్య-ధను- మీనం

విశేషములు: దశమ శుద్ధి పురుషులకు సరిమానం స్త్రీలకు బేసిమానం

కర్ణవేధ

తిధులు : 2–3–5–7–10–13

వారము : సోమ–బుధ–గురు–శుక్ర

నక్షత్రము : అశ్వి–మృగ–పున–పుష్య– ఉఫ–హస్త–చిత్త–స్వాతి–అనూ–ఉషా–శ్రవ–ధని–ఉభా–రేవతి

లగ్నములు : వృష–మిధు–కట–కన్య–తుల– ధను–మీనం

విశేషములు: అష్టమ శుద్ధి 6–7–8 మాసములు శుభము

కేశఖండనము

తిధులు : 2–3–5–7–10

వారము : సోమ–బుధ–గురు–శుక్ర

నక్షత్రము : అశ్వి–మృగ–పున–పుష్య– హస్త– చిత్త–స్వాతి–అనూ–శ్రవ– ధని– శత–రేవతి

లగ్నములు : వృష–మిధు–కట–కన్య–తుల– ధను–మీనం

విశేషములు: ఉత్తరాయణము పూర్వాభాద్ర

అక్షరాభ్యాసము

తిధులు : 2–3–5–7–10

వారము : సోమ–బుధ–గురు–శుక్ర

నక్షత్రము : అశ్వి–పున–పుష్య–హస్త– చిత్త– స్వాతి–అనూ–శ్రవ– రేవ

లగ్నములు : మేష–కట–తుల–మకరం

విశేషములు: అష్టమి శుద్ధి ఉత్తరాయణం 5వ సంవత్సరము

విద్యాభ్యాసము

తిధులు : 2–3–5–7–10–11

వారము : ఆది–సోమ–బుధ–గురు–శుక్ర

నక్షత్రము : అశ్వి–మృగ–ఆర్ద్ర–పున–పుష్య– ఆశ్లే–పూఫ–హస్త–చిత్త–స్వాతి–మూల–పూషా–శత– పూభా

లగ్నములు : కట–తుల–మక–మీన–మేష

విశేషములు: అష్టమి శుద్ధి అసధ్యాయ రహితము

క్రయవిక్రయం, వాణిజ్యారంభం

తిధులు : 2–3–5–7–10–13

వారము : ఆది–సోమ–బుధ–గురు– శుక్ర

నక్షత్రము : అశ్వి–రోహి–మృగ–పుష్య–పూర్వాత్రయం–ఉత్తరాత్రయం– హస్త–చిత్త–స్వాతి–అనూ– శ్రవ– శత–రేవతి

లగ్నములు : మిధు–కన్య–వృశ్చి–ధను– కుంభ– మీనం

విశేషములు: 4–8–12–11 శుద్ధి

క్షౌరం

తిధులు : 2-3-5-7-10-13

వారము : సోమ-బుధ-గురు-శుక్ర

నక్షత్రము : అశ్వి-మృగ-పున-పుష్య- హస్త-చిత్త-స్వాతి-విశా-శ్రవ-ధని-శత శుభం-రేవతి మధ్యమం

లగ్నములు: వృష-మిధు-కట-తుల- ధను -మీనం.

విశేషములు: భోజనానంతరం, భార్య 6 మాసముల గర్భిణిగానుండగా కూడదు.

దేవతా ప్రతిష్ఠ

తిధులు : 2-3-5-7-10-11-13-15

వారము : ఆది-సోమ-బుధ-గురు- శుక్ర

నక్షత్రము : అశ్వి-రోహి-మృగ-పుష్య- ఉత్తరాత్రయం-చిత్త-అనూ-మూల-శ్రవ-శత-రేవ

లగ్నములు: వృష-మిధు-సింహ-కన్య- ధను- కుంభ-మీనం

విశేషములు: సౌమ్య దేవతలకు ఉత్తరాయణం ఉగ్రదేవతలకు దక్షిణాయణం

మృత విషయమై దుష్టతిధివార నక్షత్రములు:

శుక్ర,కుజ,భానువారములు 1-2-6-7-11 -12-13-14 తిధులు క్రింది నక్షత్రములయందు మరణము, దహనము సంభవించిన భరణికి (1) మృగ-చిత్త- మఖలకు (7) కృత్తి-పున-ఉఫ-విశా-ఉషలకు (4) ధనిష్ఠ (6) శతభివష (7) మాసములు (పూభా) కు (45) ఉభా (30) రేవతి (15) దినములు గృహము వదులవలెను. దుష్టతిధి నక్షత్రముల వలన గ్రామమున దుష్టవార నక్షత్ర యోగముచే అదే వీధిలో దుష్ట తిధి వార నక్షత్ర యోగముచే అదే గృహమున (3) మాసములలో అరిష్టము సంభవించునని దైవజ్ఞ కర్ణామృతాది గ్రంథములలో చెప్పబడి వున్నందున తప్పక గృహము వొదల వలెను. దోష శాంతికై యధా శాస్త్రముగా ఉదకశాంతి జరిపించవలెను.

వృషభ చక్రము రవిభాత్-సాభిజిత్		కలశ చక్రము రవిభాత్	
1మొ3	మృత్యువు	1	శిరచ్ఛేదం
4-7	దుర్దశా	2మొ5	ప్రవాసము
8-10	స్థైర్యం	6-9	అభయము
11-13	భ్రమణం	10-13	ధాన్యము
14-17	అర్ధకృత్	14-17	దరిద్రము
18-21	ధనధాన్యం	18-21	గర్భస్రావము
22-24	సంపద	22-24	సంపద
25-27	పశువృద్ధి	25-27	శతాయుః

ఏకవింశతి మహా దోషములు: 1.పంచాంగ శుద్ధియను పేరు గల దోషము 2.సూర్య సంక్రమణము 3.కర్తరీ దోషము 4.చంద్ర దోషము (6,8,12) లలో 5.ఉదయాస్త శుద్ధి యను దోషము 6.వారజనిత దుర్ముహూర్త దోషము 7.గండాంత దోషము 8.క్రూర గ్రహషడ్వర్గము 9.భృగుషట్క దోషము 10.కుజాష్టమ దోషము 11.అష్టమలగ్న దోషము 12.రాశివిష ఘటికాదోషము 13.కునవాంశము 14.వారజనిత దోషము 15.ఖర్జూర చక్రసమాంఘ్రిభ దోషము 16.గ్రహణోత్పాత దోషము 17.క్రూర గ్రహవేధ నక్షత్ర దోషము 18.క్రూర గ్రహ సంయుత దోషము 19.అకాలగర్జిత వృష్టి దోషము 20.మహాపాతాది దోషము 21.వైధృతి దోషము ఇవి ఏకవింశతి మహాదోషములు.

వారఘటికా నిర్ణయము: శనివారముదయాదిగా యీ క్రింది ఘటికలు ఆయా వార ఘటికలని తెలియవలెను.

శ్లో॥ త్రింశద్ఘటినుంద దినోదయాది, భానుశ్చషష్ఠీ నవతీచ సోమే
కుజశ్చ పన్నం బుధ సప్తతీచ గురోరశీతిర్భృగుమండలంచ॥
శనివారము 30ఘ 12గం ఆది 60ఘ 24గం. సోమ 90ఘ 36గం.
మంగళ 50ఘ 20గం. బుధ 70ఘ 28గం. గురు 80 ఘ 32గం. శుక్ర 40ఘ 16గం

సంయుక్తాక్షర నామనక్షత్ర విచారం

ప్రహ్లాదుడు, హ్లాదిని, లౌకిక, క్లేశ, అశ్విని 4, ఎల్లయ్య ఏకాంబర, కృత్తి 4, వృష, స్వప్న, స్వాతి, రోహిణి 2, కృష్ణుడు, కృప, క్రాంతి, మృగ 3 జ్ఞానుడు, ఆర్ద్ర 3, మృడ, మృగి, మఖ్న, ఫణి ఉఫ 3, క్షేమ క్షేత్రపాలుడు హస్త 2, బ్రహ్మ ప్రభాకర, ప్రణీత, భ్రామరి చిత్ర 3, శ్రీధర చిత్ర 4, హృష్టుడు, స్వాతి 1, ద్రోణుడు, ద్రౌపది, స్వాతి 3, స్నుష నూ 3 స్నేహ అనూ 4, యల్లన, యాచన యజ్ఞయ్య, శ్యామల జ్యేష్ఠ 2, యెర్రన మూల 1, జ్యోతి మూల 2. భీముడు మూల 4, బాల, మూల 3, భారతి భైరవుడు, పూషా 3 శోభ, శివ ఉ.భా 2, పృథ, తృణం, నృపతి కృత్తి 3, ఐంద్రకృతి 1, కైలాస, కైంకరి వున్న, పైడి పౌరోహిత ఉఫ 3, ప్రేమ ప్రేష్య చిత్ర 3, తౌర్యం, త్ర్యంబక, స్వాతి 4, త్విట్పతి విశా 1, చ్యవన చ్యుతి జ్యేష్ఠ 2, ధూర్జటి, ధ్యాన, ధ్వజ, ధృవ, పూషా 2, గౌతమ ధని 2, దైవజ్ఞ ద్రాక్ష ద్యుతి, ద్విజ, పూభా 3, చైత్ర, చౌడ, రేవ 3, పాదమని బ్రహ్మయామళమున చెప్పబడినది.

నైసర్గిక గ్రహమైత్రి గ్రహములు, శత్రు, మిత్ర, సమత్వ నిర్ణయ చక్రము

గ్రహ	మిత్రులు	శత్రువులు	సములు
రవి	కుజ, గురు, చంద్ర	శుక్ర, శని	బుధ
చంద్ర	రవి, బుధ	–	కుజ, గురు, శని, శుక్ర
కుజ	రవి, గురు, చంద్ర	బుధ	శని, శుక్ర
బుధ	రవి, శుక్ర	చంద్ర	కుజ, గురు, శని
గురు	రవి, చంద్ర, కుజ	బుధ,శుక్ర	శని
శుక్ర	బుధ, శని	రవి,చంద్ర	కుజ, గురు
శని	బుధ, శుక్ర	రవి,చంద్ర	కుజ,గురు
రాహు	శుక్ర, శని	రవి,చంద్ర,కుజ	
కేతు	రవి, చంద్ర, గురు	శుక్ర, శని	

నోటు: పై కనపరచిన గంటలు నిముషములు ఆయా వారముల యందలి సూర్యోదయములో కలిపిన దుర్ముహూర్తారంభ కాలమగును. ఆరంభ కాలము నుండి 48 ని॥లు దుర్ముహూర్తముండును.

ప్రయాణోపయోగమైన ఆనందాది యోగములు

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని	యోగము	ఫలములు
అశ్విని	మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉషా	శత	ఆనందం	ద్రవ్యలాభము
భర	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	కాలదండ	విఘ్నము
కృత్తిక	పున	పూ.ఫ	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	ధూమ్రక్ష	హాని
రోహి	పుష్య	ఉ.ఫ	విశా	పూషా	ధని	రేవతి	ప్రజాపతి	కార్యసిద్ధి
మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉషా	శత	అశ్వి	సౌమ్య	కార్యసిద్ధి
ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ద్వాంక్ష	విఘ్నము
పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	ధ్వజ	రాజ్యలాభం
పుష్య	ఉఫ	విశా	పూషా	ధని	రేవతి	రోహి	శ్రీవత్స	లక్ష్మీలాభం
ఆశ్లే	హస్త	అనూ	ఉషా	శత	అశ్వి	మృగ	వజ్రః	కలహం
మఘ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ఆర్ద్ర	ముద్గర	మరణం
పూఫ	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	పున	ఛత్ర	రాజ్యలాభం
ఉఫ	విశా	పూషా	ధని	రేవతి	రోహి	పుష్య	మిత్ర	కార్యసిద్ధి
హస్త	అనూ	ఉ.షా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	మానవ	స్త్రీలాభం
చిత్త	జ్యేష్ఠ	పూ.భా	భర	ఆర్ద్ర	మఘ	పద్మం	ఐశ్వర్యం	
స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	పున	పూఫ	లంబం	భోజనలాభం
విశాఖ	పూషా	ధని	రేవతి	రోహి	పుష్య	ఉఫ	ఉత్పాతః	ద్రవ్యనాశనం
అనూ	ఉషా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	మృత్యు	హాని
జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ఆర్ద్ర	మఘ	చిత్త	కాల	కార్యహాని
మూల	శ్రవణ	ఉ.భా	కృత్తి	పున	పూఫ	స్వాతి	సిద్ధి	కార్యసిద్ధి
పూషా	ధని	రేవతి	రోహి	పుష్య	ఉఫ	విశా	శుభం	శుభకార్యసిద్ధి
ఉషా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	అమృతం	స్త్రీసంతోషం
అబి	పూ.భా	భరణి	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	ముసలం	భోజనహాని
శ్రవణ	ఉ.భా	కృత్తి	పున	పూ.ఫ	స్వాతి	మూల	గదా	అశుభం
ధని	రేవతి	రోహి	పుష్య	ఉ.ఫ	విశా	పూషా	మాతంగ	స్వర్ణలాభం
శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉషా	రాక్షస	శ్లేషము
పూ.భా	భర	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	అభి	చర	దుర్వార్తశ్రవణం
ఉ.భా	కృత్తి	పున	పూఫ	స్వాతి	మూల	శ్రవ	సిద్ధ	కార్యసిద్ధి
రేవతి	రోహి	పుష్య	ఉఫ	విశా	పూషా	ధని	వర్ధమానః	అతిశయలాభం

రాహుకాలము

	మొదలు	వరకు
వారం	గం. ని	గం. ని
ఆది	04-30	06-00
సోమ	07-30	09-00
మంగ	03-00	04-30
